

సాహిత్య మాసప

ఫిబ్రవరి

1984

భారతి

వ్యవస్థాపకుల

దేశోద్ధారక



దాసరి నారాయణరావు
విజయలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్
LAKSHMI PUBS.
నిర్మాత. టి. త్రివిక్రమరావు M.A.,
సంగీతం: చక్రవర్తి, కెమెరా: కె.యస్.హరి కూర్పు: కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహణ టి. ప్రద్యుమ్నరావు B.COM,
లక్ష్మీ ఫిలింస్

భారతి

మాసపత్రిక

PRESENTED
BY
Prof. KORLAPATI
SRIRAMAMURTHY, D.Litt.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938-1972)

ఫిబ్రవరి 1984

సంపుటము : 61 సంచిక : 2

విడిపత్రిక వెల నాలుగు రూపాయలు

విషయానుక్రమణిక

ఫిబ్రవరి 1984

ముఖచిత్రం : నర్తకీమణి శ్రీమతి సుధారాణీ రఘుపతి.

ఫోటో పంపినవారు : శ్రీ వి. ఎ. కె. రంగారావు.

మౌనగీతం (అను) శిల్పవిలాపం

శ్రీ వెనిగళ్ళ రాంబాబు

శ్రీలు రంజిల్లు రమణీయ శిల్పములను
గాంచి ఆనంద మొందంగ నెంచి మదిని
అమర అమరావతీ నగర మరుగు దెంచి
మ్యూజియమ్మున కాలును మోపినాడ.

జీవముట్టిపడంగ సంజీవి వోలె
ప్రతిభమై వెల్లు నైపుణీ పటిమ గల్గి
విమల కాంతుల నలరు శిల్పముల జూచి
సంభ్రమాశ్చర్యములదేలి సాగుచుంటి.

అంత సన్నసన్నని సద్దొకింత మదిని
చేరినట్లుగ దోచ నచ్చెరువు నొంది
ఏలనో యిది యంచు నే గోల జెంద
మరల వినబడ సాగెనా రవము మిగుల

కాలు సేతులు వేగమె జాలు వార
శిరము నలుదిక్కులకు ద్రిప్ప శీఘ్రగతిని
మ్యూజియమ్మున నొక గది మూల నుండి
కలకలము వచ్చు చున్నట్లు తెలియసాగె

మదిని రిక్కించి మెల్లనా గదని జేరి
మతిని పరికింప సద్దు ఓ ప్రతిమనుండి
వచ్చెనని దోచ నద్దాని వద్ద కేగ
తేటతెలముగ ప్రతిమిట్లు మాటలాడె.

"ఓయి కవివర్య ఇటురమ్ము మోయి! నేను
విన్నవించెదు నా కథ వినెద వేమి?
అంచు ప్రశ్నింప నా మనంబదిరి పడగ
తెప్పరిల్లి సరె! వినెద చెప్పు మనగ
తెల్ప మొదలిడె నా బౌద్ధశిల్పమిట్లు.

ఏను యిప్పటిదానను కాను - కాని
ఏళ్ల తరబడి యిచటనే నిల్చినాడ
పరమ పావనమైన మా బౌద్ధమతము
పొటమరించెడు నాడు నే పుట్టినాడ.

విమల విశ్వ ప్రేమను గోరు క్షమను గల్గి
జీవకారుణ్యమును గల్గి జిగిని గల్గి
ధరణి పులకించు బౌద్ధబోధలను గల్గి
వెల్గు కాలాన నేను జీవించినాడ.

కాని నాటి బౌద్ధమనతి కాలమందె
కుటిల హైందవ జాతుల కుట్ర వలన
వ్రయ్యలయ్యెను వడిగ నిర్వీర్య మయ్యె
ప్రతిఘటించకయే నాడు పతనమయ్యె

బుద్ధప్రతిమల నెల్లను బూది జేసి
శిల్పరూపము లన్నియు చెఱపివైచి
హింస నలవర్చి మీ క్రూర హిందు మతము
అంత మొందించె బౌద్ధమున్ కంతజేసి

బౌద్ధగ్రంథము లగ్నిలో పారవైచి
నాటి బౌద్ధుల బట్టి గాన్గలను ద్రిప్పి
బౌద్ధ యారామముల నెల్ల పగులగొట్టి
పతన మొనరించె నీచాతి పథములందు."

...నుచు శిల్పము గంభీర స్వనము నందు
...ండె లదరగ హైందవ దుండగములు
...లుపుచుండ విస్మయమును గొలుపుచుండ
...మ్మజాలకపోయి నేనంటినిట్లు.

'నిజమె ? మామత మంతగా నీతిమాలి
కఠిన పాషాణమైనాడు కపటరీతి
బుద్ధమతమును వెన్నులో పోటు పొడిచి
విస్తరిల్లెనె ? చెప్పుమా విమల ప్రతిమ! "

అంచు ప్రశ్నింప నా శిల్పమంతలోనె
"ఏమి జెప్పుదు కుటిలంపు మీ మతమ్ము
జరిపినట్టువంటి దుష్కర దారుణాలు
లెక్క లేనన్ని చరితలో కెక్కనన్ని.

కరుణ లేనట్టి మతదృష్టి కాలిపోను
మమత లెరుగని మతములు మండిపోను
నీతి లేనట్టి 'హిందు' దుర్జాతి" యంచు
శాపనార్థములను బెట్టసాగె ప్రతిమ.

తట్టుకొనలేక నేనొక్క పెట్టునరచి
"హిందు మతమును నీవు దూషింప బోకు
కొలదిగానైన సభ్యత కలదె నీకు?"
అనగ శిల్పము కన్నెఱ్ఱనవగ జేసి

పరమ విమలోన్నతమగు మా బౌద్ధమతము
తరిమి కొట్టిన హైందవ దిరిపెములకు
సభ్యతను గూర్చి మాట్లాడు సభ్యతేది ?
అర్హతను గూర్చి మాట్లాడ నర్హతేది ?

హిందు మతమును నిలువెల్ల హింస జేసి
కరుణ లేకుండ నద్దాని ధరణినుండి
కనికరించక పెరకి వేసిననె గాని
నిరసించదు నా ప్రతీకార జ్వాల !

పరువు పోయిన వెన్క ఈ బ్రతుకు లేల ?
బ్రతుక లేకున్న ఈ పాడు పరువులేల ?
'మౌనగీతము' నెన్నాళ్ళు మనము నందు
ఉంచుకొని నేను స్మరణ గావించుకొందు ?

"ఇటులె కొన్నాళ్ళు యిచ్చోట ఎటులొ నిలిచి
కాలగమనము నందునే రాలిపోదు"
అంచు విలపించు నా శిల్ప మెంచి చూసి
మారు మాటాడ లేకనే మరలినాడ.

పాతకాలపు బౌద్ధుల ప్రాభవంబు
జ్ఞాపకాలను శిల్పవిలాపములను
స్మరణ గావించు కొనుచు నే నరుగుచుండ
దూరమగు కొద్ది నా గుండె భారమయ్యె!!

ప్రయాణం

పాలకుడుగు వెంకటేశ్వరరావు



మిస్టర్ కే. ఎన్. ఎస్. సీ. బోస్ బేగం పేట ఏరోడ్రోమ్‌లో ప్లేన్ దిగగానే, పాతికమంది ఖరీదయిన మనుషులు పూలదండల్తో స్వాగతం చెప్పి, ఇంపోర్టెడ్ కారులో, హోటల్ బంజారాకి తీసుకు వెళ్ళారు. కారులో హోటల్‌కి వెళ్తూనే, తనతోపాటు కూర్చున్న ముగ్గురు పెద్దమనుషుల్తో బిజినెస్‌కి సంబంధించిన కొన్ని ముఖ్యమయిన విషయాలు చర్చించి, నిర్ణయాలు చేసిపారేశాడు, బోస్. హోటల్‌రూం లోకి అడుగు పెడ్తూనే, అతనికోసం ఒక అరడజను టెలిగ్రాముల్తో స్టెనోని వెంటపెట్టుకుని ఎదురు చూస్తున్న ఏరియా మేనేజరు గ్రీట్ చేశాడు. ఒక పది నిముషాలపాటు అతన్తో కొన్ని ముఖ్యమయిన విషయాలు చర్చించి, స్టెనోకి డిక్టేషన్లిచ్చి వాళ్ళని పంపించి, బాత్‌రూం లోకి వెళ్ళి, షవర్ తీసుకున్నాడు. ఆ అయిదు నిముషాల వ్యవధిలోనే అతడు మూడు ఎస్. టీ. డీ. కాల్స్‌కి అటెండవవలసి వచ్చింది. డ్రెస్ చేసుకుని పొగలు గ్రక్కుతూవున్న కాఫీని సిప్ చేస్తూవుండగానే కాలింగ్ బెల్ మ్రోగింది. ఆ వెంటనే నలుగురయిదుగురు మోతుబరులు వినయ విధేయతల్తో నమస్కారాలు చేస్తూ లోనికి చొరబడ్డారు. కుశలప్రశ్నలు వేసి-ఆ తర్వాత వ్యవహారాలు చర్చించి వాళ్ళని డిస్పోజ్ చేస్తూవుండ గానే మరొక బ్యాచీ వచ్చింది. అలా బ్యాచీల తర్వాత బ్యాచీల్ని వది లించుకుని, కాస్త గాలి పీల్చుకుంటూండగా, మళ్ళీ 'వాళ్ళు' వచ్చారు.

'సార్! బయల్దేరదామా? మళ్ళీ రేపు ఫంక్షన్‌కి అందుకోవాలి' అన్నాడు వాళ్ళలో ఒక పెద్దమనిషి. అలాగేనన్నట్లు తలవూపాడు బోస్. వాళ్ళు విజయవాడ వరకూ ప్లేన్‌లో రిజర్వేషన్ చేస్తామన్నారు. అతనే వప్పుకోలేదు. వద్దన్నాడు.

'ప్లేన్ జర్నీ బోర్ కొట్టేసింది. ఈ కాస్తదూరం సరదాగా రులో వెడదాం' అని బోసు ప్రపోజు చేసేసరికి వాళ్ళు సంతోషంతో ంగీకరించి ఏ. సీ. ఇంపోర్టెడ్ కారు ఏర్పాటుచేసారు.

మిస్టర్ కే. ఎస్. ఎస్. సీ. బోస్ అసలుపేరు కొల్లి నేతాజీ భాస్ చంద్రబోస్. స్వగ్రామం విజయవాడకి దగ్గరే ఒక గ్రామం. తని తండ్రి కొల్లి వెంకట్రామయ్యగారికి కలిగిన నలుగురు కూతుళ్ళూ, యిదుగురు కొడుకులలోనూ బోస్ ఆఖరివాడు. ఆరడుగుల ఎత్తుగల భారీ విగ్రహాన్ని ఏ మిలిటరీ వాళ్ళో లేక ఆలిండియా సర్వీసు మీషన్ వాళ్ళో, కావాలంటే, కళ్ళకద్దుకుని టక్కున అపాయింట్ సుకునే అవకాశం వుంది. అదే జరిగితే, అతని ఈనాటి ఉజ్వల రిస్థితికి చాలా అన్యాయం జరిగిపోయేది. అతను కేవలం ఒక ఫీసర్‌గానే మిగిలిపోయేవాడు, అప్పుడు. ఈ వైభోగం, డబ్బూ, ష్ఠాపయన్నూ వుండేవేకాదు.

కేవలం అరవ్వాళ్ళకే కాదు తెలుగువాడికీ తెలివి తేటలు ంటాయి-అని ఋజువు చేయటానికి మనం ఒక బోస్‌ను చూపెట్టుకో చ్చు. ఇరవయి సంవత్సరాల క్రితం, తండ్రికి ఎదురు తిరిగి, తన టా తనుపంచుకుని తెగనమ్ముకుని, ఇవతలకి వచ్చి, చిన్న వ్యాపారం ట్టుకున్నబోసు, అనతికాలంలోనే బెజవాడలో మరికొన్ని వ్యాపారా లో చెయ్యి పెట్టి, మూడు పెద్ద పెద్ద బంగళాలూ, నాలుగు రైసు ల్లులూ, రెండు సినిమాహాల్సూ కట్టించాడు. నాలుగు పెద్ద బట్టల కాణాలు పెట్టాడు. కొన్ని లక్షల రూపాయల షేర్లు కొన్నాడు, ంపెనీల్లో.

జీవితాంతం వున్నచోటునే అంటిపెట్టుకుని పడివుండే తెలుగు ాడెప్పుడూ పొరపాటున అయినా బాగుపడిన దాఖలాలు లేవని, బోసూ న్నాడు. అంచాత, మకాంను ముందు హైదరాబాద్‌కి ఆ తర్వాత బొంబాయికీ మార్చి, స్టేటస్‌కి తగినట్లుగా వ్యాపారాల్నీ మార్చుకుంటూ పెంచుకుంటూ పోయాడు. సమయం విలువని తెలిసి కష్టపడినవాడి సంపాదనకు ఢోకా వుండదని తెలుసుకున్నాడు. అతని ఉజ్వల భవిష్యత్తుని వూహించిన ఒక పెద్ద గుజరాతీ సేట్, కులమత ప్రాంతా లతో తనకు విశ్వాసం లేదని ప్రకటించి, తనఏకైకకుమార్తె నందినితో పాటు, తన అతిపెద్దదయిన బిజినెస్ కాంప్లెక్సుని కూడా బోస్ చేతిలో పెట్టి భార్యతోసహా వానప్రస్థానానికి వెళ్ళిపోయాడు, ఇక చాకిరీ చెయ్యటం తనవల్ల కాదని ప్రకటించినవాడయి.

కలిసొచ్చే పెళ్లికి నడిచొచ్చే కొడుకుపుడతాడన్నట్లు, దేశంలో వున్న పెద్ద పెద్ద బిజినెస్ హౌవుస్‌లతో సంబంధాలతోపాటు, ఫారిన్ కంపెనీల్తో రిలేషన్స్ ఏర్పడి అతను పట్టింది బంగారమయింది. దేశం లోని పెద్ద పెద్ద ఫిలిం డిస్ట్రిబ్యూషన్ సర్క్యూట్లు అతని హస్తగత మయ్యేయి. ఫిలిం మాగ్నెట్‌లతోపాటు, సూపర్ ఫిలిమ్‌స్టార్సుకి అతను ఎంతో కావలసినవాడయ్యేడు. బోస్ లేకుండా ముఖ్యమయిన ఫిలిం ఫంక్షన్స్ జరగటం చాలా అరుదయింది. బోస్ దీ గ్రేట్ అంటే గొప్పవాళ్ళందరికీ అభిమానం.

బోస్‌కి నందినిద్వారా నలుగురబ్బాయిలూ, ముగ్గురమ్మాయిలూ పుట్టారు. ముగ్గురమ్మాయిల్నీ బొంబాయి, కలకత్తా, మద్రాసుల్లోని ముగ్గురు పెద్ద పారిశ్రామిక వేత్తల ముద్దుల కొడుకులకి ఇచ్చాడు. పెద్ద కొడుకులు ఇద్దరూ అమెరికాలోనూ, మూడోవాడు జర్మనీలోనూ, నాలుగోవాడు ఆస్ట్రేలియాలోనూ స్థిరపడిపోయారు. నందిని ఆరోగ్యం అంత మంచిదికాదు. తను ఎప్పుడూ ఏదో ఒక కంప్లయింటుతో బాధ పడ్తూ వుండేది. అందువలన ఆమెకు వున్న సమయం మొత్తం, డాక్టర్లతో, హాస్పిటల్స్‌తో, ఎయిల్‌మెంట్సుతోనే సరిపోయేది. తను దగ్గర వున్నా, లేకున్నా నందినికి ఏ విధమయిన లోటూ లేకుండా, తన స్థాయికి తగిన ఏర్పాట్లని పకడ్బందీగా చేసాడు బోస్.

తాము చేస్తున్న ఉద్యోగాల్ని వదిలిపెట్టి వచ్చిన అతని అన్నలు అయిదుగుర్నీ, బావలు నలుగుర్నీ వారివారి సంతానాన్నీ అందర్నీ తను నడుపుతూవున్న బిజినెస్‌లలో తలా ఒకవోటా పెట్టాడు. ముసలివారయి పండిపోయిన బోస్ తల్లిదండ్రులు మాత్రం ఆ వూరిని వదిలిపెట్టి రామని చెప్పి అక్కడే వుండిపోయారు. బోస్ అన్నలకీ, బావలకీ, వాళ్ళ పిల్లలకీ, ఆ పిల్లల పిల్లలకీ, అందరికీ బోసు మాట వేదవాక్కు. తామర తంపరగా పెరిగిన ఆ కుటుంబంలో ఎవరికి ఏ విధమయిన అవసరం ఏర్పడినా బోసుని సలహా అడగాల్సిందే. పర్సనల్‌గా సంప్రదించటం కుదరకపోతే, ఫోను మీదనో లేకపోతే టెలెక్సు మీదనో ఆ సంప్రదింపులు సాగవలసిందే. ఆ కుటుంబంలో బోస్ స్థానం అంత వున్నతమయినది.

అది చాలదన్నట్లు వ్యాపారాలలో రకరకాల ప్రాబ్లమ్సు వస్తూ వుంటాయి. చేసేవాడికి, పనికి కొదవేమిటన్నట్లు రోజుకి ఇరవైనాలు గ్గంటలూ వున్నా సమయం ఏ మాత్రం చాలదు బోసుకు. అందువలన బొంబాయిలో నారిమన్ పాయింట్ స్కైస్క్రేపర్‌లో అఫీసులో వున్నా, ప్రపంచంలో ఏమూల ఎక్కడ తిరుగుతూవున్నా, బోస్‌ని ఫోన్లూ, కేబుల్సూ, టెలిగ్రాంలూ, మనుషులూ, సమస్యలూ వదిలిపెట్టవు. సంవత్సరంలో మూడు వందల అరవయి ఐదు రోజులూ, రాకెట్‌లాగా

తిరుగుతూనే వుంటాడు. ఎదురయిన సమస్యల్ని తెలివితేటలనే కొత్త ఆటోమేటిక్ మెషిన్‌గన్‌తో గురిచూసి పేల్చి పరిష్కరిస్తూనూ వుంటాడు.

మెత్తగా రోడ్డుమీద దూసుకుపోతూవున్న ఏ. సీ. కార్లో కళ్లు మూసుకుని బ్యాక్ సీట్లోవాలి విశ్రాంతి తీసుకుంటూవున్న కే. ఎస్. ఎస్. సీ. బోస్ కి అలసట అన్పించింది. గతంలో అతనికి అనేకసార్లు అలా అన్పించింది గాని, ఆ అన్పించటాన్ని నిష్కర్షగా అవతలకి త్రోసి పారవేసాడు. కాని ఈసారి ఎందుకో గతకాలమె మేలువచ్చు కాలము కంటెన్ అన్న మాట అతన్ని పట్టుకుని వదల్టం లేదు. మనసు చాదస్తం మనసుది గదా! బొంబాయినుంచి బయల్దేరడానికి ముందు తన ఆంధ్రా ట్రిప్ సంగతి నందినితో చెప్పాడు బోసు.

'ఇప్పుడు అక్కడికి ఎందుకూ వెళ్ళటం? కాన్సిల్ చేసుకో రాదా?' అని హిందీలో అడిగింది నందిని.

'కాదులే' అమ్మా నాన్నలనీ ఒకసారి చూసివచ్చినట్టు వుంటుంది. వెళ్ళివస్తాలే' అని ఆమెకు నచ్చచెప్పాడు బోసు. నచ్చచెప్పటంలో అతను ఘనుడు. చివరికి నందిని ఆంగీకరించి – 'త్వరగా వచ్చేయండి' అని కోరగా అలాగే అని, ఆమెని నుదుటిమీద ముద్దుపెట్టుకుని వచ్చేసాడు బోసు. నందిని మంచి ఇల్లాలు. కాని పాపం జబ్బు మనిషి.

బెజవాడ దగ్గర కొందరు ధర్మాత్ములు కలిసి, ఒక పదెకరాల స్థలంలో ఒక కుష్ఠురోగుల ఆశ్రమాన్ని ఇటీవల ప్రారంభించారు. వాళ్ళకి బోసు గురించి తెలిసి అతన్ని విరాళ మడుగగా, పదిలక్షల రూపాయలు చెక్కు పంపించాడు బోసు. ఆ కృతజ్ఞతాభావం మనస్సుల్లో నింపుకుని, వాళ్లు ఆశ్రమ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించవలసిందిగా బోసుని కోరారు. వద్దు నాకు కుదర్దు అని అతను ఎంత చెప్పినా వాళ్లు వినిపించుకోక పదే పదే ప్రార్థించి, ఉడుంపట్టు పట్టారు. అందువలన అతనికి సరేననక తప్పలేదు. తప్పించుకోవటం కుదరలేదు.

గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్! వాటీస్ దిస్? సిల్లీ!

అవునా? కాదా?

కాదా? అవునా? ఈ మధ్య 'ఇది' అతన్ని తరచుగా తొలుస్తున్నది. కృష్ణనీరు పారుతున్న పంటకాలవల్ని అంటుకుని పెరిగిన తాటిచెట్ల వరుసలమాటున, మామిడి తోపుల మధ్యన, ఆ చిన్న గ్రామం. ఆ గ్రామంలో మధ్యతరగతి కుటుంబం అది. పెద్దపులిలాగ గాండ్రించే తండ్రి వెంకట్రామయ్యగారు, సీనియర్స్‌మని ఆధిక్యత చూపే అన్నలు, వస్తూ,పోతూ పుట్టింటినుంచిఎప్పుడూ ఏదో అందుకుని పోవాలని ఆరాటపడే అక్కలు, డాంబికంగా అల్లుడి దర్జా వెలగబెట్ జూసే బావలు, బంధువర్గం, ఎప్పుడూ కిటకిటలాడ్తూవుండేఇల్లు. గా వాటుకి సాగిన తన చిన్నతనం. స్నేహితులు. ఆటపాటలు. కాలవల్లో నీళ్ళలో బట్టలు విడిచేసి ఈతలు, పెద్దవాళ్ళు కళ్ళబడితే వీపుల పగలటాలు, స్నేహితుల్తో మామిడి తోటల్లో దొరబడి పిందెలు రాల్చటం, కోతికొమ్మచ్చి ఆటలు, వినాయకచవితికి చెరువులో దూ కలవ పువ్వులు తెంపుకురావటం, మునసబుగారి అమ్మాయి లలిత వయసు రాకపోయినా ఆ అమ్మాయిని ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకుని కలలు గనటం, తాటికాయల సీజన్లో పొలాలవెంట నడుస్తూ ఎవరూ చూడటంలేదనుకుని, గొంతెత్తి పాటలు పాడటం, అ ఎవరైనా విని నవ్వితే సిగ్గుపడి పోవటం, పరీక్ష తప్పుతున్నాడనీ, చదువురాని మొద్దనీ నలుగురూ దెప్పిపొడవటం, ఎదురు తిరిగి అంటే బాదటం, ఏడ్చిపారిపోయి ఒకపూట ఎవరికీ కనబడకుండా దాక్కోవటం, గుడ్లురుముతూ బెత్తం ఆడించే లెక్కల మాస్టారు, శుభ్రమయిన గాలీ, వెల్తురూ, ఎండా! చీమలు, దోమలు, బురద, దుమ్ము-ధూళికూడా.

ఇవన్నీ గత కాలానికి సంబంధించినవి. కొన్ని దశాబ్దాల క్రితమే అయినా- నిన్నా మొన్నా జరిగినట్లు అన్పిస్తున్నవి. స్పష్టంగా ఇంకా కళ్ళల్లోనే నిలుస్తూ వున్నవి.

నిరంతరం ప్లేను ప్రయాణాలు, ఎయిర్కండిషన్డ్ హోటళ్ళు, ఇంపోర్టెడ్ కార్లు, ఖరీదయిన భోజనం, విలువయిన సూటు, బూట్లు, గొప్ప గొప్ప బంగళాలు, గొప్ప మనుషుల్తో పరిచయాలు, వ్యాపారాలు- అరచేతిలో అన్నీవున్నా అనుభవించటానికి అరనిముషమన్నా తీరికలేని వ్యాపకాలు. విలాసంగా అనిపించే విరామం లేని నిత్య వ్యాపార వ్యవహారాలు, బిజినెస్‌లు. జీవితంలో ఉన్నతమయిన శిఖరాల్ని ఎక్కేడు బోసు. ఆ అవరోహణంలో ఎన్నో సమస్యల్ని ఎదుర్కొన్నాడు. ధైర్యంగా నిలబడి ఆ సమస్యల్ని పరిష్కరించాడు. ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని మెట్టుమెట్టుగా పైకి పైపైకి వెళ్ళాడు. శ్రమైకజీవిగా కొన్ని దశాబ్దాలపాటు విరామ మెరుగని పరిశ్రమ చేయటంవల్లనే ఈనాడు ఈస్థితికి చేరుకొన్నాడు. అయినా-ఉజ్వలంగా వెలిగిపోతూవున్న ఈ ప్రయోజకత్వం నీడలోనే స్పష్టాస్పష్టంగా — ఏదో వెలితి.

ఎక్కడో ఏదో వుంది.

అది ఏమిటి? నిర్వేదం! స్పష్టతలేని ఒక గాప్! కారణం అంతుబట్టదు.

గతకాలమె మేలు వచ్చుకాలము కంటెన్! ఈ మనస్సు ఒక మొండి కోతి!

వాట్ ? వై దిస్ సేయింగ్ ఈజ్ హంటింగ్ మీ ?!

వాటీజ్ దిస్ ? అండ్ హౌ ?...! అతిప్రయత్నంమీద ఆ
లోచనని విదిలించుకుని, కళ్ళు తెరిచి అవులించి వళ్ళు విరుచు
న్నాడు, బోసు యధాలాపంగా.

కలుక్కుమంది — ఎక్కడో వీపుమీద !

వెన్నులో ఏదో కలుక్కుమని అంది. బాధ, అయ్యో ! బాధ.

'అబ్బా!' మూలిగాడు బాధగా, బోసు. అప్పుడు కారు బెజవాడ ధుల్లో పరుగెడుతోంది, హంసలాగా.

'ఏంటిసార్ ! ఏమయిందీ ?' ఆదుర్దాగా అడిగాడు ఒకాయన, నుదిరిగి.

'ఏం లేదు. మంచి డాక్టరుంటే చూడాలి ఒకసారి. స్మాల్ బుల్' అన్నాడు బోస్.

'అలాగే సార్.'

హోటల్ రూంలో సోఫాకి ఆనుకుని కూర్చున్న బోస్ని రీక్షించి, ఆప్యాయంగా చిరునవ్వులు చిందిస్తూ డాక్టర్ అన్నాడు.

'మరేం లేదుసార్, జస్ట్ ఎగ్జర్షన్. అదే సర్దుకుంటుంది; ఇంజక్షన్ స్తాను' అని ఇంజక్షన్ ఇచ్చి అయిదు నిముషాలపాటు జాగ్రత్తలు ప్పాడు.

గట్టినేలమీద పడక, సాత్వికాహారం, వీలయినంత ఎక్కువగా శ్రాంతి తీసుకోవటం, మనస్సు వర్రీగాకుండా చూసుకోవటం, తిండి గ్గించటం, వగైరా..... వగైరా.....

'థాంక్యూ, డాక్.' అక్కడ్తో అతన్ని వదిలిపెట్టి, ఫీజు చ్చుకుని డాక్టర్ వెళ్ళిపోయాడు. బోసు నిట్టూర్చాడు. ఆశ్రమం ారంభోత్సవం ఘనంగా జరిగింది. అప్పుడు మాట్లాడిన నలుగురూ, సుయొక్క గొప్పతనాన్నీ, అతని వ్యాపారకుశలతనీ, అతని దయా ర్మ గుణాన్నీ, అతని దానశీలతనీ వేనోళ్ళ పొగిడారు. అందుకు ంతో సంతోషించి, ఆ ఆశ్రమానికి మరో అయిదు లక్షలు విరాళం కటించాడు, బోసు ఉదారంగా. చప్పట్లు మ్రోగాయి.

వాళ్ళని వదిలించుకుని, ఒంటరిగా, కారెక్కి ఆ వూరివయిపు యాణం సాగించాడు బోసు. దారిలో బాగా వర్షం పడింది. కారు ంతెన దగ్గర ఆగింది. అక్కడినుంచి మట్టిరోడ్డు. కారుని అక్కడే పెట్టుకోమని డ్రయివర్కి చెప్పి బూట్లు విప్పేసి, బురదలోనే నడక సాగించాడు బోసు. కష్టంగా వుంది. అలవాటు తప్పిపోయి చాలా ఏళ్ళయింది.

చీకటి పడ్తూవుంది. వూరి బయట మామిడితోట. తోట మధ్యలోనే చిన్న పెంకుటిల్లు. వరండాలో బుడ్డిలాంతరు వెలుగుతూ వుంది. దీపం ప్రక్కన వాల్చిన నులక మంచంమీద ఎముకలే మిగిలిన, మిగల ముగ్గిన పండులలాగా, ఇద్దరు వృద్ధ దంపతులు ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు. తను పుట్టి పెరిగిన ఇల్లు అదే! అప్పటికీ ఇప్పటికీ అది అట్లాగే వుంది. చీకట్లో అటువైపే నడిచివస్తున్న ఆకారాన్ని చూసి పనిమనిషి పలకరించాడు.

'ఎవరూ ? ఎవరండీ బాబూ ?'

'నేనే.' అన్నాడు బోసు.

'నేనే నంటే ?! పేరు లేదా? ఎవరివయ్యా నువ్వు? ఎందుకు అట్లా లోపలికి వస్తున్నావు? నీకు ఏం కావాలి?' అని అరుస్తున్నాడు, పనిమనిషి నూతిదగ్గరనుంచి.

బాగా దగ్గరకి వచ్చిన బోసుని గమనించి ముసలాళ్లు కబుర్లు ఆపేశారు. అనుమానంగా చూశారు. 'అమ్మా' నోరారా పిలిచాడు బోసు. ఆమె అతని కన్నతల్లి. ఆయన అతనితండ్రి.

'ఎవరు బాబూ నువ్వు?' ముసలాయన అడిగాడు. గుర్తుపట్టలా

'నాన్నా ! నేను నాన్నగారూ !'

'ఎవరూ ? సరిగా వినపడిచావదు బాబూ ! మాకు కనపడదు కూడా. ఎవరు నువ్వు ? నీకు ఏం కావాలి ?' వెంకట్రామయ్యగారు అడిగారు.

బోసుని పనిమనిషి గుర్తించాడు, చివరికి.

'చినబాబూ ! మీరా !'

'అవును. నేనే వెంకయ్యా. బావున్నావా?'

'ఆఁ ! రాండి...రాండి. కాళ్లు కడుక్కోండి,బాబూ' సంభ్రమంగా మర్యాదలు చేసాడు.

బోసు వచ్చాడని తెలిసి ముసలాళ్లు ఉబ్బితబ్బిబ్బయ్యారు. కొడుకుని పట్టుకుని కుశలప్రశ్నల వర్షం కురిపించారు: బిడ్డలు అందరూ రెక్కలు కట్టుకుని ఎగిరిపోగా, తాము వంటరితనంతో మిగిలి

పోయామని విచారించారు. అందర్నీ పేరు పేరునా అడిగి, కుశలం తెలుసుకున్నారు. మంచీ చెడ్డా అడిగారు. ఆప్యాయతని ద్రిమ్మరించారు.

అలానే ఆ ప్రక్కనే ఈతాకుల చాపమీద నడుం వాల్చి, వాళ్ళ ప్రశ్నలన్నిటికీ ఎంతో ఓపిగ్గా సమాధానాలు చెప్పాడు, బోసు. ఆ తర్వాత తమ వూరిని గురించీ, వూళ్ళో మనుషుల్ని గురించీ వాళ్ళ వాళ్ళ యోగక్షేమాలగురించీ, 'వాళ్ళని' తరిచి తరిచి అడిగి తెలుసుకొన్నాడు. వంటమనిషి అప్పటికప్పుడు వండితెచ్చిన ఆవకాయా, అన్నం, ఘుమ ఘుమలాడే నెయ్యి, గడ్డ పెరుగులతో భోజనం తృప్తిగా ముగించాడు.

అర్ధరాత్రయ్యింది. కబుర్లు పూర్తయ్యేసరికి. బోస్ మనసుకి కొంత రిలీఫ్ అన్పించింది. మరి ఇక టయింలేదు. బోసు లేచాడు. అమ్మనీ, నాన్ననీ జాగ్రత్తగా చూసుకొమ్మని వెంకయ్యకి హెచ్చరికలు చేసాడు.

'అమ్మా ! నాన్నా ! నేను వెళ్ళి వస్తానే.' అన్నాడు. ముసలాళ్ళు కలవర పడ్డారు.

'ఏమిట్రా బాబూ ? వెళ్ళటమేమిట్రా ? ఎక్కడికి వెళ్తావ్ అర్ధరాత్రి పూటా?!'

'నేను వెళ్ళాల్సిన దూరం చాలా వుందమ్మా. ఇంకా ఆరం లోనే వున్నాను.' నవ్వాడు బోసు. 'అదేమిటి నాయనా ?!' ముసలవ ఆదుర్దా ప్రకటించింది. 'అవునదేమిట్రా?' అన్నాడు ముసలాయ 'నాకు ఇంతకాలం నా గమ్యం ఏమిటో తెలియక పిచ్చిగా అలస ఎరుగని పరుగులు ఎన్నో దీసాను నాన్నా ! ఇప్పుడు నన్ను గురిం నేను తెల్సుకోవాల్సిన అవసరం నాకు తెలిసివస్తోంది. ఈ ఇంజన పాతబడింది. ఇక ఎంతకాలమో ఈ స్పీడుతో పరుగులెత్తలేదు. అం వలన నేను మళ్ళీ ఆలోచించుకుని నా జీవితానికి కొత్తబాటను వెతుక్క వాలనుకుంటున్నాను. నేను అతి త్వరలోనే మళ్ళీ వచ్చి మిమ్మల్నిద్దరి కలుస్తాను. నాన్నా, అమ్మ జాగ్రత్త. వస్తాను.' కన్నీళ్ళతో, మట్టిదా ఎక్కి బోసు బురదలో అడుగులు వేసాడు. అతని వీపు మళ్ళీ కలుక్క మంది. గట్టిగా అక్కడ చేతుల్తో నొక్కిపట్టుకుని ముందుకి సాగాడ


కే. ఎన్. ఎస్ సీ. బోసు.

చీకట్లో నీడలు

వనమాలి

నేను కోర్కెల్ని చంపుకోలేదు
అవి తీరలేదు కూడా.
చాలా కాలం
భయంకరమైన రెక్కలు విప్పి
నా తలమీద సుళ్ళు తిరిగాయి.
క్రమేపి క్షీణించి
నల్లచీమల బారులా
దిగంతం అవతలికి
నడిచి పోయాయి.......
ఇప్పుడు సూర్యాస్తమయం తర్వాత
సరుగుడు చెట్టులా అస్పష్టంగా ఉన్నాను.
దేన్నీ ప్రేమించలేను, ఎవరి ప్రేమ ఆశించలేను.
చెట్లనీడల్లో స్నేహితుల బృందం
శీతల జలాశ్రయంలా కనబడటం లేదు
నిశ్శబ్దంలో వెంటనడిచే మిత్రుడు
నిర్జీవమైన చేతికర్రలా నాతో అడుగులేస్తాడు
ఈ దేశస్థుల ఆక్రోశ వాక్యాల్ని మోస్తున్న
వీధుల వెంబడి గోడల్లా
ప్రేమించలేని ద్వేషించలేని
ఒక జీవితాన్ని నేను మోస్తున్నాను
నా రోజులు ఏ గమ్యం వైపుకీ
మాయమవడం లేదు
ఎవర జీవితానికి గమ్యంగా
అవక పోవడంలోనే ఉంది
నా బాధ్యత.

రియల్



(గత సంచిక తరువాయి)

5

శివరావు దద్దాలోరి పల్లెకు వచ్చి యిది మూడోరోజు. రామిరెడ్డి, వెంకటసామి మొదలైన పెద్దలంతా చేరి పట్నపోళ్లు పల్లెల్లో రెండురోజులు కదలకుండా వుంటే ఏమీ తోచక వెర్రెత్తిపోతుంది గనుక శివరావును ఈరోజు చిన్నాతో చెర్లోపల్లెకు వెళ్లి హాయిగా కాలక్షేపం చేసుకురమ్మని సలహాయిచ్చారు. అక్కడ సినిమాహాలున్నది, హోటలున్నది, హైస్కూలున్నది, కూల్ డ్రింక్స్ దొరుకుతవి. ఈమధ్యనే చిన్న ఎగ్జిబిషన్ కూడా వచ్చింది. కాబట్టి అక్కడికెళ్తే బాగా ప్రొద్దు గడుస్తుందని తేల్చారు.

వాళ్లు చెప్పిన ఆకర్షణలేవీ శివరావును ఆకట్టుకోలేదు - చిన్నా మాత్రం యివన్నీ కొట్టిపారేసి, శివరావును ఎలాగైనా మదనపల్లెదగ్గరి 'నారాయణస్వామి గుహకి' తీసుకెళ్లాలనే దృఢనిశ్చయంతో వున్నాడు.

ఏభైఏళ్లవయసుగల నారాయణస్వామి చిన్నాకి వేలువిడిచిన మేనమామ. పెళ్లీ, సంసారమూ లేదు. బాగానే చదువుకున్నాడు ఎం.ఏ. వరకూ. ఉద్యోగం, సద్యోగం చెయ్యకుండా తిరిగి, పరమ త్రాగుబోతై పోయి రంగూన్‌లో ఏడాది వుండి తిరిగి వచ్చాడు. అతనిలో ఏమి మార్పు ఎలా వచ్చిందో ఎవరికీ తెలీదు కాని అయిదేళ్ల క్రిందట మదనపల్లె దగ్గర్లోనే ఒక కొండ గుహలో చక్కగా గదిలాగా ఏర్పాటు చేసుకుని, అందులోనే నివసిస్తున్నాడు. త్రాగుడు పూర్తిగా ఒదిలేశాడు. అతనికి మనుషులంటే సరిపడదు. లేకుంటే గుహలో ఎందుకుంటాడు? అతను రేషనలిజంకు బద్ధవిరోధి. చాలా పుస్తకాలు చదివాడు. వాదనల్లో బహుమేటి. ఎప్పుడూ ఎదుటి వాళ్లను ఎద్దేవాచేస్తూ మాట్లాడే స్వభావం వున్నది. ముఖ్యంగా చిన్నాను చూస్తే ఎక్కడలేని సరదా పుట్టుకొస్తుంది. ఎప్పుడైనా బంధు బలగం ఏవైనా వస్తువులు ఆయనకు చేర్చిరమ్మని బలవంత పెట్టినప్పుడు తప్ప చిన్నా అతని దగ్గరకు వెళ్లడు - ఈ విషయాలన్నీ గుహకు వెళ్తూ దోవలో శివరావుకు చెప్పాడు చిన్నా.

మదనపల్లెనుంచి అనంతపురం వెళ్లే రోడ్డులో కొండల వరుసల్లో షుమారు ఎనిమిది కిలోమీటర్లు దాటాక ఎడమవైపుకు తిరిగితే అతి ప్రాచీనమైన స్థలపురాణంగల తెట్టు గ్రామంలో వేంచేసియున్న

శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం, దాన్నానుకునే ఎత్తైనదీ, బహు సుందరమైనదీ అయిన హార్సిలీకొండ, కొండదిగువలోనే శ్రీ జిడ్డు కృష్ణ మూర్తిగారి ఋషీవాలీ - దేనికదే సుప్రసిద్ధమైనది, దేనికదే విశిష్టమైనది. ఆ రోడ్డులో ఎడమవైపుకు తిరక్కుండా కుడివైపుకు తిరిగితే కనిపించే కొండలోనే నారాయణస్వామి గుహ.

గుహలోపల ఒక చిన్న గదిలాగా వున్నది. బయట రాతి కూసాలమీద చిన్న వసారా దించారు. దగ్గర్లో వున్న చెలమనుంచీ నీళ్లు తేవడానికీ, వంట చెయ్యడానికీ, ఇతర అవసరాలు చూడటానికి లంబాడీ కుర్రవాడొకడు వున్నాడు.

నారాయణ స్వామి పొట్టిగా, దిట్టంగా, చామనలుపులో వున్నాడు. చురుకైన చిన్న కళ్లూ, సన్నముక్కూ, సన్నని పొడవాటి పెదాల పైన సన్నని, నల్లని మీసకట్టుతో దక్షిణాదిన కన్పించే ముఖం అతనిది. బుద్ధిహీనమైన లోకాన్ని చూచి గేలిచెయ్యడానికి సిద్ధంగా వున్నట్లుంటుంది. మాటకు ముందుగా గట్టిదైన తెల్లని పలువరుసమీద పొడుగ్గా సాగుతుంది సన్నని పై పెదవి. దాన్లో ఎడమ సగం కొద్దిగా సాగి నాలుగోపంతు పలువరుసను చూపిస్తుంది. కుడిసగం మాత్రం హాయిగా పూర్తిగా సాగి ఆ వైపు పలువరుస యావత్తునీ చూపిస్తుంది. ఆ నవ్వులోని వైచిత్రి చూపరుల నాకట్టుకుంటుంది. కొందరికి ఆ నవ్వులో మంచి తెలివీ, జ్ఞానమూ కన్పిస్తవి. చిన్నాకి ఎద్దేవానే కన్పిస్తుంది. శివరావు అతన్ని చూసి 'అసాధ్యుడిలాగున్నాడు!' అనుకున్నాడు.

చిన్నా ఊరినుంచీ పట్టుకొచ్చిన సరుకులూ, సామాన్లూ ఒక మూలన పెట్టాడు. శివరావుకు మంచినీళ్లిచ్చాడు. ఒక గిన్నెలో నల్లగా నిగనిగలాడుతున్న అల్ల నేరేడుపళ్లు తెచ్చి నారాయణస్వామికిచ్చాడు.

ఆ నేరేడుపళ్లను చూచి "మా రెడ్డెమ్మ తల్లి పంపిందా?" అంటూ నవ్వినప్పుడు నారాయణస్వామి నవ్వులో ఎద్దేవా ఏ మాత్రం లేకపోగా నిండైన వాత్సల్యం తొంగిచూసింది.

కొన్ని పళ్లతీసి శివరావుకిస్తూ "మీరు మా రెడ్డెమ్మగుండు చూడటానికి విశాఖపట్నంనుంచీ వచ్చారా?" అనడిగాడు. "వీడు మిమ్మల్ని బలవంతాన యిక్కడికి లాక్కొచ్చివుంటాడు!" అన్నాడు చిన్నాని చూస్తూ.

శివరావు నవ్వివూరుకున్నాడు.

"మనిషి అంటే హేతుబద్ధంగా ఆలోచిస్తూ జీవించే జంతువనో, జీవి అనో అంటాడు యీ రేషనలిస్టు. మనిషి అంతమాత్రపువాడే అయితే లోకంలోని అనంతకోటి జనుల్లో ప్రతిఒక్కడూ 'నే' అంటూ ప్రత్యేక వ్యక్తిత్వం ఎలాపొందుతున్నాడు? ఇంత వైవిధ్య ఎలావచ్చింది?

బ్రతుకుగురించిన ఇచ్ఛ, లోపల్నుంచీ తోసుకొచ్చే కోరిక అనుభవాల్ని గురించిన కాంక్షలు - యివే మనిషి శీలాన్ని రూపొం స్తున్నవి! వాటికి తగినట్లుగానే మనిషి తన ఆలోచనలనల్లుకుంటున్నాడ ఆలోచనా విధానానికి మూలం కాంక్షఅనీ, మానసిక చైతన్యాని మూలం ప్రవృత్తి అనీ నిశ్చయంగా చెప్పవచ్చును! మనిషి వ్యక్తిత్వపు పరిధినుంచీ, స్వార్థ ప్రవృత్తినుంచీ బయటపడగల బు అయితేతప్ప సామాన్య మానవుడు యీ బంధంనుంచీ తప్పించుకోలేడ తన ఆలోచనలను తాను హేతుబద్ధంగా నడుపుకొని అవి ప్రసాదిం బుద్ధి, చైతన్యాల వెలుగులో తన శీలాన్ని మలచుకోగలనని అ కోవటం పొరపాటని ఫ్రాయిడ్ ఋజువు చేసాడు. ఆ పని చెయ్యబోం ఓడిపోయినవారేగదా అతని పేషంట్లు! వేలమంది మానసిక రోగు మీద పరిశోధనలు చేసి, చేసి తన సిద్ధాంతాన్ని తయారు చేశాడ ప్రయోగఫలితాలు ఆతనికి సర్టిఫికెట్లనే యిస్తున్నవి. 'మనిషి ప్రవృ అన్నది నీతికీ, తర్కానికీ సహజంగా కట్టుబడివుండే తత్వం గల అన్న హేతువాద విశ్వాసాన్ని అతని శాస్త్రీయ దృక్పథం కొట్టి పా సింది. ప్రవృత్తియొక్క స్వరూపంతో నీతికీ, తర్కానికీ సంబంధ లేదనీ అది వుత్త పొగరుబోతు, తిక్కమాలోకం అనీ; నీతి,నియమాలు హేతుబద్ధతా దాని పైపై వేషమేనని తేల్చాడు! మనిషి ఒక అపా జలరాశి అయితే దాని పైపై నురగ మాత్రమే ఈ మానసిక చైతన్య ఎంత గొప్ప సిద్ధాంతానికైనా వెనుక దానిని నిర్వచించినవారి ప్రవృ కీలకంగానే వుంటుంది! అందుకే తత్త్వశాస్త్రాలంటేనూ, సిద్ధాంత లంటేనూ, వాటిని పట్టుకు ప్రాకులాడే వాళ్లంటేనూ నాకు మహ చీకాకు!

"నిర్దిష్టమైన లక్ష్యాలతో హేతుబద్ధంగా ఆలోచించి ఆ ప్రకార జీవించే జంతువే మనిషి అన్న సిద్ధాంతం రూసో కాలంలో జబ్బు పడి, కాంట్ కాలంలో మంచంపట్టి, షోపెన్ హావర్ కాలంలో చచ్చూరుకుందన్న మాట వీడింకా వినలేదుమరి!" అతని నవ్వు మ ఎక్కువ వంకరగా సాగింది. మరింత హేళనని గుమ్మరించింది.

చిన్నా శివరావువైపు నిస్సహాయంగా చూశాడు. తాను చెప్ప లేకుండా వున్న గట్టి సమాధానం ఏదో శివరావు చెప్పాలన్న అభ్యర్థన ఉన్నదా చూపులో. కాని శివరావు ఏమీ మాట్లాడకుండా వింటూ వుం పోయాడు.

అంతశ్చేతన గురించి తెలుసుకుంటే సత్యం అందుతుందని నేటి ఫెనామినాలజీ అంటున్నది. దానికి రాజయోగధ్యాన పద్ధతికి దూరప

బంధం లేదంటారా? ఇహ అందులోంచీ పుట్టుకొచ్చిన ఎక్సిస్టెన్షియ ం మనిషి ఏకాకి అంటూ మన మామూలు దేవుణ్ణి తోసిపారేసి; మనిషి టరి తనాన్ని గుర్తించి; అతను తన జీవితానికి అర్థం తానే వెతుక్కో లనీ, తనవైన విలువల్ని తానే నిర్మించుకోవాలనీ తీర్మానించి; నిషికి అనంతమైన స్వేచ్ఛనీ, అనంతమైన బాధ్యతనీ కూడా యిచ్చి తనికి పట్టం కట్టిన నిజమైన మానవతావాదం కదా! అది సంఘాన్ని ్వతంత్రులైన వ్యక్తుల సమూహంగా గుర్తించింది గాని 'సంఘమే త్యం, మనిషి బానిస' అనడాన్ని నిరాకరించింది! పదార్థాన్ని త్యంగా స్వీకరించి గొప్ప శాస్త్రాన్ని తయారు చేసి, సాంకేతిక ంగంలో అఖండ విజయాల్ని సాధించి, సాధించి ఆఖరికి భౌతిక ్త్రం గుర్తించింది - భౌతిక పదార్థానికి మూలంగా వున్నది ్తి అనీ, దానిలో అనిశ్చితతత్త్వం వుందనీను! భావాతీత ధ్యానానికి పంచ వ్యాప్తంగా ఎంత ప్రాచుర్యం వచ్చింది! శాస్త్రీయమైన రిశోధనలు దాని సత్ఫలితాలను ధృవపరచినవి గదా!

వ్యక్తి - శక్తి - చేతన అన్నవాటికి ప్రపంచం నలుమూలల నుంచీ ఏక కాలంలో యింత గుర్తింపు రావటం, ఆత్మబోధకోసం యిన్ని ప్రయత్నాలు జరగటం —— ఇవేమీ గుర్తించకుండా ఎప్పటిదో పద్ధెనిమిదో శతాబ్దపు హేతువాదాన్ని పట్టుకుని ఊరేగటం వీడికి గొప్ప ఆధునికతగా వున్నది! హేతువు పరిమితులు నిర్ణయింపబడి, బుద్ధి వ్యాపారం దర్శనాలకు వస్తువైపోయి ఎంత కాలమైంది!

ఇవేవీ తెలియకుండానే మానవజాతి సాధించిన విజ్ఞానమంతా పీడిసొత్తే అయిపోయినట్లు ఎగిరి ఎగిరి ఆఖరికి తనంత మేధావిలేడని నమ్ముతున్నాడు! అందుకని అప్పుడప్పుడు 'కాస్త చదివి, తెలుసుకోరా!' అని చీవాట్లు పెడుతుంటాను లెండి! అన్నాడు నారాయణస్వామి.

చిన్నూ మొహం చూస్తే జాలేసింది శివరావుకు.

"ఆ వయసులో వాళ్ళ ఆలోచనా ధోరణికీ, ప్రవర్తనకీ మూల మైన ప్రవృత్తి - అది కేవలం తెలుసుకోవటం కాదు - అది తిరుగు బాటు తత్త్వం. అది సహజమేకదా ఆ వయసుకు!" అని నవ్వాడు.

"బాగా దెబ్బతీశారు నామీద!" అన్నాడు నారాయణస్వామి నవ్వుతూ.

"ఇంతకూ మీరు దేన్ని నమ్ముతారు?" అన్నాడు శివరావు.

"నన్ను! నన్ను తప్ప దేన్నీ నమ్మను!" అని గట్టిగా నవ్వాడు నారాయణస్వామి.

6

ఇంతలో ఒక కుటుంబం గుహముందుకు వచ్చి ఆగారు. సంచీలో నుంచీ పళ్లూ, పూలూ తీసి నారాయణస్వామి పాదాలముందుంచారు. భక్తితో కళ్లుమూసుకుని నమస్కారాలు చేసుకున్నారు.

"కుంకుమైనా, విభూతి అయినా వుందా సామీ?" అడిగింది గృహిణి.

నారాయణస్వామి వ్రేలితో ఒక మూలకు చూపాడు. భార్యా భర్తలిద్దరూ అటువైపు వెళ్లి ఒక మూకుట్లోంచీ కుంకుమ తీసు కున్నారు. అందర్నీ అడిగి హడావుడీ చేసి ఒక కాగితమ్ముక్క సంపాదించి కొంచెం కుంకుమ అందులో పొట్లం కట్టుకున్నారు. నేల మీద కూర్చుని చూస్తున్న తమ పసిపాప ముఖాన కాస్త కుంకుమ అంటించారు. ఈ తంతు అంతా పూర్తయ్యాక నారాయణస్వామికి భక్తితో నమస్కరించి ఆకాశంవైపు చూసి లెంపలు వేసుకున్నారు. గృహిణి నమస్కార ముద్రతో మూడుచుట్లు తిరిగి ప్రదక్షిణ చేసుకుని కూర్చుంది.

తల్లి ప్రక్కన కూర్చోగానే క్రింద కూర్చుని వున్న పసిపాప నవ్వుకుంటూ లేచింది. మెల్లగా ముందుకు ఒక్క అడుగువేసి చతికిలబడి పోయింది. దెబ్బతగిలిందేమో ఏడవటానికి సిద్ధపడుతూ ముఖం చిట్లించింది. కాని అమ్మా, నాయనా తనను చూసి నవ్వటం చూచి తానూ నవ్వేసింది. మళ్లీ లేచింది. మళ్లీ పడ్డది.

అందరూ మాటలాపేసి ఆ పాప ప్రయత్నాల్ని చూస్తూ వుండిపోయారు. కొంతసేపు చూసి నారాయణస్వామి అన్నాడు: "చిన్నూ, ఆ పాప లేచి నడవాలని ప్రయత్నిస్తున్నది, చూడు! అందరు మనుష్యులూ లేచి నిల్చుని అడుగుతీసి అడుగువేస్తూ ముందుకు కదుల్తున్నారు. నేనూ అలానే లేచి నిల్చుని వాళ్ళలాగే అడుగుతీసి అడుగు వేస్తే ముందుకు వెళ్లొచ్చును! అన్న హేతుబద్ధమైన ఆలో చన ఆ పాపకు లేదు. కాని అటువంటి ఆలోచన వుంటే ఎలా ప్రవర్తి స్తారో అలాగే ప్రవర్తిస్తున్నది. నిజంగా బుద్ధి పూర్వక లక్ష్యం లేకున్నాకూడా, అలాటి లక్ష్యం వున్నట్లు ప్రవర్తించడాన్నే సహజ ప్రేరణ అనీ, ఇన్‌స్టింక్ట్ అనీ అంటారు. హేతుపూర్వకమైన ఆలోచనకంటే అదే బలవత్తరమైనది. అదే మనిషినీ, జాతినీ ఒక తీరున నడిపించేది.

మనిషిలో పుట్టే ఈ ప్రేరణని అర్థం చేసుకోవడానికీ, అర్థం చేసుకోవడంద్వారా దాన్ని కొంత క్రమబద్ధం చెయ్యడానికి మనిషి లోని హేతుత్వం ప్రయత్నిస్తుంది. దాని ప్రయోజనం అంతవరకే!... యిదే షోపెన్ హోవర్ మొదటగా చెప్పి నిరూపించిన విషయం!"

నారాయణస్వామి మాటల్ని నవ్వు ముఖాల్తో శ్రద్ధగా విన్నారు దంపతులు. తమ సంపూర్ణమైన ఒప్పుదలను తెలియజేస్తూ ఉమ్మడిగా తలలూపారు.

"కాసిని చల్లటి మంచినీళ్ళిప్పించు సామీ !... మాకు మల్లే వచ్చిన భక్తులు కూర్చోవటానికి కాసంత పందిరీ, తాగటానికి నీళ్లూ ఏర్పాటు చేస్తే తమరిని బాధించకుండా నమస్కారం చేసుకుని వెళ్లి పోదుము గదా, సామీ" అన్నాడు గృహస్థు.

చిన్నా లేచి చెంబుతో కుండలోని చల్లని నీళ్లు తీసి వాళ్లకు గ్లాసుల్తో అందించాడు. వాళ్లిద్దరూ తృప్తిగా నీళ్లు త్రాగి, పిల్లకు త్రాగించి, ఆ నీళ్ల చేతుల్తోనే ముఖాలు తుడుచుకున్నారు.

"రెడ్డెమ్మగుండు చూసుకున్నాం. తెట్టు వేణుగోపాలసామిని దర్శించుకుందామని యిటు వచ్చాం. మా పుణ్యాన మీ గుహ కంట బడ్డది. దర్శనం చేసుకున్నాం. ఇహ పోయొస్తాం సామీ !" అని సెలవు పుచ్చుకుని వెళ్లిపోయారు.

"ఎక్కడో మూలన కూర్చుని సొంత విలువలు వెతుక్కునే వాళ్లని ఎంత గౌరవిస్తారో చూడండి మన ప్రజలు." అంటూ శివరావుని చూసి వ్యంగ్యంగా నవ్వాడు నారాయణస్వామి. "నేనూ దేవుణ్ణి చూడ లేదు. చూడనిదాన్ని నమ్మే గుణమూ లేదు. కాని యిట్లా వచ్చేవాళ్లు, పాపం, ఆ నమ్మకం లేకపోతే బ్రతకలేరు అందుకని ఆ కుంకం తెప్పించిపోశాను.... ఇంకొన్నాళ్లకి భక్తుల సౌకర్యార్థం – ఇంతకు ముందు వాళ్లు కోరినట్లు – ఇక్కడొక మఠం వెలిసినా ఆశ్చర్యం లేదు !" అన్నాడు జరిగిన దానికి సంజాయిషీ చెప్తున్నట్లు.

శివరావు నవ్వాడు.

చిన్నా కోపంపట్టలేనట్లు ముఖం మాడ్చుకున్నాడు.

వాళ్లిద్దర్నీ పరిశీలనగా చూసి నారాయణ స్వామి గంభీరంగా అన్నాడు: "కాని వాళ్ళని చూసి నవ్వాల్సినదానికంటే మనకు అసూయ పడాల్సిందే ఎక్కువుంది. ఎందుకంటే, జీవితంలో మనం యింత పరిణతి చెందిన మేధతో సాధించలేని తృప్తినీ, శాంతినీ వాళ్లు ఆ జీవన విధానంలోనుంచీ పొందుతున్నారు. మనకు పుక్కిటిపురాణాలుగా కన్పిస్తున్నవే వాళ్లకు మానవ జీవితానికి అర్థమూ, భాష్యమూ చెప్తున్నవి !... అట్లాగని మనం కాలాన్ని వెనక్కు తిప్పలేము, మన బ్రతుల్ని వెనకటి కాలానికి మరలించుకోవటమూ వాంఛనీయం కాదు ! ...వాళ్లని అర్థం చేసుకోవడమే మన పరిణతి !"

"ఇట్లా కారణాలు చెప్పుకుంటూ మానవజాతిని యింకా యిం మౌఢ్యంలో వుంచెయ్యాలనుకోవడం దారుణం !" చీకాకుగా, కోపం అన్నాడు చిన్నా.

"ఏమిటో అంతదారుణం ?" వెక్కిరింపుగా అన్నాడు నా- యణస్వామి.

"ఏమిటా ? ....మానవత్వపు విలువలు వికసించటంపో: మూర్ఖత్వమూ, అజ్ఞానమూ ప్రబలిపోతవి యిటువంటి మౌఢ్యం వలన అన్నాడు చిన్నా.

"మానవతా భావపు పునాది హేతువాదంలో వున్నదా ? మాన వతా భావం అంటూ ఉన్నచోట అది మనిషి స్వభావంగా, ప్రవృత్తి గానే వుంటున్నది....దాన్ని వికసింపజేసే తత్త్వం తర్కజ్ఞానంలో లేదు. అది హేతువాదం వల్ల రాదు. అటువంటి ప్రయత్నానికి జన్మ స్థానం హృదయమేగాని మేధ కానేకాదు !" అన్నాడు నారాయణ స్వామి.

"మీరు చెప్తున్నది ఒక పద్ధతి భాష్యం!" అన్నాడు శివరావు తటస్థంగా.

నారాయణస్వామి శివరావును చురుగ్గా చూశాడు. "అన్ని శాస్త్రాలూ, సిద్ధాంతాలూ మీరు చెప్పినట్లు ఏదో ఒక పద్ధతి భాష్యాలే! అంతకంటే గొప్ప సత్యాలేమీ కావు !... చుట్టూ కన్పిస్తున్న ప్రపం చానికీ, తాను లోనౌతున్న అనుభవాలకూ తనకు సంతృప్తినిచ్చే అర్థం చెప్పుకోవటానికి సహాయపడుతుంది హేతుత్వం. దాని పరిమితి అది. అంతే కాని చుట్టూ వుండే ప్రపంచాన్ని అది సృష్టించలేదు. అనుభవాలను అది పుట్టించలేదు ! భౌతికస్థాయిలో అది చాల ఉప యోగ కరమైనది. కాదనటంలేదు. కాని మనిషి ప్రవృత్తిలో దాని పరిధి చిన్నది. మనిషి స్వభావతః స్వతంత్రుడు. అతని సహజ ప్రవృత్తులే అతనికి గీటురాయి. స్వేచ్ఛలో తనదైన అనుభవంద్వారా తప్ప ఎదగలేని స్వభావం కలవాడు. అతన్ని హేతుత్వం మలచలేదు ! మార్చనూలేదు !" అన్నాడు.

"స్వేచ్ఛ ! దేనికి స్వేచ్ఛ ? అజ్ఞానంలో కూరుకుపోయి భావ దాస్యంలోనూ, భౌతిక దాస్యంలోనూ కొట్టుమిట్టాడటానికా స్వేచ్ఛ ? స్వేచ్ఛ ఎవరిక్కావాలి ? కడుపు నిండనివాడికి దానితో పనిలేదు. కడుపు నిండినవాడు తీరిగ్గా కాళ్లు బారచాపుక్కూర్చుని మనస్సు, తృప్తి, అనుభూతి అంటూ కబుర్లు చెప్పుకోటానికి పనికొస్తుంది,

ంతే!... అసలు స్వేచ్ఛ అనేది ఎక్కడుంది? దాన్ని నిలుపన్న వ్యవస్థ ఎక్కడుంది? పాత వ్యవస్థలో పాదుకుపోయిన నస్సు దానితాలూకు దాస్యాన్నే స్వేచ్ఛ అంటుంది!" స్వేచ్ఛన్న పదం తనకు సరిపడని విషయమైనట్లు కోపంగా, ఆవేశంగాన్నాడు చిన్నా.

ఆ ఆవేశానికి పగలబడి నవ్వాడు నారాయణస్వామి.

"శరీరమూ, మనస్సూ రెండూ కలిస్తేనే మనిషి! శరీరమెంత ౖజమో, కన్పించనిదైనా మనస్సూ అంత నిజమే! రెండింటికీ దేని వసరాలు దాని కున్నవి...నీవు ఇన్నాళ్లకి ఒక తెలివిగల మాట హట్లాడావురా చిన్నోడా! పాతవ్యవస్థలో పాదుకుపోయిన మనసు ౖని తాలూకు దాస్యాన్నే స్వేచ్ఛగా భ్రమిస్తుంది! భవిష్యత్తును హరించిన కొత్తకలల్లో పాదుకున్న మనస్సు ఆ కలలకు చేసే వాస్యాన్నే స్వేచ్ఛగా భ్రమిస్తుంది. మనస్సు లక్షణమే అది! ఎప్పటికప్పుడు ఈ సంకెళ్లను విరగ్గొడుతూ పోవటమే అది అనుభవించగల స్వేచ్ఛ!"

శివరావు ఆసక్తితో గుహనంతా కలయజూశాడు. అతనిచూపు ఒక మూలన షెల్ఫులో వున్న పుస్తకాలమీద పడ్డది. అవి పాతబడిపోయిన పుస్తకాలుగా తోచలేదు. కొత్త అట్టలు పలురంగుల్లో వెలుగుతున్నవి. అన్నిటికంటే పైన నల్ల అట్టమీద ఎర్రని అక్షరాల్తో వున్న లావుపాటి పేపర్ బాక్‌ను చూసి దగ్గరికెళ్లాడు. అతనను కున్నట్లు అది 'ది డాన్సింగ్ వూలీ మాస్టర్స్'. దాని ప్రక్కన ఆర్థర్ కోస్లర్ వ్రాసిన పుస్తకం వుంది.

"ఋషివాలీ మా ఎదురుగానే వుంది కదా, ఈ పుస్తకాలు అక్కడి మిత్రులు తెచ్చి యిస్తుంటారు" అన్నాడు నారాయణస్వామి.

"విజ్ఞానం ఉరుకులూ పరుగుల్తో ముందు కెళ్తోందిగదా! మా చిన్నా పని లేకుండా ఖాళీగావున్నాడు కదా అని యిక్కడకు వచ్చి ఈ పుస్తకాలు చదవరా అని చెప్తుంటాను. వాడు వినడు...భౌతికం అన్న పదాన్ని మహా ఆత్మీయంగా ఎంచుకుని, ప్రాణప్రదంగా ప్రేమించి, అందరిమీదా బ్రహ్మాస్త్రంలా ప్రయోగిస్తుంటాడులెండి. వాడి అసలు రూపం చూడాలంటే యిక్కడ కనపడదు. వాడితోటివాళ్ళదగ్గర చూడాలి!...అసలు భౌతికం అన్న పదానికి అర్థంతెలుసేమిట్రానీకు... పదార్థాన్ని శక్తిగానూ, పదార్థంగానూ కూడా దర్శించుకోవచ్చునని శాస్త్రం ఋజువుపరిచాక భౌతికం అన్నపదానికి అర్థమేమారిపోయిందిగదా! పంచేంద్రియాలు గ్రహించగల స్థూలపదార్థంగా ఆరంభమై, నిశ్చితమైన శాస్త్రీయసూత్రాలకు కట్టుబడివుండే సూక్ష్మపదార్థంగా విస్తరించి, ఈనాడు అనిశ్చితమూ, స్థూలప్రపంచపు శాస్త్రీయసూత్రాలకు కట్టుబడనిదీ అయిన శక్తిగా గుర్తింపుపొందిన యీ 'భౌతికం' బ్రహ్మపదార్థం అయిపోయిందికదా!" అని శివరావువైపు తిరిగాడు.

"మీరుబాగా చదువుకున్నవారు. సబ్‌అటామిక్ ఫిజిక్సూ, క్వాంటం మెకానిక్సూ ఆవిర్భవించాక తత్త్వశాస్త్రంలో భౌతికశాస్త్రం భాగం అయింది కదా! మనసుకీ, విశ్వానికీ మధ్యనుండే అవినాభావ సంబంధం, నీవు గమనించినంతనే మారుతూవచ్చే విశ్వం - ఇంత వరకూ పురాణాలను పుక్కిటిపురాణాలుగా చేసిన శాస్త్రవిజ్ఞానం యిప్పుడు ఆ పురాణాలనే చప్పిడి పురాణాలుగా మార్చేంత అద్భుత గాథగా రూపొందింది!

"క్వాంటం ఫిజిక్సూ, ష్రోడింగర్ ఈక్వేషనూ, బ్లాక్‌హోల్సూ, క్వాసార్సూ అంటూ ప్రయాణిస్తున్న భౌతికశాస్త్రం నెగెటివ్‌టైంనీ, అనేక దేశ కాలాల్లో ఒకేమనిషి ఒకేసారి వుండటం సాధ్యమేనన్న అనుమానాల్నీ చూపుమేరలోకి తెచ్చిందంటే- తర్వాత రాబోయే సిద్ధాంతం అద్వైత వేదాంతమూ, ఆదరణ పొందబోయే సాహిత్యం జ్ఞాన వాశిష్ఠమూ, త్రిపురా రహస్యమూ కావచ్చు!" అన్నాడు.

శివరావ్ నవ్వాడు. "ఈ శతాబ్దపు ప్రారంభంలో జార్జి శాంతయానా అన్న దార్శనికుడు ఈ విషయంగురించి చక్కగా చెప్పాడు. ప్రవృత్తి అన్నది హేతుబుద్ధికి శత్రువు కాదన్నాడు. సహజ ప్రవృత్తులతో సంబంధంలేని ఆలోచన మనిషిని పిచ్చివాడిగా చేస్తుంది. ఆలోచనతో సంబంధంలేని ప్రవృత్తులు మనిషిని జంతువుగా దిగజారుస్తవి. ఈ రెండింటి కలయికేమనిషి. సహజప్రవృత్తులు మానసిక చైతన్యపు పరిధిలోనికివచ్చి సామరస్యం పొందటమే హేతుబుద్ధి అన్నాడు.

"శాస్త్రీయవిజ్ఞానం అంటే మనిషి అనుభవంలో కన్పిస్తున్న కొన్నినియతుల్ని క్రోడీకరించటం మాత్రమేననీ, ప్రపంచాన్ని శాసించే అనుల్లంఘ్యమైన చట్టాలుకావనీ అతనికి బాగాతెలుసు. అయినాకూడా బుద్ధి, ఆదిసాధించే విజ్ఞానం మాత్రమే మనిషిని ముందుకు తీసుకెళ్లగల శక్తికలిగినవని అతని నమ్మకం."

"అతను భౌతికవాది. మనిషిలోపుట్టే ప్రతిఊహకీ, చలనానికీ చైతన్యానికికూడా ఏదో భౌతికమైన హేతువు వుంటుందని అతని

విశ్వాసం. మానసిక పరిణామాలకు మూలకారణాలైన భౌతిక నియమాలను కనుక్కున్నప్పుడే మనస్తత్వశాస్త్రం సాహిత్యస్థాయినుంచీ విజ్ఞానశాస్త్రపు పరిధిలోనికి వెళ్ళగలదని అన్నాడతను..."

శివరావు చెప్తుంటే ఆత్రంగా, ఆబగా ముందుకు వంగి వింటున్నాడు చిన్నా. అతని ముఖంలో తృప్తి, గర్వం తొంగి చూస్తున్నాయి.

నారాయణస్వామి నవ్వాడు. మీరు పరిశోధనలు సల్పుతున్న పేరా సైకాలజీ ప్రాథమిక స్థాయిలో కార్యకారణ సంబంధానికి లోబడి వున్నట్లు కన్పిస్తుంది. కాని మరెన్నో విషయాల్లో దాన్ని దాటిపోయింది.

"కార్ల్‌యుంగ్ అన్న ప్రఖ్యాత మనస్తత్వ శాస్త్రవేత్తచే ప్రతిపాదింపబడి, ఆర్థర్ కోస్లర్ ప్రచారంలోకి తెచ్చిన 'సింక్రోనిసిటీ' ఒక ఉదాహరణ. ఈ కాకతాళీయ న్యాయంలో కాకి తాటి పండుమీద వాలబోతూ వుంటుంది. తాటిపండు రాలడం ప్రారంభిస్తూ వుంటుంది. కాకి వాలబోతున్నదని తాటిపండుకి తెలుసా? తెలిసే రాలడం మొదలెట్టిందా? ఎవరూ ఋజువు చెయ్యలేని విషయం. ఆ ఋషీవాలీలో సుందరం గారున్నారు. అతనికి నాదగ్గరకు రావాలన్న ఊహ కల్గింది. నాకు అకారణంగా అతని గురించిన ఆలోచన వచ్చింది. కొద్దిసేపట్లో అతను నాదగ్గరకు వచ్చాడు. నా ఊహ అతని రాకను గాని, అతని ఊహ నా ఆలోచనను గాని ప్రభావితం చేసిందనటానికి ఋజువుండదు. ఇక్కడ కార్యకారణ సంబంధం ఎలా అన్వయించాలి? అతని రాక జరుగబోతున్న విషయం. అది అతన్లోనూ, నాలోనూ కూడా ప్రతిఫలించింది! అనుకోవాలి...... గమనించే దృష్టి వుంటే ఇటువంటి ఉదాహరణలు ఎన్నో నిత్యజీవితంలో అనుభవంలోకి వస్తూనేవుంటవి... పాత కాలంలో దయ్యాలూ, భూతాలూ లాగా! అవి ఉన్నాయని నమ్మిన కాలంలో ఉన్నట్లు నిదర్శనాలు కన్పించాయి. లేవని నమ్ముతున్న కాలంలో లేనట్లు ఋజువులు కన్పిస్తున్నాయి! దృక్కోణం మారినప్పుడు వాటి ఉనికీ మారిపోతూ వుంటుంది! ప్రయత్నిస్తే ఏ సందర్భంలోనైనా కార్యకారణ సంబంధం కన్పిస్తుంది...... నిజానికి యీ కార్యకారణ సంబంధం శాస్త్రీయ విజ్ఞానంతోపాటు, మారుతున్న దృక్పథంతోపాటు రూపొందుతూ వస్తున్న ఒక భావనే గాని అంతకుమించినది కాదు! హేతువాదం కూడా వీటితోపాటు పరిణామం చెందుతూ రూపొందుతూ వస్తున్న ఒక ఉద్యమమే.

"అట్లాగన్నానని నేను హేతుత్వాన్ని చిన్న చూపు చూస్తున్నాననుకోకండి. కీకారణ్యం లాంటి జీవితంలో మనిషికి కన్పించే మార్గమే హేతువు! స్థూలప్రపంచంలోనూ, లౌకిక జీవితంలోనూ దాని ప్రభావాన్ని ఎలా నిరాకరించగలను?!

"మీ మాటల ధోరణి బట్టి నేను ఊహించుకున్నాను; నే హేతువాదానికి వ్యతిరేకిననీ, ఛాందసుణ్ణనీ మా చిన్నా మీకు చె వుంటాడు. 'నేను హేతువాదిని' అంటే అందులో 'నేను' అన్నప నాకు ముఖ్యం. హేతువాదం అన్నపదం వాడికి ముఖ్యం. అదీ తేడ

"హేతువాదాన్ని బుజాన్నేసుకు తిరిగేవాళ్ళు ఒక్క విషయ గమనించాలి. శాస్త్రవిజ్ఞానం కేవలం వ్యక్తి హేతుత్వం చేసే ప్రయత్నానికి ఫలితమే అన్న భ్రమ తొలగాలి. విప్లవాత్మకమయిన భౌతిక గణిత శాస్త్ర రహస్యాలు వ్యక్తుల ప్రయత్నపూర్వకమైన ఆలోచనల్నుంచీ పుట్టలేదు! ఆలోచించి, ఆలోచించి ఒదిలేశాక నిద్రలోనుంచీనో మరో అసంకల్పిత భాగం నుంచీనో వచ్చిన వెలుగులే అతిముఖ్యమై సిద్ధాంతాలుగా రూపొందాయి. హెల్‌మ్ హోల్‌ట్‌స్ అన్న ప్రఖ్యా భౌతికశాస్త్రవేత్త తనకు క్లిష్ట సమస్య ఎదురైనప్పుడు దాన్నిగురించి విషయమంతా క్షుణ్ణంగా చదివేవాడట. ప్రయత్నపూర్వకంగా ఎంత ఆలోచించినా రాని సమాధానం షికారుకెళ్తున్నపుడో, స్నానం చేస్తున్నపుడో అప్రయత్నంగా మనసులోకొచ్చేదని గుర్తించాడు. డార్విన్ తనకు ఎప్పుడో ఒకప్పుడు తోచే, అవసరమైన ఆలోచనలన్నీ వ్రాసి పెట్టుకోవడానికి జేబులో కాగితాలు పెట్టుకునుండేవాడట!

"ఈపరిస్థితి సైకాలజిస్టులు ఒకరకంగా అన్వయం చేసుకున్నారిప్పుడు. ...వ్యక్తచేతనలో జరిగే ఆలోచనల్లో సమాధానం లభించని క్లిష్టమైనభాగం సుప్తచేతనలో మధించబడి ఫలవంతమౌతుందన్న విషయం శాస్త్రాల్ని రూపొందించిన శాస్త్రజ్ఞులకు తెలుసు. సైకాలజిస్టులు దానినే సబ్‌కాంషస్ ఎలాబరేషన్ అంటున్నారు.

"కాబట్టి చాలవరకు శాస్త్రజ్ఞుడైన వ్యక్తి తన చేతనావరణంలోకి వచ్చిన సత్యాల్ని హేతుబద్ధం చెయ్యడం జరుగుతున్నది....

"శాంతయానా చెప్పిన 'జంతుప్రత్యయం' గురించి నేనూ విన్నాను. అటు అద్వైతమూ, ఇటు సబ్‌అటామిక్ ఫిజిక్సూ ఎన్ని మహత్తర చరమ లక్ష్యాలను ప్రతిపాదించినా, నేనూ, నా చుట్టూవుండే ప్రపంచమూ నియతాలే! ఎంత తత్త్వం తెలిసినా వేళతప్పి అన్నం తింటే నాకు అరగదు. ఎండనీ, చలినీ ఓర్చుకోలేదీ శరీరం. రోజూ సూర్యుడు తూర్పుదిక్కునే ఉదయిస్తాడు... కాబట్టి నేనూ శాంతయానాతో ఏకీభవించాల్సిందే!

"అతనుచెప్పే హేతుబుద్ధికీ, చిన్నా హేతువాదానికీ చాలాభేదం వుంది, గమనించారా? శాంతయానా హేతుబుద్ధి వ్యక్తిప్రవృత్తిలో నిష్ఠమైనది. మనిషి సహజ ప్రవృత్తుల్ని పరిగణనలోకి తీసుకుంటు

ని. మనిషిని వ్యక్తిగా గుర్తిస్తున్నది. చిన్నా హేతువాదం భౌతిక
ర్థాన్ని మాత్రమే గుర్తిస్తున్నది. వాడు టెక్నాలజీని గౌరవిస్తాడు.
దృష్టిలో మనిషి ఒక వస్తువుమాత్రమే. రాగద్వేషాలూ, యిష్టా
లూ, సుఖదుఃఖాలూ అనుభవిస్తున్న జీవికాదు!..." అంటూ
డు నారాయణస్వామి.

తర్వాత ఆర్ద్రస్వరంతో మెల్లగా అన్నాడు: "కాని ఏ శాస్త్ర
గతి జీవితాన్ని, దాని అనుభూతినీ నిర్వచించలేదు! ప్రకృతిలో
కనేమిగా వెల్లివిరిసే నవజీవన చైతన్యం, మొలకెత్తుతున్న విత్తనం,
సిస్తున్న పువ్వూ, పసిబిడ్డ నవ్వూ — వీటికి ఏ తత్త్వశాస్త్రమూ
ష్యము చెప్పలేదు! ఈ కొండలూ, ఈ వైశాల్యమూ, ఈ ఆకాశమూ
-వీటిలో లభించే ప్రశాంతిని ఏ శాస్త్రమూ ఇవ్వలేదు!

...ఇది ప్రశాంతి మాత్రమే కాదు! ఇది పవిత్రత! ఇది
ందర్యం! దేశ కాలాలకతీతమైన ఈ చోటినుంచే మనిషి మనసుకు
దీ అందకుండా ఉవ్విళ్లూరిస్తూ పైకి లాక్కెళ్లే కలలూ, భావలోకాలూ
టుకొస్తాయి!... మానవ జీవితపు వచనకావ్యంలోని రసమయ
త్తు అది!"

అంటూ కొంచెమాగి శివరావును చూసి మొహమాటంగా నవ్వాడు.
క్కువగా మాట్లాడటం—ముఖ్యంగా యిటువంటి విషయాలు మాట్లా
ం నాకు యిష్టం వుండదు — ఇవాళ ఎందుకో అనవసర ప్రసంగం
లా చేశాను" అన్నాడు.

శివరావు ఆవులింతనాపుకున్నాడు కష్టంమీద. కొంతకాలం నుంచీ
ష్యషన్‌లోకొచ్చిన యిటువంటి ధోరణులు అతనికి క్రొత్త కాదు. మానవ
కృతిలోని అనివార్య ద్వంద్వప్రవృత్తి శాస్త్రీయతలో కూడా
స్ఫుటం కావడాన్ని ప్రపంచ వ్యాప్తంగా మేధావులు చర్చిస్తున్నారు
మే. కాని యీ తర్కం మానవ జీవితాన్ని పరిపుష్టం చెయ్యడానికి
యోజనకారి కాదు! మానవుడు హేతువును ఆధారంగా చేసుకుని
హా శక్తివంతుడుగా, విజేతగా రూపొందుతున్నకాలం యిది. గ్రుడ్డి
వేశాలూ, ప్రవృత్తులూ అతన్ని ఆడిస్తున్నాయనీ, అతని ప్రవర్తనను
మలుస్తున్నాయనీ చెప్పుతుంటూ చేతులు ముడుచుకు కూర్చోవటం మనిషికి లక్ష్యం కారాదు! అది మానవ స్వభావానికీ, ప్రగతికీ విరుద్ధం!... హేతువుకు మూలం ప్రవృత్తి అయితే ప్రవృత్తికి మూలమైనదేదో ఎవరు చెప్పగలరు?!... తన తోకను తానే నోట గరచుకొని మ్రింగ ప్రయత్నిస్తున్న సర్పం ... దానికి సమాధానం, సమన్వయం ఎక్కణ్ణుంచీ వస్తవి?... ఈ వాదనల వలన ప్రయోజనం శూన్యం! అనుకున్నాడు శివరావు. అతనికి యిక్కణ్ణుండీ తొందరగా బయటపడాలని వున్నది.

"ఒరే చిన్నా, ఇక్కడ భక్తులిచ్చిన సరకు చాల చేరిపోయింది. తీసుకెళ్ళి రెడ్డెమ్మతల్లి కివ్వరా. ఇవన్నీ ఆ జాతికి చెందాల్సినవే న్యాయంగా" అంటూ ఆగి "నీ సర్వీస్ కమీషన్ రిజల్టు తెలిసిందా? .... ఈ సారి సెలక్టవుతావులే, ఇవాళ ఆస్తికులకు మంచినీళ్ళిచ్చి పుణ్యంకట్టుకున్నావు గదా!" అన్నాడు నారాయణస్వామి వేళాకోళంగా.

సంచులు సర్దుతున్న చిన్నా విసురుగా తలెత్తి "నేను మంచి నీళ్ళిచ్చింది ఆస్తికులకు కాదు — దాహంతో వున్న మనుష్యులికి!" అన్నాడు.

"ఆ దాహం పుచ్చుకున్న మనుష్యులే ఆస్తికులు! నీ పుణ్యం వృధాపోదులే!" అని నారాయణస్వామి అంటూంటే ఉడుక్కుంటూ సంచులు చేతిలోకి తీసుకున్నాడు చిన్నా.

"వీడికింకా పసితనం ఒదల్లేదు! ఆ ఉడుకుమోత్తనం చూడండి! మొఖం ఎంత ఎర్రగా చేసుకున్నాడో!... ఇంకో నెల రోజుల వరకూ యిటు తొంగి చూడడు!" అని నవ్వాడు నారాయణ స్వామి.

వాళ్ళిద్దరి సంబంధబాంధవ్యాలు చూస్తుంటే శివరావుకు ఏమిటోగా అన్పించింది. తన అనుభవంలోలేని, తానెరుగలేని యీ బంధాలూ, బాంధవ్యాలూ గమనిస్తుంటే ఒక వ్యర్థతాభావం గుండెమీద బరువుగా కూర్చుంది. ఊపిరి సలుపనట్లై చెమటపట్టేసింది. ముక్తసరిగా సెలవు తీసుకుని చిన్నాతో తిరుగుముఖంపట్టాడు.

[ఇంకా వుంది]

అంతరంగ విహంగం

శ్రీ కె. దినకర్

ఒక మధుర మనోజ్ఞ స్వప్నాన్ని
ఒక విధుర విషాద సత్యాన్ని
రెండు రెక్కలుగా ధరించి
అంతరంగ విహంగం
వింతగా ఎగిరి పోతుంది
ఊహా విహాయస వీధిలోకి
అతివేగంగా ప్రతి ఉదయం

ఏ అనంత దిగంతాలకో పయనించి
ఏ సుదూర తీరాలలోనో విహరించి
రకరకాల అనుభూతుల గింజల్నేరుకొని
జీవనకాసారం లోని వేదనా నీరాన్ని గ్రోలి
తిరిగి తిరిగి అలసి సొలసి
నిశ్శబ్దంగా చేరుకుంటుంది
నిద్ర గూటిలోకి ప్రతి రాత్రి !

కొత్త పిట్ట

శ్రీ బోయ జంగయ్య

గతమంతా___
కీర్తి, కిరీటం, కాంతం కోసం
రారాజుల రణరంగాలతో
మతాల మారణహోమాలతో
దురాక్రమణపు దుర్భర బ్రతుకులు

వర్తమానం___
ఏ సిద్ధాంతాలు లేని పార్టీల
ప్రజాస్వామ్యపు పాలనలో
దేశమంతా అరాచకం - హింస
కాకుల - కొంగల - గ్రద్దల బ్రతుకులు

రేపు___
చుట్టూ గట్టిగా కప్పుకున్న
అజ్ఞానపు అరాచకపు పెంకును
తప్పకుండా పొడుచుకుని
కాలం పొదుగుతున్న గ్రుడ్డులో నుంచి
పుట్టుకొస్తుంది ఓ కొత్తపిట్ట !

ఆ పిట్ట !
ఆకాశాన స్వేచ్ఛగా ఎగురుతుంది
భూమిపై స్వతంత్రంగా నడుస్తుంది
నీటిపై నిర్భయంగా ఈదుతుంది.

ఆ పిట్ట !
కాకిలా అరవదు
గ్రద్దలా తన్నుకపోదు
కొంగలా పొంచిఉండదు

ఆ పిట్ట !
హింస ఎరుగని అవతారం.

చేమకూర వేంకటకవి

"సారంగధరచరిత్ర" - గ్రీకు ట్రాజెడి

నన్నయ నుండి గోపీనాథ వేంకటకవి వరకుగల తొమ్మిది ంవందల సంవత్సరాల కాలములో వచ్చిన తెలుగు సృజనాత్మక సాహిత్యమును ఈ ంది విధముగా వర్గీకరింపవచ్చును.

ఇతిహాసములు	:	రామాయణము, మహా భారతము, జైమిని భారతము, హరివంశము.
పురాణములు	:	భాగవత, విష్ణు, మార్కండేయాదులు
మతస్థాపకములు	:	బసవపురాణము, పండితారాధ్య చరిత్ర, ప్రబోధ చంద్రోదయము, ఆముక్తమాల్యద, వైజయంతీవిలాసము, వీరభద్రవిజయము, ఉషా పరిణయము, తోభ్యచరిత్ర, హర విలాసము.
స్థలపురాణములు	:	కాశీఖండము, భీమఖండము, శ్రీకాళహస్తి మాహాత్మ్యము, పాండురంగ మాహాత్మ్యము, ఘటికాచల మాహాత్మ్యము.
ప్రబంధము	:	శాకుంతలము, మను చరిత్రాదులు
3. కథాకావ్యములు	:	దశకుమారచరితము, కేయూరబాహుచరిత్ర విక్రమార్కచరిత్ర, భోజరాజీయము, షోడశ కుమారచరిత్ర, పంచతంత్రము, శుకసప్తతి హంసవింశతి. సింహాసనా ద్వాత్రింశత్సాల భంజిక
7. చరిత్రలు	:	రాయవాచకము, రంగరాయ విజయము, సిద్ధేశ్వర చరిత్ర.

ఏ కావ్యమునైనను, ఇందులో దేనిలో నొక్కదానిలో చేర్ప వచ్చును.

ఈ గ్రంథములలోని సమాన లక్షణములను క్రోడీకరింతము:

వీనిలో సాంఘికసంబుద్ధి (సోషియల్ సెన్సిబిలిటి) యుండదు. ఉండదు అనిన ప్రధాన రంగముగానుండదని యర్థము. కావ్యముల పరి ణామము పరిశీలించిన, అది సాంఘిక పరిణామ ఫలితమేయని తేలినను ఆ సాంఘిక పరిస్థితి కావ్యములలో ప్రతిబింబింపదు. కావ్యములను, సూక్ష్మముగా విశ్లేషించిన, ఆయాకాలములలోని సాంఘిక పరిస్థితులు చూచాయగ కన్పించును. ముఖ్యముగా హంసవింశతి వంటి కథా కావ్య ములలో నిది స్పష్టము. కళాపూర్ణోదయములోను ఆ కాలమునాటి సాంఘిక పరిస్థితులు కొన్ని కనపడును. అంతమాత్రముచేత, వానిలో సాంఘిక స్పృహయున్నదనలేము. సాంఘిక స్పృహయున్నట్లె ప్పుడు లెక్క యనిన, ఆ కథాగమనమునకు, పాత్రోన్మీలనమునకు నప్పటి సాంఘికస్థితి ప్రభావశీలి కావలెను. సంఘము ఏమనుకొనునో కదా యని కావ్యపాత్రలు డోలాయమానము కావలెను. "ఈ కడ జాతి నాతి కిహిహీ మహిదేవుడు చిక్కెనంచు నన్ రాకకు పోకకున్ జన పరంపర కెంపగుఁ జూడ్కిఁ జూచి యంబూకృత మాచరించుటకు బుద్ధిఁ దలంక" అను నిగమశర్మ పలుకుల దృష్ట్యా అచట సాంఘిక స్పృహ యున్నట్లు చెప్పవచ్చును. శ్రీరాముడు సీతను వదలివేయుట లోను, శ్రీకృష్ణుడు స్యమంతకమణిని తెచ్చుటకుపోవుటలోను, రాజు సంశయరేఖకు పైనుండవలెనను నియమము వలననేకానీ, అందు సాంఘిక సంబుద్ధిలేదు. అటువంటిదే అర్జునతీర్థయాత్రాకారణముకూడ. "లోకంబుల మర్యాదలు విచారించి రక్షించుచున్న మన యందు మర్యాదా భంగంబైన నింతకంటె దుర్యశంబొండెద్దియు లేదు" కావున తాను ద్వాదశ మాసిక వ్రతము చేయుదునను అర్జునుడు. ఇదియును రాజుల బాధ్యతాస్పృహసూచకమేకాని సాంఘిక స్పృహసూచకముకాదు. పందొమ్మిదవ శతాబ్దమున పాశ్చాత్యనవలలలో సర్వే సర్వత్ర గోచరిం చునే యట్టి సాంఘిక స్పృహ యెచ్చట కనపడుననగా పందొమ్మిదవ శతాబ్దాంతముననే తెలుగులో వచ్చిన యొక నాటకము(కన్యాశుల్కము), ఒక నవల (రాజశేఖరచరిత్ర), ఒక కావ్యము (ముసలమ్మ మర ణము) నందు కనబడును.

ప్రాచీన కావ్యములలో శ్రీమన్నారాయణుని నుండి శ్రీమత్పోతప్ప వరకుగల దేవుళ్లలో నొక్కరైనను వత్తురు. కథా కావ్యములలో విడ్డూరపు వ్యక్తులు, జంతువులు, దయ్యములు ఎక్కువ. అతిలోక, యతిమానుష సంఘటనలు, సన్నివేశములే ఎక్కువ. పాత్రలు అతి మానుషములే యయినను గ్రంథములలో మాత్రము లౌకిక వాతావరణమే యుండును. విజయవిలాసము, ప్రభావతీప్రద్యుమ్నము, ఉషాపరిణయము, వసుచరిత్రలలో మహత్వపూర్ణ సంఘటన లేవీ జరుగవండీ. అన్నీ కుటుంబపు గొడవలే. తుదకు మేరేజులే. తెలుగు సినిమాంతము లందువలె గ్రూపు ఫోటోలే. దేవతావ్యక్తుల సమస్యలు వివాహములతో సమసిపోగా, మానవుల సమస్యలు వివాహములతో తలయెత్తును. మన గ్రంథములలో మనుషులు దేవుళ్లవలెను, దేవుళ్లు మనుషుల వలెను వ్యవహరింతురు. "దైవతభూమి, ఋషుల భూమి, భరతభూమి" యని భారతదేశ వర్ణన. మనుష్యులేరీ? రాక్షసులనైనను ఆప్యాయముగా వర్ణింతురు కానీ సామాన్య మానవులను వర్ణింపరు మన కవులు. నీవు దేవుడవు లేదా రాక్షసుడవు. ఒక నక్షత్రక, ఒక నిగమశర్మ అక్క, ఒక మణికంధరుడు తప్పించి మన ప్రాచీన కావ్యములలో మానవీయపాత్రలు కన్పడునా?

మనకు విమత కవిత్వము (సెక్యులర్ పొయట్రి) లేదు. ప్రతీ కావ్యము నేదోయొక మత ప్రచారముతో నిండియుండును. మత ప్రచారము సూటిగా లేకున్నను, వంకరగనైన నుండును. "పారిజాతాపహరణ" కావ్యములో కృష్ణపారమ్యము ప్రతిపాదితము. అట్టివే "ఉషా పరిణయము", "కుమారసంభవము". మనకు సమష్టి వేదాంతమున్నది. వ్యష్టినీతి లేదు. ప్రహ్లాద నారదాది వ్రేళ్లమీద లెక్కపెట్టునంత మంది తప్ప తక్కిన యధిక సంఖ్యాక భక్తులు నీతిలేని వారుగ కన్పింతురు. భక్తుడెంత పతితుడయిన భగవంతుని కృపాజలపాత మంత జోరుగ పడునను శ్రీవైష్ణవ భక్తి సిద్ధాంత మొకటి కలదు. ఇందులోని యర్థవాదము నేను గుర్తించలేదను కొనకుడు.

భక్తిమీదున్న శక్తి సత్య, సమత,అస్తేయ,అపరిగ్రహ,అహింసలపై లేదు భారతీయులకు. పైని గుణములనే నొక్కిచెప్పినదాని వలననేకదా బౌద్ధజైనములకు మనదేశములోనాగతిపట్టుట! స్వర్గములేదు, నరకములేదు, దేవుడులేడు. దయ్యములేదు. మీరుచేయునదిక్కడే యనుభవింపవలెను. తస్మాత్ జాగ్రత యనినవారిని చార్వాకులని, నాస్తికులని, కౌలులని, పాషండులని శాపనార్థములు పెట్టినారు. సెక్యులరు రాజ్యాంగము వచ్చినతర్వాత వివిధమతములు పేట్రేగుచున్నవి. సెక్యులరిజం అనిన, మతము అప్రాధాన్యము వహించుటపోయి, అన్ని రకములైన దయ్యాలపూజలు ప్రచారసాధనములలో వినవచ్చుచున్నవి. ప్రతిక్షుద్రదేవతయు ప్రాముఖ్యమువహించుచున్నది. హోమరు,వర్జిలులు వ్రాసిన ఇతిహాసములు "ఇలియడ్", ఏనీడ్"లలో గ్రీకు రోమక దైవములు వచ్చెదరు. నార్వే స్వీడను దేశములకుథార్, ఓడిన్అను న్నారు. క్రైస్తవ మతము వచ్చిన తరువాత ఈ దేవుళ్ళందరు పవిత్రత, గౌరవము కోల్పోయిరి. పదభ్రష్టులయిరి. ష్లీమను (పురాతత్వ శాస్త్రజ్ఞుడు పాశ్చాత్య కురుక్షేత్ర మనదగిన ట్రాయ్ న మును 1870 లలో టర్కీప్రాంతమున ఏడు పొరలుగ త్ర తీసినప్పటినుండి, "ఇలియడ్"లోని గ్రీకుదేవుళ్ళపై మిగిలిన గౌరవ కూడా ఆవిరైపోయినది. ఏలయనిన అందు ఆ మహా ఐతిహాసికవీ(యవశేషములు దొరుకలేదు సరికదా చాలాబంగారునగలు దొరికిన ప్రాచీన యింగ్లీషుభాషలో "బియోవుల్ఫ్" అను నితిహాసమున్న అందు ఇతివృత్తము రోమాంచకారిగ నుండును. కానీ-యాగ్రంథ మలేరియాదోమ జీవితకు సంకేతకావ్యము అనే వాదము విని నతరా రోమాంచనముపోయి దురదవచ్చును. క్రైస్తవమత మెంతవ్యాపించిన మతప్రమేయముకల ఇతివృత్తముల నెన్నుకొనిన కవులు తక్కు ఇంగ్లీషులో కేడ్మన్ (క్రీ. శ. 670) "సృష్టిగీత" వ్రాసెను. దాదా వేయి సంవత్సరముల తర్వాత మిల్టను "స్వర్గచ్యుతి" వ్రాసెను. బైబిలు వర్ణితమైన సృష్టిక్రమము, ఆది మానవుడు అదాం పతనవృత్తాంతము వర్ణించు పురాణములివి. మొట్టమొదటి ఇంగ్లీషుజాతీయకవి ఛాస (క్రీ.శ. 14-15శతాబ్దములు) లౌకికేతివృత్తమగు "కాంటర్బరీ కథలు వ్రాసెను. క్రైస్తవమత మెంతవ్యాపించినను, ఆ మతనెపమున నెన రక్తవాహినులు ప్రవహించినను, ఆ మతముమీదకానీ, క్రీస్తుమీదకా వ్రాయబడినకావ్యములు పాశ్చాత్యసాహిత్యమున తక్కువ. ఇటాలియ



కరుణ ("పయిటా"). మైకెల్ ఏంజలో చలువరాతి శిల్పము. శిలువపై మరణించిన ఏసుక్రీస్తును అడ్డాలలో పెట్టుకొని యున్న మేరీమాత.

డాంటే(క్రీ.శ.14వశతా) కృత "దైవీయతోషదము", ఇంగ్లీషకవి
ాబన్యను (క్రీ.శ.17వశతా) కృత "తీర్థయాత్రికపురోగతి",జర్మన్
గెటే (క్రీ.శ. 18-19వశతా) కృత "ఫౌస్టు", హంగేరియన్
ఇమ్రీమాడక్ (క్రీ.శ. 19వ శతా) కృత "మానవత్రాసదము",
మస్. ఇలియట్ (క్రీ.శ. 20వ శతా) కృత "మతములో మారణ
ామము", అమెరికన్‌కవి ఆర్చిబాల్డు మెక్లీషు (క్రీ.శ. 20వ శతా)
త "జె.బి"లలో క్రైస్తవ సిద్ధాంతములకన్న, అధ్యాత్మికతాభావములే
చ్చుగనుండును. ఇంగ్లీషకవులు జార్జిహెర్బర్టు, జాన్‌డున్, రిచర్డ్
ాషా, గెరార్డ్‌మాన్లీ హాప్కిన్సులు మతాభినివేశులై మంచికావ్యము
రచించిరి. వీరు క్రైస్తవ మతాచార్యులు. ఫ్రాన్సిస్ థాంప్సను"శౌన
ామాత్మ" ("హవుండ్ ఆఫ్ హెవెన్") అను మార్మిక తాత్విక
వ్యమువ్రాసెను. ఈరచనలన్నియు పరిమిత పరిధిలో నెంతరమణీయ
ాగనున్నను, వీనిని వ్రాసినకవులను ప్రధానకవులుగ పరిగణింపలేదు.
స్తికుడగు షెల్లీతోవీరిని పోల్పజాలము. ఇక భారతీయుల సాహిత్య
ాలో మంచి కవిత్వమని యేదైనను నున్నదో నది మతకవిత్వమై
ఉండును.ప్రతికవియు తనయాత్మోద్ధారమునకో, ఎదుటివారి యాత్మో
రమునకో, తర్వాతవచ్చువారియాత్మోద్ధారమునకో మత భావము
తో కవిత్వమొలికించును.

తెలుగు కవిత్వములో నింకొక రివాజు ఏమనగా, కావ్యములు
ాషాంతరీకరణములగుట. నన్నయనుండి చిన్నయవరకు చూడుడు.
ాబ్దరత్నాకరము" తెలుగుకవులను ఆరు తరగతులుగా వర్గీకరించెను.
ందు నన్నయ, తిక్కన, ఎఱ్ఱన, నాచనసోమనలు ప్రథమశ్రేణికవులు.
రి కావ్యము లాంధ్రీకరణములు. మారన, శ్రీనాథుడు, పోతనలు
ద్వితీయశ్రేణికవులు. వీరును అనువాద కవులే. భాషాంతరీకరణము
ంచిది కాదని వాదముకాదిది. ఎందుకినగా ప్రతిభాషలోను వ్యాసుడు
షేక్సుపియరు, యూగో, టాల్‌స్టాయి లుండరుకదా! భాషాంతరీకర
ము విశిష్టకళయే. సాహిత్యసేవయే. దీనినిప్పుడు "అనుసృష్టి" యను
ాన్నారుకూడ. నన్నయ, తిక్కన, పోతనాదులు చేసిన దనుసృష్టియే.
ెప్పవచ్చిన దేమన, అనువాదములుచేసి మహాకవులయినది తెలుగు
ాహిత్యములోననేమో అనునదే. హోమరును ఆంగ్లీకరించిన జార్జి
ాప్మను, ఋగ్వేదమును జర్మనీకరించిన గెల్డ్నరు, అయాభాషలలో
మహాకవులలోకిరారు.

ప్రాచీన తెలుగు కావ్యముల సామాన్య లక్షణములను క్రోడీక
ించిన తర్వాత, కొన్ని విశేష లక్షణములుకల కావ్యములున్నవా యను
ప్రశ్న పుట్టును. ఆ విశేష లక్షణము లేవి యనగా,

1. కావ్యములో దేవుడు రారాదు.

2. అందలి విషయము పురాణేతిహాసములలోది కారాదు. చరిత్ర కందుబాటు కాలములో జరిగియుండవలెను.

3. అది భాషాంతరీకరణము కాకూడదు. పురాణేతిహాస పూర్వక వృత్తాంతములు రాకూడదు.

4. అందు మతప్రసక్తి, ప్రచారము లుండరాదు.

5. అందాధ్యాత్మతీత్వము కాక సాంఘిక నీతి ప్రతిపాదితము కావలెను.

6. అందతిలోక, యతిమానుష సంఘటనలు జరుగరాదు.

7. ఆ కావ్యము ప్రబంధములవలె "ఫార్ములా" రచన కారాదు.

8. అందు నాయకుడు కావ్యనాయకునివలె కాక జీవితవీరుని వలె ఉండవలెను. జీవితమున అస్తిత్వపరిస్థితి (ధర్మ సంకటము)లో చిక్కుకొని, రెండు ప్రవర్తనా మార్గము లలో దేనినైనను అనుసరించుటకు స్వతంత్రతగలిగి, యా స్వతంత్రత నుపయోగించుకొని యొకమార్గము నెన్నుకొని, పర్యవసాన మనుభవించుచు దానికెవరినీ బాధ్యులుగా శాప నార్థములు పెట్టకుండ ఉండవలెను. ప్రొమీథియస్, సోక్ర టీజు, జీమూతవాహనుడు, మాండవ్యుడు, అయుత నియు తులు వలె.

9. కావ్యము పెండ్లితోడనో, పట్టాభిషేకముతోడనో లేదా స్వర్గమునకు పోవుటతోడనో ముగియక, త్రాసదముగ సుసంపన్నము కావలెను.

ఈ నియమములకు చాలావరకు సరిపోవు ప్రాచీన కావ్యము చేమకూర వేంకటకవి "సారంగధర చరిత్ర".

సారంగధర చరిత్రలో గ్రీకు త్రాసద లక్షణములున్నవి. అందలి నాయకుడగు సారంగధరునిలో గ్రీకు త్రాసద వీరుని లక్షణములున్నవి.

అరిస్టాటిలు, ఇస్కైలస్, సాఫోక్లిజ్, యురిపిడిస్ వంటి త్రాసద నాటక కర్తల నాటకములను లక్ష్యములుగా, ఓజబంతులుగా నెంచి, విషాదాంతమగు "ట్రాజెడి"యను రూపక లక్షణములనిట్లు నిర్వచించెను. "ట్రాజెడి ('త్రాసద' మని నా స్వీకారము) గంభీరముగ నుండవలెను, వర్ణనాత్మకముగా కాక క్రియాత్మకము (నాటకీయము)గా నుండవలెను. అది భయము, దయల మూలమున మన మనస్సులను క్షాళనము చేసి, యా యుద్వేగముల నుండి మనలను విముక్తుల చేయ వలెను." గ్రీకు, ఇంగ్లిషు భాషా పదములనుపయోగించకుండ ఈ లక్షణమును కొంత స్పష్టీకరింతును.

మనిషిని బెంబేలు పరచునవి రెండు ఉద్రేకములు అవి భయము, దయ. (ఈ పదమునకు జాలి, అనుకంప, కరుణ యను పదములను సమానార్థకములుగ వాడెదను) భయముండరాదు. భయపడరాదు. భయము పోగొట్టుకొనుటకే ఎన్నియో మతములు, మంత్రతంత్రములు వచ్చినవి. వేదమున "అభయసూక్త"మే యున్నది. మన దేవుళ్లు ఆపన్నులకు మొట్టమొదటి యిచ్చునది అభయమే. అభయ హస్తము దేవుని జన్మహక్కు. "భయమా పొమ్ము, అభయమా రమ్ము" అనే వాక్యములను మంత్రములవలె వల్లెవేయించెడు వాడొక ప్రాథమిక పాఠశాలోపాధ్యాయుడు. "భయ మెచ్చటలేదో, అచట నా దేశము జాగృత మగుగాక" అను నర్థములో రవీంద్రుని గీత మొకటున్నది. దీనివలన తేలినదేమన "భయము" అను ఉద్వేగము మనలో కూరుకొని పోకూడదు. దానిని క్షాళనము చేయవలెను అనగా వదలించుకొనవలెను.

దయ అను భావము మంచిదే. ఈ గుణమున కన్ని గ్రంథముల లోను, మతములలోను మంచి స్థానమీయ బడినది. అహింసా పరమో ధర్మ, దయయు సత్యంబు నాదిగాదలఁపడేని, సర్వభూతదయకు, సత్యవాక్యమునకు నుత్తమంబు ధర్మవొండెఱుంగ, ఏకోరసః కరుణ ఏవ, రంతిదేవుని కథ, శిబిచక్రవర్తి కథ, మున్నగు నవి దయాప్రశస్తిని తెలుపును యమునివంటి నిర్ఘృణుడైన మనువు కూడ "స్మృతి" లో హృదయము దేని నొప్పుకొనునో యదియే ధర్మము అని శాసించినప్పుడు ఆయన దయాగుణమునే నిర్దేశించి నాడని నేననుకొందును. ప్రకృతిలోని జీవజంతువుల విషయమున దయ యవిభాజ్యమని కూడ చెప్పవచ్చును. కోలిరిడ్జికృత "ప్రాచీన నావికుడు" అను కావ్యనీతి యిదియే. రామాయణ, మహాభారత, భాగవతముల యాద్యంతములలోని ఆంతర్యము, దయ అనునది సర్వజీవసంవేదనమనియు, అవి భాజ్యమనియు నయి యున్నది. ఇట్టి దయాభావము మనలో వెల్లువవిరియ వలెను. ఎక్కువ నీరు వచ్చి నిలువనీరును కొట్టుకొనిపోయినట్లు ("క్షాళనము"). అనగ, త్రాసదమును చూచినప్పుడుకాని, వినినప్పుడు కాని, భయదయలు పెల్లుబికి మనకు అదొక విధమైన తేలికదనము, ఊరట కల్గింపవలెను. ఇట్టి భావము లన్నియు విసర్జితములు కావలెను. అప్పుడు మనకు "అనందము" కల్గును. ఇదీ అరిస్టాటిలు నిర్వచనసారము. ఆయన ఉపయోగించిన యొక కీలకపదము తికమక పెట్టును. ఆ పదము "భేది" అగుట అనునర్థమిచ్చును. భేది యయినప్పుడు కడుపుబ్బరము తీరి ఎటుల హాయి యనిపించునో, త్రాసదజనిత, భయదయాదిని బిడోద్వేగముల మూలమున మన మనస్సు అటులతేలిక యగునని భావము. ఇంకొక వ్యాఖ్య ఏమనగా భయదయాది ఉద్రేకములు తమ తామసికత కోల్పోయి, స్వచ్ఛములై, వ్యక్తిగతములు కాక సామాజికపరములై కావ్యానందము గూర్చును అని. ఈ దృక్పథము భరతుడు "నాట్య శాస్త్రము"లో రసనిష్పత్తికి చెప్పిన నిర్వచనము బోలుచున్నది.

ఇక త్రాసద వీరుని లక్షణములు :

"కీర్తిమంతుడు, ఐశ్వర్యవంతుడై యుండవలెను. సంపూ ముగ సుగుణోపేతుడు కాడు. అవినీతి, నైచ్యముల వలనకాక విచక్షణారాహిత్యమువలననో, ప్రవర్తన నియమావళి యందలి లో బలహీనతలవలననో తలవని తలంపుగ విపత్తును తెచ్చుకొనువా త్రాసద వీరుడు". ఇచ్చట కీలకపదము త్రాసదనాయకునిలో నుం వలసిన "త్రాసదీయలోప" లక్షణము ఈ లోపమూలమున నాయకు యదృష్టము హఠాత్తుగా మారిపోవలెను. విపత్తు రావలెను. సంపూ సుగుణోపేతుడు దురంతము పొందరాదు. ఇది ప్రేక్షకుడు సహిం రానిది. దీనివల్ల సంఘనీతియే విచ్ఛిన్నమగును. దుర్మార్గుడు సుఖాంతవ పొందరాదు. ఇదియు నవినీతి ప్రతిపాదకమేకాక, భయదయాది ఉ కములను క్షాళనము చేయక, వానిని ప్రకోపింపజేసి త్రాసదములో ఆనందాంశను భ్రంశము చేయును. దుర్మార్గుడు దురంతమును బొం సన్నివేశము "వీనికి శాస్తియయినది" అను తృప్తిని కలిగించిన త్రాసదాశయమును నెరవేర్పజాలదు. సొఫోక్లిస్ అను ప్రాచీనగ్రీ త్రాసదకర్త వ్రాసిన "ఇడీపస్‌రాజు" అను త్రాసదములోని నాయకుడ ఇడీపస్‌రాజు ఆదర్శ త్రాసద నాయకుడని పాశ్చాత్య విమర్శ లనుచుందురు.

ఈ వివరముల బట్టి మన ప్రాచీన సాహిత్య నాయకుల త్రాసద వీర లక్షణములున్నవా యను ప్రశ్న వచ్చును. నాకు జూడ రామాయణములోని వాలి, మహాభారతములోని కర్ణపాత్రలుదాహర ప్రాయములుగా కన్పించును. వారికి దురంతము దాపురించినప్పుడ ఆ దురంతమును కలిగించినవారే, తాము చేసిన పనిని కష్టముత సమర్థించుకొనుటకు ప్రయత్నించుటయే నా యభిప్రాయమునకు బలమ కలిగించు చున్నది. రావణుని తేజస్సును హనుమంతుడు ఓ హో హ యని తెగమెచ్చికొనును కానీ, రావణునిలోనుండు ఆ ఒక పరమా నీతి యున్నదే దానిని తెగనాడును. అందుకే రావణుడు త్రాసదవీరుడ కాలేకపోవుచున్నాడు. భాగవతములోని పరీక్షిత్తు పాత్రలో త్రాసదవీరు లక్షణమున్నది. అతడు ప్రొమీథియస్ (ఇస్కైలస్ కృత "బంధి ప్రొమీథియస్" అను త్రాసదవీరుడు), బైబిలులోని "జాబ్" వం స్వాధీనత లేక నిశ్చేష్టితుడైన త్రాసదపాత్ర.

సారంగధర చరిత్ర నాటకీయ కార్యాత్మకముగ నున్నది సంఘటనలు, సన్నివేశములు వర్ణనాత్మకముగా కాక నాటకీయము మలచబడినవి. అరిస్టాటిలు వ్రాసిన "కావ్యమీమాంస" ("పొయ

క్స్")లో "త్రాసదము", "కావ్యము" అను వొక్కటే యను భావ ఉన్నది. మన కావ్యములోని 700 పద్యములలో సగానికి సగము పద్యములు సంభాషణలతో, పాత్రల స్వగతములతో నిండియున్నవి. ప్రబంధ కవులలో నాటకీయతకు పింగళి సూరనను పేర్కొందురు గాని, యాయనకు, ఆయన సమకాలికుడు చేమకూర వెంకన యేమాత్ర మును తీసిపోడని నా యభిప్రాయము. పింగళి కల్పించు సన్నివేశములు లఘువులు. చేమకూర కల్పించు సన్నివేశములు గంభీరములు. ఆయనది ిషద నాటకీయత, ఈయనది త్రాసద నాటకీయత. సూరన కామెడీ ఆఫ్ మేనర్సు వ్రాయగా, వెంకన ట్రాజెడీ ఆఫ్ కేరెక్టర్సు వ్రాసినాడు.

త్రాసదములో నుండవలసి భయదయలు త్రాసదనాయకుని క్షణములు, త్రాసదీయలోపము "సారంగధరచరిత్ర"లో కల తీరులను గాతము. నేను ఇదే ఇతివృత్తముతో వ్రాయబడిన యితరుల (బాణాల ంభుదాసు, గురజాడ, ధర్మవరము, చలం, శ్రీపాద) రచనలతడవను. తులనాత్మక పరిశీలన విశ్వవిద్యాలయ పరిశోధకులకు వదలి ట్టెదను. నా చర్చ చేమకూర వేంకటకవి కావ్యముమీదనే. ఇతివృత్తము ాగ్రూపము లేదామూల నమూనా కావున ఎన్నియో దృక్పథములతో ందరిచేతనో రచింపబడ్డది. ఈ ఇతివృత్తము విశ్వవ్యాపి యయిన ఆర్కిటైపు".

సారంగధరుని పావురాలపందెమునుండి త్రాసదలక్షణములు తల ఎత్తును. దీనిని వర్ణించు పద్యపుటెత్తుగడ, అర్థస్పందన, ఏదోపుట్టి ాడునను ననిర్వచనీయ భీతాహము కల్గించును. ఈ భీతాహవాతావర మును కవి యదేపనిగ సారంగధరునకు శిక్షపడువరకు కల్పించి ొగించును. తరువాత దయావాతావరణము తెచ్చును. చేమకూర అరి స్టాటిలు చేసిన గ్రీకుట్రాజెడీ లక్షణములను తెలిసియే యనుసరించు న్నాడా యనునంత ప్రణాళికాబద్ధముగా వ్రాయుచున్నాడు. ఆపద్యమిది:

"సారంగధరుడు లీలా
సారంగధరుండు సాధు సంస్తుత్యనయా
చారుండు ధర్మమర్మ వి
చారుండపు డుబుసు పోక సమ్మదలీలన్
పారువంబులఁ బట్టెడివారిఁజేరె"ను.

ధర్మమర్మములను విచారము చేసికొనుచుండు నయాచారుడు సారంగధరుడు ఉబుసుపోకకు పావురముల యాటకుసమకట్టెను. ఈ ఖేలనాసక్తి యతని బలహీనత లేక లోపమనవచ్చును. దీనివలన తని సౌగుణ్యము పూర్ణమయినదికాదని తేలినది. అతనికి సంభవింప బోవు నదృష్టవిపర్యాయమునకు మొదటికారణ మీ ఖేలనాసక్తత.

చిత్రాంగి యింటికిపోవలదని సుబుద్ధిచెసిన ప్రబోధ యిటు నాటకీయకార్యమునకు నిటు, విచక్షణతకు మేలుబంతి. దీనిపై సారంగధరుడు సుబుద్ధిని మందలించును. "చిత్రాంగి నా తల్లికదా ఏలనికి యనుమానములు" అని సారంగధరుడడుగగా సుబుద్ధి

"చిత్రాంగి తల్లి నా కనియె దకట
ఏ కాంతనైనఁ బురుషుం
డే కాంతమునందుఁ జేరునేనియు నతనిన్
లోకాపవాద మంటదె"

యని మొరపెట్టును. సుబుద్ధి సొంతబుద్ధితో చెప్పుటలేదు. తల్లితో నైనను, సోదరితోనైనను, కూతుతోనైనను ఏకాంతమున కూర్చొనకూడదు. ఇంద్రియములు బలీయములు. విద్వాంసులను సైతము జయించును అని "మనుస్మృతి" చెప్పుచున్నది. ధర్మము, ధర్మము అని పలుసారులు పనవిన సారంగధరునకి సనాతన ధర్మము తెలియదా? అటు ధర్మశాస్త్రమును, నిటుసుహృద్బోధను నిర్లక్ష్యముచేసి "మనసుకు మనసే తార్కాణ" మనుచు చిత్రాంగి యింటికిపోవును.

ఇది విచక్షణా రాహిత్యము. అప్పటిపద్యమెంతయో బుగులు పుట్టించునదిగ నున్నది.

"వలదన్న మానక రిగెన్
జలమునఁ దనపాలి విధివెనసన్ గొనిపోవన్"

ఆకతాయి పిల్లలు చీమలతో చెలగాటమాడి వానిని చరచినట్లు, విధి, మానవులతో చెలగాటమాడును. ఇట్టి పరిసితిని గ్రీకు త్రాసద పరిభాషలో "హమార్టియా" అనినారు. చిత్రాంగి మేడలోనికి పోయిన సారంగధరుడు చిత్రాంగి మేడను "భయానకము" అని యిట్లు వర్ణించుచున్నాడు. "రవి యణు రశ్మికిన్ జొరఁగరాని భయానకమైన నీ మణీ భవనము వచ్చి సొచ్చి పదపంకజముల్గని మ్రొక్కఁగంటి". ఆంతయు మణిమయము. అందరు సుందరులు. ఇందు భయానకి మేమి యుండును ? సత్యధర్మములు లేని మనుషులుండు భవనము మణులతో పొదుగబడియున్నను శిలము లేని యాకారము సుందరమైనను భయానకములే యని త్రాసదము వ్రాయు చేమకూర హృదయము. అప్పటినుండి సారంగధరునిలో, కాఫ్కారచిత "విచారణ"లోని పాత్రకువలె భయారాట మావరించుటకు మొదలుపెట్టును.

చిత్రాంగి సారంగధరుల వాకోవాక్య రూప సంవాదము విశిష్ట మైనది. మణికుడ్యముల పైని చిత్రములకు చిత్రాంగి కామసూత్ర పరముగ వ్యాఖ్యానములు చేయుచుండగా, సారంగధరుడు ధర్మశాస్త్ర పర వ్యాఖ్యానములు చేయును. ఇచట వరూధినీ ప్రవరుల సంభాషణ

జ్ఞప్తికి వచ్చును. చిత్రాంగి కామసూత్ర వ్యాఖ్యాత్రి. వరూధిని "కామ శాస్త్రోపాధ్యాయిని" వరూధినీ ప్రవరుల సంభాషణ ఉల్లాసముగా, ఇంకాకొనసాగిన బాగుండుననిపించును. తడియిసుక తిన్నె మీదనడిచి నట్లుండును. వరూధిని యప్సరస్త్రీ. పంకమంటని పద్మదళము వంటిది. స్వచ్ఛంద. ప్రవరుడు బ్రాహ్మణుడు. అగ్గిరాముడేసరి. వారి సంవాద పరిణామము ఘోరవిపత్తుకు దారితీయునను చింతలేదు. రాజబాధ్యత లేవియు లేని బాపడు కాలుజారినను ఏవో ప్రాయశ్చిత్తములు చేసికొని బయట పడగలడు. చిత్రాంగి సంసారిణి. రాజుభార్య. సారంగధరుడు క్షత్రియుడు. మహిమలు లేనివాడు. అరటాకు వంటివాడు. ప్రజల యోగక్షేమముల బాధ్యతకల యువరాజు. రాజే కాలు జారిన, ప్రజలు క్రిందపడెదరు. అందుకే వీరి సంభాషణ బీభత్సముగ నున్నది. విను వారికి ముండ్లకంపమీద నడిచినట్లుండును. వీరు మాట్లాడు టెప్పు డాపెదరోకదా యనిపించును. అట్టి సంభాషణకు వాకోవాక్య పద్ధతిని ప్రయోగించిన చేమకూర ఆంతర్యమిదే. వాకోవాక్య రీతిలో నొకరు వాక్యము ముగింతురో లేదో, ఎదుటివాడు తన వాక్య మారంభించును. అంటే ఆ రెండవవానికా సంభాషణయనిన యిష్టము లేదన్న మాట. నలుని దమయంతి దగ్గరకు దూతగ పంపించు ఘట్టములో దేవతలకు, నలునకు జరిగిన సంవాదమునకు నన్నయ వాకోవాక్య పద్ధతి ననుస రించినాడు. ("ఎటిఁగి యెటిఁగిననన్ను...దేవహితము దీని దీర్ప వలయు"). చిత్రాంగి సారంగధరుల సంవాద పర్యవసానము జీవిత ప్రళయాంతకముగ నుండితీరునని మన మనస్సులలో బితుకు బితుకు మనుచునే యుండును. ఇచట జరిగిన యొక చిన్న సంఘటనచూడుడు. చిత్రాంగి "మేలావర సద్రూపకమేలా వరియింపు మనుచు మీఁదన్‌బడి" నది. ఇది వరూధిని చేసిన పనియే. ప్రవరుడామెను వెనుకకు నెట్టి నాడు. మరి సారంగధరుడో? "హా మహాదేవ యని చెవులంటికేల పడిఁగడకుఁబోవ, నవ్వనిత పచిత మణిగణోజ్జ్వల కంకణ కంకణ మొలయ, బట్టు దుప్పటి చేఁజుట్టిపట్టుకొనియె".

సారంగధరుని యుత్తరీయము చిత్రాంగికి దొరకినది. ఈ సన్ని వేశము "ఒథెల్లో" నాటకమున సుగుణవతి యగు డెస్డిమోనా తనచేతి రుమాలును ఏమరు పాటున క్రింద పారవేసికొనుటయు ఈర్ష్యాళువు అయాగో కది దొరుకుటయు దాని యాధారమున ఆమె శీలము సందే హింపబడుటకు కూటసాక్ష్యము సృష్టించుటయు, పర్యవసానముగ ఒథెల్లో డెస్డిమోనాను హత్యచేయుటయు, ఆమె నిర్దోషి యని తెలిసిన తర్వాత ఒథెల్లో తానును ఆత్మహత్య చేసికొనుటయు నను విషాదకర దృశ్య పరంపర మనోయవనిక మీదయాడును. ఒథెల్లోపాత్ర ప్రచండవీరుడయ్యు "జాలి అయాగో, జాలి" అనే మాటలు పనవు చుండును. ప్రేక్షకులను వడకునట్లు చేయుటకు షేక్సుపియరు పాత్రకే చేరుమాలును క్రిందపడవేయించిన జాలునని విమర్శకులనిరి.

సారంగధరుని యుత్తరీయము చిత్రాంగికి చిక్కలేదనుకొందము. సారంగధరుడు తన యింటికి వచ్చెననీ, తనను బలవంతపెట్టెననీ చిత్రాంగి రాజు, మంత్రుల యెదుట యభియోగముతెచ్చి దఖలుపరచిన సాక్ష్యములు రెండు. ఒకటి - కుచారేఖలు. ఇది యనుమానాస్పద సాక్ష్యము. రెండు - సారంగధరుని దుప్పటి. ఇది ప్రత్యక్షసాక్ష్యము. దుప్పటిసాక్ష్యమే లేకుండిన కుచారేఖలసాక్ష్యము నిలువదు. కుచారేఖలు చూపించి ఇవి ఫలానవారు చేసినవి అనిన ఎవరునమ్ముదురు? ఇక, దుష్యంతునితో శకుంతల చెప్పిన నిత్యసాక్షులగు "వేదములును, పంచభూతములు, ధర్మువు, సంధ్యలు, నంతరాత్మయున్, చంద్ర సూర్యులు, నహంబును, రాత్రియు" సారంగధరుని పక్షమే. కానీ వీని నన్నింటినీ సారంగధరుని దుప్పటిచే చిత్రాంగి కప్పివేసినది. కావుననే చిత్రాంగి "కేసు" నెగ్గినది. ఈ విషయమును సారంగధరుడే ముందుగా పసికట్టినాడు. చిత్రాంగిమేడనుండి శీలభద్రతతో బయటపడి, పైన వల్లె లేకుండుట గమనించి యేదో మూడునని భయపడును. "మదవతికిఁగొంగ చేపడి, నదిమొదలుగఁ గుట్టుపొటియడలు ఁగుమారుం డెదలోన".దుప్పటి ఎటులనో చిత్రాంగినుండి కొట్టివేయక తిరిగివచ్చుట సారంగధరుని త్రాసదీయలోపము. అందుకే యతడు ఒకక్షణముముందు యువరాజు, ఇప్పుడు దోషి. ఈ హఠాద్విపత్తు గ్రీకుత్రాసదవీరుని లక్షణము.

గ్రీకుత్రాసదములో నుండవలసిన రెండు స్థాయీభావములగు భయ, దయలలో భయవిజృంభణ చూచితిమి. ఇక దయావిలసనమును చూతము. రాజు మంత్రులను పెద్దలను సారంగధరుని విచారించుటకు పంపును. వారుపోయి, వినయమున "రాజకుమారక వెలిచి చెప్పుదుమో వెలువకచెప్పుదుమో" యని విన్నవించుకొనినను, సారంగధరునే వెలిచు నట్లు చేసిరి. ఈ పై పై మర్యాదలలో నేదో విపత్తు దాగియున్నదను భయము సారంగధరునకు కల్గినది. సారంగధరుడు "ఇది యేమోయని యెదవడి యదవద" యైనాడు. "ఎదపడు" అనిన భయపడు అను అర్థమున నిప్పటికిని రాయలసీమలో వాడుకలోనున్నది. సారంగధరు డెదపడినాడు. మనకేమో జాలియగుచున్నది.

తలవరులు సారంగధరుని చేతులు కాళులు నరికిరి. అప్పుడు సారంగధరుడు "హరమహాదేవశివ" యని యరచును. నేనేమి నేరము చేసితిని నాకేల యీశిక్ష యని ఈ ఆక్రోశపు టర్థము. ఏసుక్రీస్తును సిలువవేయగా ఆయన "ఎలీ ఎలీ, లామా సబక్తాని" (ఇది ఏసుక్రీస్తు యొక్క అరామైక్ భాష. అర్థము- "దేవదేవ నన్నేల విడనాడితివి")అని బిట్టడలెనని బైబిలు వర్ణించినది. దేవపుత్రుడగు ఏసుక్రీస్తు ధర్మము

కై ప్రాణము నిచ్చెను. రాజపుత్రుడగు సారంగధరుడు శీలమునకై యంగముల గోల్పోయెను. ఆయన పునరుజ్జీవితుడై మానవాళిని ముందుకు నడిపించుచున్నాడు-అధ్యాత్మపథమున. ఈయన యంగములు మొలిపించుకొని ముందుకు నడచుచున్నాడు-సచ్ఛీలపథమున. ఏసుక్రీస్తు కంటె 500 సంవత్సరముల పూర్వము సొఫోక్లిస్‌చే వ్రాయబడిన 'ఆంటిగొనె''యను గ్రీకు త్రాసదమున, మృతసోదరుని గౌరవము గాపాడుటకై ప్రభుత్వము నెదిరించి, తత్ఫలితముగ నురిశిక్ష విధించ బడిన ఆంటిగొనె యనునాయిక వధ్యస్థానమునకు పోవునపుడు 'ఏ భగవదాజ్ఞను నేను జవదాటితినని యీశిక్ష''యనిసదాగ్రహముతో నాక్రోశించి యుండెను. ఆంటిగొనె కానీ, ఏసుక్రీస్తు కానీ, సారంగధరుడు కానీ ప్రాణభయముచేత నీ విధమున ప్రవర్తింపలేదు. మానవుని ప్రయత్నముకంటె బలీయమైన శక్తి యొకటున్నది యను విషయము తెల్పుటకే యటుల చేసిరి.

కాలు సేతులు నరుకబడి స్వాధీనము లేక నెత్తుటి మడువున పడి యున్న సారంగధరుని "జొత్తుపాప" యని చేమకూర వర్ణించును. అప్పుడేపుట్టి రక్తపు మడుగులో పొర్లాడుచు, స్వాధీనములేక యరచు చుండు నిసుగు జొత్తుపాప. ఈ యొక సమాసము చాలును అరిస్టాటిలు చెప్పిన "దయ" ను గ్రుమ్మరించుటకు ! కాళ్ళు చేతులు లేని సారంగధరునకు మత్స్యేంద్రనాథుడు యోగవిద్య నేర్పించెను. ఫలితముగ సారంగధరునకు కాళ్ళుచేతులు మొలవ మొదలుపెట్టెను. ఇప్పుడు సారంగధరుడు రెండవసారి పుట్టినవంటి వాడు. ఈ పాపని మత్స్యేంద్ర నాథుడు తప్పటడుగులు వేయించు విధానము చూడుడు.

జుట్టువ్రేళ్లను రెండుఁబట్టించి నడిపింప
　　దలఁకుచు రాలేమి బలిమిఁదిగుచుఁ
దనచేతి నిడుద లాతపుఁగోల యందిచ్చి
　　మెల్ల మెల్లనె కొంత మెలగఁజేయు
నవలంబముడిగి రమ్మన నాల్గడుగులేఁగి
　　పడబోవ గ్రక్కున బట్టి నిలుపు
జనుదెంచి విస విస దను నంటుకొమ్మని
　　వచ్చిన నగుచు నవ్వులని కరుగు
నాడునాటికి నీరీతి నడపనేర్ప
గొన్నినాళ్ళకు నలవడి కొంకు దీఱి
లెస్సలై కరపదములు లీలఁదనర
బ్రేమ చౌరంగి యనియెడి పేరొసంగి.

మత్స్యేంద్రనాథుడు రక్తపు మడుగులో పడిన జొత్తుపాపవంటి సారంగధరుని ఎత్తుకొని రక్తము కడిగి, తేమ తుడిచి, తానుత్రాగుపాలు సగపాలు బాలు పాలు చేయుచు వానికి యోగవిద్య వలన కాళ్లుచేతులు మొలిపింపజేసి, నడిపింపనేర్పి, యాడించి, క్రొత్తపేరు పెట్టి (అది ముద్దుపేరువలెనున్నది, "చౌరంగి"), క్రొత్త జన్మనిచ్చి వానికి నిజమైన తల్లియు దండ్రియు తానయాయెను.

ఎచట మానవుడసహాయుడో, అచట దయనీయుడు. "మిమ్ముల నుద్ధరింతునని ప్రతిజ్ఞ చేసిన యా వీరుని చూడబొండు, గాజాలో కబోదిగ బడియున్నాడు" అని బైబిలులోని భీమబలుడు సాంసను వర్ణన. (చూ మిల్టను కృతకావ్యము "సంకటసాంసన్").

ఇందు దయకలదు. స్నిగ్ధత కలదు. సంవేదన కలదు. ఆశ కలదు. ఏమంచిది లేదు? ఓంకారనాథ ఠాకూరు పాడిన "నీలాంబరి" రాగము (హిందూస్తాని శాస్త్రీయము) లోని "హోమిటవా" యను పాట వినినారా? మైకేల్ ఏంజెలో మలచిన చలువరాతి శిల్పము "కరుణ" ను చూచినారా? ఇది సిలువ వేయబడి ప్రాణములు కోల్పోయిన ఏసుక్రీస్తును అడ్డాలలో నెత్తుకొనినట్లున్న మేరీమాత శిల్పము. శిల్పముపేరే "కరుణ". దానిని చూచి తక్కిన ప్రపంచమును పారజూచిన జాలియే కలుగును. సారంగధరచరిత్ర లోని పైని ఘట్టమట్టిది.

సారంగధర చరిత్ర గ్రీకు ట్రాజెడి వంటిదనియు, సారంగధరుడు గ్రీకు ట్రాజెడీ లోని నాయకుని వంటి వాడనియు చూచితిమి. మరి సారంగధర చరిత్ర విషాదాంతము కాదే యనిన, గ్రీకు ట్రాజెడి కూడ నిజమునకు విషాదాంతము కాదని సమాధానము. త్రాసమునిచ్చునది అని మాత్రమే తెలియవలెను. భయ దయల వెల్లువలచే మన తలంపులకంటిన పెంటను కడిగివేయుటలు గ్రీకు త్రాసద ఆశయములు. గ్రీకు త్రాసదములు త్రిభాగాత్మకములు. మొదటిభాగమున నాయకుని గుణప్రదర్శనముండును. మొదటిభాగపు తుదిలోను, రెండవభాగము లోను నాయకుని యదృష్ట విపర్యాయము (విపత్తు) సంభవించును. మూడవభాగమున నాయకుని విపన్ముక్తి కాని, విపద్బలిగాని యుండును. ఇస్కైలస్ అను త్రాసదకర్త, "బంధితప్రొమీథియస్", "బంధముక్త ప్రొమీథియస్", "అగ్నిధర ప్రొమీథియస్"యను త్రైత్రాసద మాలను వ్రాసెను. అట్టిదే యీయనది యగు "ఏగమెమ్నన్"[1] "కోఫోరీ"[2] "యూమెనిడిస్"[3] అను త్రైత్రాసద గుచ్ఛము. ఇస్కైలస్ తర్వాత సొఫోక్లిస్ అను త్రాసదకర్త "ఇడీపస్‌రాజు", "ఆంటిగొనె", "కొలోనస్‌లో ఇడీపస్‌రాజు" అను త్రైత్రాసద మాలను వ్రాసెను. ఆ ప్రణాళిక ప్రకారము సారంగధరుడు చిత్రాంగి మేడకు పోవుటకు నిశ్చ

1) అనగా ఒక త్రాసదనాయకుని పేరు. 2) అనగా "మద్య నైవేద్యవాహకులు" 3) అనగా "మానవాతీత పిశాచినులు" (దయామయులు)

యించువరకు మొదటి భాగము, అతనికాళ్లు చేతులు నరుకబడు వరకు రెండవ భాగము, అతడు తల్లిదండ్రుల యొద్దకు వచ్చి వారికి జ్ఞానోప దేశము చేయువరకు మూడవభాగముగ పరిగణించిన ఒక్క సారంగధర చరిత్రకావ్యమే త్రిభాగ త్రాసదము కాగలదు. గ్రీకుత్రాసదములో నుండవలసిన ఆది, మధ్య, అంతములు కావ్యమున గలవు. గ్రీకు త్రాసదమున నుండవలసిన లక్షణములైన దేశ, కాల, పాత్రైక్యములు సారంగధర చరిత్రలో గలవు. ఇతరకావ్యముల నుండి వేరుచేయు నట్టియు మనము వ్యాసాదిలో చేసికొనిన నియమములకు సరిపోవు నట్టియు విశేష గుణములు సారంగధర చరిత్రలో నేవేవి కలవో విచారింతము.

సారంగధర చరిత్రలో దేవుళ్లురారు. రాజనరేంద్రుని కలలో నీశ్వరుడు కన్పడెనట. వాంఛాపూర్తికి, మ్రొక్కుబడి చెల్లింపునకు, గృహస్థులు క్షేత్రములకు పోవుటయు, కొన్ని దినములకు ఆ క్షేత్ర నాథుడు తమ కలలో వచ్చి వరమిచ్చెనని వారు తిరిగివచ్చు సంఘట నలు మనము నిత్యము చూచుచున్నాము. ఇది స్వప్న మహత్వాకాంక్ష. పాత్రల మన స్తత్వము అసహజమైనది కాని సంఘటన సహజమైనదే.

సారంగధర చరిత్ర పురాణేతిహాసములోనిది కాదు. చరిత్ర కాలపరిధి లోపలనే యున్నది. ఇతివృత్తము "ఆర్కిటైపు" కావున కాలమును జయించినట్టిది యని కూడ చెప్ప వచ్చును. కథ యుప్పు కారములు తిను మనుషులది. రాజు రాజరాజనరేంద్రు డయినను, రాజ నరేంద్రు డయినను వేంగీశు డైనను, మాళవేశుడైనను చారిత్రక వ్యక్తియేకాని పురాణ పురుషుడు కాడు. కర్ణాటకదేశమున నిట్టి యైతిహ్యము కలదు. హఠయోగము, అవధూతమార్గము ఎక్కువగానుండు మహారాష్ట్రము నను, ఉత్తరహిందూస్థానమున జనశ్రుతిలో నిటువంటి కథలు కలవు. చౌరంగి, మాళవ వంటి పేర్లే దీనికి తార్కాణము. ఇతివృత్తము మాత్రము జీవధర్మమునకు ప్రాతిపదిక సంబంధమగు "ఆడ - మగ". ప్రాచీనాలంకారికులు రతిస్థాయీ భావమనినను, ఫ్రాయిడ్, లైంగిక మానసిక శాస్త్రమనినను ఒక్కటియే. రసము శృంగారమయినను, వాత్సల్యమయినను స్థాయిరతియే. అప్పుడేపుట్టిన పసిబాలునికి తల్లితో గల సంబంధము ఆపెయొక్క సెకండరీ సెక్సు అవయవముల ద్వారానే యనుట ప్రకృతిసూత్రము. లింగము - పానవట్టము, పతి (శివుడు) పత్ని (పార్వతి) లకు సంకేతముకాక కొడుకు - తల్లి (జగన్మాత) కి సంకేతమని కొందరందురు. అందులో సామంజస్యమున్నది. సంతానము నకు, వారి తల్లిదండ్రులకు లింగభేదమాధారముగ మమత - కక్ష అను భావబంధమే తామువలె పనిచేయుచున్నది. కొన్ని యుదాహరణవ లిచ్చెదను. ఈ యుదాహరణములు "మంచి - చెడ్డ" యను మూలీ కరణముపై నాధారపడియుండును. సారంగధరచరిత్రలోని ఆడ - మ సంబంధము చెడ్డతల్లి- మంచికొడుకుకు కల మమత - కక్షల విలసనమే చిత్రాంగిని చెడ్డదానిగ చేయు దృక్పథమిది. ఆమెపరముగ సానుభూతి వ్రాయవచ్చుగదా యనిన ఔనని సమాధానమిత్తును. ప్రసిద్ధమై యుత్తమ నాయికానాయకులు కల్గిన యాభిజాత్యసాహిత్యమునందే వా తారతమ్య ప్రాముఖ్యము తవిసీలయిన సంఘటనలు కలవు. రామాయణోత్తరకాండను సీతపరముగ దిఙ్నాగుడు "కుందమాల" యను నాటకము వ్రాయగా, భవభూతి "ఉత్తరరామ చరితము" అని రామపరముగ నాటకము వ్రాసెను. వాల్మీకియే రామోవిగ్రహవాన్ధర్మ అని రాముని నాయకునిగ నెన్నుకొని రామాయణమును సీతాయం చరితం మహత్ అనును. షేక్సుపియరు ఒక ప్రసిద్ధ నాటకముపేరు "రోమియో మఱియు జూలియట్" అనిపెట్టి, యా నాటకమును (అది త్రాసదము) "జూలియటు, ఆమె రోమియో" అని ముగించును. ఏమి దృక్పథ పరిణామము ?

చెడ్డతల్లి - మంచికొడుకుల కుదాహరణములు :

సురుచి-ధ్రువుడు, కద్రువ - గరుడుడు, కైకేయి విషయములో పరిస్థితి గడ్డుగనుండును. కైకేయి తానేమో కొడుకుకోసమింత చేయు చున్నానని మురిసిపోవును. ఆ భరతుడేమో యామెను నీవు నాకు తల్లివేకాదు పొమ్మనినాడు. భరతునివంటి పాత్ర ఎక్కడా దొరుకుట కష్టము. గాంధారి - భీముడు, కుంతి - కర్ణుడు, ఊర్వశి - అర్జునుడు, గెర్ట్రూడు - హామ్లెటు, దయానిధితల్లి - దయానిధి (బుచ్చిబాబు "చివరకు మిగిలేది") "చెడ్డతండ్రి - మంచికూతురు" కుదాహరణములు లియరు - కార్డీలియా, బాల్కాన్స్కి -మేరీ (టాల్స్టాయికృత "సమరము -శాంతి" లోని తండ్రిబిడ్డలు). "మంచితల్లి-చెడ్డకొడుకు" కుదాహరణము ఆదిశంకరాచార్యుని తల్లి, ఆదిశంకరాచార్యులు. చెడ్డకొడుకు అని యుండవచ్చునుకాని చెడ్డతల్లి యని యుండదు అను నర్థముతో నొక స్తోత్రమును కూడ ఆయన వ్రాసినాడు. ఏదో సాకుచెప్పి తల్లిచేత తాను సన్యసించుట నొప్పించినందున ఆయనను "చెడ్డ"యని యనినాను. కాని వేఱపార్థము చేయవలదని మనవి. "మంచితండ్రి - చెడ్డకూతురు" కుదాహరణము లియరు - గోనరిల్, రీగానులు. కార్డీలియా విషయ మున "చెడ్డ"వాడయిన లియరు వీరి విషయమున "మంచి" వాడయి నాడు. చెడ్డగ వర్తించిన తండ్రిని ఆమె చేరదీయును. మంచిగ వర్తిం చిన తండ్రిని వీరు గెంటివేయుదురు. ఇదే మమత - కక్షల ఏతాము. "చెడ్డతల్లి" కైకెమ్నెస్ట్రా. "మంచి కూతురు", "మంచి కొడుకు" లు

ఎలెక్ట్రా, ఒరెస్టెజ్‌లు (చూ. ఇస్కైలస్ కృతత్రాసదములు "ఏగమెమ్నన్", "కోఫోరీ" లు). ఈ గ్రీకుత్రాసదములలోని పాత్రల మమత - కక్షయను సంబంధములమీద యాధారపడి, యాధునిక లైంగిక మానసిక శాస్త్రములో "ఇడీపస్ కాంప్లెక్స్", "ఎలెక్ట్రా కాంప్లెక్స్", "ఒరెస్టెజ్ కాంప్లెక్స్" యను సిద్ధాంతములు ప్రతిపాదింప బడినవి. జీవధర్మ, సంఘధర్మముల మూలకములైన యితివృత్తములు కల యిటువంటి రచనలు సార్వదేశీయ, జనీన, కాలికములై వచ్చుచున్నవి. ఈ "కాంప్లెక్సు" లను వదలించుకొనుటయే సారంగధరుడు సాధించినది. జనశ్రుతిలోనుండు ప్రాగ్రూప గాథను గ్రంథస్థము చేయు సదవకాశము గౌరనకు గల్గినది. కాళిదాసు, భవభూతి, షేక్సుపియరుల ప్రసిద్ధ నాటకము లెరవు తెచ్చుకొన్న యితివృత్తములపై నాధారపడియున్నను, వారి నాటకముల సృజన కానీ మౌలికత కాని కొరవడలేదన్నది విమర్శకులందరును నొప్పుకొనిన విషయమే.

ఇంతమాత్రపు మౌలికత నైనను చేమకూర కావ్యమున కీయవచ్చును.

సారంగధర చరిత్రలో మత ప్రమేయములేదు. ఇందాధ్యాత్మ తత్వము కాక లౌకిక నీతి, సంఘ ధర్మము నున్నవి. సామాన్య మానవుడు కూడ నాచరింపగల నిర్మాణాత్మక బాధ్యతాయుత ఆచరణ నియమావళి యున్నది. అతిలోక, అధి మానుష సంఘటనవలె కన్పించు నంశము ఆకాశవాణి పాత్ర, నమ్మదగనిదిగా ననిపించు నంశము సారంగధరునికి కాళ్లు చేతులు మొలుచుట.

అదృశ్యవాణి ప్రవేశము కావ్యములో మూడు సందర్భములలో కలుగును. మొదటిసారి, చిత్రాంగి నా మాట వినవుకదా! చూడు నిన్నేమి చేసెదనో యని సారంగధరుని బెదిరించినప్పుడు, అతడు నీ మాటలే విని రాజు నన్నుదండించెనేని యీ భూవి యీ ఆకాశవాణి సత్యమెఱుగరా అని ప్రశ్నించినప్పుడు. రెండవసారి, కాళ్లుచేతులు నఱుకబడి యాతన పడుచున్న సారంగధరునికి వాని పూర్వ జన్మ వృత్తాంతము చెప్పుటకు గగనభారతి ప్రారంభించినప్పుడు. ఈ సన్నివేశమును సారంగధరుని నిర్దోషిత్వము అచటనే దాగికొనియున్న తలారులకు తెలియుటకు కవి కల్పించెను. తలారులు పోయి రాజుకు ఆకాశవాణి చెప్పినది చెప్పుదురు. రాజు చిత్రాంగిని పిలిపించి ఆకాశవాణి చెప్పినదానికేమందువు అని ప్రశ్నించును. చిత్రాంగి "ఆకాశవాణి యాడఁబలికినది, ఎటుపోయె నీడఁబలుకరాదె యిపుడు" అని పగ్గించును. అప్పుడాకాశవాణి నాటకీయముగా, నున్న సత్యము బయట పెట్టినది. చిత్రాంగికి శిక్షపడుట, రాజు పశ్చాత్తప్తుడగుట, వీనికన్న ముఖ్యముగ సత్యము స్థాపింపబడుట అను కవితాన్యాయములు కలుగుటకు ఆకాశవాణి పాత్రను చేమకూర ప్రవేశపెట్టెను. ఆకాశవాణిని, నాటకపు భూత పూర్వవృత్తాంతము తెలిసి, వర్తమానమును గమనించుచు భవిష్యత్తును తెలుపు "అధిపాత్ర" గ పరిగణింపవలెను. ఆకాశవాణిని గ్రీకుత్రాసదములలోని "కోరస్"తో పోల్పవచ్చును. ఆ పాత్ర లేక పాత్రసముదాయము ఎల్లప్పుడు రంగముమీద నుండును. జరిగినదానిని చెప్పును. జరుగుచున్న దానిమీద స్వీయాభిప్రాయము వెల్లడించును. జరుగబోవు దానిని ధ్వనిపూర్వకముగా వక్రోక్తిలో సూచించుచుండును. లేదా గ్రీకుత్రాసదములలో (ముఖ్యముగ ఇస్కైలస్కృత "యూమెనిడిస్") వచ్చు "ఫ్యూరీ" లను అతిమానుష సంకేత పాత్రగ జమకట్టవచ్చును. ఇట్టి ఫ్యూరీలు థామస్ హార్డి వ్రాసిన "డైనాస్ట్స్" (నెపోలియను చరిత్ర) అను పద్యనాటకము నందును వచ్చును. షేక్సుపియరు నాటకము "మాక్బెత్తు" లో వచ్చును. ఆ పాత్రలను "పిశాచము" లని అందురు. ఉన్నవ లక్ష్మీనారాయణ నాటకము "నాయకురాలు" లో "ప్రతాపుడు" అను పాత్ర భూత భవిష్యములు ప్రకటించిపోవుచుండును. ఇట్టి సందర్భములలో నటువంటి పాత్రలు సాధ్యమాయని కాక, యవి నాటకీయతకెట్లు దోహదము చేయునని పరిగణించిన యెడల "ఆకాశవాణి" యసహజత తొలగిపోవును. సంశయమును ఐచ్ఛికముగ విడనాడుట కావ్య విశ్వాసమునకు మూలకందమని కోలిరిడ్జి యనినాడు.

సారంగధరునకు కాళ్ళు చేతులు వచ్చుట యోగాభ్యాసమహిమ. అసలుకు నవనాథ చరిత్ర రచనయే యోగమహిమను చాటుటకై యున్నది. యోగాభ్యాసము వలన ఎన్నైనా గొప్ప ఫలితములు సమకూరునని అధునాతన శాస్త్రజ్ఞులు కూడ నిరూపించుచున్నారు. అమెరికా రష్యాలలో "యోగము" మీద పరిశోధనలు జరుగుచున్నవి. అందుకే ఈ యోగము వలన సారంగధరునకు కాళ్లు చేతులు వచ్చినవనుటలో నత్యుక్తి యుండవచ్చును కాని యసత్యము లేదు. "సాధ్యము", జరిగి యుండవచ్చు అను నిశ్చయము కలుగును. ఈనాథపంథలోని యోగులు గొప్ప సంగీతజ్ఞులు. హిందూస్థానీ శాస్త్రీయ సంగీతములోని "గోరఖ్ కల్యాణ్" అను రాగమును గోరఖ్‌నాథుడు సృష్టించెనట. ఈరాగము ఎత్తుగడ ముక్తాయింపుల యందలి గాంభీర్యము, సమాధి యను గుణములెంతని వర్ణింపగలము! ఈ యోగులు రుజా చికిత్సకు యోగముతోబాటు సంగీతమును వినియోగించెడువారు "జొత్తుపాప" అయిన సారంగధరుడు సావయవుడగుటకు మత్స్యేంద్రనాథుడు సంగీత మహిమను గూడ ఉపయోగించియుండి యుండును.

సారంగధరుడు కావ్యనాయకుడేకాడు. జీవితనాయకుడు. శీలము కొరకు చచ్చుటకు సిద్ధమయినాడు. చావు ఓటమి. కావున శీలముతో బ్రతికినాడు. సారంగధర చరిత్ర ముగింపు విశిష్టమైనది. సారంగధరుడొకనాడు తల్లిదండ్రులను చూచుటకు వచ్చును. తండ్రి, రాజ్యమును

స్వీకరింపుమనును. మిమ్ములను జూచుటకు వచ్చితిని కాని రాజ్యము నకై కాదు. యోగము కంటె భోగము మతి లేదని యుపదేశించి, వంశకరుడగు కొడుకు మీకు పుట్టును అని చెప్పి, బాహుబలి (గోమటేశ్వరుడు) వలె సర్వముత్యజించి సర్వము కలవాడయ్యెను. ఇట్టి ముగింపు ఏ తెలుగు కావ్యమునకున్నది? సారంగధర చరిత్ర చదివిన తర్వాత బ్రదుకుపై గాఢవిశ్వాసము కలుగును. టాల్స్టాయి నవల "సమరము-శాంతి"పై వ్యాఖ్యానించుచు నొక విమర్శకుడా నవలను చదివిన తర్వాత కంటిరంగు, పెదవుల అమరిక మారకుండా ఉండునా? అనినాడు. ఈ వాక్యము సారంగధర చరిత్రకు జెల్లును. మానవుని బ్రదుకులోని గడియలు కొన్నియే. గడియ గడియకుమధ్య కాలమును వినియోగించుకొనుటలోనున్నది. మాత్సర్యము తెలియనివాని, క్షమ గలవాని బ్రదుకు, జీవిత గడియలను మూల్యవంతము చేయును. రత్నదీపమువలె వెలుగుచు నట్టి బ్రదుకు బ్రదుకుటయే జీవితవిజయము. "సారంగధర చరిత్ర" అందుకే "సారంగధర విజయము" అని నేను అనుచున్నాను.

"సారంగధర చరిత్ర" గ్రీకు త్రాసద రూపకపద్ధతిలో నున్నదను చున్నావే? చేమకూర వేంకట కవి, వానిని నమూనాలుగా పెట్టుకొని అరిస్టాటిల్ సిద్ధాంతము చదివి వ్రాసినాడా? వాని నన్నింటిని చేమకూర ఎఱుగునా? అని యడుగుదురా?

గీతాబోధ నంతటిని ధృతరాష్ట్రునకు జెప్పి సంజయుడు యోగేశ్వరుడైన శ్రీకృష్ణుడు, ధనుర్ధారియైన పార్థుడునెచట యుందురో యచట ఐశ్వర్యము, విజయము, గౌరవము, నీతి యుండును అని చెప్పలేదు. ఉండును అని నా కనిపించినది యనినాడు. ఆ దివ్య సందేశమును మరల మరల నెప్పునకు తెచ్చికొని మురియును. ఆ దివ్య దర్శనమును మరల మరల నెప్పునకు తెచ్చికొని మురియును. ఇంకా యుద్ధము జరుగలేదు. ఎవరికిని ఐశ్వర్యము, విజయము, గౌరవము, నీతి రాలేదు. అయినను సంజయున కట్లనిపించినది. అందుకే "మతిర్మమ" అనినాడు. అటులనే గ్రీకుత్రాసదములను, అరిస్టాటిలు సిద్ధాంతమును చదివి చేమకూర వేంకటకవి "సారంగధర చరిత్ర" చదువగా నా కట్లనిపించినది. సంజయుని వలె నేనును "మతిర్మమ" అందును.

నేను - నీవు

సుహాసిని

వెతల చీకటిగదిలో నేను
జీవిత సమస్యవై నా మదిలో నీవు
శిథిలాశయంలో వృద్ధమనస్వినై
జర్జరం కానున్న నేను
లే ఆశల లతానికుంజానివై
ఈ రెల్లుగెడ నాలంబన చేసికొని
ఆనంద భవిష్యత్సుమాల్ని పూయాలని నీవు
జీవితం వెన్నెలగా యెంచి

అందు బ్రతుకు పండాలని తలంచి,
యువకోర్కెల పరవళ్ళతో పొంగి పొంగి
బ్రతుకు వెతల తీరాన్ని తాకి కృంగి కృంగి
రూప రహితమైన అలను నేను
నీ కౌమార మనఃప్రాంగణంలో
ముద్దుటూహల పారావతాల్నెగరేస్తూ,
నీ చిరు హృదయ కేదారంలోని సద్యోవికసిత
ఆశల గులాబీల్ని ఘ్రాణిస్తూ
మిథ్యాస్వర్గాల్ని సృష్టించుకుంటూ కలల్ని కంటున్న నీవు

రైలు పట్టాలు



శ్రీభాగవతుల సుబ్రహ్మణ్యం

'రైలు పట్టాల వలన ఉపయోగములేవి ?' అనే ప్రశ్న వుందనుకోండి. దాన్ని మీరే రకరకాల వ్యక్తుల్ని అడిగారనుకోండి.

వాళ్లదగ్గర్నుంచి చిత్రాతి చిత్రమైన సమాధానాలొస్తాయి.

ఓ రైల్వే ఉద్యోగిని అడిగితే 'భలేవారండీ ! అదేం ప్రశ్న ?'' అని నవ్వేసి ఊరుకుంటాడు. కాదూ - కావాలి - చెప్పండని పట్టుపడితే ''మరేం ప్రశ్న దొరకలేదా సార్ ! రైల్వేలు దేశప్రగతికి చిహ్నాలు. పట్టాలవెంట పరిగెడుతున్న రైలు చక్రాల్ని చూడండి. దేశం పురోభివృద్ధిలో ఎంత స్పీడుగా దూసుకుపోతోందో మీరు గుర్తించి తీరుతారు'' అని మనల్ని ఒప్పించడానికి ప్రయత్నిస్తాడు.

అదే ఓ మామూలు వ్యక్తిని అడిగితే ''ఏమిటిది మాస్టారూ ! ఇలాటి పిచ్చిప్రశ్న లేస్తారు. రైలుకట్ట వల్ల ఉపయోగాలు చిన్నప్పుడు ఏవో క్లాసు పుస్తకాల్లో చదూకున్నట్లు గుర్తు. అన్నట్టు నాకు అర్జెంటు పనుంది. ఈసారి తీరిగ్గా వున్నప్పుడు మాట్లాడుకుందాం ! వస్తా !'' అని మీకు పిచ్చెక్కినట్టూ, ఆ పిచ్చివల్ల ఇటువంటి ప్రశ్న వేసినట్టూ డిక్లేర్ చేసి తప్పించుకోజూస్తాడు.

ఓ ఆఫీసర్ని అడిగారనుకోండి. ''రైలు పట్టాలు ఎందుకూ... దండగ... వాట్ని మర్చిపోయి చాలా కాలమైపోయింది. విమానాల గురించి అడగండి. ఏరోప్లేన్ల టెర్మినాలజీ గురించి చెప్పమనండి. రన్వే అంటే ఏమిటో, కాక్‌పిట్ అంటే ఎలా వుంటుందో, ల్యాండింగ్ ఎలా అవుతుందో వివరించమనండి - చెప్తాను'' అని డబ్బుడాబు, బలిసిన దర్పం ఒలకబోస్తాడు.

ఓ మధ్యతరగతివాణ్ణి పిల్చి ''బాబూ ! రైలు పట్టాలెందుకున్నాయ్ ? వాటివల్ల ఉపయోగం వుందా ? వుంటే ఏమిటి''ని అడిగితే ''ఏం చెప్పమంటార్లెండి రైలు పట్టాలున్నా, లేకున్నా ట్రెయిన్లు లేటవడం మానేశాయా ? అసలు రైల్వేల తీరుతెన్నుల గురించి చెప్పాలంటే చాలా గ్రంథం అవుతుందిలెండి. ఏ ట్రాక్‌మీద ఏం ప్రమాదం పొంచివుందో చెప్పలేం. అంచేత రైలుపట్టాలు ప్రమాదాలు జరగడానికే వున్నాయ్'' అని మీరింతవరకూ ఆలోచించని పాత విషయానికే కొత్త లింకు జతచేసి జోక్ చేస్తాడు అతడు.

ఓ ముష్టివాణ్ణి అడిగితే, ''రైలుకట్టలు రైళ్లు నడవడానికే వున్నాయి. రైళ్లు మాలాటివాళ్లు ఫ్రీగా ఎక్కి అడుక్కోడానికే వున్నాయి'' అని తిరుగులేని సత్యాన్ని తన కన్వయించుకుని రెండు ముక్కల్లో చెప్పేసి, పైసలు వెయ్యమని చెయ్యి జాపుతాడు.

ఓ సిన్మాడైరెక్టరు దగ్గరకెళ్లి ఇదేప్రశ్న మీరడిగితే ''వండ్రఫుల్ ఐడియా సార్ ! క్లోజప్‌లో రైలు పట్టాలు చూపిస్తాం. దూరంగా రైలు పెనుభూతంలా దూసుకొచ్చేస్తుంటుంది. లాంగ్ షాట్‌లో దాన్ని

లాగేస్తాం. హీరోయిన్ని దుండగులు కట్టిపడేస్తారు ట్రాక్‌మీద. రైలు వచ్చేస్తుంటుంది. వెంటవెంటనే కెమెరా యాంగిల్స్ మార్చి ఐదారు ఫ్రేముల్లో విడి విడిగా రైలుపట్టాల్నీ, వస్తున్న రైలునీ, ట్రాక్‌మీద పెనుగులాడుతున్న హీరోయిన్నీ తీస్తాం. ఈలోగా హీరో మోటారు సైకిల్ ఛేజింగ్ చేస్తూ మెరుపులా హీరోయిన్ని అలాగే మోటర్‌సైకిల్ మీదకి లాగేస్తాడన్నమాట! హీరోయిన్ రక్షించబడుతుంది. రైలు వెళ్ళిపోతుంది. ట్రీషాట్ ఎఫెక్టులో ఇవన్నీ తీసి మిక్స్ చేస్తాం" అంటూ టెక్నికల్ పరిభాషలో బోర్ కొట్టడమే కాకుండా, ఏ యే లొకేషన్స్‌లో షూట్ చెయ్యాలనుకుంటున్నాడో ప్రత్యక్షంగా మీకు చూపించడానికి తయారైతే, మీరు అక్కడ్నుంచి తప్పించుకొని పరుగుచ్చుకోవాల్సిందే!

చివరగా సిమ్మయ్యని అడిగితే "ఎందుకేటి బావ్! రైలు కట్ట లుండాల. అవి నేపోతే, మాకు బొగ్గు ఏరుకోనానికి ఎలగ ఈలవుతుంది. రైలు కట్టలుండాల. రెయిళ్లు నడుత్తుండాల. వింజను డయివోర్లు పెతీ రెండేసి పర్లాంగులకీ బొగ్గు నుసి రాల్సాల. అందులో సగం కాలీ - కాలని బొగ్గుల్ని మాం ఏరుకొచ్చి, అమ్ముకొని బతుకులు ఎళ్లదియ్యాల" అని అమాయకంగా చెప్పేస్తాడు.

మిగిల్న వాళ్లందరిలోనూ ఒకరికి పిచ్చి ప్రశ్నలా, మరొకరికి ప్రగతి చిహ్నంలా, ఇంకొకరికి ప్రమాద సూచికగా, ఓ వ్యక్తికి కళాఖండం లాగ, ఇంకొకాయనకి సిన్మాసీనులా కన్పించే రైలు పట్టాలు సిమ్మయ్యకు మాత్రం భుక్తి చూపించే, పొట్ట పోషించే బ్రతుకు రహదారిగా కన్పిస్తుంది.

ఇంతకీ సిమ్మయ్య ఏ కాటగిరీకి చెందుతాడు?

ప్రైవాట్లో అయితే దేనికీ చెందడు.

వాడొట్టి బీదముండాకొడుకు.

చుట్టుప్రక్కల వాళ్ల భాషలో చెప్పాలంటే 'దరిద్రమ్ముండా కొడుకు' వాడు. వాళ్లలా అన్డంలో ఆశ్చర్యమూ - అతిశయోక్తి రెండూ లేవు.

సిమ్మయ్య దరిద్రుడే. ఆ దరిద్రం అతడ్ని పాతికేళ్లనుంచీ వెంటాడుతూ వస్తూనే వుంది.

దాన్ని అతడు తండ్రి దగ్గర్నుంచి వారసత్వంగా పుచ్చుకున్నాడు.

ఇంకేం ఇవ్వాలో తెలీక తండ్రి దాన్ని ఇస్తే పుచ్చుకోడానికి మరేం మిగలక దాన్నేతండ్రి దగ్గర్నుంచి వారసత్వంగా తీసుకున్నాడు సిమ్మయ్య.

అప్పట్నుంచీ దాన్ని పెంచి, పోషించుకుంటూ వస్తున్నాడు.

దరిద్రంతో పాటే, రెండు మూడు రకాల రోగాలతో స ముస్నూరు కాలమూమూలిగే పెళ్లాం ముండ పోచమ్మనీ పోషిస్తున్నా

రాలుగాయి కొడుకు, రౌడీ వెధవ రాంవులుగాడ్నీ రక్షి కొస్తున్నాడు.

సిమ్మయ్యకి పాతికేళ్లుంటాయ్. కాని చూడ్డానికతడు పం ముసలాళ్లాగ, జీవచ్ఛవంలాగ, రేపో - నేడో కాట్లోకి కాళ్లు పెట్టబో వాళ్లాగ కన్పిస్తాడు.

వీపుమీద సంసారభారంతో పాటు, బొగ్గులభారం కూడా ప నడుం వంగిపోయి, గూడలదగ్గర గూని వచ్చేసింది.

ప్రపంచ భారాన్నంతా తానొక్కడే మోసేవాళ్లాగ వంగిపోం నడిచే సిమ్మయ్య ఆ పోష్ కాలనీలో చాలా ఇళ్లకు రైలుబొగ్గు సరఫ చేస్తుంటాడు.

సిమ్మయ్య తాతా - తండ్రీ అదే పన్చేసేరు.

అలాగే బ్రతుకులు ఈడ్చారు.

చివరికి అందులోనే చచ్చిపోయేరు.

సిమ్మయ్య తాత ముత్తాతల్ది యిజినారం. పక్కనేవున్న గరివిడిలో మైకా గన్లు పడ్డాక, కూలీ దొరుకుతాదని సంబరపడి, యిజినారంలో మకాం ఎత్తేసి గరివిడి పారొచ్చేసినారు.

మొదట్లో కాంట్రాక్టు బాబుకాడ కూలీకుదిరి, "ఎంకేటుంది? బతుకిలాగే ఎళిపోద్ది." అనీసుకుని అక్కడే సెటిలైపోనారు. కాని తరాత్తరాత గవుర్మెంటోల్లొచ్చి, కూలీలోళ్లో మన్నుపోసి, టెంపరరీ వోల్లందర్నీ పన్లోంచి పీకిసేరు.

అప్పట్నించి బతకడంవెలాగో తెలీక, బాదలు పడ్నేక, ఓరోజుని రైలుకింద పీక ఎట్టీ స్చచ్చిపోదాంవనుకున్నాట్ట సిమ్మయ్య తాత. అనుకున్న ఎమ్మటే రైలుకట్టల కాడికొచ్చి, సావడానికి సరైన జాగా కోసం నడ్డం పేరంబించేట్ట. ఆడికి దారిపొడుగునా సిన్నా - సితకా బొగ్గుముక్క లవుపడ్నాయంట. (అప్పట్లో బొగ్గు పుష్కలంగా వుండేది. ఇష్టం వచ్చినట్టు వేస్ట్ చేసేవారు. ఇటీవల ఇంధనం కొరత వల్ల బొగ్గు పదిశాతం పొదుపు చేస్తున్నారనుకోండి.) ఆటివంక జూసి ఇన్ని బొగ్గులేరుకుంటే, చాయింకాలంవయ్యాతలికి ఓ బత్తాడు బొగ్గులేనా అవవా? ఆట్నిష్మ్కుంతె పైసలావా? ఆ పైసల్తో రోజులెళిపోవా? సచ్చిపోయేటి సెయ్యాల? అని సిన్న ఆలోచన సేసెట్ట. అది నాబ సాటిగ వుంతాదా? వుండదా అని ఆ మర్నాడే తేలిసీసుకోనానికి

స్తా ఓ టట్టుకోయి, కట్టలంట బయలెల్లినాడంట. పొద్దుకూకే ఏలకి స్తా నిండిపోనాదంట. అప్పిడప్పిడే ఆడ ఫేక్టిబాబుల కోసం కాలనీ కతన్నారంట. ఆళ్ల కుటుమానాల్తో కాపురాలెట్టిన కాణ్ణించి, ఈడికాడ 'గ్గులికి గిరాకీ నావైపోనాదట.

అదిగదిగలాగ్గ బొగ్గులేరుకునే బతుకుల సతికిలబడిపోనారు ఆళ్లు.

ఓ పాలి ఏటయినాదంతె ....

సిమ్మయ్య తాత బొగ్గులేరుకోనానికి ఎప్పట్నాగే ఎల్నాడంట. లుకట్టకి అత్తలవేపు ఎవుళేస్సినారో ఏటో, బండ్లోంచి జారొగ్గీసినారో 'ని ఓ పెద్ద బొగ్గుబండ పడున్నాదంట. ఈడు దాన్నందుకునే సార్ల బడిపోయి రైలు రాడం సూడ్నేద్ద. ఈడు రొండోకమ్మీ దాటు న్నాడు. రెయిలొచ్చి గుద్దీసింది. వింకేటి ? ... ఆడిపని సపా యిపోనాది.

అప్పటికి సిమ్మయ్య తండిరి ఇంకా సిన్న గుంటడే. అడికేటీ లీని వొయిసు కాదు గాని, చంచారంవు సక్కదిద్దేటంత ఈడు రానేదు. ప్పుడు సిమ్మయ్య నాన్నమ్మ ఆడ్ని కళ్లల్లో ఎట్టుకోని పెంచి పెద్ద సినాది. ఆడికి పెళ్లి జేసినాది. పెళ్లి చేసిన్నాటికి ఆళ్ల గుడిసెల ంబలి దాకలు, కుండలు, చిరుగుసాపలు తప్పితే వింకేట్నేవు. త్తోరి వేపునుంచొచ్చినవి ఏటంతె-మ్మరొండుబొక్కి నులక మంచాలు, ంకిబొంతగుడ్డలు, కొద్దిగ సీవ ఎండి గిన్నెలు. నాట్నుంచి నేటి కాక అదే ఆస్తి.

సిమ్మయ్య తండ్రీ రైలు కట్టల మీనే సచ్చిపోనాడు. అవితె రైలు గుద్దీసి మాత్తరం కాదు.

ఆడు జంక్సను కాడి కెల్తే బొగ్గు లెక్కవవుపడ్తాయని దురా 'కి పోనాడు. సావు కొన్తెచ్చుకున్నాడు.

రైలుపట్టాలు రొండు లయిన్లు కలిసేకాడ బొగ్గులేరుకుంటుంటే, ఆడి పంచి చెంగు, లయిన్లు జాయింటు సేసినప్పుడు ఆటి మద్దెన ఇరుక్కపోనాది. దాన్ని బలంగా నాగడంలో ఆడు ఇసురుగా ఎల్లి పక్క లయిను మీద పడిపోనాడు. బ్రేకు మారిసేవోడు చరీగ్గ అప్పుడే ఆ లైను మీనకి రావొల్సిన గూడుసు బండికి జాయింటు బేక్కొట్టినాడు. లైను అతుక్కోడంలో ఈడికాలు యిరుక్కపోనాది మజ్జెల. పంచి చెంగొచ్చిసినట్టు కాలొచ్చిస్తాదా ? తన పని పినిసై పోద్దని ఆడికి దెల్సు. తెలిస్తెలిసి అక్కడ్నుంచి నెగనేక ఆడు పరమ దారునంగ, గోరంగ చచ్చిపోనాడు గూడుసుకింద పడి.

తాత పోయేనాటికి తండిరికి ఎంత వొయిసుడిందో సిమ్మ య్యకీ అంతే వొయిసప్పుడు.

అవితే ఆళ్ల నాన్నమ్మ తండిర్ని పెంచి పెద్ద జేసింది. వాడి అమ్మ మాత్తరం ఈ దరిద్రంవులోంచి తప్పించుకోని, ఎవుడితోనో నెగిసిపోనాది.

వలాగ్గ - సిమ్మయ్యకి సిన్నప్పటి కాణ్ణించే కట్టాలు సుట్టు ముట్టేయి.

అవితె - సిమ్మయ్య అంత సేతగాని సవటగాడు.

తెలివితక్కవ దద్దమ్మ కాడు.

ఆళ్ల తాతా, ఆళ్ల అయ్యా కనిపెట్టని ట్రిక్కల్నాడు కనిపెట్టి, బొగ్గు యాపారం లోనే చెటిలైపోనాడు.

కిలో ముప్పావలా ఎట్టి బొగ్గుకొనీ వోళ్లు, తాతల్నాటినుంచి అదే రేటెట్టి తమని దోచేస్తున్నారని అరదం సేసుకున్నాడు.

అక్కడ బొగ్గు తెచ్చి అమ్మీవోళ్లు తమకు పోటీగా ఎవుడూ నేనప్పటికీ, రేట్లు పెంచడం శాతకాకపోయిందని పూర్వీకుల్ని తిట్టుకున్నాడు.

సరుక్కి సార్జీ పెంచినా సచ్చినట్టు కొంటారని తెలుసుకున్నాడు.

కిలో రూపాయి చేస్సేడు సిమ్మయ్య.

ఆళ్ల తాతా - తండ్రీ సెయ్యలేని పనిసేసి, ఆడు సిన్తనం కాణ్ణించే బతికీడం మొదలెట్టాడు.

ఆడిపొట్ట ఆడు పోసించుకుంతన్నాడు. ఆడదిక్క నేపోతే, మొగోడు ఇంకెంతకాలంవు అలగ వొరడు నాగ వుండిపోతాడన్సెప్పి, ఇజినారంలోనే ఈళ్ల సుట్టపోళ్లలో ఓ దూరం మాంవ ఆడి రోగిష్టి కూతుర్ని దెచ్చి, జాలిపడి ఈడికి కట్టబెట్టీసేడు. ఆడు మాంచి తెలివైనవోడు కనక రోగం దాసిపెట్టి కూతుర్ని ఒప్పజెప్పీసేడు. ఈడు తెలివితక్కవోడు కనక ఆడముండని సూడగ్గానే అయిసైపోయి, వింకేటీ సూడకంట బుర్ర వూపీసేడు. సెట్‌పట్ మని లగ్గం కుదిరి పోనాది, పెల్లయిపోనాది.

పెళ్లినాటికి అమాయకమ్ముండ కూతుర్నాగుండిది పోసమ్మ. అది కాపురానికొచ్చే ఏలకి గయ్యాళిగంపనాగ, అమ్మొర్నాగ తయారై పోయి సిమ్మయ్యకి తగులుకుంది. దాని రోగంవూ అప్పుడే బయట పడ్నాది. అప్పుడాడు సేసీదేటుంది కనక ? ...

'నాను త్త ఎర్రిలంజికొడుకుని. పెద్దోళ్ల పెద్దరికాం నేకంట పెళ్లి సేసుకుని ఇలగ తగలడ్నాను. నా కరమం యింతే !' అనీస్సరి బెట్టుకుని దాంతోనే చంచారంవు మొదలెట్టేడు.

సిమ్మయ్య రోజూ పెందరాళే లేస్తాడు. లెగిసిన ఎమ్మటే, కాలనీలోని ఈదిపంపు కాడ పలక్రరజేస్సి, ముకం కడుక్కోని, ముందురేత్తిరి దాచుకున్న పావల్డబ్బుల్తో పెంటయ్య టీ కొట్లో చింగిల్ టీ తాగుతాడు. ఇంటికాడికొచ్చి కూంతచేపు కూకుంటాడు. సూరీడు బారెడు పొద్దుమీదికి రాగానే, పెద్ద సిలవరిగిన్నెడు అంబలి తాగి, గోనె సంచీ బుజాన ఏసుకుని పొందూరు లయిన్ల పైపో, యిజినారం లయిన్ల వొయిపో బొగ్గులేర్నానికి బయలెల్తాడు. మాపటేలకి బత్తా నింపడం ఆడి డూటీ. దాన్నట్టుకొచ్చి, కాలనీలో లెక్కవారీగ, ఆరోజు ఎవుళ్ల కెయ్యాలో ఆళ్ళకేస్సి, ఆళ్లిచ్చే డబ్బులు పుచ్చుకుని అందల రొండ్రూపాయలెట్టి పుల్లుగ తాగీసి, మిగిల్నవి పోచమ్మ ముకాన కొట్టి 'నీయిట్టంవొచ్చినట్టు సేసుకో' అన్నెప్పీసి కుక్కిమంచాని కడ్డంవుగ పడిపోతాడు.

అది దీపాలెట్టే ఏలకి ముక్కుతూ మూల్గుతూ నెగిసి, గుడ్డెంకటమ్మ కొట్టుకెళ్లి కావాల్సినవేవో దెచ్చి ఇంత కూడొండి పడేస్తది. ఏ అద్దరేత్తిరో నెగిసి ఆడే తింటాడు కడుప్మాడితే. ఈడ్నిప్పుడు లేపి సంత పెట్టడంవెందుకనుకోని, అదీ - దానికొడుకు రావులుగాడూ తినీసి, మిగిలింది సిమ్మయ్య కొగ్గీస్తారు. తెల్లార్నెగిసి కాణ్జించి, మళ్లీ ఆడి రొటీన్లో ఆడు పడిపోతాడు.

రోజులెల్లకాలంవూ ఒక్కనాగ్గ ఎల్లవుకదా !

అలాటుగ ఆరోజు కూడాన్ని సిమ్మయ్య బొగ్గులేరుకోనానికి ఎప్పటిలాగానే గోనెసంచీ ఎత్తుకోని ఎల్నాడు.

చాయింత్రంవయ్యింది...

రేత్తిరయ్యింది....

ఆడింటికి రానేదు...

అవితె ఆడికోచంవని బెంగపడీ వోల్లెవురూ నేరుకదా !

'ఇయ్యాల కూడు దినీ పేప్తి నేదు కావోల. తాగుముచ్చెదవ. సంపాదించిందంతా తాగీస్సచ్చేడు గావోల్న' అనుకొని కడుపుల కాళ్లెట్టుకుని ముడుసుకు పడుకుందది.

రాంవులుగాడు రెండో ఆట సూచొచ్చి (చిల్మా కెల్నానికి ఆడికి పైసలెక్కడవని అడక్కండి !...)కూడొండ లేదేంవని గొడవసేస్సేసి, రోగంతో మూలుగుతున్న తల్లి డొక్కలో తన్ని, దాన్ని రెచ్చగొట్టి, లేని ఓపిక తెచ్చుకొని, అదో నాలుగు దరువులేస్తే ఏడ్చి ఏడ్చి నోర్మూసుకుని ఓ మూల తొంగున్నాడు.

అంతేకాని 'అయ్యేందుకు రానేదు?' అని ఆలోసించనేదాడు.

తెల్లారాక ఎవుళో సూస్సెప్తే రైలుపట్టాలకాడికి పరిగెట్టే పోచమ్మా - రాంవులూనూ.

అక్కడ సిమ్మయ్య సచ్చిపోయి పడున్నాడు....

అదీ దారుణంగ, మహా బయంకరంవుగ పేనాలొగ్గీసినాడు..

ఇలగకూడా సచ్చిపోనానికి శాన్సుందా? అనిపించీనాగపోనాడు

ఒళ్ళంతా కాలిపోయి వున్నాది.

బొగ్గులేరుకోనానికి ఎల్నవోడు కాలిపోయి ఇలగెలగ సస్తాడు అని ఎంత బుర్రలు పగులగొట్టుకున్నా అరదం కానేదాల్లకి.

బొగ్గు నుసి రైల్లోంచి కిందికి తోసేటప్పుడు అది పూర్తిగ ఆరిపోదు. అందులో ఇంకా నిప్పుంటుంది. బయలు జాగాల్లో విపరీతమైన గాలి విసురుకి పూర్తిగా కాలని బొగ్గులు అంటుకుని అగ్గి రాజకుంటుంది. వాట్ని కదిలించీ, నలిపీ, నిప్పును ఆర్పి, ఆ బొగ్గుల్ని బస్తాలో పడేద్దాంవని, బొగ్గులేరుకునేవోళ్ల ప్రయత్నం.

సిమ్మయ్య కూడా ఆ పనే చెయ్యబోయాడు.

ఆ ఉత్సాహంలో పడి నిప్పులో పడి, చిరుగుల టెరిలీన్ ఫ్యాంటును గురించి పట్టించుకోలేదు.

సింథటిక్ వస్త్రాలకు నిప్పును చూడగానే బలేహుషారు కదా

ఇంకేంవుందీ ? అంటుకున్నాయి...

భయంతో సిమ్మయ్య పరుగెత్తాడు...

గాలితోడై మంటలు ప్రజ్వరిల్లాయ్...

వీపుమీద బొగ్గుల్తో వున్న గోనెసంచీ, మాసిన టెర్లిన్ చొక్కా కూడా అంటుకున్నాయి. ఆ బొగ్గులు కూడా నిప్పు అయి సిమ్మయ్య మీద చావుదెబ్బ తీశాయి...

అదీ జరిగిన విషయం...

ఏటయితేనేటి గాని, సిమ్మయ్య కూడా రైలు కట్టలమీదే బతుకు చాలించీసేడు.

అవి రైలు కట్టలు కావు. వాళ్ళపాలిటి మృత్యుమార్గాలు...

చావుకు రహదార్లు...

మొన్న సిమ్మయ్య తాత—

నిన్న అతడి తండ్రి—

నేడు సిమ్మయ్య...

అక్కడ బొగ్గు మసి అయిపోయేరు.

రేపు రాంవులుగాడి వంతు వస్తుందా ?...ఏమో ! ?...

వసంతం

శ్రీ దేశెట్టి కేశవరావ్

్చని చెట్లమధ్య పువ్వుల్ని ఏరుకుంటూ
్యం చేస్తున్నట్టు నడిచి వచ్చే వేళ
ుక్కన తిరిగినప్పుడు
సంగా ముందుకిపడిన జడలా -
ిలో మెరిసే పచ్చనిపసిమి మాలలా
లతికలా - వసంతం వస్తోంది చూడు
యిల పాటై.
లు పెరుగుతున్నాయి.
టితోపుల్లో స్వచ్ఛమైన గాలి

పచ్చని ఆకులా కంపిస్తోంది
ఎండినవాగులు వయ్యారి విషకన్యల్లా
తళుకులీనుతున్నాయి.
దాహం రగిలిన గొంతున
చల్ల చలివేంద్ర అయింది.
ఈ సుందర నిశీధిలో కలలెందుకు ?
చందమామ పందిట్లో మల్లెపూలు జల్లాడు.
దుప్పటి చిరువెచ్చగా కావలించుకుంది.
మావిచిగురు మాదకద్రవ్యమై
మత్తెక్కిస్తోంది.

ప్రకృతి సహజము

శ్రీ బి. ప్రసాదరావు

తే॥గీ॥ గంగలెందుకు ? పర్వెత్తు కడలిఁజేర.
యేల? కోయిల వాసన్తి గీతి పాడు.
భృంగమెందుకు? సుమరాణి సంగమొందు.
నేను నీ స్నేహమెందుకు? నిచ్ఛగింతు.

తే॥గీ॥ హృద్యమౌనట్టి కళఁజూడ హృదయమందు
ఆర్ద్రతను నింపి ఔన్నత్య మందఁజేయు.
"ప్రకృతి సిద్ధమ్ముకాదేది? ప్రగతియందు"
నేను నీ స్నేహమందుకే! నిచ్ఛగింతు.

తే॥గీ॥ పదము కదలికమాత్రాన యెదలు మరచి
హృదయమందున సుస్థిర పథము నిల్పు
కవిత. నాట్యాంగనాశ్రీల గమన గతులు.
"కావే ? చిరకాల మైత్రికి కారణములు".

శ్రీ కొల్లూరు సూర్యనారాయణ

జననాథపుర చాళుక్యులు

తెలుగు సంస్కృతిని పెంచి ప్రోదిచేసి తెలుగువారి చరిత్రలో తమకొక సుస్థిర స్థానాన్ని సంపాదించుకొన్న పాలకవంశము వేంగీ చాళుక్యులు. కన్నడదేశము నుండి తెలుగునాటికి తరలివచ్చిన యీ వంశీయులు మన సీమలో రాజకీయ, మత, సాంస్కృతిక రంగముల కొనరించిన సేవలు సాటిలేనివి. క్రీ.శ. ఏడవ శతాబ్ది ప్రథమ పాదమున యీ నేలపై కాలూనిన యీ వంశము పన్నెండవ శతాబ్ది తొలిదశలలో ద్రవిడ దేశమునకేగునందాక సుమారు ఐదు శతాబ్దులు పాలన సల్పిరి. సార్వభౌమ పీఠము కదుల్చుకొని వీరు దక్షిణదేశమున కేగినప్పటికిని తెలుగునాట చాళుక్యపాలన అంతముకాలేదు. అనాయకము కావలసిన వేంగీ రాజ్యమున చాళుక్య కుటుంబములు శాఖోపశాఖలై విస్తరించి చిన్న చిన్న రాజ్యము లేర్పరుచుకొన్నవి. ఈ కుటుంబములు తమ పూర్వీకులైన వేంగీ వంశజుల ఔన్నత్యము సంస్మరించుకొనుచు చెదురు మదురుగా క్రీ. శ. పదహారవ శతాబ్ది వరకు పాలన నెఱపుట మధ్యాంధ్రయుగ చరిత్రలో ముఖ్యమైన విషయము. ఆ కోవకు చెంది తీరాంధ్రమున, ప్రస్తుత గోదావరి మండలములలో పదకొండు, పన్నెండు, పదమూడు శతాబ్దులలో రాజరికము సల్పిన ఒక ముఖ్యమైన శాఖయే యీ జననాథపుర చాళుక్యవంశము. గతములో కొందరు చరిత్ర పరిశోధకులు వీరినే 'బేతవిజయాదిత్యుని సంతతి' అనియు(1) 'పిఠాపుర చాళుక్య వంశమ'నియు(2) పేర్కొనుట జరిగినది. కాని వీరిని బేతవిజయాదిత్యుని సంతతిగా గుర్తించుట అనుమానాస్పదమును, వీరి రాజధానిగా పిఠాపురమును చెప్పుట అసమంజసమును అగుటచే వీరిని జననాథపుర చాళుక్యులుగా గుర్తించుట ఉత్తమము.

వీరి వంశ చరిత్రను తెలియజేయు ప్రముఖాధారములు శాసనములే. వీరి ఏలుబడిలోని సాహిత్యాది యితర చారిత్రకాధారములు తెలియకపోవుటవలనను, ఉన్నదనుకొనుచున్న 'భారతాఖ్యానము' లభ్యము కాకపోవుటచేతను వీరి వివరములు తెలుసుకొనుటకు పూర్తిగా శాసనములపైననే ఆధారపడవలసి వచ్చుచున్నది. విష్ణువర్ధనుని ఎడరుపల్లి పునర్దత్త గ్రామశాసనము(3), మద్రాసు మ్యూజియమునందలి మలయావని మహాదేవు డొసంగిన చంద్రవూరు దాన శాసనము(4), విష్ణువర్ధన మల్లపుడు కుంతీమాధవాలయమున పిఠాపురమున చెక్కించిన శిలాశాసనము(5), వీరి చరిత్రను వివరముగా తెలియజేయు శాసనములు. ఇవికాక జుత్తిగ, రాజమహేంద్రవరము, ద్రాక్షారామము సామర్లకోట మున్నగు అనేక ప్రదేశములలోని దాన శాసనములు వీ చరిత్రను వెలువరించుటకు తోడ్పడుతున్నాయి. గతములో వేర్వే అంశముల నాధారము చేసుకొని వీరి వంశచరిత్రను వెలువరించుట సివెలు(6), హుల్ట్జ(7), ఫ్లీటు(8), శ్రీమతి వి. యశోదాదేవి(9 శ్రీయుతులు మల్లంపల్లి సోమశేఖరశర్మ, ఆదిత్యశర్మగారలు(10 శ్రీ ముసునూరి సాంబశివరామమూర్తి(11)గారు తీవ్ర కృషి చేసినార పై శాసనాంశములకు వీరి చర్చలు తోడుచేసుకొని గత వ్యాసము యీ జననాథపుర చాళుక్యుల వంశ కాలనిర్ణయములను చేయు జరిగినది. ఆ నిర్ణయముల ప్రాతిపదికపై ప్రస్తుతము వారి వం చరిత్రను పరిశీలించుట జరుగుతుంది.

బేతవిజయాదిత్యుడు ఈ వంశమునకు సంబంధీకుడా ?

ఈ అంశమును తెలుసుకొనుటకు ముందు బేతవిజయాదిత్యు వివరములు పరిశీలించుట చాల అవసరము.

క్రీ॥ శ॥ 929 ప్రాంతమున అమ్మరాజ విష్ణువర్ధనుని మర ముతో వేంగీ రాజ్యమున ఎప్పటివలెనే వారసత్వమునకై పెనుగుల ప్రారంభమైనది(12). ఇది అదనుగా భావించి రాజబంధువు సామంతులు, ఇరుగు పొరుగు పాలకులైన రాష్ట్రకూటులవంటివ తోడ్పాటుతో రాజ్యమున అస్థిరతను పెంపొందింప నుంకించుచుండి వేంగీ రాచరికము మరియొక పర్యాయము అంతర్యుద్ధ దశకు మళ్ళిన అమ్మరాజ విష్ణువర్ధనుని నిజవారసుడు కంఠికబేతడనబడు బేతవిజ దిత్యుడు చిన్నవయసువాడగుటయే అరాచకశక్తులు హద్దుమీరు మూలకారణము. విశ్వాసపాత్రులైన దండనాథులు కొందరు బేతవిజ దిత్యుని వారసత్వమును గుర్తించినవారగుటచే శత్రుమూక కెదురుని అతనిని సింహాసనాధీశుని చేసినను, బేతవిజయాదిత్యునికి కాల కలిసిరాలేదు. సింహాసనమున స్థిరముగా పక్షము దినములై కూర్చుండలేదు. యుద్ధమల్లుని పుత్రుడైన తాళరాజు, కొల్లాభి

జయాదిత్యుని సోదరుడైన విక్రమాదిత్యుడు మున్నగు రాజవంశీయులు తమ తమ ఆధిపత్యములకై రాజ్యమున శాంతిభద్రతలను శింపజేసి, ప్రజలను హింసించి "రాక్షసులవలె" పోరాటములకు లపడిరి. ఒక్కుమ్మడిని రేగిన యీ విప్లవమును తట్టుకొనుట బేత జయాదిత్యునికి సాధ్యము కాలేదు. బలవంతులైన రాష్ట్రకూటుల ప్రోత్సాహముతో జరుగుచున్న యీ అంతర్యుద్ధమును నిలుపరింప నాత శక్తుడయ్యెను. ఫలితముగా నీతడు రాజ్యమునువిడిచి పారిపోయినట్లు సనములు తెలుపుచున్నవి(13). రెండవ అమ్మరాజు గుండుగొలను సనమున(14) మాత్రము యీతడు తాళరాజుచే బంధింపబడి ట్లున్నది. ఈ విధముగా పక్షము దినముల పాలనతో వేంగి రాచరిక న బేతవిజయాదిత్యుని స్థానము తెరమరుగైనది.

బంధీకృతుడైన తరువాత ఏమి జరిగినదియు నివరములు తెలివు. అతడెచ్చటికైనను తప్పించుకొని పోయినవైనముగాని, రాజ్యనకై మరల ఎటువంటి ప్రయత్నముల సల్పిన విషయముగాని ష్టముగా తెలియవు. ఈ తగవులాటలో కొద్దికాలము పాటు వేంగి జ్యమును హస్తగతము చేసుకొన్న యీతని తమ్ముడైన భీముడు డ యీతని విషయము ప్రస్తావింపలేదు. రెండవ అరికేసరి వేముల డ శిలాశాసనమందును(15), పంపకవి 'విక్రమార్జున విజయము'(16) దును "కృద్ధే గోవిందరాజే శరణముపగతో రక్షితోయేన బిజ్జః" ియు, "చాళుక్యకుళతిళకనప్ప విజయాదిత్యంగె గోవిందరాజం ముళి తళరదె పెఱగిక్కెకాద శరణాగత జలనిధియ పెంపుమం" ియు పేర్కొనబడ్డ 'బిజ్జ' లేక 'విజయాదిత్యుడ' ను నాతడు యీ విజయాదిత్యుడే కాదగునని ఒక దశలో చరిత్ర కారుల ... ంచి ప(17) తరువాత వెల్లడియైన ముదిగొండ చాళుక్యుల వివరములను ్పై విజయాదిత్యుని యీ వంశమునకు సంబంధించిన వానిగా ర్తించిరి. కనుక ఆ యిడుమలను పడినది యీ బేతవిజయా త్యుడు కాదు.

తన పరిపాలనకు ఎంత అస్థిరత సంఘటిల్లినను, తన ప్రాణలకే ముప్పువచ్చు సందర్భమేర్పడినను బేతవిజయాదిత్యుడు రాజ య రంగమునుండి మరలినట్లు మాత్రము తోచదు. తనకెదురైన స్థితులలో నీతడు తెలివిగా రాజకీయములను విరమించినట్లు కొందరు శీలకులు అభిప్రాయపడిరి(18). కాని అది వాస్తవ మనుటకు ధారము లేదు. శత్రువుల చెరనుండి తప్పించుకొని తిరిగి యీతడు పినతండ్రి రెండవచాళుక్యభీముని కాలమున తను కోల్పోయిన జ్యమును తిరిగి సాధించుకొనుటకై తీవ్రయత్నము సల్పినాడు. తనితోపాటు రాష్ట్రకూటుల తోడ్పాటుతో తాటబికియ, మునిరివ, జమార్తాండాది యితర రాజబంధువులు కూడ రాజ్యకాంక్షులైచాళుక్యభీముని బలహీనునొనర్ప ప్రయత్నించిరి. కాని చాళుక్య భీముడు తన సర్వశక్తులను ఎదుర్కొడ్డి వీరి ప్రయత్నములను భగ్నము గావించెను. మట్టు పెట్టుటతో సంతృప్తి నందక ముందు జాగ్రత్త చర్యగా శత్రుశేషముంచ నిచ్చగించక కొందరిని వధించి, మరికొందరిని దేశాంతరములకు తరిమివైచెను. దానార్ణవుని మాంగల్లు శాసనమున(19) చాళుక్యభీముడు వీరినందరను చంపినట్లున్నను, అమ్మరాజవిజయాదిత్యుని మలియంపూడి శాసనమున(20) మాత్రము స్పష్టముగా చాళుక్యభీముడు బేతవిజయాదిత్యుని దేశాంతరములకు తరిమినట్లున్నది. అయినను యీతడు తన ప్రయత్నమును విరమించుకొనినట్లు కన్పడదు. రెండవ చాళుక్యభీముని మరణానంతరము తిరిగి స్వదేశమునకు వచ్చి బాలుడైన అమ్మరాజవిజయాదిత్యుని పట్టాభిషేకము నడ్డగించు ప్రయత్నమున అల్లకల్లోలము రేపెను(21). కాని యీ పర్యాయము కూడ అతని ప్రయత్నము విఫలమైనది. తర్వాత వేంగి రాజకీయముల నీతడు పూర్తిగా కనుమరుగయ్యెను.

బేతవిజయాదిత్యుని గూర్చి వేంగిచాళుక్యుల శాసనములు తెల్పునదింతవరకే. వీనియందెచ్చటను నీతడు [తన పూర్వీకుడైన కొక్కిలి విక్రమాదిత్యునివలె] తూర్పునకు కదిలివచ్చి ఒక చిన్న రాజ్యమును స్థాపించినట్లుగాని, పిఠాపురపు ప్రాంతమున నివసించినట్లుగాని చెప్పబడలేదు. ఈతని జీవితమంతయు పోగొట్టుకొనిన సింహాసనమునకై పన్నాగము చేయుటతోడనే సరిపోయినట్లున్నది. ఎన్నడో రెండు శతాబ్దుల తరువాత, విక్రమచోడుడు వేంగీసీమను విడిచి ద్రవిడదేశమునకు వెడలిన పిమ్మట, తీరాంధ్రమున ఆవిర్భవించిన అనేక పాలకవంశములలో నొక్కటైన యీ జననాథపుర చాళుక్యులచే పేర్కొనబడుట తప్ప ఆ మధ్యకాలమున నీతని సంతతి విషయమేమియును తెలియదు. క్రీ. శ. 1179 నాటి ఎడరుపల్లి పునర్దత్త శాసనమునందును, క్రీ. శ. 1202 నాటి పిఠాపురపు శిలా శాసనమునందును, క్రీ. శ. 1205 నాటి చంద్రపూరి దానమును తెలుపు మ్రదాసు మ్యూజియము శాసనమునందును యీ బేతవిజయాదిత్యుడు యీ చాళుక్యశాఖకు మూలపురుషుడుగా అభివర్ణింపబడినాడు. వీనిలో మొదటిదియైన ఎడరుపల్లి శాసనకాలమునకు ముందు, అనగా క్రీ.శ.1179 నాటికి ముందు వీని వివరము లేమియు తెలియవు. ఈ శాసనములు యీతనిని వీరి ప్రాచీనునిగా కాక క్రీ. శ. 1078-1118 మధ్యకాలమున రాజ్యమేలిన 'ఉత్తమ చాళుక్య' బిరుదాంకితుడైన సత్యాశ్రయుని తండ్రిగా పేర్కొనినవి. బేతవిజయాదిత్యుడు సుమారుగా పదవశతాబ్ది మధ్యభాగమునకు చెందినవాడు. శాసనములు పేర్కొనినట్లు యీతనిని సత్యాశ్రయుని తండ్రిగా గుర్తింపబూనినచో సివెలు పండితుడు పరిగణన చేసినట్లు(22) తండ్రీ కుమారులమధ్య సుమారు

శతాబ్దిన్నర యంతరమేర్పడును. కనుక యథాతథా శాసనాంశమును తీసుకొని బేతవిజయాదిత్యుని సత్యాశ్రయుని తండ్రిగా చెప్పుట ప్రమాదము. శాసనాంశములో పొరపాటున్నదని భావించి సత్యాశ్రయుని బేతవిజయాదిత్యుని పుత్రునిగాకాక తర్వాతికాలపు వారసునిగా గుర్తింపవలెను. అట్లు గుర్తించి వీరి నడుమనున్న తరముల రాజుల వివరము తెలియనట్లు భావించినచో బేతవిజయాదిత్యుని యీ వంశమునకు సంబంధించిన వానిగా. మూలపురుషునిగా పేర్కొనుట కెట్టి యభ్యంతరము నుండదు.

ఇక యీ వంశమునందలి పాలకుల విషయము పరిశీలింపవలసియున్నది.

ఈ వంశీయులలో మిగిలిన వారితో ప్రత్యక్ష సంబంధము కల్గిన తొలిరాజు 'ఉత్తమ చాళుక్య' బిరుదాంకితుడైన సత్యాశ్రయుడు ఈతని శాసనములేమియు లభ్యము కానప్పటికిని యీతడు క్రీ. శ. 1078 - 1118 మధ్యపాలన సాగించినట్లు తెలుస్తోంది. ఈతని భార్య గాంగవంశజయైన గౌరీదేవి. ఈ గౌరీదేవి అనంతవర్మ చోడ గాంగదేవుని బంధువు అని హుల్ట్ పండితుని అభిప్రాయము(23). ఈమె వలన సత్యాశ్రయునికి వరుసగా విజయాదిత్యుడు, విమలాదిత్యుడు, విక్రమాదిత్యుడు, విష్ణువర్ధనుడు, మల్లపుడు, నృపకాముడు, రాజమార్తాండుడు అను ఏడుగురు పుత్రులు జన్మించిరి(24).

సత్యాశ్రయుని యనంతరము రాజ్యమునకు వచ్చినది యీతని జ్యేష్ఠపుత్రుడైన విజయాదిత్యుడు. సర్వలోకాశ్రయ విష్ణువర్ధన బిరుదాంకితుడైన యీ విజయాదిత్యుని పాలన క్రీ॥ శ॥ 1118 నుండి 1124 వరకు సాగినది. ద్రాక్షారామమునందలి యొక శాసనమున నీతడు 'వేంగీమండలాధిపతి'గా ప్రకటించుకొనెను(25). తన రెండవ విజయరాజ్య సంవత్సరమునందు నిరవద్యప్రోలి వీట విడిసి వేంగీ మండలమునందలి మల్లీశ్వర మహాదేవపట్టణపు ప్రజలకు వేర్వేరు పన్నులు, భూమి శిస్తులకు సంబంధించి యొక యాజ్ఞ నీతడు జారీ చేసినట్లు యీ శాసనముమూలమున తెలియుచున్నది. ఈతని పుత్రుడైన విష్ణువర్ధనుడు క్రీ॥ శ॥ 1124 నుండి రాజమహేంద్రవర ప్రాంతముల నేలుచుండుటచే(26) యీ శాసన మీ విజయాదిత్యునిదిగా గుర్తించుట అసమంజసము కాదు.

మధ్యాంధ్రదేశ చరిత్రలో సంభవించిన కొన్ని ముఖ్యఘట్టముల నీ సందర్భమున పేర్కొనవలసియున్నది. నాటికి సుమారు ఐదు శతాబ్దుల ముందునుండి తమ వంశీయుల పాలనయందున్న యీ ప్రాంతములను విడిచిపెట్టి క్రీ॥ శ॥ 1118లో 'త్యాగసముద్ర' బిరుదాంకితుడైన విక్రమచోళుడు ద్రవిడదేశమునకేగుట దేశరాజకీయమున పెను మార్పును తెచ్చెను. నాటికే ప్రాచుర్యమునందిన వెలనాటి రాజులు చాళుక్యచోళులకు నామమాత్రపు సామంతులైయీ ప్రాంతమునకాధిపత్యము వహించిరి. ఈ సందర్భముననే యీ చాళుక్య వంశము కూడ రాజకీయముగా వెలుగునకు వచ్చి అనాయకమైన వేంగీసీమకు తన శక్తిమేరకు నాయకత్వము నెరపినది. కాని విక్రమచోళుని గూర్చి తమ స్వవిషయనుగా చెప్పుకొన్న వీరి శాసనములలో ఎక్కడనూ సమకాలీనులై చాళుక్య చోళులతో సత్సంబంధములు పెట్టుకొన్న వెలనాటి ప్రభువులను గూర్చి ప్రస్తావింపకపోవుట గమనార్హము. నాటి రాజకీయ వైషమ్యమే, పరస్పర స్పర్ధలే దీనికి కారణము కావచ్చును. ఈ ప్రాంతమున యిరు కుటుంబములవారును చాళుక్యచోళుల వారసులమని భావించుకొనుటయే వారి వైషమ్యమునకు కారణము. ఎటువంటి వైషమ్య మున్నను యీ ప్రాంతములలోనికి చొచ్చుకొని వచ్చుటకు ప్రయత్నించుచున్న పశ్చిమ చాళుక్యులను ప్రతిఘటించుటకు మాత్రము యీ రెండు వంశములు కలిసి నిలుచుట బహుశః నాటి రాజకీయ అవసరము. కొన్ని ప్రాంతములలో నస్థిరముగానున్న పరిస్థితులను బట్టియే యీ చాళుక్య విజయాదిత్యుడు వేర్వేరు పన్నులను నిర్ధారించు శాసనము ప్రకటింపవలసి వచ్చియుండును.

ఈ విజయాదిత్యుని దేవేరి చోళవంశమునకు చెందిన విజయ మహాదేవి. ఈమె వలన నాతనికి వరుసగా విష్ణువర్ధనుడు, మల్లపుడు, సామిదేవుడు [సోమిదేవుడు] అను ముప్వురు పుత్రులు కల్గిరి.(27) విజయాదిత్యుని యనంతరము సింహాసనము నధిష్ఠించిన దీతని పెద్ద కుమారుడైన విష్ణువర్ధనుడు. ఈ విష్ణువర్ధనుని పాలన క్రీ॥ శ॥ 1124 నుండి 1151 వరకు సాగినది. జుత్తిగ, రాజమహేంద్రవరము, సామర్లకోట, ద్రాక్షారామము మున్నగు ప్రదేశములలోని అనేక శాసనములు(28) యీ ప్రాంతమున యీతని ఆధిపత్యము చెల్లుబడి ఆయినట్లు తెలుపుతున్నాయి. ఈతని పాలనా కాలమునందే గాంగ చక్రవర్తియైన అనంతవర్మచోడ గంగదేవుని రాణులైన రాజలదేవి, పద్మాలదేవి, శ్రియాదేవి, కల్యాణదేవి, లీలావతీదేవి, లీలావతి తల్లియైన లక్ష్మీదేవి ద్రాక్షారామమునకు తరలివచ్చినట్లు వారు భీమేశ్వరాలయమున యిచ్చిన శాసనములు పేర్కొనుచున్నవి(29). నూకెన ప్రగ్గడవంటి యమాత్యులు(30), బొద్దినాయకుని వంటి మాండలికులు(31) 'చాళుక్యసముద్ధరణ' బిరుదు వహించిన సూరపరాజు వంటి మలయావని పాలకులు(32), యీతని యేలుబడి నంగీకరించుట వీరి పెరుగుచున్న ప్రాబల్యమునకు తార్కాణము. ఈతని ఖ్యాతి నినుమడింపజేసిన మరొక సంఘటన అనంతవర్మచోడ గంగుడంతటి వాని రాణులు యిచట తమ శాసనములలో నీతని రాజరికమును గుర్తించుట. వారి ద్రాక్షారామయాత్ర క్రీ. శ. 1128 వ సంవత్సర

మున జరిగినది. వారిచట యొసగిన శాసనము లన్నింటిలో యీ విష్ణువర్ధనుని విజయరాజ్య సంవత్సరములు పేర్కొనబడుటను బట్టి ఆ గాంగచక్రవర్తి యీ ప్రాంతములలో విష్ణువర్ధనుని అధిపత్యమును అంగీకరించెననుట నిర్వివాదాంశము. అగుచో అనంతవర్మచోడగంగు యీ ద్రాక్షారామపు ప్రాంతములకు ఆ సమయమున ఎందుకువచ్చెనను నది స్పష్టముగా తెలియదు. ఉన్న సాక్ష్యాధారములనుబట్టి వారిది క్షేత్ర యాత్రయో, తీర్థయాత్రయో నిర్ధారించుట సాధ్యము కాదు. కాని తన సుదీర్ఘమైన పాలనాకాలమున ఎన్నో రాజకీయముల నతిమెలకువతో నడిపిన అనంతవర్మచోడగంగు యీ వంశీయులతో తనకు కల పూర్వ బాంధవ్యము పురస్కరించుకొని, బలపడుచున్న యీ విష్ణువర్ధనునికి తోడ్పడుటకును తద్వారా ఉత్తరాంధ్రపు రాజకీయములను సమతూకము చేయ నుద్దేశించియు, నిచటికి వచ్చియుండెనని భావించుటకు ఆధారమున్నది. తఱచు యీ ప్రాంతములకై తలపడుచున్న పశ్చిమచాళుక్యుల నుద్ధతి నడ్డగించు ప్రయత్నములలో భాగమే యీక్షేత్ర యాత్ర కానోపును. ఒక అద్వితీయమైన యుద్ధమున యీచోడగంగుని పరాజితుని గావించినట్లు ఆరవ విక్రమాదిత్యుని పుత్రుడైన కుమారసోమేశ్వరుడు క్రీ. శ. 1131 - 32 నాటి తన గూడూరు శాసనమున పేర్కొన్నాడు(33). నాటికి రెండు మూడు సంవత్సరముల ముందు జరిగిన యుద్ధపు ప్రస్తావనయే యిందు చేయబడినదని గుర్తించినచో పై ద్రాక్షారామ యాత్రను యీ సంఘటనతో అన్వయించుకొనవచ్చును. దీనికి తోడు క్రీ. శ. 1126 - 27 నాటి నారాయణపురపు శాసనమున [ప్రస్తుత విజయనగరపు జిల్లాలోనిది] ప్రభువు విజయమునకై దానమొసంగబడినట్లున్నది(34). ఆ ప్రాంతములకు తత్కాలపు ప్రభువు చోడగంగదేవుడే అగుటచే యీ సంఘర్షణ నాటికి ముందునుండియే ఆరంభమై యుండవచ్చును. తన పొలిమేరల కావలనే పశ్చిమ చాళుక్యులను నిలువరింపనెంచియు, తన బంధువైన యీ చాళుక్య వంశపు విష్ణువర్ధనునికి తోడ్పడు నెపమునను ఆ గాంగ చక్రవర్తి ద్రాక్షారామ ప్రాంతములకు వచ్చియుండును. తన వర్గమునకు చెందిన యీ విష్ణువర్ధనుని యీ ప్రాంతములలో బలపరచు నుద్దేశ్యమే తన రాణుల శాసనములలో ప్రభువుగా నాతనిని గుర్తించుటకు కారణమైనదనవచ్చును. ఎవరి రాజకీయావసరము లెట్టివైనను యీ సంఘటనలను బట్టి ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా లోని కొన్ని ప్రాంతములలో నీ వంశీయుల స్థానము బలపడినట్లు తెలియుచున్నది. అట్లు బలపడుట వలననే నాడు ప్రారంభమైన మలయావని ప్రభువులవంటి వారి సామంతృత్వము నూరు సంవత్సరముల పైగా సాగినదని తర్వాతికాలపు శాసనములు ఋజువు పరచుచున్నవి(35). ఈ విష్ణువర్ధనుని రాజ్యకాలమందే అంటే సుమారు క్రీ॥శ॥ 1135 - 1151 సంవత్సరముల మధ్యలో యీ వంశీయుల రాజధాని రాజమహేంద్రవరము నుండి జననాథపురమునకు మార్చబడి యుండును.

ఈతని తరువాత రాజ్యమునకు వచ్చినది యీతని జ్యేష్ఠ సోదరుడైన మల్లపుడు. ఈతని పాలన క్రీ॥శ॥ 1151 నుండి 1158 వరకు ఏడు సంవత్సరములపాటు సాగినట్లు చెప్పవచ్చు. అతిక్లిష్టమైన పరిస్థితులలో రాజ్యమునకు వచ్చుటచే సమర్థవంతముగా తనపాలన సుస్థిరపరచుకొనుట యీతనికి సాధ్యపడినట్లులేదు. వెలనాటి రాజైన రెండవ రాజేంద్రుడు క్రీ॥శ॥ 1155 లో మల్లపుని రాజ్యభాగమైన 'చోడవరము' గ్రామమును ద్రాక్షారామ భీమేశ్వరునకు సమర్పించుటయే (36) మల్లపుని రాజరికము సర్వస్వాతంత్ర్యమైనది కాదని తెలియ పరచుచున్నది. అయినను కొందరు పాలకుల తోడ్పాటుతో తన స్థానము బలపరచుకొన ప్రయత్నించి యుండును. హైహయ వంశజుడును, సాగరవిషయాధిపతియునైన బ్రహ్మమహారాజు తన పుత్రికయైన చందలదేవి నీతకిచ్చి పరిణయమొనరించెను. ఈమెను గూర్చి శాసనములలో గొప్పగా వర్ణింపబడినది(37). మల్లపుని కీమెయందు కల్గిన ఏకైక సంతానమే రఘుమహారాజుతో సమానుడని పోల్చి చెప్పబడిన రెండవ విజయాదిత్యుడు.

రెండవ విజయాదిత్యుని పట్టాభిషేకముతో మల్లపుని కాలమున రాజ్యమునకు పట్టిన గ్రహణము కొంత తొలగినదనవచ్చును. ఈ వంశీయులలో 'వేంగీ చక్రవర్తి' గా ప్రకటించుకొనిన తొలిరాజితడే. ఇదేకాక యీతని పుత్రుల కాలముననే వీరి వంశమునకు బేతవిజయాదిత్యుని తోడి సంబంధము పేర్కొనబడినది. కనుక తాము వేంగీ చాళుక్య ప్రభువుల వారసులుగా వేంగీ చక్రవర్తులు కావలెనను వాంఛ యీ విజయాదిత్యుని కాలమునందే యీ వంశమునకేర్పడినది. ఈతని పరిపాలన క్రీ॥శ॥ 1158 నుండి 1173 వరకు సాగినట్లు తెలుస్తోంది. మార్జవాడి [ప్రస్తుత కర్నూలు ప్రాంతము] పాలకుడైన పులికేశిరాజు తన పుత్రికలైన లక్ష్మీదేవి, గంగాంబ యను నిర్వురను యీతనికి పరిణయము గావించెను(38). లక్ష్మీదేవి వలన [రెండవ] విష్ణువర్ధన మల్లపుడును, వీరనరేంద్రుడును కలుగగా గంగాంబవలన[మూడవ] విష్ణువర్ధన మల్లపుడు జన్మించెను.

విజయాదిత్యుడు తన మామయైన మహామండలేశ్వర పులికేశి రాజు తోడ్పాటుతోడను, సామంతులైన మలయావనిరాజుల వంటి వారి సహకారముతోడను, వెలనాటి ప్రభువుల విస్తరణ కెదురొడ్డి నిల్చెను. కాని యీ ప్రతిఘటన యీతని పరాజయమునకే దారితీసినట్లైయినది. చేబ్రోలు నందలి క్రీ. శ. 1167 - 68 నాటి ఒక శాసనమున(39) వెలనాటి నృపుడైన రెండవగొంకరాజు మరాట, కర్ణాట, లాట, కుంతల,

ఆంధ్ర, కటక, త్రికలింగాధిపతులను జయించి సార్వభౌమత నందినట్లున్నది. కాని యిందలి అతిశయోక్తిని బట్టి యీ శాసనస్థ విషయాన్ని ఎంతవరకు చారిత్రక ప్రమాణముగా గ్రహింపవలెనో చెప్పలేము. మరాట, కర్ణాట, లాట యిత్యాది దేశముల అధిపతులు కుంతలచక్రవర్తియైన భూలోకమల్ల మూడవసోమేశ్వరుని వెనుకనిల్చి కదనమున నోడినవారని భావించిన యెడల, ఆ శాసనమున ప్రస్తావింపబడిన 'ఆంధ్ర' ప్రభువుగా యీ చాళుక్య రాజైన విజయాదిత్యుడే పేర్కొనబడినట్లు గ్రహించవచ్చును. తెలుగునాట తమ చాళుక్య వంశీయుల పూర్వపు టౌన్నత్యము సాధింపబూనిన వాడగుటచే యాతడట్లు పేర్కొనబడుట జరిగియుండును. కాని వెలనాటి వారి విజయము, అంతదనుక తనకు సహకరించిన పులికేశిరాజు నిస్తేజములు కారణముగా(40), తాత్కాలికముగానైనను వెలనాటి వారి సార్వభౌమత నంగీకరింపక యీ విజయాదిత్యునికి తప్పినదికాదు.

ఇటువంటి పరిస్థితులలో తండ్రి యనంతరము రెండవవిష్ణువర్ధన మల్లపుడు రాజ్యమునకు వచ్చుట సంభవించినది. ఎడరుపల్లి పునర్దత్త శాసనము, మద్రాసు మ్యూజియమునందలి చంద్రవూరు దానశాసనముల వంటి తామ్రశాసనములు, సామర్లకోట, ద్రాక్షారామము, జుత్తిగ మున్నగు ప్రదేశములలోని యీతని యితర శాసనములనుబట్టి యీతడు చాలవరకు రాజ్యాన్ని సుస్థిరము చేసినట్లు తెలుస్తోంది. అప్పుడప్పుడే ప్రాబల్యము సంతరించు కొనుచున్న నిడదవోలు చాళుక్య పాలకుల్ని తమ ఆధిపత్యాన్ని గుర్తింపజేయుటలో కృతకృత్యుడగుటయే యీతని రాజనీతిజ్ఞతకు నిదర్శనము(41). ఈతని పాలన క్రీ. శ. 1173 నుండి 1205 వరకు ముప్పదిరెండు సంవత్సరములు సాగినది. ఈ కాలమునందే వెలనాటి ప్రభువుల ఆధిపత్యమును తృణీకరించి పల్నాటి హైహయులు, ధరణికోట కోటరాజులు, పాకనాటి తెలుగుచోళులు, నతవాడి దుర్జయులు మున్నగు పెక్కుమంది ఒక్కుమ్మడిని స్వతంత్రత ప్రకటించిరి. వారితోపాటుగ వారివలెనే నీ చాళుక్య మల్లపుడును స్వతంత్రుడైనట్లు భావించవచ్చును.

ఈతని పరిపాలనా కాలమునందే యీతని సోదరుడైన పీ నరేంద్రుడు కొలదికాలము పాటు సంయుక్త పాలనను నిర్వహించి యుండునని అతని శాసనములను బట్టి గ్రహించవచ్చును(42). కాని యీ నరేంద్రుడు రాజ్యపరిపాలనమునందాసక్తి పెంపొందించుకొనక తమ వంశగౌరవము తెలుగునాట అజరామరమగుటకు కారణమైన రాజరాజనరేంద్రునివలెనే సాహిత్యకృషికే బద్ధకంకణుడైనట్లున్నది. చాళుక్యప్రభువులకు భారత కథయందు మక్కువ యగుటచే కాబోలు యీతడు స్వయముగా 'భారతాఖ్యానము' ను వ్రాసినట్లు ఒక శాసన వాక్యమును బట్టి ఊహింపబడుచున్నది.(43)

విష్ణువర్ధన మల్లపుని పాలన క్రీ. శ. 1205 వరకు సాగినను చివరిదశలో నాతనికి కుటుంబకలహము లెదురైనట్లున్నవి. రాజకుటుంబ

మునకు చెందినవారే, బహుశః రాజ్యపరిపాలనలో నంత దనుక మల్లపునికి తోడ్పడిన వారే, వీలు చిక్కించుకొని కొన్ని ప్రాంతముల నాక్రమించు కొనినట్లున్నది. క్రీ. శ. 1193 లో తూర్పుగోదావరి జిల్లాలోని సర్పవరపు ప్రాంతములను స్వాధీనపరచుకొని ఒక విష్ణువర్ధనుడు పాలన మొదలిడినట్లు క్రీ. శ. 1201 నాటి ఆతని తొమ్మిదవ రాజ్య సంవత్సరపు శాసనము తెలుపుచున్నది.(44) గతములో నీతనిని, తరువాతి కాలమున రాజ్యమునకు వచ్చిన మూడవ విష్ణువర్ధనునిగా కొందరు గుర్తించుట జరిగినది(45). కాని అట్టి పరిగణన పొరపాటు. ఈ ప్రాంతములలో నీ సర్పవర విష్ణువర్ధనుడు తప్ప క్రీ. శ. 1193 లో పట్టాభిషిక్తుడైన విష్ణువర్ధనుడెవ్వరును లేరు. ఈతనిని తత్కాలమున సర్పవరపు ప్రాంతముల నాక్రమించుకొనిన ప్రత్యేకపాలకునిగా చెప్పుటకే వీలున్నది గాని జననాథపుర వంశము గాని తెలిసిన యితర పాలకుల నెవరితోడను గుర్తింప సాధ్యపడదు. ఈ సర్పవర విష్ణువర్ధనుడే కాక తన సవతి తమ్ముడైన మూడవవిష్ణువర్ధన మల్లపుడు కూడ తన అన్నను ధిక్కరించి క్రీ. శ. 1202 లో పిఠాపురపు కుంతీమాధవాలయమున పట్టాభిషేక మొనరించుకొనుటను బట్టి,(46) యీతని పరిపాలన మరి మూడు సంవత్సరముల వరకు సాగినను అది కొన్ని ప్రాంతములకు మాత్రమే పరిమితమై యుండును.

విజయాదిత్య, గంగాంబలపుత్రుడైన మూడవ విష్ణువర్ధన మల్లపుడు తన సవతి యన్న మల్లపుని పరిపాలనా కాలమున సింహాసనమునకై తెగ ప్రయత్నించియు క్రీ.శ.1202 నాటివరకు కనీసము కొంత రాజ్యభాగమునైనను నాక్రమింపలేకపోయెను. సాంప్రదాయకరీతిలో రాజధానియైన జననాథపురమున జరుగవలసిన పట్టబంధ మహోత్సవము పిఠాపురపు కుంతీ మాధవాలయమున జరుగుటకు, పూర్తిరాజ్యము అతని స్వాధీనము కాకపోవుటయు, రాజధాని తన సవతి యన్న ఆధీనమున నుండుటయు కారణములు కావచ్చును. ఈ పట్టాభిషేకమును బట్టియే తన యన్న పాలనము ముగియకుండ నీతడు పిఠాపురపు ప్రాంతములకు బలిమిని రాజుగా ప్రకటించుకొనెనని తెలియుచున్నది.

పిఠాపురపు కుంతీ మాధవాలయమున పట్టాభిషేకమొనరించుకొనినను దానినీతడు తన రాజధానిగా నేర్పరచుకొనినట్లు నిర్ధారించుట కాధారములు లేవు. తన యిష్టదైవమైన కుంతీమాధవుని సాన్నిధ్యమున పట్టాభిషేక మొనరించుకొననెంచి నాతడట్లొనరించుకొని యుండును. దీని నాధారముగాగొని చాలమంది చరిత్ర పరిశీలకులు మొదటినుండియు పిఠాపురమే వీరి రాజధానియని భావించి వీరిని "పిఠాపుర చాళుక్యులు" అని పేర్కొనుట జరుగుచున్నది. వీరి వంశానుక్రమణికను ముందుగా బయల్పరచిన యీ మూడవ మల్లపుని పిఠాపుర శాసనమే ముందుగా వెలుగునకు వచ్చుటకూడ చరిత్రకారులట్లు భావించుటకు అవకాశమిచ్చినది. కాని పిఠాపురమెన్నడును వీరి రాజధాని కాదు. ఈ మల్లపుని కాలమున కొన్ని రాజకీయపు టవసరములకై కొద్దికాలము పాటు దీనిని తన స్థావరముగా చేసికొనిన చేసికొని వుండవచ్చును. అంతమాత్రమున రాజధాని కానవసరములేదు. ఈ వంశమున మూడవ మల్లపునికి పూర్వీకుల ఏ శాసనములయందును పిఠాపురపు ప్రస్తావన లేనేలేదు. తొలిదశలో కొద్ది కాలముపాటు రాజమహేంద్రవరమే వీరి రాజధాని. తరువాత జననాథపురమునకు మార్చబడినది. ఎడరుపల్లి పునర్దత్త శాసనమున జననాథపురమే వీరి రాజధానియని ధృవపరుపబడినది.

ఈ జననాథపురమేది అనునది వివాదగ్రస్తమైన అంశము. ప్రస్తుత గోదావరీ మండలముల యందే దీని ఉనికిని చెప్పగలిగినను, గుర్తించుటకు సక్రమమైన ఆధారములేదు. అయినను గతములో చరిత్ర పరిశోధకులు ఎవరి అభిప్రాయము ననుసరించి వారు గుర్తింప ప్రయత్నించిరి. శ్రీ మల్లంపల్లిసోమశేఖరశర్మ(47), డా॥ యన్.రమేశన్(48) మున్నగువారు దీనిని ద్రాక్షారామము [జగన్నాయకుల పేట] గా గుర్తించిరి. సివెలు పండితుడది ప్రస్తుత కాకినాడ [భాగమైన జగన్నాథపురము] గా అభిప్రాయపడెను. ఫ్లీటు పండితుని వాదమున అది యింకేదియు కాక రాజమహేంద్రవరమే యగును. ప్రొ॥ కె. ఎ. నీలకంఠశాస్త్రి గారి భావనలో యిది ప్రస్తుతపు విజయవాడయే.(49) శ్రీ సారంగు లక్ష్మీనరసింహరావు గారి పరిశోధన ననుసరించి యిది నిడదవోలునకు సమీపమున కల 'జగన్నాథపురమే' కాదగును(50). ఈ విధముగా వేర్వేరు విధముల "ఊహించు" కొనుటకే తప్ప నిర్ధారింపుగా జననాథపురమును గుర్తించుటకు ఆధారములు లేవు. పై పండితుల వాదము లన్నింటికిని సాధక బాధకములు కలవు. గుర్తింపు విషయము ఎంత జటిలమైనను జననాథపురమే వీరి రాజధానియగుట మాత్రము వాస్తవము.

ఈ చాళుక్య వంశమున పేరెన్నికగన్న చివరి రాజు యీ మూడవ విష్ణువర్ధన మల్లపుడే. తన సవతియన్న రాజ్యమును కైవసము గావించుకొనుట యందును, సర్వపర విష్ణువర్ధనుని పాదాక్రాంతు నొనరించుకొనుట యందును యీతని చతురత గణనీయము. తన పట్టబంధ సమయమున కుంతీమాధవస్వామి కీతడు ప్రోలునాటిసీమలోని 'గుడివాడ' గ్రామమును సమర్పించెను.(51) సామర్లకోట, ద్రాక్షారామ ప్రాంతములలో నీతని యితర శాసనములు కలవు. సర్వలోకాశ్రయ, గొనగచక్రవర్తి, రాజపరమేశ్వర, మహారాజ, బిరుదములు దాల్చిన యీతడు 'గంగాదేవికి భీష్మునివలె, గంగాంబకుద్భవించి' నట్లు శాసనమున వర్ణింపబడినది.(52) ఈతని రాజ్యపాలన క్రీ॥శ॥ 1241 వరకు అనగా ముప్పది తొమ్మిది సంవత్సరములు సాగినది.

ఈతని తరువాత యీతని పుత్రులైన ఉదయచంద్ర, చంద్రశేఖరులు కొద్దికాలము పాలన నెఱపినను(53) వారి పూర్తి వివరములు తెలియవు. కాని దేశ రాజకీయముల నేర్పడిన అనేక మార్పులను వారు తట్టుకొనగల్గినట్లు తోచదు. నాటికే యీ ప్రాంతములపై కాకతీయ - తూర్పుగాంగుల మధ్య పోరాటములు హెచ్చినవి(54). మూడవ అనియంకభీముడు (1211-1238), మొదటి నరసింహుడు (1238-1263) కాకతీయులను నిలువరించుటకై తీవ్రప్రయత్నములు సాగించుచుండిరి. అదే అదనుగా భావించిన బెంగాలు సుల్తాను గాంగ రాజధానిపై దాడుల నుధృతము గావించెను. తమ వంశజయైన మల్హణదేవి మూడవ రాజరాజదేవునకు రాణి అగు బాంధవ్యము వలననో, తమ వంశీయుడైన మొదటి చాళుక్య రాజరాజు శ్రీకూర్మమున మొదటి నరసింహునికి ప్రధానియగుట వలన నాతని యభ్యర్థన నంగీకరించియో, తూర్పు గాంగుల సహాయార్థమై యీ కడపటిరాజులు గోదావరీతీరమును వదిలి తూర్పునకు కదలి వచ్చియుందురు. ఈ సందర్భమున ముఖ్యముగా పశ్చిమము నుండి వచ్చుచున్న నూతన రాజకీయశక్తుల నడ్డగింప శక్తియుక్తులు చాలకపోవుటయే వీరి నిష్క్రమణకు కారణము కాదగును. దీనితో వీరికి శాశ్వతముగా ఆ ప్రాంతములతో సంబంధము తెగిపోయినది. ఈ విధముగా క్రీ॥శ॥ 11వ శతాబ్ది చివరి దశలలో చోటు చేసుకొన్న యీ వంశీయుల పాలన, సుమారు రెండు శతాబ్దులపాటు గడచి 13వ శతాబ్ది ద్వితీయార్థమున ముగిసినది.

అ ధో జ్ఞా పి క లు

1. జె. ఎ. హెచ్. ఆర్. యస్., సంపుటి XXXII, పేజి 65.
2. జె. ఎ. హెచ్. ఆర్. యస్., సంపుటి XX, పే. 153.
3. భారతి, జనవరి, 1968, పే. 3. [కోరినంతనే యీ శాసనపు ప్రతిబింబమును పంపిన శ్రీ ముసునూరి వారికి కృతజ్ఞతలు]
4. ఎ. ఆర్. ఇ. 1916 – 17, నెం. 10.
5. ఇ. ఐ., సంపుటి IV, పే. 226
6. హిస్టారికల్ ఇన్స్క్రిప్షన్స్ ఆఫ్ సదరన్ ఇండియా, పే. 382.
7. ఐదువలె.
8. ఐ. ఎ., సంపుటి XX, పే. 266.
9. రెండువలె.
10. ఒకటివలె.
11. మూడువలె.
12. ది యీస్టరన్ చాలుక్యాస్ ఆఫ్ వేంగీ (నేలటూరి వెంకటరమణయ్య), పే. 157.
13. ఎనిమిదివలె.
14. ఐ. ఎ., సంపుటి XIII, పే. 248.
15. ఎ. ఆర్. ఇ., 1966, నెం. 170.
16. ది చాలుక్యాస్ ఆఫ్ లే(వే)ములవాడ, పే. 35.
17. పల్లవులు – చాళుక్యులు, పే. 221.
18. రెండువలె.
19. ఎ. ఆర్. ఇ., 1916 – 17, తామ్రశాసనము, నెం. 1.
20. ఇ. ఐ., సంపుటి IX, పే. 52.
21. ఇ. ఐ., సంపుటి XXIV, పే. 268.
22. ఆరువలె.
23. ఐదువలె.
24. ఐదువలె.

25. యస్. ఐ. ఐ., సంపుటి IV, 1243. [దీని లిపిని బట్టి యిది 12వ శతాబ్దికి చెందినట్లు పరిగణింపబడినది].

26. యస్. ఐ. ఐ., సంపుటి X, నెం. 116

27. ఐదువలె.

28. యస్. ఐ. ఐ., సంపుటి X, నెం. 110, 116, 18, 17, సంపుటి IV, నెం. 1170, 1177, 1193 మొదలగునవి.

29. యస్. ఐ. ఐ., సంపుటి IV, నెం. 1191, 1192, 1195, 1196, 1197, 1198.

30. యస్. ఐ. ఐ., సంపుటి IV, నెం. 1193.

31. " " నెం. 1170.

32. " " నెం. 1177.

33. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక, సంపుటి 50, పే. 33.

34. ఎ. ఆర్. ఐ., 1926, నెం. 680.

35. నాలుగువలె.

36. భారతి, 1969, జనవరి, పే. 15.

37. ఐదువలె.

38. మూడువలె.

39. యస్. ఐ. ఐ., సంపుటి VI, నెం. 116.

40. హిస్టరీ ఆఫ్ ది యీస్టరన్ చాలుక్యాస్ ఆఫ్ వేంగి [భావరాజు వెంకట కృష్ణారావు), పే. 495.

41. యస్. ఐ. ఐ., సంపుటి IV, నెం. 1168.

42. " " నెం. 1261. 1373 - A.

43. " " నెం. 1373- A. [శాసనమున యిచటి భాగము శిథిలమగుటచే విషయము అస్పష్టము. "భారతాఖ్యాన[క]ల్లో[ల]శశ్వదుక్తి త్రిక-ధవలీ[కితలోకాశి..." అని యున్నది. దీనినిబట్టి యశోదాదేవి "భారతాఖ్యానము" నీతడు వ్రాసినట్లు పేర్కొన్నారు. ఇది పరిశీలింపవలసి వుంది.]

44. యస్. ఐ. ఐ., సంపుటి V, నెం. 8.

45. ఎ. ఆర్. ఇ., 1893, నెం. 455 నోట్సు.

46. ఐదువలె.

47. తెలుగు సంస్కృతి, పే. 200.

48. సండే స్టాండర్డ్, జూలై 1967; భారతి, 1968, జనవరి, పే. 3లో ఉట్టంకింపబడినది.

49. ది యర్లీ హిస్టరీ ఆఫ్ ది దక్కన్, సంపుటి I, పే. 365.

50. నన్నయ, పే. 38.

51. ఐదువలె.

52. యస్. ఐ. ఐ., సంపుటి V, నెం. 93.

53. యస్. ఐ. ఐ., సంపుటి V, నెం. 84; సంపుటి IV, నెం. 1025.

54. కాకతీయ సంచిక, పే. 178.

సీరియల్

థాంక్యూ మిస్టర్ గ్లాడ్

మరాఠీమూలం: అనిల్ బర్వే ## తెలుగు అనువాదం: కె. సుజనాదేవి

(గత సంచిక తరువాయి)

ఎండపొడ ఏమాత్రం సంకోచం లేకుండా గ్లాడ్‌సాబ్ బెడ్ రూం లోకి ప్రవేశించింది. మొహమ్మీద పడుతున్న వెలుగును ఆపాలని కళ్లు గట్టిగా మూసుకుని చేతులు రెండూ కళ్లకు అడ్డు పెట్టుకున్నాడు గ్లాడ్‌సాబ్. కాని లాభం లేకపోయింది. ఇక లాభం లేదనుకుని కళ్లు తెరిచాడు. తనకు నిద్రాభంగం కలిగించినందుకు సూర్యుణ్ని సస్పెండ్ చెయ్యాలన్నంత కోపం వచ్చింది గ్లాడ్ సాబ్‌కు. కాని అది తన చేతిలోపని కాదుగా! తిట్టుకుంటూ లేచాడు, నైట్ గౌను సర్దుకుంటూ. నీళ్లు పుక్కిలించి వూచి టీ తీసుకు రమ్మని వంటవాడికి పుర్మాయించాడు. మామూలు తన హాబీ ప్రకారం 'టైమ్స్' ముఖానికడ్డంగా పెట్టుకుని టీ తాగుతూ ఇవ్వాళ జైల్లోకెళ్లాక ఎవరెవర్ని ఎంతెంతగా బాదమోదాలో, ఏ జైలర్ని సస్పెండ్ చేయాలో ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఇంతలో బంట్రోతు వచ్చి అతన్ని డిస్టర్బ్‌చేస్తూ చెప్పాడు, ఎవరో ఖైదీ భార్య తన భర్తను కలుసుకునేందుకు పర్మిషన్ అడుగుతుందంటూ. ఆమె నలాగే నుంచోబెట్టమనిచెప్తూ మళ్లీ తన ఆలోచనల్లో నిమగ్నుడయ్యాడు.

నిజానికి ఉరిశిక్షపడ్డ ఖైదీని బాదమోదడం గ్లాడ్‌సాబ్ కలవాటులేదు. అలాగని ఏదో మానవత్వమూ, గాడిదగుడ్డూ అని కాదు. ఉరిశిక్షపడ్డ వ్యక్తి నిజానికి మానసికంగా ఎంత దిగజారి ఉంటాడంటే, గ్లాడ్‌సాబ్ మాట వింటూనే అతని కాళ్లమీద పడేందుకు సిద్ధంగా ఉంటాడు. కాని ఈ నక్సలైట్? "సాలా చాలా పొగరుబోతు. మర్సీ పిటీషన్ రెఫ్యూస్ చేయడమంటే...." అని గొణుక్కున్నా అతడు రెఫ్యూస్ చేసినప్పటినుండీ అతనిపట్ల గ్లాడ్ సాబ్ మనసులో ఏ మూలో కొంచెం ఆదరం ఏర్పడక పే ఉంది. అయినా వెధవని ఒక్కసారన్నా చర్మం చిట్లేలా బూట్ల కాళ్లతో తన్నాలి.

నక్సలైట్ నెలా తన్నాలి? అసలు తన్నాలా వద్దా? అన్న ప్రశ్నపై తీవ్రంగా ఆలోచిస్తున్న గ్లాడ్‌సాబ్‌ను బంట్రోతు మళ్లీ డిస్టర్బ్ చేశాడు. ఇక కోపంగా లేచి అవిణ్ని గదమాయించి వెళ్ల గొట్టాలన్న గ్లాడ్‌సాబ్ గబగబా వరండాలోకొచ్చాడు. కొన్నాళ్ల క్రితం ఎప్పుడో చాలా అందంగా, నాజూగ్గా ఉండేదన్నట్లు కనిపిస్తున్న ఓ పాతికేళ్ల యువతి కళ్లల్లో పేరుకున్న దుఃఖం ముఖంలో ఉదాసీనతతో, చంకలో కుర్రాణ్ని ఎత్తుకుని గ్లాడ్‌సాబ్‌ను చూస్తూనే పరుగెత్తుకుంటూ వచ్చింది. వస్తూనే "నా భర్తకు ఉరిశిక్ష పడింది. అతని నెంబరు 842. పేరు వీరభూషణ్ పట్నాయక్ అయన్ని కలుసుకునేందుకు వందమైళ్లు నడిచి వచ్చాను. ఇవ్వాళ సెకండ్ సాటర్‌డే కాబట్టి జైలర్ కలిసేందుకు పర్మిషన్ ఇవ్వనన్నాడనీ, ఎలాగైనా మీరు పర్మిషన్ ఇవ్వం"డంటూ ప్రాధేయపడింది.

కాని 812 మీద కోపంతో చిందులు తొక్కుతున్న గ్లాడ్ సాబ్‌కు వెంటనే పర్మిషన్ ఇవ్వబుద్ధికాలేదు. "రూలంటే రూలే. లేమా....లాబా క్లబట్టి రూల్." ఈ రెండు విషయాలే గ్లాడ్ సాబ్‌కు తెలుసు. కాబట్టి అతడు ఆ అమ్మాయిమీద తన కృపా దృష్టిని సారించాలన్న నియమమేం లేదు. అయినా అతని బుర్రలో ఓ క్రూరమైన ఆలోచన తళుక్కుమని మెరవడంతో ఆమెను జైలు బయట వెయిట్‌చేస్తూ ఉండమనిచెప్తూ లోపలికొచ్చాడు.

మధ్యాహ్నం ఎండ నిప్పులు చెరుగుతోంది. జైల్ మేన్ గేట్ ముందున్న విజిటర్స్‌రూం తాళంవేసి ఉంది. చెప్పులైనా లేకుండా, డబ్బు లేదని నడిచి వచ్చిన ఆ యువతి తన కొడుక్కు చీర పమిట కప్పుతూ ఎండనుంచి కాపాడాలని విఫల ప్రయత్నం చేయసాగింది. మధ్య మధ్య వడగాలులు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఆమె గొంతు ఎండిపోయింది. నిన్నట్నించీ కడుపులోకి ఆహారం లేదు. నీళ్లు కావాలని జైలర్‌నడిగింది. కాని ఆమె నక్సలైట్ భార్య అని తెలిసిన మేన్ గేట్ జైలర్ "ఇదేమన్నా ధర్మసత్రమా?

జైల్....తెలిసిందా! నీళ్లా, గీళ్లా కుఛ్ నహీఁ వెళ్లు వెళ్లం"టూ కసిరాడు.

ఎండకన్నా, దాహానికన్నా అవమానం ఆమెకు సహించరానిదయింది. చేసేదిలేక వెనుదిరిగింది. కూర్చుందామంటే ఎక్కడా నీడ లేదు. చంకలో కుర్రాడు ఎండ వేడికి, దాహానికి తట్టుకోలేక ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లి పడుకున్నాడు.

సాయంత్రం నాలుగింటికి గ్లాడ్‌సాబ్ లేచాడు. నెమ్మదిగా ముఖం కడుక్కున్నాడు. ఆఫీసు డ్రెస్‌తోబాటు కోపాన్నికూడా తొడుక్కున్నాడు. బూట్లు టక టక లాడిస్తూ బయల్దేరాడు.

పక్షుల కిలకిలారావం ఆగిపోయింది. రోడ్డు నిర్మానుష్యమైపోయింది. నల్లని తార్రోడ్డుమీద బూట్లశబ్దం తప్ప మరేమీ వినిపించడంలేదు. డ్యూటీలో ఉన్న గార్డు సెల్యూట్ కొడుతూ



తలుపులు తీస్తుంటే గ్లాడ్‌సాబ్ జైల్లో అడుగుపెట్టాడు. మేన్‌గేట్ జైలర్ సాదరంగా ముందుకొస్తూ సెల్యూట్ కొట్టాడు.

గవర్నమెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ ప్రకారం నక్సలైట్ మామూలు ఖైదీలాగా తన బంధుమిత్రులతో కటకటాల్లోంచి మాట్లాడే వీల్లేదు. అతడెవరితో ఏం మాట్లాడుతాడో సూపరింటెండెంట్ రూంలోనే మాట్లాడాలి. ఆ రిపోర్ట్ అతడు తీసుకోవాలి. గ్లాడ్‌సాబ్ బాగా ఆలోచించాడు. నక్సలైట్‌కు ఇదివరకే కాళ్లకూ, చేతులకూ బేడీలున్నా మళ్లీ ఇంకా గట్టిగాకట్టి తీసుకు రమ్మని ఆర్డర్ జారీ చేశాడు. నక్సలైట్ భార్యముందు అతన్ని వీలైనంత ఎక్కువ హింసించాలన్నదీ, అవమానించాలన్నదీ అతని అభిమతం. ఆతర్వాత ఆమె ముందే అతన్ని బూట్లకాళ్ళతో చర్మం చిట్లేలా తన్నాలని అతని ఊహ. ఏదెలా ఉన్నా ఒక్కసారైనా అతణ్ని తన్నందే గ్లాడ్‌సాబ్‌కు నిద్రపట్టేట్టు లేదు.

మేన్‌గేట్ జమేదార్ నక్సలైట్ భార్యను లోపలకు తీసుకొచ్చాడు. ఆమె వచ్చి నిలబడగానే ఆమెకో కుర్చీ తెచ్చివేయమని ఆర్డర్ జారీచేశాడు గ్లాడ్‌సాబ్. ఏదెలా ఉన్నా బ్రిటిష్‌వారి స్త్రీ దాక్షిణ్య గుణం మాత్రం గ్లాడ్‌సాబ్ రోమ రోమానా ఉంది. "ఏం తప్పు? ఎన్ని నక్సలైట్‌ను తన్నాలా?" అని ఆలోచిస్తూ సంతృప్తిగా ఓసారి తన లెదర్ బెల్ట్ తడిమి చూసుకున్నాడు. మామూలు గుడ్డ బెల్ట్ కాక కావాలనే ఈ రోజు లెదర్ బెల్టుతో వచ్చాడు.

బేడీలు కణకణ చప్పుళ్ళు చేస్తుంటే నక్సలైట్ నెమ్మదిగా గ్లాడ్‌సాబ్ ఆఫీసు రూంలో కొచ్చాడు. భార్యను చూస్తూనే అతని ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. కాసేపిద్దరూ ఒకర్నొకరు చూస్తూనే గడిపారు. మాట్లాడుకోలేక పోయారు. కాసేపయాక ఆమెకు పరిస్థితీ, పరిసరాలూ గుర్తుకొచ్చాయి. బేడీల ఒరిపిడివల్ల అతని చేతులూ, కాళ్ళూ పుళ్ళు పడ్డాయి. రక్తం కారుతూంది. ఆమె వినంతి స్వరంతో "మిస్టర్ గ్లాడ్, ఆయనకో కుర్చీ ఇస్తారా?" అంది.

గ్లాడ్‌సాబ్‌కు అరికాలు మంట నెత్తికెక్కింది. స్సాలా.... ఈమె కూడా నన్ను మిస్టర్ గ్లాడ్ అనే అంటోంది. 'సాబ్' అనదేం? ఒక్కసారిగా అరిచాడు, "ఇదేం సినిమా థియేటరనుకున్నావా? జైలు. ఖైదీకి కుర్చీలివ్వరు" అంటూ. ఆవిడ అతని కోపం చూచి పాపం పెదవి కొరుక్కుంటూ ఉండి పోయింది. ఇంతలో "పిచ్చిదానా, అనాగరికులనుంచి సభ్యతా, సంస్కారా లాశించవద్దు." అన్నాడు పట్నాయక్. ఆమాట వింటూనే పిచ్చికోపం ముంచుకొచ్చింది సాబ్‌కు. లేచి టేబుల్ సొరుగులోంచి రూళ కర్ర తీశాడు. ఇంతలో నక్సలైట్, భార్యనడిగాడు "నాకోసం మరీ పిటిషన్ పెట్టుకుంటావా?"

దానికావిడ ఖచ్చితంగా "ఎన్నటికీ పెట్టుకోను. ప్రాణం పోయినా ఫర్లేదు. అన్యాయం ముందు తల వంచను" అంది.

గ్లాడ్‌సాబ్‌కు చెంపదెబ్బ తిన్నట్టయింది. తల దిమ్మెక్కిపోయింది. కాళ్ళకింద నేల కదిలి పోయినట్టయింది. నలుగురు 'గెస్టాపో'లు మారాను గ్యాస్ చేంబర్‌కీడ్చు కెళ్తున్నారు. గ్లాడ్ గారి కాళ్లా వేళ్లా పడుతున్నాడు. ఎప్పుడూ గ్లాడ్ ముందు తలెత్తైనా మాట్లాడని అతని మరియమ్మ - 'మారా' - ఒక్కసారి కోపంతో గ్లాడ్‌సాబ్‌ను చెంపదెబ్బ పెట్టింది, "నా వెధవ ప్రాణం పోతేపోయింది. మగాడివైయుండి షండుడిలా దుష్టులకు తల వంచుతావా?" అంటూ.

గ్లాడ్‌సాబ్‌కు ఈ జ్ఞాపకంతో గొంతు తడారి పోయింది. ఎలాగోలా లేచి నిలబడ్డాడు. ఒళ్ళంతా సెగలు గక్కుతూంది. గ్యాస్ చేంబర్‌లో మారా గిలగిల్లాడుతోంది. గ్లాడ్‌సాబ్ నిలదొక్కుకోలేకపోయాడు. కళ్ళు తిరుగుతున్నాయి. నక్సలైట్ భార్య గబుక్కున ముందుకొచ్చి అతన్ని పడకుండా పట్టుకుంటూ "వాట్ హాపెండ్, మిస్టర్ గ్లాడ్?" అంది.

గ్లాడ్ ఆమెకేసి పిచ్చిగా చూచాడు. ఒక్కసారి ఆవేశంతో ఊగిపోతూ ఆమె రెండు భుజాల్నీ పట్టుకుని ఊపుతూ "వై డూ యూ హేట్ మి మై డియర్. వై డూ యూ హేట్ మీ? ఐయామ్ నాట్ థర్డ్ రేస్, ఐయామ్ నాట్ ఎ థర్డ్ రేస్." తర్వాత నెమ్మదిగా గ్లాడ్‌సాబ్ శాంతించాడు. అతని ముఖమంతా చెమటలు పట్టింది. కాళ్ళు వణుకుతున్నాయి. ఏం జరిగిందో అర్థంకాని జైలర్ పిచ్చిగా చూస్తూ నుంచున్నాడు. గ్లాడ్‌సాబ్ "వాళ్ళిష్టమొచ్చినంత సేపు వాళ్ళను మాట్లాడుకోనీ" అని ఆర్డరిస్తూ నెమ్మదిగా తూలుతూ కాళ్ళీడ్చుకుంటూ తన బంగళాకేసి నడిచాడు. గేట్ వద్ద సెంట్రీ, ఈ రోజు సాబ్ పట్టపగలే 'మందే'సుకొచ్చినట్టున్నాడంటూ గొణుక్కున్నాడు.

గ్లాడ్‌సాబ్ వస్తూనే తన బెడ్‌మీద పడ్డాడు. ఏడవాలన్నయినా ఏడుపొచ్చేట్టుంది. అయినా అతనేడవలేదు.

ఓ గంట తర్వాత ఫోన్‌లో మేన్‌గేట్ జైలర్ ఇలా అన్నాడు, "సాబ్ వాళ్ళిద్దరూ ఇంకా మాట్లాడు కుంటూనే ఉన్నారు."

గ్లాడ్‌సాబ్ బొంగురు గొంతుతో "సాయంత్రందాకా వాళ్ళు మాట్లాడుకున్నా అభ్యంతర పెట్టొద్దు. మీరంతా బయటే నుంచోండి. వాళ్ళని ఫ్రీగా, తనివిదీరా మాట్లాడుకోనివ్వండి" అన్నాడు.

రిసీవర్ పెట్టి సేఫ్ లాకర్ తెరిచాడు వణికే చేతుల్తో మారా ఫోటో ఫ్రేం తీశాడు. ఫోటోలోని ఆమె బుగ్గలు నిమురుతూ మెల్లిగా ముద్దు పెట్టుకున్నాడు. నెమ్మదిగా మెట్లుదిగి, క్రింది హాల్లోకొచ్చి పియానోమీద దుమ్ము పేరుకున్న కవర్ని తొలగించి పియానోపై ఫోటో ఉంచి దానికేసే చూస్తూ కూర్చున్నాడు.

పొద్దు గుంకింది. జైలుగంట కొట్టారు. గ్లాడ్‌సాబ్ వాకిట్లో కొచ్చి పచార్లు చేయసాగాడు. నక్సలైట్ భార్య కుర్రాణ్ణెత్తుకుని జైలునుంచి వస్తుంటే గ్లాడ్‌సాబ్‌కు ఆమె వందమైళ్ళు నడచి అలసి సొలసిన ఆమె పగిలిన పాదాలు చూసి గుండె కలచి నట్టయింది. జేబులోంచి నాలుగైదు నోట్లు తీసి ఓ బంట్రోతు చేతికిస్తూ "ఆ వెళ్తున్న అమ్మాయికివ్వ" మన్నాడు. బంట్రోతు వెళ్తుంటే మళ్ళీ ఆపి "ఇదిగో నేనిచ్చినట్టు చెప్పొద్దు. కొత్త నిబంధనల ప్రకారం ఖైదీకివ్వవలసిన అలవెన్సని చెప్పి రసీదు పుచ్చుకో." బంట్రోతు వెళ్తుంటే గుండెమీది బరువు కొంచెం తగ్గినట్టు భావించాడు. చాలా ఏళ్ళ తరువాత ఓ పుణ్యకార్యం చేసినట్టు ఓ విధమైన సాత్వికానందం, తేజస్సూ అతని ముఖంలో వెల్లివిరిసాయి. తనకి తెలీకుండానే తనవేళ్లు పియానోపై నాట్యం చేయసాగాయి. చాలా ఏళ్ళ తరువాత రాజమండ్రి జైలు సూప రింటెండెంట్ బంగళా గోడలు సంగీతాన్ని వినసాగాయి.

రంగు పూసిన జుట్టునూ, మీసాల్ని నల్లబరిచే వెర్రి జమేదారు మానసికంగా ఎవర్‌గ్రీన్. ఒక్క వెర్రివెంగళప్పన్నమాట తప్పిస్తే అతను ఇండియాకు డ్యూక్ లేదా హిట్లరు కావాల్సింది. యుద్ధం, ప్రేమ ఈ రెండు విషయాల్లోనూ, అతనికి ఇంట్రెస్టు ఎక్కువ. కాని గ్లాడ్‌సాబ్ కక్కుర్తిపడి చాన్స్ కొట్టేయడంతో ఇండియా డ్యూక్ రాజమండ్రి సెంట్రల్ జైల్ ఫాసీగేట్‌కు వెర్రి జమేదారయ్యాడు. ఖిఖ్, ఖిఖ్ ....

దూరం నుంచి బేడీల చప్పుడు వినవస్తూనే వెర్రి జమేదార్ అటెన్షన్‌లో నుంచున్నాడు. మేన్‌గేట్ హవల్దార్, ఇద్దరు వార్డర్లతో కలిసి నక్సలైట్‌ను ఫాసీగేట్‌కు తీసుకొచ్చి జమేదార్ సాబ్‌కు సలాంచేసి ఖైదీ నప్పగించివెళ్ళారు.

"క్యోం ప్యారే? కలుసుకున్నావా నీ ప్రేయసిని?" కొంచెం కొంటెగా అడిగిన ప్రశ్నకు నిర్లక్ష్యంగా తలూపుతూ లోపలికెళ్లాడు నక్సలైట్. కాని జమేదారు తలుపు బిగించి తాళం వేయకుండా తలుపు దగ్గరకొచ్చి "ప్యారే, ఓ మాట చెప్పనా?" అన్నాడు రంగుపూసిన మీసాన్ని సావకాశంగా నిమురుతూ. "అసలు కథ పాతదేననుకో. కాని ఎవరు చెప్పేదైనా అదే.... అదేమిటంటే మృత్యువు ముందెప్పుడూ భయపడొద్దు. ప్రేయసి దగ్గరేమి దాచొద్దు." నీకు చెప్పాలంటే కొంచెం విచారంగానే ఉందనుకో. అయినా చెప్తాను విను. నేనప్పుడు అబ్సీనియాలో నా డివిజన్‌ను తీసుకుని రోమేలతో పోరాడుతూ ఉండేవాణ్ని. ఎలా దంచానను కున్నావొక్కొక్కణ్ని. నా డివిజన్‌లో వాళ్ళందరితోనూ నేను కలుపుగోలుగానూ, స్నేహంగానూ ఉండేవాణ్ని. మా కుక్ కొంచెం సిగ్గుపోతు, మంచి యవ్వనంలో ఉండేవాడు ఎలాగైతే నేం అతనికి పెళ్ళయింది. వెంటనే ఫ్రంట్‌కు రావాల్సివచ్చింది. ఇంటికి అస్తమానూ ఉత్తరాలు వ్రాసేవాడు. అఫ్‌కోర్స్, చదువు రాదు కాబట్టి నాచేత వ్రాయించేవాడు. కాని పాపం తన తండ్రికి చాలాభయపడేవాడు. నేనెప్పుడూ అనేవాణ్ణి "భాయీ కొత్తగా పెళ్ళి చేసుకున్నావు కదా. పాపం ఆ అమ్మాయికేదన్నా వ్రాయి, ఆమె కేమన్నా పంపించు" అని. కాని ఆ మాటలకు జవాబివ్వకుండా ఊరుకునేవాడు. నేనోరోజు వంటబట్టీదగ్గరేకూర్చుని అతనికి ఉత్తరం వ్రాస్తుంటే అకస్మాత్తుగా శత్రువులు మాపై దండెత్తారు. ఓ సెల్ వచ్చి బట్టీలో పడింది. రెండు సెల్‌ముక్కలు సూటిగా అతని గుండెల్లో గుచ్చుకున్నాయి. అతనింక బతకడని తోచికూడా నేను "భయ పడకం"టూ ధైర్యం చెప్పబోతుంటే బలమంతా కూడదీసుకుంటూ "ఎవరు భయపడేది? తండ్రైతేనేం, ఎవరైతేనేం, బాబైతే తన ఇంటికి. నాకేం? మీరు వ్రాయండి 'అంబూ నాకు నీవంటే చాలా ప్రేమ. నిజంగా చాలా ప్రేమ. నేన్నీకోసం చాటుగా కంకణాలు చేయిస్తున్నాను. కంసాలి కొట్లో ఉన్నాయి. నీవంటే నాకు చాలా ప్రేమ. 'నీవు లేని ప్ర... పం.... చం ఎ....డా....రి' అంటూనే కన్నుమూశాడు. ఆ అమ్మాయి జీవితం నిజంగానే ఎడారిగా మారింది" చెప్తూ చెప్తూనే రోమన్ల నెదుర్కొనే వెర్రిజమేదారు కంఠం గద్గదమైంది. ఖైదీ గుడ్డల్లోంచి చింపి కుట్టిన గజం చేతి రుమాలు ప్యాంట్ జేబులోంచి తీసి ముక్కు చీదీచీదీ దొంగ చాటుగా కళ్ల తుడుచుకున్నాడు. గొంతు సవరించుకుని నక్సలైట్‌తో అన్నాడు "చూడు బాబూ ఇంతకీ నేను చెప్పొచ్చే దేమంటే, నీకే

మన్నా ప్రేమా గిమా రాయాలున్నంటే వ్రాసెయ్యి. నీ పెళ్ళాం పాపం పడుచుపిల్ల. ఆ అమ్మాయి జీవితానికిక నీ ఈ ఉత్తరాలే తోడు కదా? నీ లెటర్ నేను జైల్ బైట పోస్ట్ చేయిస్తాను. సెన్సారు కానివ్వను. ఎంతైనా పొలిటికల్ మనిషివికదా. మీ లీడర్లు స్విట్జర్లాండ్ బ్యాంకుల్లో దొంగతనంగా డబ్బుదాస్తారని విన్నాను. నీవు ఎక్కడన్నా దాచిఉంచితే నీ భార్యకు వ్రాసుకో. పాపం! ఆ అమ్మాయికంతే ఆసరా. భయపడకు నేన్నీ ఉత్తరం చదవన్లే. ఎవరికీ పితూరీలు కూడా చెప్పను."

సెకండ్ వరల్డ్ వార్‌లో పనిచేసివచ్చిన ఆ వెర్రివెంగళప్ప ఉరికంబమెక్కే ఓ యువకుడికోసం అంతకన్నా ఏంచేయగలడు పాపం?

పొద్దున్నే అతుక్కుంటున్న కళ్ళతో మొహమన్నా సరిగ్గా కడుక్కోకుండా, టైం అవుతుందని సణుక్కుంటూ, ప్యాంటు బటన్లు సవరించుకుంటూ డ్యూటీకివస్తున్న వెర్రిజమేదార్‌ను వస్తూనే "జమేదార్ సాబ్" అంటూ పిలిచాడు నక్సలైట్.

"జైల్లో అడుగుపెడుతూనే ఏం పీడ" అని విసుక్కుంటూ "క్యాంబే?" అంటూ గదమాయించాడు జమేదార్.

"జమేదార్ సాబ్ నేను మీరు చెప్పినట్టు చేశాను" అన్నాడు నక్సలైట్.

తన మాట కూడా వినేవాళ్లూ, ఆచరించేవాళ్లూ ప్రపంచంలో ఉన్నారనుకోగానే వెర్రిజమేదారు కొక్కసారిగా నక్సలైట్‌పై అంతులేని ప్రేమ పుట్టుకొచ్చింది. ముందుకొస్తూ "బోలో ప్యారే" అన్నాడు.

'ఇదుగో ఈ లెటర్ నా భార్యపేర వ్రాశా' నంటూ ఓ కవర్ అందించాడు నక్సలైట్.

జమేదారు కవరు చేతిలోకి తీసుకుని తననెవరన్నా గమనిస్తున్నారాని ఓసారి అటూ ఇటూ చూసి ఎవరూలేరని నిర్ధారించుకుని గబుక్కున టోపీలోకి డోపేసి "చాలా తేలిగ్గాఉందే లెటర్. ఇంకా ఎంత బరువుంటుందోననుకున్నానేను. ఇంత చిన్న లెటర్లో ఎలా నింపావేమిటి?" అన్నాడు.

"మరే ప్రేమకదండీ నిజమైన ప్రేమ బరువెలాఔతుంది చెప్పండి అంతేకదా?" అంటూ కంఠస్వరం కొంచెం తగ్గించి, కన్నుగీటుతూ నెమ్మదిగా, కొంటెగా అన్నాడు నక్సలైట్.

వెర్రి జమేదార్ నక్సలైట్ జోక్‌కి అతడి భుజం తడుపగులబడి తెర్లు తెర్లుగా నవ్వాడు. ఐదు నిమిషాలదాకా ఆగకుండ నవ్వుతూనే ఉన్నాడు. అతని నవ్వు ఆగాక నక్సలైట్ అన్నాడు "చూడండి జమేదార్‌సాబ్ ఇదంటే లవ్ లెటర్. ఇక నేను నా విల్లు వ్రాయాలనుకుంటున్నాను."

"విల్లంటే ఏమిటి బాబూ?" వెర్రివాడి వెర్రిప్రశ్న.

"విల్లంటే నా ఆస్తిపాస్తులెవరికి చెందాలో వ్రాద్దామనుకుంటున్నాను." వివరించాడు నక్సలైట్.

"చాలా ఆస్తిపరుడివా?" జమేదార్ మరో పిచ్చి ప్రశ్న.

"ఓ చాలా. ఇదిగో నావద్ద ఇంత ఆస్తి ఉం"దంటూ తనకేసి వేలు చూపాడు నక్సలైట్.

"అయితే ఏ వకీలునన్నా పిలవాలి" నక్సలైట్ మాటర్థం కాని జమేదార్ అయోమయంగా కొంచెం చింతగా అన్నాడు.

"అక్కర్లేదండీ. ఒక్క పెద్ద సాబ్‌ను పిలుస్తే చాలు." అన్నాడు నక్సలైట్.

"అయితే రిపోర్టివ్వాలి" గొణుక్కుంటూ మేన్‌గేట్ కేసి కదిలాడు జమేదారు.

సీనియర్ జైలర్‌కు వెర్రి జమేదారంటే ఒళ్ళు మంట. న్యూసెన్సు. అతన్ని చూస్తూనే బొమ్మలు ముడిపెట్టి కొంచెం చిరాగ్గానే అడిగాడు "ఏమిటి?"

"సాబ్ ఆ నక్సలైట్ విల్లు వ్రాస్తానంటున్నాడు." జమేదార్ జవాబు విని అతన్నోసారి ఆపాదమస్తకం పరిశీలించాడు. మళ్ళీ మళ్ళీ అడిగాడు జైలర్. కాని జమేదార్ నిశ్చయంగా నిర్ధారణగా అదే మాట చెప్పాడు. "బడా సాబ్ ముందు వీలునామా వ్రాస్తానని నక్సలైట్ అంటున్నా"డంటూ.

సీనియర్ కాశ్చర్యం వేసింది. ఎవరిపేర కేవలం ఒక రూపాయి ఇరవై ఎనిమిది పైసల రొక్కం బ్యాలెన్సు ఉందో, ఎవడి భార్య చెప్పుల్లేని కాళ్ళతో వందమైళ్ళు, చంకలో కుర్రాణ్నెత్తుకుని నడిచి వచ్చిందో, ఎవడికి సెషన్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌పై ఆధారపడాల్సొచ్చిందో ఆ నక్సలైట్ వీలునామా వ్రాస్తాడా? ఒక్కసారి భుజాలెగరేసి టోపీ పెట్టుకుని గ్లాడ్‌సాబ్ ఆఫీసు రూం కెళ్ళాడు. గ్లాడ్‌సాబ్‌కు సలాం కొడ్తూ "సర్" అన్నాడు.

గ్లాడ్‌సాబ్ తలెత్తాడు. "సర్ ఖైదీ నంబర్ 842 వీర భూషణ్ పట్నాయక్ ఉరి తీసే ముందు వీలునామా వ్రాసేందు కనుమతి కోరుతున్నాడు." సీనియర్ జైలర్ గ్లాడ్‌సాబ్‌కు ఇన్‌ఫారం చేశాడు.

గ్లాడ్‌సాబ్ తిరస్కారంగా చూస్తూ "వెళ్ళు. వెళ్ళి ఆ దరిద్రుడితో చెప్పు....నీకు విల్లుతో ఏం అవసరం, నువ్వురి తీశాక ఆ కంచం, గ్లాసూ కూడా జైలు వంటశాలలోనే జమకట్టారనీ, నీ ఇంటికి పంపించరనీ చెప్పు విల్లు వ్రాస్తాట....విల్లు" తుచ్ఛంగా అన్నాడు.

సీనియర్ సెల్యూట్ కొడ్తూ నక్సలైట్‌ను వివరాలడిగేందుకు వెళ్ళాడు. సీనియర్ జైలర్ వెళ్ళాక గ్లాడ్‌సాబ్‌కు పశ్చాత్తాపం వేసింది. నక్సలైట్ భార్య కాలి పగుళ్ళు గుర్తొచ్చాయి. తన పాత జీవితంలోని చెడ్డ రోజులు గుర్తొచ్చాయి. తను నక్సలైట్ దరిద్రాన్నెత్తి చూపించాల్సిందికాదు. కాని అనాలోచితంగా తన నోటంట వచ్చిన ఆమాటమీదే నిలబడాలి. అతనికిక పనిమీద మనసు నిలవలేదు. తప్పు చేసినట్లు ఫీలవసాగాడు.

ఓ గంట తరువాత సీనియర్ జైలర్ మళ్ళీ వచ్చాడు. కొంచెం విచారంగా ఉన్నట్టున్నాడు. సెల్యూట్ చేసి "సర్, నక్సలైట్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పేరిట మృత్యు పత్రం వ్రాస్తానంటున్నాడు" అన్నాడు.

"ఏమిటీ?" కుర్చీమీంచి అమాంతంగా ఎగిరాడు గ్లాడ్‌సాబ్.

"యస్ సర్" సీనియర్ చెప్పసాగాడు. నక్సలైట్ తన నురితీయవద్దనీ, తన ఒక్కొక్క అవయవాన్నీ ఊడబెరికి అవసరమైన బీదరోగుల కుపయోగించాలనీ అంటున్నారు. అందుకని రాష్ట్రపతి నుద్దేశించి విల్లు వ్రాస్తాట" అన్నాడు.

గ్లాడ్‌సాబ్ స్తబ్దుడయ్యాడు. చాలాసేపు ఆలోచించి ఆర్డరిచ్చాడు "ఆఫీసు టైం అయిపోయాక టైపిస్టును తీసుకుని ఫాసీ గేట్‌కు రా. నాముందే డిక్టేట్ చేయమను విల్లు. ఏమన్నా తిరగా మరగా వ్రాశాడో చర్మం వలిచేస్తా వాడిది."

సీనియర్ ఆజ్ఞను శిరసావహించినట్టు తలవంచి సెల్యూట్ కొట్టి బయల్దేరాడు.

ఆఫీస్ టైం అయిపోయింది. అయిదారు డజన్ల హరికేన్ లాంతర్లు స్వచ్ఛంగా తుడిచి వెలిగించబడ్డాయి. ఖైదీలు పనిలోంచి గబగబా తమ తమ యార్డుల్లోకి తిరిగి వస్తున్నారు. మేన్‌గేట్ నుంచి ఇద్దరు వార్డర్లు టేబిల్, కుర్చీ, స్టూలు మోసుకుంటూ ఫాసీ గేట్‌కేసి వస్తున్నారు. ఓ హవల్దార్ భుజంపై టైప్‌రైటర్ మోసుకొస్తున్నాడు.

గంట కొట్టగానే ఫాసీగేట్ జైలర్, సీనియర్ జైలర్, ఇద్దరు హవల్దార్లు, నలుగురువార్డర్లు, ఓ టైపిస్టు ఈ సిబ్బందినంతా కూడగట్టుకుని గ్లాడ్‌సాబ్ ఫాసీ గేటుకేసి వచ్చాడు. సాబ్ ఫాసీ గేటులో అడుగుపెట్టగానే వెర్రి జమేదారు తన తప్పేమీ లేకున్నా విపరీతంగా భయపడ్డాడు. అంతకు ముందెన్నడూ జరగనిదేదో భయంకర సంఘటన ఆరోజు జరుగుతుందనిపించిందతనికి.

సాబ్ నక్సలైట్ సెల్ ముందుకు రాగానే గాబరాగా తాళం తీశాడు వెర్రి జమేదారు. ఫాసీగేటు జైలర్ హుకుం జారీ చెయ్యకంతో వార్డర్ టేబుల్, స్టూల్ కుర్చీ లోపల పెట్టాడు. టైపిస్టు నాలుగు పేపర్లు టైప్‌రైటర్లో దోపి వేళ్లు రెడీగా పెట్టుకుని స్టూల్ మీద కూర్చున్నాడు.

"హవ్ ఎ సీట్ మిస్టర్ గ్లాడ్" అన్నాడు నక్సలైట్. కాని గ్లాడ్‌సాబ్ తల అడ్డంగా తిప్పి తలుపుముందరే నుంచున్నాడు.

"కెన్ ఐ డిక్టేట్ నౌ?" అడిగాడు నక్సలైట్.

"యస్" గొణిగాడు గ్లాడ్‌సాబ్.

నక్సలైటు కాళ్ళు ముడుచుకుని గోడకానుకుని కూర్చుని జైలు కప్పుకేసిచూస్తూ చెప్పసాగాడు. టైపిస్టు చేతివేళ్లు కదిలాయి.

5

"భారతదేశపు ఈనాటి నిరంకుశ ప్రభుత్వపు నామమాత్రపు అధ్యక్షమహాశయునికి

ఆర్యా! రాజమండ్రి సెంట్రల్ జైలులో మీ ప్రభుత్వం విధించిన ఉరిశిక్షకై ఎదురుచూస్తున్న నేను, ఖైదీ నంబర్ 842 వీరభూషణ్‌పట్నాయక్‌ను మరొక్కమారు మీకు ఆత్మాభిమానంతో విన్నవించుకునేది--

నేను కమ్యూనిస్టును. మార్క్స్, లెనిన్ మరియు చైర్మన్ మావోల సిద్ధాంతాలపై నాకు అపారమైన విశ్వాసం. నా దేశపు నా ఈ కోటి సోదరులు, మీ నిరంకుశ ప్రభుత్వ కఠోర హస్తాలనుంచి కేవలం శస్త్రక్రాంతి వల్లనే ముక్తులవగలరని నా అచంచల విశ్వాసం. అందుకే శ్రీకాకుళం గిరిజన ప్రాంతాల్లో నేనూ, నా అనుచరులూ చేసిన అసఫలప్రయత్నం సరైనదేనని మళ్ళీ మళ్ళీ నొక్కిచెప్పడానికి నేను గర్వించుచున్నాను.

మీ ఆయుధపాణులైన సైనికులు, మాలాంటి క్రాంతివీరుల చిన్న గుంపుపై సాధించిన విజయం ఓ క్రొత్త చరిత్రను సృష్టిస్తుంది. ఈ పరాభవంతో మా కామ్రేడ్స్ నీతి, ధైర్యం అడుగంటలేదు. కేవలం విజయగర్వంతోకాదు మానవ చరిత్ర మొదలైంది; సమర్పిత దారుణ పరాజయంవల్ల. ఈ చరిత్ర ఇప్పటికీ అలాగే నడుస్తుంది. ఇది మాకు బాగా తెలుసు.

ఈ క్రాంతి దశాబ్దం చివరివరకు మీ నిరంకుశ ప్రభుత్వాన్ని తూకటివేళ్ళతో పెళ్ళగించి మా తోటి కార్మిక సోదరుల నాయకత్వంతో కష్టించి పనిచేసే సోదరుల క్రొత్త ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని మేము స్థాపించనున్నామన్న మాటలో ఏమాత్రం సందేహం లేదు. అందుకే ప్రభుత్వానికి విరోధంగా పోరాడే ప్రజలలో ఒకణ్ణిగా నేను మిమ్మల్ని ప్రాణయాచన చేయను, చేయబోను. నేనలా చేస్తే కష్టించి పనిచేసే నాతోటి సోదరుల క్రాంతి శక్తికే అవమానం. అంతేకాదు, మాలాంటి ప్రజలను పీల్చి పిప్పిచేసే ప్రభుత్వాన్ని సన్మానించడమౌతుంది. అయినా, మీ న్యాయాలయాలు విధించిన శిక్ష మాత్రమే మీరు నా పట్ల అమలుపరచాలనీ, అంతకన్నా ముఖ్యం నా సంపదపై మీకెలాంటి హక్కూ లేనందున నానుంచి నా సంపదను మీరు లాక్కోవద్దనీ మీకు మనవి చేసుకుంటున్నాను....''

జైలు టైపిస్ట్ టకటక టైపుచేస్తున్నాడు. తనేదో కొత్త మేటర్ టైప్‌చేస్తున్నట్టు అతను గుర్తించనైనాలేదు. కాని గ్లాడ్ సాబ్ గుమ్మంలోవాడల్లా లోపలికెళ్ళాడు. నక్సలైట్ వీలునామా అతణ్ని పిలుస్తోంది. అతనికేదో చూపిస్తూంది, చెపుతూంది— "చూశావా! క్రాంతి వీరుడంటే ఇలా ఉంటాడు ఇలాగే ఉంటాడ"ంటూ.

ఫాసీగేట్ సెల్‌లో సన్నని వెలుగులో ఆ నక్సలైట్‌మాత్రం స్థితప్రజ్ఞుడిలా తన మృత్యుపత్రాన్ని డిక్టేట్‌చేస్తూనే ఉన్నాడు.

''నేను కమ్యూనిస్టును. మా సిద్ధాంతాల ప్రకారం శ్రమయే మా ధనం. శ్రమకు సాధనం శరీరం. కాబట్టి శరీరం కూడా మానవుని వ్యక్తిగత ధనంలో ఓ భాగమే. ఆ ధనాన్ని తన వారసులకివ్వడం ఇప్పటి మీ రాజ్యాంగపరంగా చూచినా ప్రతి మనిషికీ చట్టపరంగాఉన్న హక్కు అన్నసంగతి మీకు మరోమారు గుర్తుచేస్తాను. ఆ నా హక్కును నేను వినియోగించుకునేందుకు సహకరించుతారని ఆశిస్తాను.''

టైపిస్టు నిర్వికారంగా టైప్‌చేస్తూనే ఉన్నాడు. కాని గ్లాడ్ సాబ్ మాత్రం ఎన్నడూ ఎవ్వరూ కనీవినీ ఎరుగని ఈ మృత్యుపత్రాన్నివింటూ తన్ను తాను మరచిపోతున్నాడు. నక్సలైట్ ఇదేమీ పట్టనట్టు డిక్టేట్ చేస్తూనేఉన్నాడు.

''మీ ప్రభుత్వానికి కావలసింది కేవలం నా ప్రాణం. నా ధనంతో మీకేమీ పనిలేదు. అలాంటప్పుడు నన్నురితీసి ఆ తరువాత పోస్టుమార్టంచేసి నా శరీరాన్ని నాశనమెందుకుచేస్తారు? అలాగైతే నా శరీర సంపదను ఎవరికీ ఉపయోగించనివిధంగా నేను కోల్పోతాను. నాదేశ బాంధవుల కోసం, నా తోటి కార్మికుల కోసం నా శరీరంలోని అణువణువునూ ధారపోయాలన్నదే నా ఆశ; ఆకాంక్ష. అందుకే మీ ప్రభుత్వానికిలా విన్నవించుకుంటున్నాను.'' గ్లాడ్ సాబ్‌లోని నగ వీలునామాలోని ఒక్కొక్క అక్షరంతో కొట్టుకుపోతోంది. నక్సలైట్ చెప్తూనేఉన్నాడు.

''నన్నురితీసి నా శరీరాన్ని పోస్టుమార్టంచేసి ఎందుకూ పనికిరాకుండా నా శరీరాన్నవతల పారవేయకండి. అందుకు బదులు నేను బ్రతికున్నప్పుడే వైద్యుల సలహాతో నా ఒంట్లోంచి వీలైనంత ఎక్కువ రక్తం తీసెయ్యండి. తరువాత నా కళ్ళు పీకెయ్యండి. ఆ తరువాత నేను ప్రాణాలతో ఉన్నప్పుడేతీస్తే ఇతరులకుపయోగపడే ఒక్కొక్క అవయవమూ, కిడ్నీ, ఊపిరితిత్తులూ, లివర్, హార్ట్, ప్రేగులూ ఇలా అన్ని అవయవాలూ తీయించి వాటి అవసరంగల రోగులకోసం ఉపయోగించండి. ఈ ప్రక్రియలో నా ప్రాణంపోతే నేను చనిపోయినట్టు అప్పుడు ప్రకటించండి.''

గ్లాడ్‌సాబ్ జేబులోంచి విస్కీ సీసాతీసి తనకు తెలీకుండానే నక్సలైట్ ముందుకు చాపాడు. నక్సలైట్ వద్దన్నట్టు తలూపగానే తనగొంతులోకి ఒంపుకుని మళ్ళీ నక్సలైట్ వీలునామా వినసాగాడు.

''ఇతరుల కుపయోగపడే అన్ని అవయవాలూ తీశాక ఎవరికీ, ఎందుకూ పనికిరాని నా ఈ శరీరాన్ని ఎవరికీ కష్టం కానివిధంగా కాల్చో, ఖననంచేసో ఏదోవిధంగా నష్టంచేయండి. అంతేకాని ఎలాంటి ధార్మికసంస్కారాలూ నా శరీరంపై జరుపవద్దని నా మనవి.

చాలా అవసరమున్న వ్యక్తి ఈ దేశంలోని ఏ ప్రాంతం వాడైనా, ఏ ధర్మం వాడైనా, ఏ జాతివాడైనా నా శరీరంలోని అవయవాలను ఉచితంగా పొందుటకర్హుడు. అయితే ఒకేసారి ఇద్దరికీ గానీ, అంతకన్నా ఎక్కువమందికిగానీ నా శరీరంలోని ఒకేభాగం అవసరమైతేమాత్రం ఈ క్రిందివిధంగా వర్గీకరణ చేయగలరు.

నా శరీరంపై అందరికన్నా ఎక్కువ అధికారం భూమిలేని పేదరైతు కూలీలకు, గిరిజనులకూ, మరియు అకుశలురైన చిన్న కార్మికులకు ఉండాలి. ఆ తరువాత శ్రామికులు, సన్నకారు

రైతులు, స్వతంత్ర కార్మికులు, చిన్నసైజు కుటీరపరిశ్రమలవారికి నా శరీరంపై అధికారముండాలి. పై రెండు విభాగాలవారికీ నా శరీరంలోని ఏ భాగంతోనూ అవసరంలేకపోతే అప్పుడు లెక్చరర్లు, డాక్టర్లు, కళాకారులు లేక ఏ మధ్యతరగతి బుద్ధిజీవికోసమైనా ఉపయోగింపబడవచ్చు. వారికీ అవసరంలేని పక్షంలో ఈ దేశంలోని ఏ బీదవ్యక్తికైనా ఉచితంగా ఈ శరీరావయవాల్ని ఉపయోగించవచ్చు. కాని ఎట్టి పరిస్థితుల్లోను భారీ పరిశ్రమల పెట్టుబడిదారులకూ, జమీందార్లకూ, అధికారంలోఉన్న మంత్రులకూ, పెద్ద ఆఫీసర్లకూ నా శరీరంలోని ఏ అవయవాన్నీ ఉపయోగించవద్దు.

మీ ప్రభుత్వం నా ఈ ఇష్టాన్ని, నా హక్కును అర్థం చేసుకుని, ఈ విషయం గురించి సరిగా ఆలోచించి, అమల్లో పెడతారనీ నా శరీర సంపదను ఉరితీసి నాశనం చేయకుండా, నా వారసులైన నా బీద సోదరులకోసం వినియోగిస్తారనీ ఆశిస్తాను.

దయచేసి రాష్ట్రపతిగారు స్వయంగా ఈ విషయంలో శ్రద్ధ చూపి, ఆలోచించి, యోగ్యమైన నిర్ణయం తీసుకొని అమల్లో పెట్టాలి....అందు కవసరమైతే చట్టంలో మార్పులు తీసుకురావాలి. కాని నా అధికారాన్ని నన్ను వినియోగించుకోనిమ్మని మళ్ళీ విన్నవించుతూ నా ఈ విన్నపంమీద తమ నిర్ణయానికై ఎదురుచూస్తూ ఉంటాను......"

టైపిస్ట్ ఆగగానే సీనియర్ జైలర్ ముందుకొచ్చి కాగితాలన్నీ సరిగా సర్ది పిన్ చేశాడు. నక్సలైట్ కందించాడు. అతడో సారి శ్రద్ధగా అన్నీ చదివి సైన్ చేశాడు. జైలర్ అవి గ్లాడ్‌సాబ్ చేతికందించాడు. "ఖైదీ నాసమక్షంలో ఎవరి వత్తిడీ లేకుండా వ్రాశా"డని వ్రాసి గ్లాడ్‌సాబ్ సంతకంచేసిలేచాడు. వెర్రి జమేదార్ కుర్చీ తీసుకు వెళ్ళాడు.

గ్లాడ్‌సాబ్ బయటకు వెళ్ళబోయేవాడల్లా ద్వారంవద్ద ఓ సారి ఆగి నక్సలైట్‌ను నఖశిఖ పర్యంతం పరికించాడు. చేతిలోని కాప్స్టన్ టిన్ నక్సలైట్‌కేసి చాపుతూ అన్నాడు "డూ యూ లైకిట్?"

ఏదో గొణుక్కుంటూ నక్సలైట్ ఓ సిగరెట్ అందుకున్నాడు. వెంటనే పూర్తి టిన్‌ను నక్సలైట్ చేతిలో ఉంచుతూ గ్లాడ్‌సాబ్ అన్నాడు ''కీప్ ఇట్ విత్ యూ'' అలా అంటూనే బయట పడ్డాడు.

మృగశిరా నక్షత్రం మొదటి వర్షాన్ని కురిపించింది. తడిసిన మట్టి నలుదిశలా సుగంధాన్ని ప్రసరిస్తూంది. ఆ చీకటి రాత్రిలాగే గ్లాడ్‌సాబ్ మనసూ ఉదాసీనంగా ఉంది. దుఃఖంగా మాత్రం కాదు. కాని ఎన్నడూ లేంది తల వంచుకుని నెమ్మదిగా మౌనంగా బంగాళాకేసి నడిచాడు.

6

ఉదయం టీ మొదటి గుక్క మింగగానే టీ లోని మార్పు గమనించాడు నక్సలైట్. ఇంట్లో టీ లాగా ఇంత బాగా టీ ఎలా తయారయింది చెప్మా అనుకుంటుంటే ఓ వార్డరు వచ్చి నెలల తరబడి ఉతకని వాసన వేస్తున్న పక్క గుడ్డల్ని తీసుకెళ్ళి ఇస్త్రీ దుప్పట్లూ, కంబళ్ళూ తెచ్చిచ్చాడు. నక్సలైట్ ఒంటిమీది మాసిన గుడ్డలు కూడా అడిగి మరీ తీసుకుని మంచి యిస్త్రీ గుడ్డలు తెచ్చిచ్చాడు. వాడు వెళ్ళీ వెళ్ళగానే జైలు హాస్పిటల్ డాక్టరువచ్చి నక్సలైట్‌ను పరీక్షించి బేడీలు ఒరుసుకుపోయి పుళ్ళుపడ్డ చేతులకూ, కాళ్ళకూ బాండేజ్‌చేసి విటమిన్ టాబ్లెట్లిచ్చి వెళ్ళాడు.

ఇంకా సేపయ్యాక కమ్మరివచ్చి నక్సలైట్ చేతులకున్న తుప్పపట్టిన బరువైన బేడీలుతీసి తుప్పులేని తేలిక బేడీలు తగిలించి వెళ్ళాడు. వెర్రి జమేదారు కిదేమీ అర్థంకాక వెర్రి చూపులు చూస్తుంటే పాకీవాడొచ్చి నక్సలైట్ సెల్ ఫినాయిల్‌తో శుభ్రంగా కడిగి తుడిచి నక్సలైట్ అందించిన సిగరెట్ బహుమతి దొంగ చూపుల్తో అందుకుని వెళ్ళాడు.

చాలా సేపటి తరువాత వెర్రి జమేదారుకేదో అర్థమైంది. ఓహో అదా సంగతి అనుకుంటూ కటకటాల దగ్గరకొచ్చి "ఏరా అబ్బాయ్ నీ పెళ్ళాం గ్లాడ్‌సాబ్ కెంత డబ్బిచ్చిందేమిటి?" అని అడిగాడు. వాడి మూర్ఖత్వానికి నవ్వుకుంటూ ఖుషీగా ఒళ్ళు విరిచాడు నక్సలైట్.

సీనియర్ జైలర్ మేన్‌గేట్‌లో అడుగు పెడుతూనే ఆశ్చర్యపోయి వాచ్ చూసుకున్నాడు. టైం కన్నా తను పది నిముషాలు ముందే వచ్చాడు. అయినా ఏదో క్రమశిక్షణతో నడిచిన గంభీర నిశ్శబ్దం జైలంతా పరచుకుంది. గ్లాడ్‌సాబ్ ఆఫీసు రూం లోని ఫ్యాన్ గిఱ్ఱున తిరుగుతోంది.

మేన్‌గేట్ జమాదార్ ముందుకొచ్చి సీనియర్ చెవిలో గుసగుస లాడాడు, "బడాసాబ్ తెల్లవారుఝామునే ఆఫీసుకొచ్చా" రంటూ?

సీనియర్ బెల్ట్ సర్దుకుంటూ తనువచ్చినట్టు ఇన్‌ఫారం చేయాలని గ్లాడ్‌సాబ్ రూంకెళ్ళి సెల్యూట్ చేశాడు. అతని కోసమే ఎదురుచూస్తున్న గ్లాడ్‌సాబ్ అతన్ని చూస్తూనే తన చేతిలోని కాగితాలతని కందించాడు. సీనియర్ ఆ కాగితాలని పరిశీలించి

అర్థంకానట్టూ, నమ్మలేనట్టూ ఓసారి గ్లాడ్‌సాబ్‌కేసి చూశాడు. గ్లాడ్‌సాబ్ నక్సలైట్‌కోసం స్వయంగా మర్సీ పిటిషన్ టైప్‌చేశాడు. దానికో పెద్ద కవరింగ్ లెటర్ జోడించాడు. ఆ లెటర్లో నక్సలైట్ స్వభావం చాలా మంచిదనీ, జైల్లోని అతని ప్రవర్తన సంతృప్తి కరంగా ఉందనీ, అతడు చాలా ఉన్నతమైన భావాలు గలవాడనీ ఇలా అతని ఎన్నో మంచి లక్షణాలను పేర్కొంటూ, అతని ఉరి శిక్ష రద్దుచేయమన్న సిఫారసు రాసిఉంది.

సాబ్ లెటర్ చూశాక జైలర్ నోటమాటరాక ఆశ్చర్యంతో స్తబ్ధుడయ్యాడు. ఇరవై ఎనిమిదేళ్ళ సర్వీసులో ఏ ఖైదీ మంచి వాడని నాలుగులైన్లు వ్రాసిన పాపానపోలేదు గ్లాడ్‌సాబ్. అసలతని కెవర్నన్నా మంచి అనే అలవాటేలేదు. ఇంకా చెప్పాలంటే 'మంచి' అనే శబ్దం అతని డిక్షనరీలోనేలేదు. కాని ఇప్పుడీ నక్సలైట్ – ?

"యూ సీ కుర్రాడు కొంచెం దుడుకు. కాని సిన్సియర్. మర్సీ పిటిషన్‌చేస్తే బతికిపోతాడు. కాని 'విరుగుతానంటాడేతప్ప వంగనం'టున్నాడు. అలాంటివాళ్ళ సుత్తపుణ్యానికి చావనివ్వొద్దు; పాపం. యూ ట్రై టు కన్విన్స్ హిమ్. ఈ రెండు రోజుల్లో అతనేదన్నా కంప్లైంట్‌చేస్తే కాస్త చూసీచూడనట్టూరుకో. గివ్ హిమ్ సమ్ ఫెసిలిటీస్. సంతకం చేశాడంటే వెంటనే పైకి పంపించే ఏర్పాట్లుచెయ్" అన్నాడు గ్లాడ్‌సాబ్ సీనియర్‌తో.

సాబ్ ఇంత మెత్తగా మాట్లాడుతుంటే జైలర్‌కు మతిపోయి నంత పనైంది. సాబ్ ఆర్డర్‌కు కనీసం తలన్నా ఊపాలనే జ్ఞానం లేకపోయిందతనికి. కాని అతన్నించి రెస్పాన్సేదీ ఆశించ కుండానే గ్లాడ్‌సాబ్‌లేచి టిఫిన్ తీసుకునేందుకు వెళ్ళడంతో సీని యర్ జైలర్‌కు షాక్ తగిలినంతపనైంది. ఇరవై ఎనిమిదేళ్ళ తన సర్వీసులో మొట్టమొదటిసారిగా ఎవరివీపుమీదా రూళ్ళకర్ర విరగ్గొట్టకుండానే గ్లాడ్‌సాబ్ టిఫిన్ ముట్టుకున్నాడు.

తెల్లవారుఝామున వచ్చిన సాబ్ దీపాలవేళైనా ఇంటికెళ్ళక పోవడంతో మేన్‌గేట్‌లో అంతా గుసగుసలు పోయారు. ఆ రోజు రోజంతా సాబ్ మౌనంగా ఉన్నారు. మేన్‌గేట్ ఆఫీస్‌రూం లోంచి జైల్లోకి ఆరోజు అడుగన్నా పెట్టలేదు.

సాయంత్రం ఆరుగంటలైంది. రెండు పోలీసు వ్యాన్‌లు మేన్‌గేటు ముందాగాయి. వ్యాన్‌లో వాళ్ళ కలకలంతో మేన్‌గేట్ కళకళ్ళాడింది.

ఇద్దరు చిరిగిన గుడ్డలు కట్టుకుని ఆకుపచ్చని రుమాళ్ళు మెళ్ళోవేసుకున్న కుర్రాళ్ళు వ్యాన్‌లోంచి దిగుతూ "యే దో దివానే దిల్‌కే చలేహై దేఖో మిల్‌కే చలేహైఁ చలేహైఁ చలేహైఁ ససురాల్" అంటూ పాడసాగారు.

పాట విని క్షణకాలం మేన్‌గేట్ జమేదార్ కూడా నవ్వు కున్నాడు. కాని అంతలోనే గ్లాడ్‌సాబ్ ఆఫీస్‌లోనే ఉన్నట్టు అతనికి గుర్తొచ్చింది. వెంటనే ఆ ఇద్దర్నీ గదమాయించాడు. ఖైదీలందర్నీ వరుసలో నుంచోపెట్టి లెక్కించసాగాడు.

కాని ఈలోగానే ఆ ఇద్దరు కుర్రాళ్ళ పాటవల్ల గ్లాడ్‌సాబ్ ఆలోచనాసరళి తెగిపోయింది. ఏకాంతం భంగమయింది. కోపంతో గర్జిస్తూ సాబ్ బయటకొచ్చాడు "ఎవడిగొంతురా దురదెక్కిం' దంటూ.

జమేదార్ ఆ ఇద్దరు కుర్రాళ్ళకేసి వేలుచూపాడు. గ్లాడ్ సాబ్ బూటుకాలితో ఓ కుర్రాడి డొక్కలో తన్నాడు. వాడు ఒక్క దెబ్బకు పల్టీకొట్టాడు. కాని వెంటనే లేచాడు. మళ్ళీ ఇద్దరు కలిసి నిర్లక్ష్యంగా నిలబడ్డారు.

"ఏరా దొంగ నాకొడుకుల్లారా? ఎలా వచ్చారిక్కడికి? ఎవరి జేబు కొట్టారు? ఎవరింట్లో కన్నం వేశారు?"

పోలీసు హవల్దార్ ముందుకొచ్చి "ఇద్దర్నీ చాప్టర్లో తీసుకొచ్చాం సర్" అంటూ తెలియ చేశాడు.

దాంతో సాబ్ ఇంకా ఉగ్రుడైపోయి ఇంకో కుర్రాడి డొక్కలో తాపు తన్నాడు. "వెధవ నాకొడుకులు ఏమిచేసే దమ్ముల్లేకుంటే జైలుకెందు కొస్తార్రా? ఏ ఇంటికన్నా కన్నం వేసో, ఎవడినన్నా పొడిచో రండి రావాలనుంటే. ఆమాత్రమన్నా ధైర్యం లేదట్రా మీలో లంజకొడుకుల్లారా?

ఓ చాప్టర్ వణికిపోతూ నెమ్మదిగా అన్నాడు: "ఏం చేయ మంటారు సర్. వర్షాకాలం ఉండేందుకు జాగాలేదు. బూట్ పాలిష్ వ్యాపారంకూడా సాగదు. ఇక్కడికి రావడం తప్ప వేరే గత్యం తరం ఏముంది చెప్పండి?"

గ్లాడ్‌సాబ్ నిరుత్తరుడయ్యాడు. అయినా తను వాళ్ళ ముందు బయట పడకూడదనుకుని మళ్ళీ ఇంకోడి మొహంమీద

కొట్టి మేన్‌గేట్‌గుండా బయట పడ్డాడు. ఇంతలో వ్యాను కిటికీ లోంచి ఓ చామనచాయగల కొంచెం లావాటి ఓ చురుకైన అమ్మాయి గ్లాడ్‌సాబ్‌కు కనిపించింది. సాబ్ ధడాల్న వ్యాన్ తలుపులు తెరిచాడు. "లంజను ఇంటికి తీసుకెళ్తేసరి" అనుకుంటూ గబుక్కున ఆమె చేయి పట్టుకున్నాడు. ఆ అమ్మాయి బెదురుతూ సాబ్‌కేసి చూసింది. "ఏమే లంజకానా ఎక్కడ గడ్డి తిన్నా"వని గద్దించాడు గ్లాడ్‌సాబ్.

పోలీస్ హవల్దార్ వెంటనే ముందుకొచ్చి "అదేం తప్పు చేస్తుంది సర్ పురిటికోసం వచ్చింది జైలుక"ని వివరించాడు.

ఒక్కసారి షాక్ కొట్టినట్టు సాబ్ ఆమె చెయ్యి విడిచిపెట్టి ఆమెకేసి ఆపాదమస్తకం పరిశీలించాడు. నిజంగానే దాని పొట్ట విచ్చుకోబోయే మల్లెమొగ్గలా ఉంది.

సాబ్‌కు తన కూతురు జీన్ గుర్తొచ్చింది. జీన్‌కు కూడా ఇప్పుడు నెలలే. పురిటికి జీన్ కూడా ఇండియాకే వస్తుంది. జీన్ గుర్తుకు రాగానే సాబ్ ఆ అమ్మాయి జారిన పైటను చేతిలోని స్టిక్‌తో ఆమె భుజంమీదికి సరిగా జరిపి మేన్‌గేట్ జమేదార్‌తో "అమ్మాయిని జాగ్రత్తగా కనిపెట్టండ"ంటూ తన బంగళాకేసి నడవ సాగాడు.

ఎవరో ఖైదీ భక్తి భావంతో భజన పాడుకుంటుః "హే రామరస్ ఐసా హేయ్ మోరేభాయీ" అంటూ.

నడుస్తూ నడుస్తూనే సాబ్ ఒక్కసారి ఆగిపోం "తన గుండె మైనంకన్నా మృదువుగా తయారౌతుందా?" మాట తలచుకోగానే సాబ్ గాభరా పడ్డాడు. మెత్తని మనసు కొద్దు. దుఃఖాన్ని భరించలేదు. అందుకే.... అందుకే వద్దు.

సాబ్ జేబులోంచి విస్కీ పాయింట్ తీసి నోట్లో వ కున్నాడు. ఈ నక్సలైట్ మూలంగా తనూ నాలుగు పుస్త చదివాడు. దాంతో తన జ్ఞానమేమీ పెరగలేదు. దాంట్లో తెలిసిందేమీ లేదు. కాని కొన్ని కొత్త సంగతులు మాత్రం మవసాగాయి. దాంతో తన మనసు తీవ్రమైన క్షోభకు మా గురౌతున్నది.

వానాకాలం తల దాచుకునే గూడులేని, తినడానికి కూడ చాప్టర్లు ఈ జైలు కొస్తారన్న విషయం తనకేమీ కొత్తక ఈ ఇరవై ఎనిమిదేళ్ళ సర్వీసులో పురుడు పోసుకోడానికి ఖై కొచ్చే స్త్రీలు కూడా గ్లాడ్‌సాబ్‌కు పరిచితులే. కాని ఆ నా పుస్తకాలూ, నక్సలైట్ మృత్యు పత్రం, కేస్ పేపర్ అర్టిక లెటర్లూ, సాక్ష్యం ఇవన్నీ చదివాక: ఇదంతా ఏదో పెద్ద అన్యా మనీ, అక్రమమనీ సాబ్‌కర్థం కాసాగింది.

"అయినా ఈ గాడిద క్రాంతి ఎలా చేస్తా"డన్నది సాబ్‌కు అర్థంకాని ప్రశ్న.

దొంగలకన్నా ఈ చాప్టర్ చిల్లర వెధవలంటే గ్లాడ్‌సా కోపం ఎక్కువ. దొంగలు ప్రపంచంతో కనీసం పోట్లాడుత బ్రతికే ప్రయత్నమన్నా చేస్తారు. కాని ఈ పిరికి వెధవ "కుక్కలు, ఉత్త కుక్క వెధవ"లంటూ గొణుక్కున్నాడు.

అంతలో అతనికో ఆలోచన వచ్చింది. "జెనీ క ఇలాగే రోడ్డు పక్కనే పుట్టుంటే కూలి నాలి చేసుకుని పోసుకుంటుంటే.... పోసుకుంటుంటే తనకూ పురుడు పోసు దుకు కావాలనే ఏదో నేరంచేసి జైలుకు రావాల్సి వచ్చేది. పోలీసులకు లంచం ఇచ్చైనా రావాల్సొచ్చేది."

ఉట్టి ఆలోచనతోనే గ్లాడ్‌సాబ్ ఒళ్లు జలదరించి అలాంటి అమంగళకరమైన ఆలోచన గ్లాడ్‌సాబ్ సహిం పోయాడు. మళ్ళీ విస్కీ సీసా నోట్లో ఒంపుకున్నాడు.

దూరంగా బంగళాలోని దీపాలు మందంగా ప్రకాశిస్తున్నాయి. ...డ్‌సాబ్ నడక వేగం హెచ్చించాడు. నల్లని తార్రోడ్డుపై టక ...క మంటూ అడుగులు పడసాగాయి రోడ్డు నిర్మానుష్యమైంది. ...రిదాపుల చెట్లపై పక్షుల కిలకిలారావం ఆగిపోయింది. నేటివ్స్ ...ద్దేశించి "కవర్డ్స్ వెధవలు....కవర్డ్స్" అంటూ గొణుక్కున్నాడు ...డ్‌సాబ్. "ఈ వెధవలు బానిసలుగా ఉండేందుకే అర్హులు. ...న్యాయానికి ప్రతికారం చేయాలన్న ధైర్యం వాళ్ళకు లేదు. ...ట్స్ కారు."

ఇలా ఆలోచిస్తుంటే ఒక్కసారి మారా గుర్తొచ్చింది ...తనికి. దాంతో అతడు ఢీలా పడిపోయాడు. మారాను గెస్టాపోలు ...్యాస్ చేంబర్‌కేసి ఈడ్చుకెళ్తున్నారు. ఇంత బలమైన గ్లాడ్ వాళ్ళ ...ుందు సిగ్గు విడిచి బిచ్చగాడిలా మారాకు ప్రాణభిక్ష పెట్టండంటూ ...ప్రాధేయ పడుతున్నాడు. గ్లాడ్‌ను మారా ఒక చెంపదెబ్బ పెట్టి మగాడివైయుండి అన్యాయంముందు తలొంచుతావా" అంది. ...గాబ్ విస్కీ బాటిల్ మొత్తం నోట్లో ఒంపేసుకున్నా, అతని ...ంటిమీద అధికారి దుస్తులున్నా తను నపుంసకుడిలాంటివాణ్నే ...న్న భావం అతన్ని వీడలేదు.

టకటకలాడే బూట్ల అడుగులు ఈడుస్తూ పడసాగాయి. గేట్‌మీది సెంట్రీ సలాం అందుకోకుండానే సాబ్ ఎలాగోలా బంగళాలో కడుగుపెట్టాడు. సాబ్‌ను చూస్తూనే అతని పెట్ బుల్‌డాగ్ వచ్చి సాబ్ కాళ్ళచుట్టూ తిరుగుతూ గంతులేయసాగింది. తన బలహీనతను కప్పి పుచ్చుకునేందుకు, తన నిస్సహాయత కోపంగా మారడంతో చంప్‌ను చేతిలో స్టిక్‌తో బాదసాగాడు. పాపం చంప్ కుయ్యి కుయ్యి మంటూ దీనంగా గ్లాడ్‌సాబ్ కాళ్ళచుట్టూ తిరగసాగింది. సాబ్ కనిపించింది చంప్ గ్లాడ్ అయిందని.... గెస్టాపో ముందులాగా. చంప్ మెడపట్టినిపట్టి డ్రాయింగ్ రూంలో కీడ్చుకెళ్ళాడు. చంప్‌ను కౌగిలించుకుని ఏడుస్తూ "చంప్ మనుష లంతా కుక్కలయ్యారే. పొట్టకోసం కుక్కలు; బతికేందుకు కుక్కలు, నిస్సహాయమైన హీనాతిహీనమైన కుక్కలు. ప్చ్.... మనుషులంతా కుక్కలే. ఒట్టి పిచ్చికుక్కలు." అన్నాడు.

సాబ్ గొంతువిని గేట్‌మీది సెంట్రీ "ఈ రోజు సాబ్‌కు మందెక్కువైంద"నుకున్నాడు.

[సశేషం]

గీత!

శ్రీ కపిలవాయి లింగమూర్తి

భాష్యములపేర సారంబు పండితాళి
యెంతగా చేదు చున్నను ఏండ్లకొలది
ఎంతకంతయె గనిపించు నెల్లవేళ
ఔర! గీతాంభసి గభీర మరయదరమె! 1

ఏమతస్థునకైనను నెల్లవేళ
స్వస్వరూపంబు జూపించు శాస్త్రముగుట
అవని నెనలేని యాదర్శమగును గీత
దాని నరయుట తన్ను దా దఱచికొనుట! 2

గీతగీత లోన గీతను దర్శింప
జాతితో పనేమి జగతియందు
నరుని నుదుటి గీత నారాయణుని నోటి
గీత చెడిపివేయు భూతలాన! 3

శ్రీమాన్ విక్రాల శేషాచార్యులు

ఆంధ్ర భాష యొక్క అక్షర సంపత్తి

విద్యావాచస్పతీ త్యాఽఽదోపాధే శేషార్య ఆత్మజః
విక్రాల రామచంద్రార్యస్యాఽఽహ ఽఽన్ధ్రాక్షరసమ్పదమ్॥

మానవులు మాటలాడు భాషల కన్నిఁటికిని సంస్కృతము మూలము.[1] అది బహుకాలము గడువ పెక్కు దేశములవారి నోటంబడి పెక్కు రీతుల వికృత రూపముల నొందెను. వివిధ దేశములయందు వివిధ రీతుల నేర్పడిన ఆ సంస్కృత భాష యొక్క వికృత రూపములే ముందు వచ్చిన చెవులకన్నను వెనుక వచ్చిన కొమ్ములు నీట నున్నట్లు స్థిరపడి పోయినవి. అవియే దేశ భాషలు. తెలుఁగు, హిందీ, ఇంగ్లీషు మున్నగునవి యన్నియు నిట్టివే. కనుకనే అప్పకవి "తల్లి సంస్కృతం బదెల్ల భాషలకును" అని నుడివెను. కాననే సంబంధులలో ముఖ్యముగ తల్లి తండ్రుల యొక్క మొక్కట్లు బిడ్డలలోఁ గనుపించునట్లు తల్లియగు సంస్కృత భాషయొక్క పోలికలు అందునుంచి జనించిన అన్ని దేశ భాషల యందునుఁ గనుపించు చున్నవి. తెలుఁగు, హిందీ మున్నగు భారతదేశ భాషలలోని సంస్కృతముయొక్క పోలికలు భారతీయుల కందఱకునుఁ దెలియును. ఇప్పుడు ప్రపంచమున నంతర్జాతీయ భాషగా చెలామణి యగుచుండు నింగ్లీషు భాషకును, సంస్కృత భాషకునుఁ గల పోలికలలోఁ గొన్నిఁటిఁజూపెదను.

సంస్కృతము	ఇంగ్లీషు	సంస్కృతము	ఇంగ్లీషు
పితృ	ఫాదర్	హృత్	హార్ట్
మాతృ	మదర్	నాసా	నోస్
భ్రాతృ	బ్రదర్	వార్	వాటర్
స్వసృ	సిస్టర్	తారా	స్టార్
సూను	సన్	మనః (మేదః)	మైండ్
మానవ	మాన్	శర్కరా	షుగర్
రాట్	లార్డ్	ఇరా	ఎర్త్
మన్త్రి	మినిస్టర్	ఖం	స్కై
రూప్యం	రూపి	రక్త	రెడ్
పటం	ఫోటో	తరు	ట్రీ
కళాశాలా	కాలేజ్	ఇతర	అదర్
గౌః	కౌ	మిత్ర	మిస్టర్

సంస్కృతము	ఇంగ్లీషు	సంస్కృతము	ఇంగ్లీషు
మిశ్రి	మిక్చర్, మేస్టర్	నో	నో
రథ్యా	రోడ్	ద్వౌ	టు
శబ్ద	సౌండ్	త్రి	త్రి
ద్యు	డే	షట్	సిక్స్
నిట్	నైట్	లక్ష	లాక్
నవ్య	న్యూ		

ఇట్టి వెన్నేనిఁ జూపవచ్చును. సంస్కృతములో నొక్కొక్క వస్తువునకుండు అనేకములైన పేళ్ళలో నొక్కొక్క పే రొక్కొక్క దేశమున నెక్కువ వాడుకలోనుండి అది యచ్చటి భ్రంశ రూపము నొంది వాడఁబడుచున్నది. ఉదాహరణము — ఒక్క గుఱ్ఱమునకు సంస్కృతములో అశ్వః, హరిః, ఘోటః మొదలుగాఁగల నామములు ఇఱువది వరకుఁ గలవు. వాటిలో ఐరోపా దేశస్థులు గుఱ్ఱమునకు "హరి" శబ్దమును వాడుచుండ నది అచ్చట క్రమముగ హార్స్ అని యైనది. ఇక "ఘోటః" అను పేరు మహమ్మదీయ దేశములలో వాడుకలోనుండి అది యచ్చట ఘోడా అని మారినది.[2] ఇట్లు సంస్కృతమునందు ప్రతి వస్తువునకునుఁ బ్రతి వాక్యమునకునుఁ గల నామజాలము నెఱిం గినచో అన్ని దేశ భాషల యందలి శబ్దములలో నే శబ్ద మే సంస్కృత శబ్దమునుండి పుట్టినదియు నెఱుంగవచ్చును.

ఇట్లు కాలక్రమమున సంస్కృత శబ్దము నుచ్చరించుట లోని మార్పులతోఁబుట్టిన దేశభాషలలోఁ గొంత కాలమునకు సంస్కృతముతో సంబంధములేని కొన్ని క్రొత్త పదములు బుట్టుటయుఁ జరుగుచుండును. వాఁటినే యాంధ్రములో దేశ్యములనియెదరు. అట్టి వాఁటిలోఁ గొన్ని భాషలయందు కొన్ని క్రొత్త వర్ణములున్ను ఉండును.

ఎట్లైనను మానవుల భాషలు ప్రస్ఫుటములైన భిన్న భిన్న వర్ణములయోగముతో నొక్కొక్క మాటయు, అట్టి మాటలనే కములుగూడి ఒక్కొక్క భాషయు నేర్పడుచున్నవి. కాన మానవుని యే భాషలేని వర్ణములే కారణమగుచున్నవి. అందుచేత ప్రతి భాషలోను పారంగతులైనవారు తమ తమ మాటలాడు

షలోని వర్ణములను లెక్కించి వాఁటిని వ్యాకరణ శాస్త్రములోఁ దెలుపుచుందురు. అట్టులే యాంధ్రభాష యందలి యక్షరముల నన్ను ఈ భాష వ్యాకరణ శాస్త్రములోఁ దొలుతఁ దెలిపి యున్నారు. అది రెండు తీరుల నున్నది. తత్సమరూప సంస్కృత శబ్ద మిశ్రమును, అన్యదేశ్య మిశ్రమును, గ్రామ్యమునుఁగాని — తద్భవ దేశ్యాత్మకమైన శుద్ధాంధ్రములోనుండు వర్ణములను మాత్రము లెక్కించుట ఒక పద్ధతి. ఈ పద్ధతినే నన్నయభట్టు చిన్నయసూరి మున్నగాఁగల వారవలంబించిరి. ఇకనుఁ బై నాలుగు విధములైన తెనుఁగు నందలి వర్ణములను లెక్కించుట మఱియొక పద్ధతి. శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులవారి ప్రౌఢ వ్యాకరణములోను, తదితర గ్రంథములలోను నీ పద్ధతి ననుసరించి ఆంధ్రభాష యందలి అక్షరసంఖ్యాన మొనర్పఁబడినది. అందు తొలి పద్ధతి :—

అచ్చ తెలుఁగులోనుండు వర్ణములు ౩౬. అవి నన్నయ భట్టారకుఁడు ఆంధ్ర శబ్ద చింతామణి సంజ్ఞాపరిచ్ఛేదములోఁ దెలిపి యున్నాఁడు.

సూ. షట్త్రింశ దత్రతే ॥౧౬॥

సూ. ద్వివిధా ది దు దే దో తో ఽ
చో వక్రతమా వనుస్వారౌ
క గ చ జ యుగ ట డ ణ త ద న
ప బ మ య ర ల వ స హ ళం తు హల్వర్గః ౧౭

అని దీని తాత్పర్యము. హ్రస్వ దీర్ఘ రూపములతో రెండు విధములైన అ ఇ ఉ ఏ ఓ అనునవి, అనఁగా అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ ం ఁ. ఇది ౧౪ అచ్చులు. క గ చ ౘ జ ౙ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ ఇవి ౨౨ హల్లులు. మొత్తము ౧౪+౨౨=౩౬. ఇవి తద్భవ దేశ్యాత్మకమైన అచ్చతెనుఁగులోని వర్ణములు. ఇకనుఁ తత్సమాన్యదేశ్య గ్రామ్యరూపమైన ఆంధ్రమునందు - తత్సమ మనఁగా శంఖః ఋషిః ఘనం ధనం మొదలగు సంస్కృత శబ్దాంతముల యందలి ఆ భాష యొక్క విభక్తి ప్రత్యయమును విడచి ఆ చోట డు-ము-వు-లు మున్నగు నాంధ్ర విభక్తి వర్ణకములలో నొక్కదానిం జేర్చి శంఖము ఋషి ఘనము ధనము మున్నగు విధమున నుచ్చరింపఁ బడు సంస్కృత శబ్దమే. కనుక నిట్టి సంస్కృత శబ్దములనుంచి నాభాషలో నధికముగనుండు ఋ ౠ ఌ ౡ అః ఖ ఘ ఙ ఛ ఝ ఞ ఠ ఢ థ ధ ఫ భ శ ష అను ౧౯ వర్ణములు ఆంధ్రము నందు లేనివి చేరుచున్నవి. ఈ యక్షరములలోనే ఠ ఢ మున్నగు కొన్ని యక్షరములుగల ఠావు ఢాక ఢిల్లీ మొదలుగాఁగల అన్యదేశ్య పదములున్ను చేరియున్నవి. అట్లే అనింద్య గ్రామ్యము నందును పై యక్షరములలో కొన్ని యొత్తక్షరములుగల కఱకంఠుఁడు మున్నగు కొన్ని శబ్దములు గలవు. ఇట్టి యక్షరములు గల తత్సమాన్య దేశ్య గ్రామ్య శబ్దములతోఁ గలసియుండు తద్భవ దేశ్యాత్మకమయిన ఆంధ్రమే అన్ని ప్రాంతములలో నెల్లప్పుడు వాడుకలోనున్నది. కాని తద్భవ దేశ్యాత్మకము మాత్రము అయిన ఆంధ్ర మెప్పుడు నెచ్చట నలవాటులోలేదు. సంస్కృతాన్యదేశ్య మిశ్రముగాని ఆంధ్రము మాటలాడుటయన అనుపానములు గలియని చప్పిడి యన్నపు ముద్దను మ్రింగుటయే. ఇట్టి క్రియ లోకమున న భూతో న భవిష్యతి. అదియునుఁగాక నొక్క ఆస్తిదారునికి జ్ఞాతిత్వ (వారసత్వ) ము చేత వేరొక ఆస్తి సంక్రమింప ప్రతి సంవత్సరము రెండు ఆస్తులనుంచి వచ్చు నాదాయమును (కలిపి) లెక్కించుకొనునుగాని ఎల్లప్పుడు ఆ మొదటి యాస్తినుండి వచ్చు నొరుంబొడినే వ్రాసుకొనడు. అట్లే మాతృతారూప సంబంధముగల సంస్కృత భాషనుంచి, సోదర కల్పములైన తదితర భాషలనుంచియుఁ గలసిన వర్ణములనున్ను గలపి లెక్కించుట యుక్తము. ఈ కారణముచేత ప్రౌఢవ్యాకరణ కర్త్రాదులు శుద్ధాంధ్రములోనివి ౩౬, తత్సమాన్యదేశ్యశాఖలలో నధికముగనున్నవి ౧౯ కలిపి తెలుఁగునకు ఏఁబదియైదు అక్షరములని చెప్పి వరుసగా నా వర్ణములనున్నుఁ జెప్పిరి.

అవి :—

అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ, అఁ, అం, అః, క, ఖ, గ, ఘ, ఙ, చ, ౘ, ఛ, జ, ౙ, ఝ, ఞ, ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న, ప, ఫ, బ, భ, మ, య, ర, ల, వ, శ, ష, స, హ, ళ॥ అని. ౫౫.

ఈ గణనమే యుక్తముగ నున్నదియని అనంతరకాలిక భాషాసేవకుల అంగీకారమునకుఁ బాత్రమై ప్రచారములోనున్నది. ఈ ౫౫ వర్ణములు వ్యాకర్తలంద ఱంగీకరించినవి.

ఇకను బండి ఱా గలదు. దీనిని పై యిఱు తెగలవారు వర్ణ సమామ్నాయమునం జెప్పరైరి.

నన్నయభట్టు వ్యాకరణమునందు శ్లో॥ "లఘువోఽలఘవశ్చేతి ద్వేధాఽత్రస్థా స్వచన్తి శాస్త్రారః। అన్యేఽన్య వ్యాకరణ

స్పృష్టా, ర స్త్వత్ర గృహ్యతే ద్వివిధః"౨౨. అను సూత్రమునందు సంస్కృత ప్రాకృతములలో రేఫేతరములయిన అంతస్థలే లఘ్వ లఘు భేదముచేత ద్వివిధములని, తెలుఁగులో రేఫమున్ను అట్లు ద్వివిధ మని నుడివెనేగాని అలఘురేఫమైన బండి ఱాను వర్ణ సమామ్నాయమునఁ జేర్చి చెప్పడయ్యె.

మహోపాధ్యాయ ఎలకూచి బాలసరస్వతి పై సూత్ర వ్యాఖ్యానమున "అందువల్లనే రేఫమునున్ ళకారమునున్ లేఖనో చ్చారణ భేదముచేత పృథక్కుగా నంగీకరించి కొందరు ముప్పది యేడు వర్ణంబులని చెప్పుదురు......" అని కొందఱ మతముగా వ్రాసెను.

పిదప అప్పకవి పెక్కు విమర్శచేసి దీనిని వర్ణసమా మ్నాయమునం దొక్కటిగ నుడువఁ దగునని నిశ్చయించి అందు కనుగుణముగా "షట్త్రింశ దత్రైతే......" అను దానిని "సప్త త్రింశ దిహ...." అనియు, య ర ల వ స హ ళంతు హల్వర్గః అను దానిని "య రయుగ లయుగ వ స హాశ్చ హలః" అనియు మార్చి తన లక్షణ గ్రంథములోనికిఁ గైకొనెను. లేకున్ను నాంధ్రశబ్ద చింతామణి అన్ని మాతృకలలోను దాని వ్యాఖ్యానముల లోను "షట్త్రింశ దత్రైతే" అనియు, అప్పకవీయ మాతృకలలో "సప్త త్రింశ దిహ" అనియు నుండుట యేల? దాని వివరణ పద్యములయందును సంస్కృతములో లేక ఆంధ్రములో నధిక ముగ నుండు వర్ణములనుఁ జెప్పుటలో దీనినిన్నీ జేర్చి చెప్పినాఁడు. ఆ పద్యము లివి :

అప్పకవీయే ౧ ఆశ్వాసే–

సీ॥ దేవతా భాషను దీర్ఘంబులే కాని
కలనైనఁ గుఱుచలు గాకయుండు
హర విశ్వ దివస సంఖ్యాచ్చులు తెలుఁగులఁ
గను హ్రస్వములును దీర్ఘములు నగును
సంస్కృతంబునఁ దాలు జనన మాత్రమె కాని
జగతి నన్యస్థాన సంభవంబు
చర్చింప నెఱుఁగని చ జ లాంధ్రమునఁ దాలు
జాతంబులును దంతజములు నగును

తే॥ దలఁపనేక ప్రకారమై దైవతోక్తు
లందు భేదంబులేని రేఫాక్షరంబు
రేఫము ఱకారమునునన రెండు తెలుఁగు
లగుచు వికృతులఁ దనరు దుగ్ధాబ్ధిశయన ! ॥ ౬౧

వ. హర విశ్వ దివస సంఖ్యాచ్చు లనఁగాను గణ శాస్త్రోక్త సంజ్ఞను. హర యనఁబడు నొకండవ యచ్చు ఎకారవ విశ్వ మనఁగాఁ బడు మూఁడవ యచ్చు ఒకారము, దివస మనఁగ బడు నేఁవ యచ్చు అఁ అనునది. ఈ మూఁడచ్చులకును తెలుఁగు హ్రస్వమును దీర్ఘమును గలవనుట. అం అనుదానికి దీర్ఘ రాఁగా ఆం ఆయెను. ఇంతమాత్రమున కచ్చుల మొదల నకారంబును ఆ కారంబును రెండును ఉన్నవి. దానికిఁ జెప్పరాదా దీనికిఁ జెప వలెనా అనఁగా ఆ కారమునకు చెప్పటకాదు. అనుస్వారవ ప్రత్యేక ముచ్చరింప శక్యముకాదు గనుక పాణిన్యాచార్య వ్యాకరణమునందు అం ఇత్యను స్వారః అని అకారముతో గూర్చి చెప్పినాఁడు. గనుక అం అనఁగాను బిందువునకు సంజ్ఞ ఆ బిందువునకు హ్రస్వ దీర్ఘము లెటువలె కలుగుననఁగా ముంగ పద్యముచేతను దెలిసికొనునది. ॥ ౬౧

ఆ॥ బిందువునకు రెండు భేదంబులగు హ్రస్వ
దీర్ఘ రూపములను దెలుఁగులందు
హ్రస్వ మనఁగ నొప్పు నర్ధ బిందువు దీర్ఘ
మనఁగఁ బూర్ణబిందువయ్యెఁ గృష్ణ ॥౬౨ అని.

ఇట్లు సంస్కృతభాషలో లేక తెలుఁగులో నధికముగనుండు అక్షరములను నుడివి అవి మొత్తమెన్నియైనదియు నా సంఖ్యనున్ను క్రిందఁ దెలిపియున్నాఁడు.

క॥ తక్కువ పదియును దొమ్మిది
యెక్కువ లిపు లాఱునయ్యె, నేఁబదిలో నీ
లెక్కను ముప్పదియును నే
డక్కరములు నిలిచె శుద్ధమగు నాంధ్రములోన్ ॥ ౬౩

అని. బండిఱా కలసిననే ఈ యెక్కువగనుండు వర్ణములకు షట్సంఖ్య పూర్తియగునుగాని లేకున్నగాదు.

అహోబల పండితీయములోను– "షట్త్రింశ దత్రైతే– అత్రశుద్ధ వికృతౌ షట్త్రింశద్వర్ణానాం వ్యవహారః. ర స్త్వత్ర గృహ్యతే ద్వివిధః– రేఫస్య ద్వైవిధ్య కథనేన గురురేఫస్యా పి వర్ణ మధ్యే పరిగణన దశాయాం సప్తత్రింశ దిహాన్యే చ ఇత్యప్ప కవి పుస్తక పాఠోఽపి సాధురేవ. తస్య భేదత్వేన వర్ణాంతరత్వా దపరిగణన దశాయా మయః పాఠ ఇతి వివేకః– సప్తత్రింశ దితి పాఠానుసారే రయుగ లయుగ వ స హ శ్చేతి పాఠాన్తరం జాగర్తి...[3]

ఇట్లు కొంతమంది గొప్ప వైయాకరణులయు, లాక్షణికు లయు మతముల ననుసరించి పెద్దలు దీనిని వర్ణ సమామ్నాయము నందు చెప్పుట గలిగినది. కాన దీనితోటి ౫౬ వర్ణములగుచున్నవి.

అయినచో నన్నయభట్టు చెప్పని దానిని గ్రహింప నగునా? అనిన? అది వివాదమునకు దారితీయు ప్రశ్నము. ఐనను నాకుఁ దోచినది — నన్నయ భట్టీయ వ్యాఖ్యాతలేయైన బాలసరస్వతి అప్ప కవులే చెప్పినందువల్ల గ్రాహ్యము. సంస్కృతములో పాణిని మహర్షి చెప్పని దీర్ఘ ఌకారమును వరరుచి గ్రంథమునుంచి ఎట్లు గ్రహించుకొంటిమో అట్లే దీనిని తత్తుల్యులైన అప్పకవ్యాదుల గ్రంథ ములఁబట్టి గైకొంటిమి.

ఉచ్చారణ భేదము — ఓగిరాల రంగనాథకవి ద్విరేఫ వర్ణ దర్పణము, ప్రథమాశ్వాసము, ౯ వ పద్యము తరువాత —

"ఆంధ్రశబ్ద చింతామణౌ సూత్రమ్. ర స్త్వత్ర గృహ్యతే ద్వి విధః॥ వ్యాఖ్య॥ రేఫ స్త్వత్రాఽస్మిన్ వ్యాకరణే ద్వివిధో లఘ్వ లఘు భేదేన గృహ్యతే. రేఫమైనచో నీ యాంధ్ర వ్యాకర ణమునందే లఘువు, అలఘువు అను భేదముచేత రెండు విధములు గలదై గ్రహింపఁబడుచున్నది. గురుత్వ లఘుత్వము లుచ్చారణ గౌరవముచేతఁ దల్లాఘవముచేత సిద్ధించుచున్నవి. దేని యుచ్చారణ మందు నాలుకయొక్క అగ్రమునకు నుపాగ్రమునకు మధ్యమునకు మూలమునకు శిథిలత్వము గలుగునో యది లఘూచ్చారణము. దేని యుచ్చారణమందు వానికి శిథిలత్వము లేదో యది లఘూచ్చా రణము. అత్ర యనుటచే నీ రేఫ ద్వైవిధ్యము సంస్కృత ప్రాకృతముల యందు లేదనుట ..." అని.

నాలుగు అంతస్థ వర్ణములయొక్క లఘ్వలఘు భేదము నందు ఇట్టి యుచ్చారణ భేదము సమానమైనను ఇచ్చటఁ బ్రకృ తముగాన రేఫ ఱకారముల విషయములోఁ జూపడమైనది.

ఇకను క్షకారము — ఇది "కషయోగేక్షః" అను వార్తికము చేత క కార ష కార సంయోగ జనిత ద్విత్వాక్షరమని వైయాకర ణులు వర్ణసమామ్నాయమునఁ జేర్చకున్నను "శ్లో॥ అకారాది క్షకారాంత వర్ణాస్స్యుర్మాతృకాహ్వయాః" అనియు "శ్లో॥ అకా రాది క్షకారాంత వరైర్యద్ప్రతిపాద్యతే" అనియు మున్నుగాఁగల మంత్రశాస్త్రము ననుసరించి అక్షర సమామ్నాయమునం దొకటిగఁ జెప్పు సంప్రదాయ మేర్పడి యున్నది. దీనికిని అ కారమునకును కులము, వర్ణము, నక్షత్రములు, వస్త్రములు, నగలు, ఆహారములు లక్షణగ్రంథములలో వెవ్వేరుగ నుక్తములై యున్నవి. క్షకారము నకు గ్రహములు, భూతములు (భూమ్యాదులు), దేవతలు గూడ వెవ్వేరుగ నున్నారు. ఇన్ని యెఱింగియే అనంతుఁడు ఛందోదర్పణ మున పంచాశద్వర్ణములలో దీనినిన్నిఁ జేర్చి చెప్పెను.

ఛందోదర్పణే ౪ ఆశ్వాసే —

....
....
నొరిది క్షకారముఁగూడఁగ।
నరి నేఁబది యయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్ ...॥ అని.

ఇక అప్పకవి దీనిని

తే॥ కాకు షా జడ్డయైన క్షకార మగుట
దలఁప కేఁబది లిపులలో దీనిఁ గూర్చి
తొలుత భిన్నాక్షరంబైన దొడ్డ కాను
విడిచిపెట్టె ననంతుండు వెట్టిగాడె॥ ౫౨

అని నిరసించినను — సిద్ధాంతకౌముది సంజ్ఞా ప్రకరణము "ముఖనాసికా వచనోఽనునాసికః" ౧-౧-౮ అను సూత్రము యొక్క కౌముదియందు "ఌ వర్ణస్య ద్వాదశ. తస్య దీర్ఘాభావాత్." అని పాణినీయమునందు దీర్ఘ ఌ (ౡ) కారము లేదని చెప్పినను అప్పకవి పంచాశద్వర్ణనిర్ణయమునందు ఉదహరించిన "శ్లో॥ ద్విధా ఒక ఏచో ఒనుస్వారో విసర్గ ష్షోడశ స్వరాః" అను వరరుచి వచ నముఁ బట్టి ౡకార దీర్ఘమున్ను యెట్లు గ్రహింపఁబడెనో అట్లే యిదియు "అకారాదిక్షకారాన్త" అను శాస్త్రవచనముబట్టి గ్రహింపఁ బడినది.

క్షకారము మంత్రశాస్త్ర సిద్ధముకాని వైయాకరణ సమ్మతము కాదు. అనినచో ౡకారమున్ను పార్షదకృతి. అనఁగా ప్రాతి శాఖ్యము. ప్రాతిశాఖ్య మనఁగా ఆ ప్రాతిశాఖ్య మేవేదముయొక్క యేశాఖనుఁగూర్చి ప్రవర్తిల్లినదో ఆ వేదశాఖయందే యది ప్రమాణ మగును. కాని యితర వేద శాఖలయందును లౌకిక సంస్కృతము నందును ప్రమాణముకాదు. ఈ విషయము పాణిని శిక్ష ౧ ఖండలో ౪-౫ శ్లోకముల భాష్యమునందు విపులముగఁ దెలుపఁబడియున్నది. కాన రెండు నలౌకికములే. వైదికశాఖ నుండు దీర్ఘ ౡకారమును గ్రహించిన వడువున మంత్రశాస్త్ర స్థితమైన క్షకారమునున్ను గ్రహించిరని భావము. ఈ క్షకార మాంధ్రములో కతిపయ వైయాకరణుల అనుగ్రహమునకుఁ బాత్రము కాకుండను లేదు. అప్పకవి తన లక్షణ గ్రంథమునకు ఆధారముగఁ గైకొనిన ఆంధ్ర శబ్దచింతామణి యొక్క వ్యాఖ్యానములో బాలసరస్వతీ మహోపా ధ్యాయుఁడు దీనిని నిరసింపక "షట్త్రింశదత్రైతే" అనెడు సూత్ర వ్యాఖ్యానములో ఈ నలువదితొమ్మిది వర్ణంబులు సర్వ సంప్రతి పన్నంబులు. ఒకటి సవివాదంబు. అది ౡవర్ణ దీర్ఘంబనికొందఱు, క్షకారంబని మఱికొందఱును. కూడి యేఁబది వర్ణంబులు ...." అని. మతాంతరమున క్షకారము వర్ణాంతరమని నుడివినాఁడు.

కారణముచేత పెద్దలు క్షకారమునున్గుఁ గలపి ఆంధ్రమునకు ౫౭ వర్ణములని చెప్పుట గలిగినది.

కాని యింకను ఖ ఘ విసర్గము మున్నగు వాటివలె సంస్కృత శబ్దవశమున నాంధ్రములోఁ గలసి యుచ్చరింపఁబడు చున్నవి మఱి రెండు వర్ణములు గలవు. అవి జిహ్వామూలీయము ఉపధ్మానీయము అను పేళ్లుగల ꣳక, ꣳప అనునవి. ఈ రెండు వర్ణములున్ను లెక్కించి ఆంధ్రమునకు ౫౯ వర్ణములని చెప్పఁ దగును. వాఁటిఁని మఱిపద్ధతికి నాచార్యులగు పూర్వులు లెక్క లోనికిఁ దీసుకొనని కారణములను, వాఁటినిఁ గూడఁ దీసుకొననగు ననుటకుఁగల యుపపత్తులను, వాఁటినిఁ గైకొనిన ఆచార్యులను ఇచ్చట వివరించెదను.

అందుకు-ముందు సంస్కృతమునందలి వర్ణములను వాఁటి సంఖ్యను నెఱుంగ వలెను. అవి పాణిని మహర్షిచే శిక్షాశాస్త్రమునఁ దెలుపఁబడి యున్నవి.

పాణినిశిక్ష ౧ - ఖండము—

శ్లో॥ త్రిషష్టి శ్చతుష్షష్టిర్వా వర్ణా శ్శంభుమతే మతాః
ప్రాకృతే సంస్కృతే చాఽపి స్వయ ప్రోక్తాస్స్వయం భువా॥౩

స్వరా వింశతి రేకశ్చ స్పర్శానాం పఞ్చ వింశతిః
యాదయశ్చ స్మృతా హ్యష్టౌ చత్వారశ్చ యమా స్మృతాః॥ ౪

అను స్వారో విసర్గశ్చ ꣳక ꣳపౌ చాఽపి పరాశ్రితౌ
దుస్స్పృష్ట శ్చేతి విజ్ఞేయ ఌకారగ్గ ప్లుత ఏవచ॥ ౫ అని.

సంస్కృత భాషకు వర్ణములు ౬౩ యొండె ౬౪ యొండె అని రెండు విధముల లెక్కనుఁ జెప్పెను. అవి స్వరములు ౨౧. స్పర్శలు ౨౫. యాదులు ౮. యమములు ౪. అనుస్వారము ౧. విసర్గము ౧. జిహ్వామూలీయము ౧. ఉపధ్మానీయము ౧. శకారము ౧. ఌకారప్లుతము ౧.

ఇవి సులభముగఁ దెలియుటకొఱకు సదరు పాణిని శిక్షోక్త క్రమమున క్రమముగ వ్రాసెదను.

అ ఆ ఆ౩, ఇ ఈ ఈ౩, ఉ ఊ ఊ౩, ఋ ౠ ౠ౩, ఌ, ఏ ఏ౩, ఐ ఐ౩, ఓ ఓ౩, ఔ ఔ౩, క ఖ గ ఘ ఙ, చ ఛ జ ఝ ఞ, ట ఠ డ ఢ ణ, త థ ద ధ న, ప ఫ బ భ మ, య ర ల వ శ ష స హ ళ, క్కౢ, ఖ్ఖౢ, గ్గౢ, ఘ్ఘౢ, అం, అః, ꣳక, ꣳప, ళ, ౡ౩.

వీఁటిలోఁ గొందఱు ఌకారప్లుతమును వదలి ౬౩ వర్ణము లని, కొందఱు దానిని గ్రహించి ౬౪ వర్ణములనియు సంస్కృత వర్ణములఁ దెలిపిరి. ఇట్లుండ

శ్లో॥ ఏకమాత్రో భవేద్ధ్రస్వో ద్విమాత్రో దీర్ఘ ఉచ్యతే
త్రిమాత్రస్తు ప్లుతో జ్ఞేయో వ్యంజనం త్వర్థమాత్రకం ॥

అను శాస్త్రము ననుసరించి ఏకమాత్రమనఁగా "ఉ" మాదిరి ఒక్క హ్రస్వాక్షరము (నుచ్చరించుటకుం బట్టు కాలము). ద్వి మాత్రమనఁగా "ఊ" మాదిరి ఒక్క దీర్ఘాక్షరము (నుచ్చరించుటకఁ బట్టు కాలము). త్రిమాత్ర మనఁగా "ఉ - ఉ - ఉ" వంటి మూడు హ్రస్వములనుఁగలపి మఱికొంతదీర్ఘముగ నుచ్చరించుటకగు కాలము. కనుక ద్విమాత్రా కాలికమైన దీర్ఘమునే త్రిమాత్రా కాలికముగ అనఁగా మఱికొంత దీర్ఘముగ నుచ్చరించుట ప్లుతము. అట్లుచ్చరించినను ఏక మాత్ర కాలమగు హ్రస్వము ద్విమాత్రాకాలమగు దీర్ఘమగుచో అళిః ఆళిః ఉరుః ఊరుః కులం కూలం హరః హారః మున్నగుతీరున వేరైన యర్థము నివ్వక శబ్దమునకు దీర్ఘాక్షరమిచ్చు యర్థమునే యిచ్చునది యని భావించి ప్లుతములను తొమ్మిదింటిని, 4 — యమములు వర్గములలోని క-ఖ-గ-ఘ అను తొలి నాలుగక్షరములలో దేనికేని ఙ-ఞ-ణ-న-మ అను వర్ణ పంచమాక్షరములలో నేదేని యొక్కటి పర మయ్యెనేని ఆ రెంటి నడుమను పూర్వ సదృశ వర్ణము (పై వర్ణము) ఒత్తుగ వచ్చుట. ఇది పలిక్క్నీ, సఖ్ఖ్నః అగ్గ్నిః ఘ్ఘ్నన్తి, మున్నగు శబ్దములయందుఁ గాంచఁదగును. ఇది ప్రాతిశాఖ్యము. అనఁగా వైదికమాత్ర శబ్దానుశాసనము. కనుక లౌకిక సంస్కృత మున రావని ఆ నాలుగున్ను, ఇకను జిహ్వామూలీయో పధ్మానీయ ములు (ꣳక - ꣳప లు) రెండు విసర్గములేననియుఁ దలఁచి ఈ ౧౫ వర్ణములను విడచి కడమ వర్ణములనే గ్రహించి - వరరుచ్యా చార్యాదులు నుడివిన దీర్ఘ ఌకారమునున్ను గైకొని "శ్లో॥ సిద్ధ స్సంస్కృత వర్ణానాం భవే త్పఞ్చాశ దక్షరైః" అని ప్రాకృత వ్యాకర్తలు చెప్పిరి. ఆంధ్ర వ్యాకర్తలున్ను ఈ సిద్ధాంతమునే యనుసరించి "ఆద్యాయాగ్గ పఞ్చాశ ద్వర్ణాః...." "సంస్కృత భాషకు వర్ణంబు లేబది" యని నుడివిరి. ఈ యేబది వర్ణము లున్ను, సంస్కృతములో లేక అచ్చాంధ్రములో నధికముగనుండు ఎ-ఒ-ఁ-ౘ-ౙ-అను నైదక్షరములన్ను కలపి తత్సమ తద్భవ దేశ్యాత్మకమైన ఆంధ్రములో ౫౫ అక్షరములని పెద్దలు తేల్చిరి.

సంస్కృతమునకు శిక్షాశాస్త్రములోఁ జెప్పిన వర్ణములలో ప్లుతములు యమములు పైనుడివినకారణములచేత వర్ణాంతరములుగఁ లెక్కింపఁ దగవు. కాని జిహ్వామూలీయోపధ్మానీయములు రెండు వేక్కగ విమర్శించినచో రెండును విసర్గము లని యెంచక వర్ణాంతరములుగ గ్రహింపఁదగియున్నది. అందుకు విసర్గలయొక్కయు జిహ్వామూలీయోపధ్మానీయముల యొక్కయు లక్షణమునుఁగాంచిన నావిషయము తెలియును. ఎట్లన ? ముందుగ వీటి స్థానము, యత్నము తెలియఁదగును. సిద్ధాంత కౌముది — "జిహ్వామూలీయోపధ్మానీయా విసర్గ శ్శషసా శ్చే త్యేతేషాం వివార శ్శ్వాసో ఘోష శ్చ." అని విర్గలకు జిహ్వామూలీయోపధ్మానీయములకు బాహ్య ప్రయత్నము సమానమే కాని స్థానములు వేరు. అవి యచ్చటనే "అ కు హ విసర్జనీయానాం కంఠః. అకారమునకు కవర్గమునకు విసర్గకు కంఠము స్థానము....ఉ పూ పధ్మానీయానా మోష్ఠౌ. (ఉకారమునకు పవర్గమునకు ఉపధ్మానీయమునకునోష్ఠము స్థానము.) జిహ్వామూలీయస్య జిహ్వామూలమ్. (జిహ్వామూలీయమునకు జిహ్వామూలము స్థానము.) అని వెవ్వేరుగ నుక్తములై యున్నవి. మఱియు విసర్గము (ః) లయొక్కయు జిహ్వామూలీయోపధ్మానీయములయొక్కయు భేదము శిక్షాశాస్త్రమునందు చెప్పఁబడి యున్నవి.

పాణినీయ శిక్షాయాం ౨ ఖండే—

అయోగవాహా విజ్ఞేయా ఆశ్రియ స్థానభాగినః॥ అని.

దీని భాష్యము—అనుస్వార విజర్జనీయ జిహ్వామూలీయోపధ్మానీయ యమా అయోగవాహసంజ్ఞాగ్ కాత్యాయనేనోక్తాగ్ ప్రాగేవ ప్రదర్శితాః తత్ర అనుస్వారయమానాంచ నాసికా స్థానం ఇతి పూర్వార్ధే నో క్తమ్. అనుస్వార యమానాంచ నాసికా స్థాన ముచ్యత ఇతి. ఇహ పున స్తేభ్యోఽన్యే గృహ్యన్తే. విసర్జనీయ జిహ్వామూలీయోపధ్మానీయా ఆశ్రియ స్థానభాగినో భవంతి. తత్ర, యస్యాఽయోగవాహస్య య ఆశ్రయః స్వరో వ్యంజనంవా స తస్య స్థానం భజత ఇత్యర్థః. ఆశ్రయ స్య స్థాన మాశ్రయ స్థానం. త ద్భజంత ఇత్యాఽఽశ్రయ స్థానభాగి నః. శతం సేనా అజయ త్సాక మింద్రః, ఇంద్ర ఇతి విసర్జనీయస్య కంఠః. శుచి ర్విప్ర శ్శుచిగ్ కవిః, కవిరితి విసర్జనీయస్యతాలు. అస్మభ్యం దత్తాం వరుణశ్చ మన్యుః, మన్యు రితి విసర్జనీయ స్యోష్ఠౌ. పూర్వస్యాఽనుస్వార విసర్జనీయా వితి పూర్వాశ్రయోఽత్ర విసర్జనీయో ద్రష్టవ్యః అగ్ని ర్మూర్ధా దివగ్ కకు త్పతిగ్పృథివ్యా అయం, అత్ర దివ ఇతి జిహ్వామూలీయస్య జిహ్వామూలం, స్థానం. పతి రిత్యు పధ్మానీయ స్యోష్ఠౌ. గ్క గ్పౌ చాఽపి పరాశ్రితా విత్యేతౌ పరాశ్రితౌ ద్రష్టవ్యౌ......ఇట్లర్థమును ఉదాహరణము లను వ్రాసి పిమ్మట వీటికి అయోగ వాహములని పేరు గలుగుటకుఁ గారణమునుఁ దెలిపి యున్నారు. ఈ పంక్తుల తాత్పర్యము అనుస్వార విసర్జనీయ జిహ్వామూలీయోపధ్మానీయ యమములు అయోగ వాహములను పేరు గలవి కాత్యాయ నో క్తములైనవి ముందే ఉక్తములైనవి. "అనుస్వార యమానాంచ నాసికా స్థాన ముచ్యతే" అని పూర్వార్ధములో అనుస్వార యమములకు నాసిక స్థానముగఁ జెప్పఁబడినది. ఇకనైతే ఆ యనుస్వార యమముల కంటెను నితరములైనవి గ్రహింపఁ బడుచున్నవి. విసర్జనీయ జిహ్వామూలీయోపధ్మానీయములు ఆశ్రయస్థానభాక్కు లగుచున్నవి. ఆ విసర్జనీయ జిహ్వామూలీయోపధ్మానీయములలో దేనికి ఏ స్వరము ఏ వ్యంజనము ఆశ్రయమో (అనఁగా వివి యేస్వరము యొక్క, యేవ్యంజనము యొక్క ప్రక్క నుండునో) అది (ఆ విసర్గము జిహ్వామూలీయము ఉపధ్మానీయమున్ను) ఆ స్వర వ్యంజనముల స్థానమేగలది యగును. ఉదా—ఇంద్రః అనుచోట విసర్గకు కంఠము స్థానము. కవిః అనుచోట విసర్గమునకు దవడ స్థానము. మన్యుః అనుచోట విసర్గకు స్థానమోష్ఠము. అనుస్వార విసర్గలు తొలి దానికిఁ జెందినవి యని యిచ్చట విసర్జనీయము పూర్వాశ్రయముగఁ దెలియఁదగినది. దివగ్ కకుత్ అనుచోట జిహ్వామూలీయమునకు జిహ్వామూలము స్థానము. "పతిగ్పృథివ్యాః అనుచోట ఉపధ్మానీయమునకు స్థాన మోష్ఠము. "గ్క గ్పౌ చాఽపి పరాశ్రితే" అని యీ రెండు పరాశ్రితములుగ అనఁగా వెనుక నుండు వర్ణము నాశ్రయించునవిగ చూడఁదగినవి.

విసర్గ మీప్రకారము పూర్వాశ్రయము ముందటి వర్ణము (స్వరము) ఆశ్రయముగాఁ గలది. యగుచుండ జిహ్వామూలీయోపధ్మానీయము లట్లుఁగాక "గ్క గ్పౌ చాఽపి పరాశ్రితౌ॥ భాష్యము - పరో యో వర్ణ గ్కకార గ్పకారోవాత మాశ్రితౌ తదుపజీవినౌ జిహ్వామూలీయోపధ్మానీయౌ అని పరాశ్రయములు. (అనంతర వర్ణము) నాశ్రయించి యుండునవి. అందుసను జిహ్వామూలీయము కకార, ఖకారములును ఉపధ్మానీయము. పకార ఫకారములను మాత్రమే ఆశ్రయించియుండు నవిగ శాస్త్రము నుడువుచున్నది. ఈ భేదమును సామాన్య జనమునకుఁ దెలియునట్లు వ్రాసి చూపెదను. విసర్గము లేఖనోచ్చారణములయందు అః కః ఇట్లు సర్వమునకు, హల్లులలో కకారాదులపైనుండు స్వరమునకును, ననంతర ముండునది. జిహ్వామూలీయము ఉపధ్మానీయమున్ను గ్ గ్ప ఇటుల వ్యంజనములలో నందునను క కారమునకు, ప కారమునకును మాత్రమే ముందుగ నుండునవి.

ఇట్లు లక్షణము స్థానము వేరుఐ వినికిడియు విసర్గలవినికిడి గాక భిన్నముగ నుండినందున నవి వర్ణాంతరములుగ నిర్ణయింపఁ బడినవి. కనుకనే సిద్ధాంతకౌముదియందు "ᳵక ᳵప కపాభ్యాం ప్రాగర్ధ విసర్గ సదృశౌ జిహ్వామూలీయోపధ్మానీయౌ అం అః ఇత్యచ్పరావనుస్వారవిసర్గౌ" అని వేరువేరుగఁ జెప్పియున్నారు.

ఇక్కారణముచేత సంస్కృత వర్ణ సమామ్నాయము నందు వలెనే ఆంధ్ర వర్ణ సమామ్నాయము నందు నీ జిహ్వామూలీయో పధ్మానీయములను రెంటిని వర్ణాంతరములుగ లెక్కించుట భావ్యము. తెలుఁగులో అంతర్కరణము అంతర్పురము, ప్రాతర్కాలము, పయర్పానము మున్నగాఁగల సమస్త పదములలో నివి వచ్చుచున్నవి. క ప లకుఁ బూర్వమే గాక ఖ ఫ లకునుఁ బూర్వమున నుండు నర్ధ విసర్గ సదృశములైనవిగూడ వమసగ జిహ్వామూలీయోపధ్మానీయములని మనోరమయందుఁ గలదు. దుర్ఖము - తపర్ఫలము మొదలయినవి. క-ఖ-ప-ఫ లు యే యచ్చులతోఁ గూడినవైనను యే వ్యంజనములతోఁ గూడినవైనను వాటికిఁ బూర్వమునవచ్చు విసర్గ సదృశములు జిహ్వామూలీయోపధ్మానీయములే. ఉదా:- పయర్క్లిన్నము, తేజర్పుంజము మున్నగునవి. ఇట్టి తావుల కకార పకారములకు ముందుండి జిహ్వామూలీయోపధ్మానీయములని చెప్పఁబడుచుండునవి అంతః మొదలగు శబ్దముల చివరి యక్షరమునకుఁ జెందిన విసర్గలే యైనను అట్టి విసర్గలకు కకార పకారములు పరంబులగుచో నా విసర్గలు - నీళ్లు ఒక్కటియేయైనను బెల్లము గలసిన పానకము, చింతపండు రసము గలసిన పులుసు ని భిన్నములైన నామరసముల నొందినట్లు "అ కు హ విసర్జనీయానాం కంఠః" అని వాటికి స్థానమగు కంఠముగాక కకార పకారములయొక్క స్థానములగు జిహ్వామూ లోష్ఠములను బొందును. ఎప్పుడు వర్ణము యొక్క స్థానము వేరగునో (లక్షణము వేరగునో) అప్పుడు ఉచ్చారణము వినికిడి వేరై వర్ణాంతరమగుట స్వభావము. ఇదియే శిక్షాభాష్యమున్ను చెప్పుచున్నది. "దుస్పృష్ట శ్చేతి విజ్ఞేయః" అని శకారము యొక్క చర్చలో... .... కించ। జిహ్వామూలీయోపధ్మానీయాచ విసర్జనీయస్యస్థానేఆదిష్టౌ. కుప్వోᳵకᳵపౌచేతి. తథాఽపి శ్రుతిభేదా ద్వర్ణాంతరత్వేన గృహీతౌ। ᳵక ᳵపౌ చాఽపి పరాశ్రితా వితి. నహి స్వతంత్రౌ ᳵక ᳵపౌ భవతః తథా దుస్పృష్టశ్చ శ్రుతిభేదా ద్వర్ణాంతరం...." అని.

కనుక తెనుఁగు వ్యాకరణములలో "ఋ ౠ ఌ ౡ విసర్గ ఖ ఛ ఠ థ ఫ ఘ ఝ ఢ ధ భ ఙ ఞ శ ష లు సంస్కృత సమంబులనుఁగూడి తెనుఁగున వ్యవహరింపఁబడు" నని చెప్పి ఉదాహరణములలో విసర్గకు దుర్ఖ శబ్దము నుదాహరించుట తగదు. దుర్ఖములో విసర్గముగాక జిహ్వామూలీయము కనుక. అయినచో నాంధ్రములో విసర్గములు వచ్చు శబ్దము లెవ్వి యనఁగా ? దివౌకః క్షేమము మున్నగు సమాస పదములలో ఋకారమువలె అరుదుగఁ బ్రయుక్త మగుచున్నది. "మ. ఇల నిఃక్షత్రిమునర్చి...." (దశావతార చరిత్ర - భృగురామావతార కథ)

ఈ జిహ్వామూలీయోపధ్మానీయములను వేరుగాఁ గాక విసర్గములుగనే యెంచినచో చకార జకారములనున్ను అక్షర సమామ్నాయమునందు వర్ణాంతరములుగ చేర్పఁదగవు. ఎట్లనిన ? ఆ చకారము జకారమున్ను ఇ, ఈ, ఎ, ఏ లఁ గూడినచో తాలవ్యము లగును చ, జ అని. ఉదా:- చిగురు, చీరె, చెంగు, చేవ, - జిగి, జీతము, జెముడు, జేగురు అని. ఇక (ఈ చకార జకారములే) అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ, ఔ లం గూడెనేని దంత్యము లగును. ఉదా:- చెక్కెర, చాన, చుట్టము, చూపు, చొప్ప, చోటు, చౌక, - జత, జాతర, జున్ను, జూదము, జొన్న, జోలి, జౌకు అని. ఇట్లు చకార జకారములే స్వరవిశేష సంయోగము చేత చ జ లుగ నైనవి. అందుచేతనే దంత్యములైన చకార జకారములకు ఇ, ఈ, ఎ, ఏ స్వరముల యోగములేదు. తాలవ్యము లయిన చకార జకారములకు అ, ఆ, ఉ, ఊ, ఒ, ఓ, ఔ స్వర యోగములేదు. ఈ చకారము జకారము చకార జకారములకంటె భిన్నాక్షరములైనచో వీటికి సంస్కృతమునందు తత్సమాంధ్రము నందును చకార జకారములకు మాదిరి సమస్త స్వరములతోను సంయోగమేల యుండదు? ఉండవలెఁ గదా? అట్లులేదు.[5] అయినను వీటిని చకార జకార వికారములేనని భావించి వదలివారా ? వ్యాకర్తలు. వదలక చకార జకారములకంటె భిన్నాక్షరములని వర్ణసమామ్నాయమునందుఁ జేర్చి చెప్పిరికదా ? ఇట్లు స్వర విశేష యోగముచేత భిన్నస్థానమునొంది భిన్నోచ్చారణముగల చకార జకారములను, లఘురేఫము (ర) కన్నను విశేషించి భిన్నోచ్చారణములేని శకటరేఫము (ఱ) ను, చివరకు వ్రాతయందుతప్ప ఉచ్చారణమునందులేని అర్ధానుస్వారము (ఁ) నుఁగూడ వర్ణసమామ్నాయమునందు చేర్చినప్పుడు వర్ణవిశేష (క - ప) యోగముంజేసి ఉత్పత్తి స్థానముమారి విభిన్నోచ్చారణముగల ఈ జిహ్వామూలీయము (ᳵక), ఉపధ్మానీయము (ᳵప) రెండు వర్ణసమామ్నాయములోఁ జేర్పఁబడమికి ఏమి కర్మముఁ జేసుకొనినవి? వ్యాకర్తల కేమి యపకారముఁ జేసినవి ?

ఇట్లు విమర్శించి శాస్త్రకర్తలు జిహ్వామూలీయోపధ్మానీయ
ను రెంటిని రెండు వర్ణాంతరములనుగ నిర్ణయించి యుండు
గమనించి ఆంధ్రవర్ణ సమామ్నాయమున వీఁటినిన్ని
ంతరములుగఁ జేర్చి చెప్పి లెక్కించుట యుక్తము. అట్లు
న ౫౮ వర్ణములగును. ప్రపంచమునందలి సమస్త భాషల
టెను ఆంధ్రమే ఎక్కువ అక్షర సంపదగలది యగును.
లు దీనిని గమనింతురుగాత.

ఈ జిహ్వామూలీయోపధ్మానీయముల ఉచ్చారణ విధానము -

కంఠమునందు కొంచెము గాలి కలిగి వెలికి వచ్చునట్లు
రము నుచ్చరించినచో జిహ్వామూలీయ మగును. ౸క అని.
రమును ఊది పలికినచో ఉపధ్మానీయ మగును. ౸ప అని.

వీఁటితోడ అక్షర సమామ్నాయమును వ్రాసెదను.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ
అం అః క ఖ గ ఘ ఙ చ ౘ ఛ జ ౙ ఝ ఞ ట ఠ డ ఢ
త థ ద ధ న ప ఫ బ భ మ య ర ఱ ల వ శ ష స హ
ళ ౸క ౸ప.

ఈ రెంటి స్వరూప మందఱకు చక్కఁగఁ దెలియు
త్తము వీఁటిని వ్రాసి స్థానమునన్నిడి నా రచించిన పద్యములు-

క॥ గీర్గకామినీశ జనకు ను
ర౸ కలితరమా విలాసరంజితు, తేజో
ధ౸కృతరిపు, ఫణిశిఖరి శి
ర౸ కృతవాసుం దలంతు రాజీవాక్షున్ ॥ ౧

దు౸ఖ ధ్వంసను, దైత్య శి
ర౸ఖండనుఁ, జక్రహస్తు, రవ్యధికసుతే
జ౸ఖని, కలికాలజ భూ
య౸ఖల సంహారి, హరి, హరి భావింతున్ ॥ ౨

స్వ౸పతి వందిత చరణు, శ్రీ
య౸పతి, శరణాగతాభయప్రదు, నఖిలాం
హ౸ పుంజహరణు, సత్యవ
చ౸ పావన హృదయపద్మ సద్మునిఁ గొలుతున్ ॥ ౩

స్వ౸ ఫల యజ్ఞేజ్యుని, శ్రే
య౸ఫల నిజపాదపంక జార్చుని, పీనో
ర౸ ఫలకగకౌస్తుభు, సుమ
హ౸ ఫాలశుభోర్ధ్వపుండ్రుడు, హరి స్మరియింతున్ ॥ ౪

శ్రీ వేంకటాద్రి నిలయ౸ కమలాకాముక౸ పుమాన్
అభంగుర విభూతి ర్న స్తరజ్గయతు మజ్గళమ్ ॥

ఇందు పాణిని శిక్షాశ్లోకముల యర్థవివరణమందుఁ బ్రమాణముగ గైకొనఁబడిన శిక్షాభాష్యము - సూత్రపాఠమునకు పాతంజల మహాభాష్యము వంటిదియని ప్రశంసితమై ముద్రితమై ప్రచారములో నున్న "భారద్వాజ రాఘవీయ" మని పేరు కలది. దీని రచయితలు మా తాతగారు (పితామహ చరణులు) షడగంజ్ఞ, షడంగ వేదజ్ఞ శ్రీమాన్ కళత్తూరి విక్రాల రాఘవాచార్యులవారు.

పాఠభేద విచారము

అహోబల పండితీయములో - షట్త్రింశ దత్రతే॥ అత్ర శుద్ధ వికృతౌ షట్త్రింశద్వర్ణానాం వ్యవహారః. రస్త్వత్రగృహ్యతే ద్వివిధః - రేఫస్య ద్వైవిధ్యకథనేన గురురేఫస్యాఽపివర్ణమధ్యే పరిగణనదశాయాం సప్తత్రింశ దిహాఽన్యేచ॥ ఇత్యప్పకవి పుస్తకపాఠోఽపిసాధురేవ. తస్యభేదత్వేన వర్ణాంతరత్వా దపరిగణనదశాయా మయం పాఠ ఇతి వివేకః. సప్తత్రింశ దితి పాఠాను సారే రయుగ లయుగ వ స హా శ్చేతి పాఠాన్తరం జాగర్తి॥ అను సిద్ధాంతము ననుసరించి ఱకారమును రా (రేఫము) కన్నను వేరుగఁ జెప్పుట కలిగినది. దీనికి ప్రమాణము కలదు. కాన బండిఱాను (ఱకారమును) భిన్నాక్షరముగ లెక్కించినను లెక్కించఁ దగును. అట్లైన యేబదియాఱు (౫౬) వర్ణములయి జిహ్వామూలీయోపధ్మానీయములఁ గలుప ఏబది యెనిమిది (౫౮) వర్ణము లగును. జిహ్వామూలీయోపధ్మానీయములు పూర్వాక్షరమునకుఁ జెందిన విసర్గ లయ్యును అవి వాని ప్రక్కను క ప లు చేరఁగా స్వస్థానమును వదలి ప్రక్కఁ జేరిన క ప ల స్థానమును చెంది వినికిడి వేరయినందున వర్ణాంతరములుగ నిర్ణయింప వీలై శాస్త్రకర్త లావిధముగ నిర్ణయించిరి. ఈ (ఱకారము) శకటరేఫము రేఫస్థానజమేనని అప్పకవీయము రెండవ (౨) ఆశ్వాసమున వర్ణోత్పత్తి స్థానములఁ జెప్పునట్టున

తే॥గీ॥ అలఘుఱళ దంత్యచ జలకు హ్రస్వవక్ర
ములకు నిందుఁ బ్రత్యేకించి (స్థానము) పలుకని యెడ
క్రమతఁ దత్తత్ప్రధాన వర్ణముల కెవ్వి
యవియె వానికి నని తెలియంగ వలయు ॥

నని తెలిపెను కనుక దీనిని వర్ణాంతరమునుగ భావింపఁ జనదనిన యేఁబదియే(౫౭)డాంధ్ర వర్ణము లగును.

ఇందుచేత సంస్కృతములో నలువదిమూఁడు(౪౩) వర్ణము లనియు, నలువది నాలుగు (౪౪) వర్ణములనియు రెండు మతము లున్నట్టులు ఆంధ్రములోను ఏబది యేడు (౫౭) వర్ణములని, యొక సిద్ధాంతము, ఏబది యెనిమిది (౫౮) వర్ణములని యొక సిద్ధాంతము ఉండును.

అధోజ్ఞాపికలు

1. ఈ విషయము ముందు, "ఆంధ్ర - దేశభాషలు" అను వ్యాసమునందు సహేతుకముగఁ దెలిపి యున్నాను. చూ. 1-11-1951 త్రిలింగ. వ్యాసకర్త.

2. ఒక్క అర్థముగల సంస్కృత శబ్దములలో, నొక్కొక్క దాని నొక్కొక్క దేశస్థు లెక్కువగ వాడుచుండుటకు ఒక్క ఉదాహరణము-పెండ్లికి ఆంధ్రదేశములో వివాహ శబ్దమును, ప్రక్కదే యైన ద్రావిడ దేశములో కల్యాణ శబ్దమును వాడుట గమనించఁ దగినది.

3. "ద్వివిధా దిదుదే దోతః ..." అని ముందుదాహృతమైన చింతామణి శ్లోకముయొక్క ఉత్తరార్థము "క గ చ జ యు గ ట డ ణ త ద న ప బ మ య ర యుగ లయుగ వసహాశ్చ హలః" అని అప్పకవీయ పాఠము.

4. ఈ ప్లుతములను వేరుగఁజేసి శిక్షా శాస్త్రములోఁ జెప్పి నందుకు ఉపపత్తిని బూర్వ వ్యాసములోఁ దెలిపి యున్నాను. వి. శే.

5. ఈ విషయము వాటి గుణింతమునుఁ జదివినచో సులభముగఁ దెలియఁ గలదు. కాఁబట్టి దానిని వ్రాసెదను. (తత్సమశబ్దములలో చ - జ లు లేవు. చ-చా-చి-చీ-చు-చూ-చృ-చే-చై-చో-చౌ-ఇట్లే జకారమున్ను గల శబ్దములు సంస్కృత సమములు.) చకారము యొక్క గుణితము-చ-చా-చు-చూ-చొ-చో-చౌ-ఇంతియే హ్రాగుణితము. జాగుణితమున్ను ఇంతియే. కనుక చకార జకారములు చకార జకారముల వికారములే యనఁదగును. చకార గుణితమును వరుసగా చెప్పఁదలంచినచో-చ-చా-చి-చీ-చు-చూ-చె-చే-చై-చొ-చో-చౌ. ఇట్లు రెండక్షరముల కలితిగాఁ జెప్పవలసి యుండును. జకార గుణితమును ఇట్టులే. ఇట్లు వర్ణ సాంకర్య మొనర్చుట సంప్రదాయము కాదు. చ జ ల గుణితములో లేనివి. — చి-చీ-చృ-చే-చే-చై-ఇట్లే జకార గుణితములోను నెఱుంగునది.

—✲—

పరిణామవాంఛ!

శ్రీ అనుముల శ్రీహరి

అఖిల లోకాల వెంటబెట్టుకొని
అనంతాకాశ వీధుల్లో ప్రకాశిస్తూ
అర్కునిలా నేను సాగిపోతున్నప్పుడు
అనుకోకుండానే నేను
అవ్యక్తంగా కాలిపోతున్నట్లు
జ్వలించి క్రమేణ బూడిదై
చల్లారి పోతున్నట్లు
అదృశ్యం కాబోతున్నట్లు
అతి మెల్లగా ఆత్మప్రదక్షిణ చేసుకొంటున్నట్లు
అప్పుడప్పుడు అనుభూతి కలుగుతుంది! —
ఈనాటి ఈ నా విస్తృత నిర్మల కాంతి కిరణాలు
రేపటి విశ్వానికి కటిక చీకటిలో నైనా
చిరంజీవి వెన్నెల తరంగాలో గాక!
అమృతం కురిసే ఆకాశగంగలో గాక!

ఎడారిలో తొలకరి

శ్రీమతి పి. ఆదిలక్ష్మి

ఈ అద్దాలమేడ రంగుల్లో
చూడలేక పోయాను అందమైన దృశ్యాన్ని
ఈ మాటల మూటల సమాజంలో
గుర్తించలేక పోయాను అనురాగాన్ని
ఈ ధన గౌరవాల అద్భుత జీవిత నౌకలో
పొందలేక పోయాను మాధుర్యాన్ని
నిరాశతో నెట్టెపడిన నా గుండెకు
అదిగో
ఎక్కడో
వినబడుతోంది
ఇంకా ముందుకు పోయా
అదో
కనబడుతోంది
అదో ప్రపంచం
ఆశల తోరణాలు గలగల మంటున్నాయి
ఆనందపు సన్నాయి మధురంగా వినబడుతోంది
ఎవరూ
నా మనస్సును సేదదీరుస్తున్నది
అలసిపోయిన నా హృదయానికి
చల్లని నీరు అందిస్తోంది త్రాగమని
తేటపడిన నాకు
అనురాగపు మాధుర్యాల్ని
అతి మనోహర దృశ్యాల్ని
చూపిస్తా నంటోంది
అదే
అదే
సాహిత్య సుందర ప్రపంచం.

ఎవరు నీవు?

శ్రీ ప్రభలేటి చంద్రశేఖర్

ఏ నీలాకాశంలో
విరిసిన తారవో_
హిమాలయ పర్వత
శిఖరాగ్రాన నిలిచిన
గులాబిపై
బాలభానుని లే కాంతి పుంజాలకు
మెరిసే తుషార బిందువా_

పర్వత సానువుల మధ్య
ప్రకృతితో సరాగా లాడుతూ
ఉరకలు వేసే సెలయేరువో_

ఎవరు నీవు ?
క్షణ క్షణానికి
చిత్ర విచిత్ర భంగిమలతో
కనిపిస్తావు,

మువ్వల రవళి
సంగీత గలగలల
వినిపిస్తావు,

నీ రూపేదో
చెప్పక చెబుతూ
హృదయంపై
నర్తిస్తావు,
ఇంతకూ

ఎవరు నీవు ?

శ్రీ ఎ. విజయదత్తాత్రేయ శర్మ

కృష్ణా జిల్లా గ్రామనామములు ఒక పరిశీలన

కృష్ణాజిల్లా 15° 43' మరియు 17° 10' ఉత్తర అక్షాంశము 80° మరియు 81° 33' తూర్పు రేఖాంశముల మధ్య విస్తరించుకొని, ఆంధ్రప్రదేశ్‌లోగల 23 జిల్లాలలో వైశాల్యం రీత్యా (8,719.2 చ. కి. మీ.) ఏడవ స్థానంలోఉండి, ఉత్తరమున ఖమ్మం జిల్లా, తూర్పున బంగాళాఖాతం, పశ్చిమ గోదావరి జిల్లా, దక్షిణమున బంగాళాఖాతం, పశ్చిమమున గుంటూరు, నల్గొండ జిల్లాలను ఎల్లలుగా కలిగిఉన్నది.[1]

1975 సం॥ ఆం. ప్ర. స్టాటిస్టికల్ సబ్‌స్ట్రాక్ట్ ననుసరించి ఈ జిల్లాలోని వివిధ తాలూకాలలోని గ్రామముల / పట్టణముల సంఖ్యా వివరములు ఈ క్రింది విధముగా నున్నవి.[2]

పట్టిక — 1

క్రమ సంఖ్య	తాలూకా పేరు	గ్రామముల సంఖ్య జనావాసం కలవి	లేనివి	పట్టణముల సంఖ్య	మొత్తం
1	కైకలూరు	98	1	1	100
2	గన్నవరం	109	9	2	120
3	గుడివాడ	114	4	1	119
4	జగ్గయ్యపేట	39	5	1	45
5	తిరువూరు	81	—	1	82
6	దివి	93	3	2	98
7	నందిగామ	100	8	1	109
8	నూజివీడు	78	2	1	81
9	బందరు	113	2	2	117
10	విజయవాడ	114	9	4	127
	జిల్లా మొత్తం	939	43	16	998

చారిత్రక నేపథ్యము

ఈ జిల్లాలో పలు తావులందు చరిత్ర పూర్వ యుగము నాటి మానవ నివేశనమునుసూచించు పురావస్తు విశేషములు బయల్పడినవి. ఉప్పేపల్లి (నం), కేశరపల్లి (గ), కానుకొల్లు (కై) మొ॥ చోట్ల ప్రాచీన, నవీన శిలాయుగ అవశేషములు లభించినవి. "ఆకిరిపల్లి (నూ) కి గల పురాణగాథ అటుంచి క్రీస్తుకు పూర్వము ఇచట దొరికిన పెక్కు శతాబ్దములనాటి చారిత్రకావశేషములను బట్టి ఈ గ్రామ ప్రాచీనత తెలియుచున్నది. ఇచట నవ శిలా యుగపు నాగరికతకు సంబంధించిన రాతి గొడ్డలి యొకటి కనుగొనబడినది.... ఈ గ్రామ పరిసరములందు రాతి యుగపు సమాధుల వంటివి కూడ గలవు."[3]

మౌర్య, శాతవాహన, ఇక్ష్వాక, బృహత్పలాయన, పల్లవ, శాలంకాయన, విష్ణుకుండిన, తూర్పు చాళుక్య, చాళుక్య - చోళ, వెలనాటి చోళ, కాకతీయ, మునునూరి, కొండవీటిరెడ్డి, గజపతి, విజయనగరాది రాజవంశముల పాలన ఈ జిల్లాలో సాగినది. దివి ప్రాంతమున అయ్యవంశము, గుడిమెట్ట (నం) సీమన చాగి వంశము, నందిగామ ప్రాంతమున నతవాడి అధిపతులు మొ॥ సామంత, మండలీక వంశముల పాలన చెల్లినది. కుతుబ్‌షాహి, మొఘల్, ఆసఫ్‌జాహీల పాలనలో ఈ జిల్లా ఉండినది. ఆధునిక యుగారంభమున ఆంగ్ల, డచ్చి, ఫ్రెంచి మొ॥ పాశ్చాత్యుల వర్తక, పాలనా ప్రభావము ఈ జిల్లాపై పడినది. నూజివీడు, వాసిరెడ్డి (అమరావతి, ముక్త్యాల), దేవరకోట (చల్లపల్లి), పెద్దాపురము, వెల్లంకి (తిరువూరు, గంపల గూడెము, ఇనగడప), మైలవరము, బెజవాడ, విస్సన్నపేట, మునగాల, వల్లూరు, గురజ (చార్‌మహల్), చిక్కవరము, పత్తియాల (పరిటాల) వంటి పెద్ద, చిన్న సంస్థానముల, జమిందారీల పాలన ఈ జిల్లాలో పలుప్రాంతముల చెల్లినది.

ఆకిరిపల్లి, మోపిదేవి (సుబ్రహ్మణ్యేశ్వరుడు), పెదకళ్ళేపల్లి దుర్గానాగేశ్వరస్వామి), ముక్తేశ్వరం (భవానీ ముక్తేశ్వరుడు), వేదాద్రి (పంచనారసింహ క్షేత్రములలో నొకటి), విజయవాడవంటి ప్రఖ్యాతి హిందూ పుణ్యక్షేత్రములీ జిల్లాలోనున్నవి. అల్లూరు, గుడివాడ, బెజవాడ, జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి, మునగచెర్ల, పెనుగంచిప్రోలు మొ॥ చోట్ల బౌద్ధము, బెజవాడ, గుడివాడ, ఏటూరు (?) మొ॥ తావుల జైనము పూర్వకాలమున ప్రవర్థిల్లినవి.

పై చారిత్రిక పౌరాణిక ప్రభావము ఈ జిల్లా గ్రామ నామములపై ప్రతిఫలించిన వైనమును విపులీకరించుటకు ముందుగా ప్రాచీన, మధ్య యుగములందు ఈ ప్రాంతమున ప్రవర్తిల్లిన పాలనా విభాగములు సూచితములగుచున్నవి.

ప్రాచీన, మధ్యయుగములందు పాలనావిభాగములు

నేడేవిధముగా దేశమునందు రాష్ట్రము, జిల్లా, తాలూకా, ఫిర్కా మొ॥ విభాగములు ప్రాచుర్యమునందున్నవో ప్రాచీన, మధ్య యుగములందు అ విధముగనే అహారము, నాడు, దేశము, విషయము, దండపాట వంటి పాలనావిభాగములు అమలులోనుండెడివి. హారము, విషయమువంటివి సమానార్థకములుగా గుర్తింపబడినవి.4 "ప్రాచీనకాలమున నాడు, సీమ అను నర్థములతో విషయము, అహారమువంటి శబ్దములు ప్రయోగించెడివారు".5

కూడూర/కృద్ర/గుద్రహారము/విషయము

"ఈ గుద్రవార విషయము గుద్రవారము, కూడూ హారము, గుద్రహారము, గుద్దవాడ నాడు అను నామములతో శాలంకాయన, బృహత్పలాయన, విష్ణుకుండిన, చాళుక్య, వెలనాటి చాళుక్య రాజుల శాసనములలో పేర్కొనబడినది. ఘంటశాల అను గ్రామమునకు ఆరు మైళ్ళ దూరమున గూడూరు అను గ్రామము కలదు. ఈ గ్రామమునుబట్టియే ఈ ప్రాంతమునకు కూడూరు హారమని పేరు కలిగినట్లు తెలియుచున్నది"6 అని ఒక అభిప్రాయం. "అలంకాయిన నందివర్మ కుచేరు శాసనమునందు కుదృహార విషయము ప్రసక్తమైనది. ఇది తరువాతి కాలపు శాసనములలో గుదృహార విషయముగా ప్రసక్తమైనది. ఇదితరువాతికాలపుశాసనములలో గుద్రహారు, గుద్రవార, గుదార్ర రూపములలో కానవచ్చుచున్నది....గుద్రవారమే గుడివాడగా మారినది"7 అని వేరొక భావన. "గుడివాడను బట్టియే గుదృహారమున కాపేరు వర్తిల్లెననియు.... శాసన పరిశోధకుల అభిప్రాయమైయున్నది''8 అని వేరొక సమర్థన. మొత్తముమీద కృష్ణాజిల్లాలోని గుడివాడ, బందరు, దివి, కైకలూరు తాలూకాల ప్రాంతము ఈ విభాగమునకు సరిపోవునని సమీకరణము చేయవచ్చును.

నతవాడి/పెన్నాతవాడి/నత్రపాటి విషయము

"హారమునకు పూర్వరూపము పారమనిన్నీ, ఈ పారమే పాడి, వాడి, పడి, బడి యను వివిధ రూపములు దాల్చెననియు, ఈ పదమునకు మార్గము, పథము, స్థలము లేక సీమ యర్థమనియు శాసన పరిశోధకుల అభిప్రాయము''9 మొదటి అమ్మరాజు (క్రీ. శ. 922 - 935) మచిలీపట్టణ, పడంకలూరు శాసనములందు ప్రసక్తమైన పెన్నాతవాడి నేటి కృష్ణా మండలములోని నందిగామ, బెజవాడ తాలుకాప్రాంత భూమియై యుండవచ్చునని పరిశోధకుల నిర్ణయము10. విష్ణుకుండిన రెండవ విక్రమేంద్ర వర్మ (క్రీ. శ. 556 - 570) చిక్కుళ్ళ శాసనమునందు నత్రపాటి విషయ ప్రసంగము కలదు. ఇది తరువాత నేత్రపాటి విషయమని ప్రసిద్ధికెక్కినది. కృష్ణాజిల్లా నందిగామ తాలూకాకు ఇది సరిపోవును.11 "ఈ నతవాటి సీమనే కాకతీయులనాటి శాసనములలో శ్రీనాథవాటి సీమయని చెప్పబడినది."12

వేంగి విషయము

సాలంకాయనుల శాసనము లాధారముగ నాడు (క్రీ. శ. 300-420 ప్రాంతము) నేటి కృష్ణా మండలములోని కైకలూరు, గుడివాడ, బందరు తాలూకాలు వేంగీ విషయాంతర్భాగముగా గుర్తింబడినవి.13

మంచికొండ విషయము

కృష్ణాజిల్లాలోని కొండపల్లినుండి వరంగల్లు జిల్లాలోని కొరవి వరకుగల భూభాగము మంచికొండ విషయముగా చెప్పబడినది.14

వెలనాడు

పెదకోమటి వేముని పొన్నపల్లి శాసనమందు (క్రీ. శ. 1408) వెలనాండు త్రిలింగ దేశములో నున్నట్లును అందు పొన్నపల్లి దివిసీమలో నున్నట్లును చెప్పబడినది.15 "ఈ భూభాగపు పేరు కాలక్రమమున కొన్ని మార్పులు నొందినది. వెలనాండు దేశము, వెలనాడు విషయము, వరనాండు దేశము, అరువేలనాండు, షట్సహస్ర విషయముగను గన్పడు చున్నను కొన్ని కాకతీయ శాసనముల వెలనాడుగా చెప్పబడినది. వెలనాండు నామము యొక్క వాడుకలో నుండెను. ఈ విభాగపు పేరును గురించిన భేధాభిప్రాయములున్నవి. 1. వెలినాడు, వెల్లనాడు - యీ రూపములు, తెల్లని (యిసుక), నేలను సూచించును. కరినాడు (నల్లరేగడినేల), మల్నాడు (కొండనేల). వీనినుండి దాని ప్రత్యేకతను సూచిం

చును. 2. వేల అనగా సముద్ర తీరము కాబట్టి వెలనాడు దేశము సముద్ర తీరమున వున్నందున వెలనాడు అనబడినది. 3. వెల్నాడు విషయములో సముద్ర తీరాన వున్న మోటుపల్లి రేవు పట్టణమునకు గల వెలా నగరమన్న నామధేయము పై యూహను బలపరచు చున్నది. 4. కొన్ని కాకతీయ శాసనములందును, కాళహస్తిలోనున్న గొల్లు శాసనములలోను వెలినాడు రూపము కన్పడు చున్నది. వెలి అనగా బయటి అని అర్థము. కమ్మనాడు, వేంగినాడు, పల్నాడు, ఇవి దేశాంతర్గత భాగములు. వీనితో పోల్చిన వెలనాడు బయటి భాగము కావచ్చును. దేశపు భౌగోళిక, నైసర్గిక పరిస్థితుల బట్టి యీ దృక్పథము లన్నియు కొంతవరకు సమంజసములై ఒక్కొక్కటి ఒక్కొక్క అంశమును జెప్పుచు మొత్తముమీద అన్నియు కలిసి అరువేలనాటి, వాడుకలో వేలనాటి, వెలనాటిగ మారిన భూవిభాగపు స్వాభావిక స్వరూపమును వర్ణించు చున్నవి."16

కుర్తిదేశము

అనవేమారెడ్డి ద్రుజ్జవరము శాసనము (శ. సం. 1293) లో పేర్కొనబడిన కుర్తి దేశము ఆ శాసనమునందుగనవచ్చు గ్రామ నిర్దేశనమునుబట్టి నేటి గుడివాడ తాలూకా ప్రాంతమునకు సరి పోవునని పరిశోధకాభిప్రాయము.17

కొండపల్లినాడు/రాజ్యము/దండపాట

మొదటి కాకతి రుద్రదేవుని త్రిపురాంతకము శాసనము (శ. 1107) నందు కొండపల్లినాడనియు, సుల్తాన్ కులీకుతుబ్‌షా శాసనము (శ. 1452)లో కొండపల్లి రాజ్యమనియు, మరి కొన్ని తావులందు కొండపల్లి దండపాట అనియు పేర్కొనబడిన ఈ విభాగము నేటి విజయవాడ తాలూకాలోని కొండపల్లిగిరి దుర్గ పరముగా ప్రాచుర్యమందినది.18

మొత్తముమీద ఈ జిల్లాలోని పూర్వకాలపు పాలనా విభాగములు చాలవరకు ఆనాటి ప్రధాన నగరములనుబట్టియు, భౌగోళిక నైసర్గిక ప్రత్యేకతలను బట్టియు నాయానామములను కలిగి వొప్పినవని చెప్పవచ్చును. ఆయా విభాగపు ఎల్లలు ప్రస్తుత జిల్లాల ఏర్పాటుకు నిబంధించియుండిగాక ఇరుగు, పొరుగు జిల్లాలలోనికి విస్తరించుకొని యుండినవని కూడ గుర్తించవలసి వున్నది.

కృష్ణ

నల్లరేగడినేల విస్తారముగా నున్న ఈ జిల్లాకు తనపేర్పిన కృష్ణ (నల్లని) కొన్ని శాసనములందు కృష్ణవేణి అనియు, కృష్ణవేణీ అనియు చెప్పబడినది. పౌరాణిక గాథల ననుసరించి మహా విష్ణువు కృష్ణగాను, మహేశ్వరుడు వేణ్ణానదిగాను అవతరించి ఆ రెండును కలియుటచే కృష్ణవేణి లేక వేణ్ణానామము సిద్ధించినది.19 "కృష్ణబెణ్ణా యనగా కృష్ణవేణీనది. పూర్వము మూర్థన్యణకారము విస్తారముగా వాడెడివారు. కృష్ణబెణ్ణాయే శాతవాహన శాసనము లందు కణ్ణబెణ్ణ రూపములో కాన్పించును. కణ కృష్ణశబ్ద తద్భవ రూపము."20

ఈ క్రింది పట్టిక ఉదాహరణ పూర్వకముగా ఆయా గ్రామముల పేర్లు కాలగతిని పొందిన మార్పును, కొన్ని తావులందు అవి శతాబ్దములు గడిచినను తొల్లింటి పేరుతోనే కొనసాగుటను తెలియజేయును.

పట్టిక — 2

శాసనములు — గ్రామ నామములు

క్రమ సంఖ్య	శాసనములో గ్రామనామము	నేటి గ్రామనామము	తాలూకా	ప్రమాణము — కాలము
1	టణ్డపఱు	తాటిపఱ్రు	గుడివాడ	మూడవ విజయాదిత్యుని (క్రీ. శ. 844-888) బందరు శాసనము (బూదరాజు రాధాకృష్ణ, ప్రాచీనాంధ్ర శాసనాలు, పు. 183 & 325.
2	అంగలూరు	అంగలూరు	,,	పైది.
3	వెల్పూరు	వేల్పూరు	,,	పైది.
4	పాంబఱ్ఱు	పామర్రు	,,	రెండవ అమ్మరాజు (క్రీ. శ. 945-70) బందరు శాసనము, ఏ. ఇం. వాల్యూం 16.
5	మర్ద్దాపల్లి	పెదమద్దాలి	,,	మొదటి జయసింహుని (క్రీ. శ. 641-73) పెదమద్దాలి శాసనము, ఇం. ఏం. XIII, పు. 137.

క్రమ సంఖ్య	శాసనములో గ్రామనామము	నేటి గ్రామనామము	తాలూకా	ప్రమాణము — కాలము
6	పెనకపఱ్ఱు	పారుపూడి	గుడివాడ	పైది.
7	కుడావాడ	గుడివాడ	,,	ప్రాచీనాంధ్రశాసనాలు, పు. 275, యస్.ఐ.ఐ.V. నెం.211, శా. సం. 1158
	గుడివాడ	గుడివాడ	,,	పైది – పు. 305.
8	విన్నకోట	విన్నకోట	,,	
9	కనుమెర్ల	కనుమూరు	,,	అనపోతారెడ్డి కోడూరు శాసనము, ఎ.ఇం. XXV, పు. 137. శ.సం. 1280
10	పొట్టిపాడు	పురిటిపాడు	,,	రెడ్డి సంచిక, పు. 45-46.
11	గుఱంజ	గురజ	,,	
12	పాలపర్తి	పెదపాలపర్రు	,,	ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము, పు. 257-8.
13	కోడూరు	కోడూరు	,,	
14	సంకరిపల్లి	సంకర్షణపురం	,,	
15	కలవపూడి	కలవపూడి	,,	
16	దృజ్జవరము	జుజ్జవరం	గుడివాడ	
17	పెరిశపల్లి	పెరిశపల్లి	,,	అనవేముని దృజ్జవరం శాసనము, శ. సం. 1293.
18	కాపవరము	కాపవరం	,,	రెడ్డి సంచిక, అనుబంధము, పు. 20
19	దగ్గుంబల్లి	దగ్గుమిల్లి	,,	ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము, పు. 258
20	లేకుమారి	లోకిమూడి	కైకలూరు	సాలంకాయన స్కందవర్మ (క్రీ. శ. 410 - 420) కంతేరు శాసనము, జె. ఏ. హెచ్. ఆర్. ఎస్. V, పు. 21-32, భూగోళసర్వస్వము, రెండవ సంపుటము, పు. 485.
21	అవకూరు	అవకూరు	,,	ఎ. ఇం. XXIX, పు. 57 - 71, సి. పి. నెం. 5 / 1937 - 38 (క్రీ. శ. సుమారు 1045)
22	కలిదిణ్డి	కలిదిండి	,,	
23	పోతుంబర్తి	పోతుమర్రు	,,	ప్రాచీనాంధ్ర శాసనాలు, పు. 267.
24	తాడినాణ్టి	తాడినాడు	,,	నేలటూరి వెంకట రమణయ్య, పల్లవులు - చాళుక్యులు, పు. 309.
25	వేవాక	వైవాక	,,	
26	అన్తుకూర్ర (అంతుకూరు)	(గని) ఆతుకూరు	విజయవాడ	ఆనందగోత్రిక అత్రివర్మ (క్రీ. శ. 395 - 420 ప్రాంతము) గోరంట్ల శాసనము, భావరాజు వెంకట కృష్ణారావు, ఎర్లీ డైనాస్టీస్ అఫ్ ఆంధ్రప్రదేశ్, పు. 335 & భూగోళసర్వస్వము, రెండవ సంపుటము, పు. 485.
27	బెజవాడ	బెజవాడ	,,	ప్రాచీనాంధ్ర శాసనాలు, పు. 418. పడరంగు అద్దంకి శాసనం, యుద్ధమల్లుని బెజవాడ శాసనము.
28	చిలుకూరు	చిలుకూరు	,,	యస్.ఐ.ఐ.VI, నెం. 187. ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము, పు. 185
29	పడంకలూరు	పనకమూరు	,,	ఇ. ఏం. VII, నెం. 15, ,,
30	జక్కమపూండి	జక్కమపూడి	,,	యస్. ఐ. ఐ. IV, నెం. 795. శ సం. 1119.
31	ద్రుజ్జూరు	జుజ్జూరు	నందిగామ	మొదటి అమ్మరాజు (క్రీ. శ. 922-935) మచిలీపట్నం శాసనము.

క్రమ సంఖ్య	శాసనములో గ్రామనామము	నేటి గ్రామనామము	తాలూకా	ప్రమాణము — కాలము
32	గొట్టిప్రోలు	గొట్టుముక్కల	నందిగామ	పైది. ప్రాచీనాంధ్ర చారిత్రక భూగోళము, పు. 185.
33	తాళగుమ్మి	తాడిగుమ్మి	,,	పైది. ,,
34	మాంగల్లు	మాగల్లు	,,	ది మాంగల్లు గ్రాంట్ ఆఫ్ దానార్ణవ (సుమారు క్రీ. శ. 956) ఎపిగ్రాఫియా ఆంధ్రికా, వాల్యూం I, పు. 60.
35	కొండూరు	కొండూరు	,,	,,
36	ఎకమూరు	ఏకమూరు	గన్నవరం	రెడ్డి సంచిక అనుబంధము, శాసనము XX, శ. సం. 1293.
37	అకులమన్నణ్డు	అకులమన్నాడు	బందరు	రెండవ చాళుక్య భీముని (క్రీ.శ. 934-945) బందరు శాసనము. ప్రాచీనాంధ్ర శాసనాలు, పు. 222.
38	క్రింకటవ్వ	కంకటావ	,,	భూగోళ సర్వస్వము, మూడవ సంపుటము, పు. 14-18.
39	పాం(ం)టూర	పెందుర్రు	బందరు	బృహత్పలాయన జయవర్మ (క్రీ. శ. 275 ప్రాంతం) కొండముది శాసనము, ఎ. ఇం. VI, నెం. 31.
40	త్రివరనగర	తిరువూరు	తిరువూరు	జియోగ్రాఫికల్ నేమ్స్ ఇన్ ఏన్షియంట్ ఇండియన్ ఇన్‌స్క్రిప్షన్స్, పు. 123 - 124

పై సందర్భమున శాసన పరిశోధకులు, చరిత్రకారులలో భేదాభిప్రాయములున్నవను సంగతి విస్మరించరానిది. ఉ॥దా॥ అత్తివర్మ గోరంట్ల శాసనమందు చెప్పబడిన అంతుకూరు గుంటూరు తాలూకాలోని అత్మకూరను అభిప్రాయమున్నది.[21] పాం(ం)టూరు తెనాలి తాలూకాలోని పాటూరని వాదమున్నది.[22] విష్ణుకుండినుల పులుంబూరు, యూపూరు మొదటి తామ్ర పట్టికలలో ప్రస్తావించబడిన త్రివరనగరము "యిప్పటి మధ్యప్రదేశమున జబ్బల్‌పూర్ జిల్లాలోని తేవారని శ్రీ లక్ష్మణరావుగారూహించిరి. అది సరియైనదే" అని నేలటూరివారి అభిప్రాయం.[23]

రాజవంశముల, పాలకుల ప్రభావము

సాతవాహన

"సాత లేక సాతవాహన శబ్దములతో సంబంధముగల స్థల నామము లెన్నియో గలవు..........కృష్ణాజిల్లా బందరు తాలూకాలో సాతులూరు"[24] అటువంటి వాటిలో నొకటిగా లెక్కింప బడినది.

పల్లవ

"క్రీ. శ. 3 వ శతాబ్దమందు ముక్కంటియను రాజు ధరణికోటలో రాజ్యమేలినట్లు చెప్పుదురు. ఈతడు త్రిలోచనవల్లవుడను పేరుతో పిలువబడినట్లు వాడుక గలదు. ముక్కంటి బందరునకు వచ్చి, సమీపమందలి ఇనుకుదురునందు విడిది యేర్పరచుకొని యుండుటచే ఆ ప్రదేశమునకు 'రాజుపేట' అను పేరు కలిగినట్లును చెప్పుదురు. ఈ ప్రాంతమునకు సమీపమునగల ఒక చోట ఈ రాజునకు గౌరవ సూచకముగా గొడుగులు పట్టెడివారనియు, అందుచే ఆ ప్రదేశమునకు 'గొడుగుపేట' అను పేరు కల్గెననియు చెప్పుదురు. ఆ పేటయందుగల శాంత మల్లేశ్వరస్వామి ఆలయమున దేవాంగులు పూజారులుగా నుండినట్లును, ముక్కంటి ప్రభువువారినితొలగించి ఆ స్థానములలో బ్రాహ్మణులను అర్చకులుగా నియమించినట్లును ఒక శాసనము గలదు."[25] విజయవాడ తాలూకాలో త్రిలోచనపురమను గ్రామము గలదు. అదియును ఐతిహాసక పురుషుడుగా కన్పట్టు ఈ ముక్కంటి ప్రభువునకు సంబంధించినదియో, గాక ఆ ముక్కంటికే చెందినదియో తెలియదు.

చోళ/వెలనాటి చోళ

తూర్పు చాళుక్యులకు దాక్షిణాత్యులైన చోళులకు ఉండిన వైవాహిక, రాజకీయ సంబంధముల ఫలితముగా నీజిల్లా ప్రాంతమున చాళుక్యచోళ, వెలనాటి చోళుల పాలన సాగినది. చోడవరములు (విశిది) ఏతత్ప్రభావ సూచితములుగానున్నవి. బెజవా-

కొన్ని శాసనములందు రాజేంద్రచోడాపురముగా పేర్కొనబడినది.26 రాజరాజ నరేంద్రుని (1019-1060) మేనమామ, రాజ్యప్రతిష్ఠాత అయిన చోళ రాజేంద్రుడు ప్రముఖుడు. ఘంటశాల కొన్ని శాసనములందు చోడ పాండ్యాపురమని గూడ చెప్పబడినది.27 "చాళుక్యచోళులాంధ్రదేశ పాలకులుగనున్న కాలమున వారి పేరనే మండలములు, గ్రామములు వెలయింప జేసిరి."28 అది అట్లుండగా చోళపాండ్య దేశములతో ఆ కాలమున ముమ్మరముగా సాగిన ఎగుమతి, దిగుమతి నౌకా వ్యాపారమువలన అట్టి పేర్లు కలిగెనను అభిప్రాయము గలదు.29 వెలనాటి గొంకరాజులలో నెవరైన గోకవరం (బం) (గోకర్ణ-గొంక-గోక), గోకరాజువల్లి (కై) గ్రామ నామ కారకులు కావచ్చును.

కాకతీయ

నందిగామ తాలూకాలోగల కాకతి రామచంద్రాపురం, దొండపాడు దాపునగల కాకతమ్మబీడు అనునవి ఒకానొక కాలమున కాకతీయులు ఆప్రాంతమున నివసించిరని తలచుటకు వీలును కల్పించుచున్నవని గుర్తించడమైనది.30 ఆంధ్రదేశమునగల గణపవరములు గణపతిదేవుని పేరను, రుద్రవరములు రుద్రదేవుని పేరను, మహాదేవపురములు మహాదేవుని పేరను, బయ్యవరములు బయ్యాలదేవి పేరను, ముప్పవరములు ముప్పమాంబ పేరను, కుందవరములు కుందమాంబ పేరను వెలసినవిగా తలంపవచ్చునని భావింప బడినది.31 ఆ ప్రకారము, గణపవరం (వి) గణపతిదేవుని (1199-1262) పేరున రూపెత్తియుండును. ఇక రుద్రవరములు ఈ జిల్లాలో ఆరున్నవి. (బం & వి & నం & ది & కై &) రుద్రదేవ (1158-1195), రుద్రమదేవి (1262-89), ప్రతాప రుద్రదేవు (1289-1323) లు కాక కాకతీయ సేనాధి నాయకులలో రుద్రనామధారులు ఒకరికి మించియే యున్నారు. ఎవరెవరేయే రుద్రవరములు నిర్మించిరో లేక వేటికి ఎవరు తమ పేర్లిచ్చిరో!? బేతవోలు (గు) సామాన్య ప్రభువులుగానున్న తొలి కాకతీయ బేతరాజుల పేరువగాక గణపతిదేవుని అల్లుడైన కోటబేతరాజు పేరున వెలసియుండుటకు అవకాశమున్నది. కాకతీయులకు నతవాడి పాలకులకు ఒక తరానికి మించి వైవాహిక సంబంధము లుండినవి. నతవాటిసీమ నందిగామతాలూకా ప్రాంతమని గుర్తింప బడినది. నతవాటి ఏలికలలో బేత, రుద్ర, బుద్ధనామధేయు లున్నారు. మహాదేవుని (1195-1198/9) కుమార్తె మైలము నతవాటి బుద్ధుని కుమారుడైన రుద్రుని కీయబడినది. ఈ జిల్లాలోని మైలవరం (వి), బుద్ధవరం (గ), రుద్రవరమాదులు వారి వారి పేళ్ళ మీద నేర్పడి యుండుటకు వీలున్నది. కాకతీయ మంత్రి సేనానులలో పేరెన్నికగన్న పెదగన్నయమంత్రి, కొలనిసోమ ప్రధాని కుమారుడు మనుమగన్నయ. ఇందులూరి అన్నయదేవుల పేరన గన్నవరం (గ & వి & కై), అన్నవరం (ది & జ & నూ) వెలసి యుండవచ్చును. అట్లే ఈ జిల్లాకు పొరుగుననున్న నల్గొండ జిల్లాలో ప్రముఖులై యుండిన రేచెర్ల నామిరెడ్డి (క్రీ. శ. 1195) ఆతని తల్లి కాచాంబిక పేరున నామవరం (వి), కాచవరం (వి) వెలసి యుండ వచ్చును.32

చాగి

పండ్రెండవ శతాబ్దములో గుడిమెట్ట రాజధానిగా నందిగామ సీమ పాలించిన చాగి వంశీకులలో పోతరాజ నామధేయుల పేర వెలసినవి పోతవరం (వి), పోతవరప్పాడు (నూ) మొ॥ రెండవ పోతరాజు క్షీరనది (పాలేరు) యొడ్డున తన పేర 'పోతపురము'ను అగ్రహారమునునిర్మింపించెను. "అనుమంచిపల్లి (నం)లోని చంద్రమౌళీశ్వరా యమునకు కైంకర్యము నిమిత్తము, హవిర్భాగార్చ నాదులకును పోత భూపతి ఆజ్ఞానుసారముగ, అన్నిమంచి అను బ్రాహ్మణుడు, పరోపకార సంపత్తికొరకును, పుణ్యాభివృద్ధి కొరకును శక 1134 (క్రీ. శ. 121.) న అనుమంచిపల్లిగ్రామము లోని, కొన్ని నివర్తనముల భూమిని దానమొసర్చెను. (ద. హిం. శా. X, నెం. 259). ఈ గ్రామనామమునకును, 'అన్నిమంచి' అను విప్రుని నామమునకును కొంత పోలిక కనిపించుచున్నది. బహుశః ఈ గ్రామమును త్యాగి పోత భూపతి 'అన్నిమంచికి' దానమొసర్చి యుండునా? అను సందియము కలుగుచున్నది. పోతపురము నకే అనుమంచిపల్లి అను నామముగూడ కలదేమో అని వూహింప వీలగు చున్నది."33 ఈ వంశములో ఎఱపోతన పేర పోతనపల్లి (తి), సింగరాజుపేర సింగరాయపాలెం (బం & కై), తెలుగురాయునిపేరు తెలుగురావుపాలెం (ది) ఏర్పడియుండ వీలున్నది.

ముసునూరి

శ॥ సం॥ 1267లో కాపయనాయకుడు ప్రోలయ నాయకుని పుణ్యార్థము దానముచేసిన ప్రోలవర గ్రామము గుడివాడ తాలూకాలోనిదిగా గుర్తింపబడినది.34 ఈ జిల్లాలోని ప్రోలవరములు (వి & బం & గ), కాపవరములు(గు) ఈ ముసునూరి నాయకుల పేళ్ళను దాల్చినవని ఎంచవచ్చును.35

కొండవీటి రెడ్డి

కొండవీటిరెడ్డి రాజులలో వేమ నామధారు లెక్కువ గనుక మొత్తము మీద వానిని వేమారెడ్లని వ్యవహరింపవచ్చునని భావిం

చూ.శ.36 గుడివాడ తాలూకాలోని కొమరవోలు కుమారగిరిరెడ్డి పేరును దాల్చినట్లున్నది. పెదకోమటి వేమారెడ్డి తనసోదరుడైన మాచారెడ్డిని కొండపల్లి సీమ పాలకునిగా చేసాడు. మాచవరములు (బం&వి&ది) అతని పేరున వెలసినవని తోచును.

గజపతి

కపిలేశ్వర గజపతి (1435-1468) : "కృష్ణామండలమునఁగల కపిలేశ్వరపుర(గ) మీతని పేరుఁగట్టఁబడిన దనియు, బాహు పరాక్రమశాలి యగుటచే బాహుబలేంద్రుఁడని కూడా నీతనికి బిరుదు పేరనియు, ఏలూరు దగ్గర(?) గల బాహుబలేంద్రుని గూడె(గ)మా బిరుద పేర వెలయింప బడినదనియు శ్రీ రాఘవాచార్యులు గారు వ్రాసిరి. కాని బాహుబలేంద్ర గజపతి పురుషోత్తమ గజపతికి దర్వాతి వాడనియు, అతఁడు కపిలేశ్వర గజపతి కంటె భిన్నుఁడని ఈ క్రింది పద్యము చెప్పుచున్నది."37 కైకలూరు తాలూకాలోని భుజబల పట్నము కూడా నా గజపతి బాహుబలేంద్రుని అసలు పేరునో బిరుదు పేరునో వెలసినదిగా తోచును.

పురుషోత్తమ గజపతి (1468-1497)

"బెజవాడ దగ్గర్లో ఉన్న కొండపల్లి వద్ద పురుషోత్తమ పట్టణం అనేది ఒకటి ఉంది. దానిని కటకం గజపతులు నిర్మించారు."38 "బెజవాడ దగ్గరనున్న పురుషోత్తమ పట్టణమీతని పేరఁ గట్టబడినది. ప్రతాపరుద్ర గజపతి (1497-1538) కాలమున బాహుబలేంద్ర గజపతి, విద్యాధర గజపతియు నా పట్టణమున నుండిరి ... సరస్వతీ విలాసమున "స్వయంవిద్యాధర సదృష్టోఽసి కింకరీకృత విద్యాధరః" అని యందు గలదు. దీనిచే విద్యాధరుని పేరనే బెజవాడ దగ్గర విద్యాధరపురమను గ్రామము వెలసినదని"39 తెలియుచున్నది.

సంస్థానములు/జమీందారీలు

అమరావతి


అమరావతి సంస్థానాధీశులలో అతి ప్రసిద్ధుడైన రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు (1761-18 6, తన తలిదండ్రుల పేర అచ్చమ్మపేట జగ్గయ్యపేటలను నిర్మించాడు.40 "లేరీతని పాటి జమిందారులని సుబాలు మెచ్చఁదగ వేఁల కస్వీరపనాఁడు ప్రభుత్వముఁజూరిరూఢింజేసె ముస్తుఫానగరెల్లన్" అని ద్రౌపదీ పరిణయమునందు పరికీర్తితుడైన వీరపనీడు పేర వెలసినది వీరపనేని గూడెము(గ) కావలయును. ముక్త్యాల కోవలోని మరియొక వీరపనాడు (మరణం 1763) కూడ ప్రముఖుడు. ఈతని తండ్రి రామలింగన్న (1745-1763) యే ముక్త్యాల దుర్గ నిర్మాత. నందిగామ తాలూకాలోని లింగగూడెము, రామాపురము ఈతని పేర రూపెత్తినవి కావచును. పెదవీరపనేని కుమారుడు రాఘవయ్య మొఘల్ పాదుషా షాజహాన్‌ను మెప్పించి బిరుదులు బడసినవాడు కాగా ముక్త్యాలకోవలోని మరియొక రాఘవయ్య ఔరంగజేబు నుండి బడా కితాబులు బడసిన ప్రముఖుడుగా కన్పడుచున్నాడు. నందిగామ తాలూకాలోని రాఘవపురమునకు పైవారిరువురిలో నెవరైనా కర్తలై యుండవచ్చును.

నూజివీడు

గన్నవరం తాలూకాలో నారయ్యప్పారావు పేట గలదు. 1772-1782 సం॥ మధ్య నూజివీటి పాలకునిగా నుండి కుంఫిణీ వారితో గొడవలుపడిన నారయప్పారావు ప్రసిద్ధుడు. నూజివీటి ఏలికలలో మరిఇరువురు నారయ్యలు లేకపోలేదుగాని వారంత ప్రసిద్ధులు కారు. నూజివీడు, కైకలూరు తాలూకాలలో గల శోభనాద్రిపురములలో నేదైన శోభనాద్రి అప్పారావు (1814-1868) పేర వెలసిన వెలసియుండవచ్చును. కుమార ధూర్జటి కవికృతమగు ఇందుమతీ పరిణయ ప్రబంధ కృతిభర్త 'తీన్-హజార్ మన్సబ్‌దార్' బిరుద గ్రహీత ఐన నరసింహఅప్పారావు దక్కన్ సుబేదారయిన అసఫ్‌జా (1713-48) అధికారము నెదిరించిన రామచంద్ర లేక నరసింహ అప్పారావు వంటి వారు వెంకట నరసింహపురం(గ) రామచంద్రపురం (గ & గు) గ్రామనామ కారకులు కావచ్చుననిపించును.

మునగాల

1802లో కుంఫిణీ వారి నుండి 'సన్నద్-ఇ-మిల్కియత్ ఇస్తిమిరార్' స్వీకరించిన వెంకట నరసింహారావుగారి 1818-1836లో జమీనా నిర్వహించిన అతని మనుమడు అదే పేరుగల వానివలనగాని నరసింహారావుపాలెం(నం) రూపెత్తియుండవచ్చును.



దుర్వినియోగం

ముస్లిం పాలనా ప్రభావం

కు డ ప (నూ)

గోలుకొండ సుల్తాన్ కుతుబ్‌షా (1512–43) పేర నిర్మింపబడిన ఈ గ్రామము తొలుత 'కుతుబా' అని పిలువబడికాలక్రమమున జన వ్యవహారమున 'కుడప'గా పిలువబడుతున్నట్లు తెలుస్తోంది.41

కొండపల్లి / ముస్తాఫానగర్ (వి)

గోలుకొండ సుల్తానగు ఇబ్రహీం పాదుషా (1550–81) కాలమున ముస్తాఫాఖానుడనువాడు కొండపల్లి దుర్గపాలకునిగా నియమితుడైనట్లును, అతని పేరునుబట్టియే 'కొండపల్లి'కి 'ముస్తాఫా నగరము'ను వ్యవహారము కలిగినట్లును తెలియుచున్నది.42

ఇబ్రహీంపట్నం (వి)

పై ముస్తాఫాఖాను "తన ప్రభువైన ఇబ్రహీం పాదుషా పేరు చిరస్థాయియైనట్లు కొండపల్లికి మూడుమైళ్ళ దూరంలో ఇబ్రహీం పట్టణమును గట్టించినాడనియు "43 ఇబ్రహీం బసచేసిన స్థలమునకు ఇబ్రహీం పట్టణమని పేరుకలిగెననియు, 44 ఇబ్రహీం అనే బీజపూర్ సుబేదారు కొండపల్లి పాలకుడుగా నున్నప్పుడు అతనిచే నిర్మింపబడి అతని పేరునే దాల్చినదనియు45 విరుద్ధాభిప్రాయములున్నవి.

తే ల ప్రో లు (గ)

ముస్లిం పాలనాకాలంలో తేల్‌ఫూల్ (తెల్ అనగా నూని, ఫూల్ అనగా పువ్వులు) అని వ్యవహరింప బడెడిదట.46 సూర్యకాంతం లేక ప్రొద్దుతిరుగుడు పువ్వులు విస్తరంగా కలిగియుండిన కారణమున అట్టి వ్యవహారము కలిగినదేమో ;

మొగల్రాజపురం, షాహబాద్ (వి); నవాబ్‌పేట (న); మీర్జాపురం (నూ); హుస్సేన్‌పాలెం47 (బం); అమీనాపురం, ఫతేలంక (గ); మీర్ ఇమామ్ పాలెం (గు); షేర్ మహమ్మద్ పేట, హుస్సేన్‌బాదా (జ); మహమ్మదీయ పాలనా ప్రభావమును ప్రస్ఫుటీకరించుచుండగా, ఫిర్యాదీ నామవరం (వి), సుల్తానగరం గొల్లపాలెం (బు) జమీన్ దగ్గుమిల్లి, జమీన్ దింటకుర్రు, జమీన్ గొల్వపల్లి (అన్ని గు) వంటి హిందూస్థానీ విశేష్యములు గ్రామనామారంభమునందునో అంత్యమందునోగల గ్రామములు కూడ ముస్లింప్రభావమును వ్యక్తీకరించు చున్నవి.

బ ం ద రు లో పే ట లు

"బందరులోని పేటలలో పెక్కింటికి తురుష్కుల పేర్లు పెట్టబడినవి. నాలుగైదు శతాబ్దుల క్రింద ఇచ్చట నవాబులు నివసించి యున్నందున ఇట్లు జరిగి యుండవచ్చును. అనీస్‌ఖానుని పేర 1558 లో నిర్మింపబడిన పేటకు 'అనీస్‌పేట' యని పేరు కలిగినది. 1568 వ సంవత్సరమున సుల్తాన్‌ముల్కి ఇబ్రహీం షాయు, అతని బీబియు వచ్చియున్నందున, వారి గౌరవార్థమై ముల్కీపురి లేక మల్కీపట్టణము అను పేట నిర్మింపబడెను. ఆ సమయముననే సర్కారు పనిమీద బందరునకు వచ్చిన ఖోజా ఆలీ యనువాని గౌరవార్థమై ఖోజ్జిల్లి పేట గట్టబడెను. అచట ఖోజా సాతూర్ అను ఆర్మీనియను దేశస్థుడు కలంకారీ వ్యాపారము చేయుచుండినందున అతని గౌరవార్థమై ఈ పేట కట్టబడెనని మరి కొందరు చెప్పెదరు. 1638 వ సంవత్సరములో ఫకురుల్లా ఖానుని పేర ఫకురుల్లాబాదు పేట నిర్మితమయ్యెను. దీనిని ఫకురుల్లాబాదని కూడ అందురు.... 1648 లో కాలేఖాన్ పఠాణా సర్దార్ అనునొక వర్తకుని పేర కాబోలు కాలేఖాన్‌పేట కట్టబడెను. 1668 లో మీర్ సుకురుల్లా పేర సుకురుల్లాబాదు పేట కట్టబడెను."48

పా శ్చా త్య ప్ర భా వ ము

క ప్తా న్ పా లెం (ది)

కపితాను = సేనాపతి, అధికారి అను అర్థమునిచ్చు ఆంగ్ల భాషా పదముగా మారంభమునందుకలిగిన గ్రామమొకటి కనిపించు చున్నది. బందరులోని పేటలపై మాత్రము ముస్లిం ప్రభావము వలెనే పాశ్చాత్య ప్రభావముకూడ విశేషముగా గోచరమగు చున్నది. "17 వ శతాబ్దములో మచిలీపట్టణము ఒక అంతర్జాతీయ పట్టణముగా విరాజిల్లినది.... ఇప్పటికిని బందరులో వారు నివసించిన స్థావరములు ఖోజ్జిల్లీ పేట. పరాశాపేట, వలందులపాలెం, ఇంగ్లీషుపాలెం అను పేర్లతో వ్యవహారమున నుండుట గమనార్హము."49 "డచ్చివారి నివాసస్థలమునకు వలందపాలెమని ఇప్పటికిని వ్యవహారము కలదు. ఫ్రెంచివారు తాము స్థాపించుకొనిన నివాసములలో పెద్ద కచేరీలను నిర్మించుకొనిరి. ఆప్రాంతమిప్పుడు పరాసుపేటయని పిలువబడుతోంది .... ఇంగ్లీషువారి స్వాధీనమైన ప్రాంతము ఇంగ్లీషుపాలె మనబడుచున్నది .... ఇంగ్లీషువారు బందరులో ప్రవేశించిన పిమ్మట వారి ఉద్యోగియగు లాబర్డ్సన్‌చే లాబర్డ్సన్ పేట నిర్మింపబడెను."50

బందరులో హిందువుల పేర నిర్మింపబడిన పేటలు లేకపోలేదు. "1638 లో 'దేశాయి' పదవియందున్న కానుకొలను వెంకు అనువాని పేర దేశాయిపేట యొకటి నిర్మింపబడెను. 1648 లో 'దేశ

పాండ్య' బిరుదు పొందిన పేరాప్రగడ బచ్చు అను బ్రాహ్మణుని గౌరవార్థము బచ్చుపేట నిర్మింపబడెను. 1668 లో కొనుకొలను రామన్నపేర పాత రామన్నపేట నిర్మింపబడెను."51

పౌరాణికములు

జనసామాన్య విశ్వాసంలో కొన్ని గ్రామనామములు పౌరాణిక వ్యక్తులకు, గాథలకు సంబంధించినవిగా నున్నవి.

అవనిగడ్డ (ది)

"త్రేతాయుగములో శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు వనవాసము చేయుచుండగా ధర్మమును గూర్చి వసిష్ఠ మహాముని కావించిన సంభాషణలను ఇచట సీతామహాదేవి వినెనట. అందుచే ఈ గ్రామమునకు మొదట అవనిజపురము అను పేరు కల్గినదట. కాలక్రమమున అది అవనిపురముగా మారి ప్రస్తుతము ఇది అవనిగడ్డ అని పిలువబడుచున్నది."52

ఆగిరిపల్లి(నూ)

"మహావిష్ణువుకిరి (వరహ)రూపమున ఒక చెరువును త్రవ్వెనట. అందుచే చెరువునకు వరాహపుష్కరిణి అనియు, ఆ గ్రామమునకు ఆకిరిపల్లి అనియు పేర్లు కలిగెనట. కాలక్రమమున గ్రామనామము అగిరిపల్లిగా మారినదట."53

ఇను(ప)కుదురు (బం)

"నేటి మచిలీపట్నమునకు మూడుమైళ్ళ దూరమున సముద్రతీరమున 'కరి'అను స్థలము పూర్వమొక పట్టణముగ నుండెను.... ఈ పట్టణమునకు క్రోసెడు దూరమున వీరభద్ర, నాగేశ్వర, పట్టాభిరామస్వాముల ఆలయములుండెడివి.... వీరభద్రస్వామి ఆలయమున సంవత్సరమున కొకసారి గొప్ప ఉత్సవము జరిగెడిది. ఆ యుత్సవమునందు ఎర్రని నిప్పులుగల ఇనుపకుదురుపై భక్తులు తమ పాదములుంచెడివారు.... పిమ్మట వీరభద్రస్వామి ఆలయమునకు అర క్రోసెడు దూరమున నొక పట్టణము నిర్మింపబడెను. వీరభద్రాలయము సందలి ఇనుపకుదురు వలన ఈ నూతనపట్టణము "ఇనుపకుదురు" అని పిలువబడెను. దీనినే ప్రజలు ఇనుకుదురు అనియు వనెడివారు. ఈ పేరు నగరపు లెక్కలలో నమోదు చేయబడినది."54

గణపేశ్వరం (ది)

కాకతీయుల కాలములో నెలకొల్పబడిన గణపేశ్వరస్వామి ఆలయమును బట్టియే గ్రామమునకు ఆపేరు కలిగినదని విశ్వాసం.55

గుడిమెట్ల (నం)

అక్కడ కొండపైగల అనేక గుడులకు గొనిపోవు మెట్ల దిగువ భాగమున ఈ గ్రామ మేర్పడినది గావున ఆ పేరు వచ్చినదని నమ్మిక.56

గుడివాడ (గు)

"పూర్వము అసంఖ్యాకముగా గుళ్ళతో నిండి ఉండుటచేతనే ఈ గ్రామమునకు 'గుళ్ళవాడ', 'గుడులవాడ' అని పేరువచ్చియుండెననియు, చివరకు అది గుడివాడగా మారినదనియు చెప్పెదరు."57

నందిగామ (నం)

రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు అక్కడగల అడివిని నరికించి వ్యవసాయయోగ్యముగా చేయుచున్నప్పుడు ఒక శివలింగమును, పెద్ద నందియు బయట పడినవి కావున ఆచోట నేర్పడిన గ్రామము - నందిగ్రామము-నందిగామ అయినది.58

ముక్త్యేశ్వరపురం (జ)

క్రిష్ణా, పల్లేరుల సంగమస్థానమైన ఈ చోటు ముక్త్యాలగా కూడ చెప్పబడుతుంది. శ॥సం॥ 1121 (క్రీ. శ. 1199) నాటిదగు భవానీ ముక్తేశ్వరస్వామి ఆలయములో గల నొక శాసనములో గ్రామ నామము "ముక్తి" యని పేర్కొనబడినది. ముక్తేశ్వరస్వామి పేరున వెలసినదే ముక్తేశ్వరపురం.59

మొవ్వ (ది)

"ఈ యూరున కా నామ మెట్లు వచ్చినదని విచారింపగ శ్రీ మంత్రాల నారాయణమూర్తిగారిట్లు చెప్పిరి: 'మౌద్గల్య మహర్షిచే శివలింగ ప్రతిష్ఠ చేయబడిన గ్రామమగుటచే మొవ్వ అను నామ మేర్పడినది. ఇంతేకాదు వేరొక ఐతిహ్యము కలదు నటరాజు ఆనందాతిరేకమున తాండవముచేయు సమయమున ఆ స్వామి చరణ కింకిణులలో నొక మువ్వ ఇట నిపతిత మగుటచే ఈ పవిత్ర స్థలమునకు "మువ్వ" అను నామ మేర్పడిన దందురు.... క్షేత్రయ్య ఆరాధ్యదైవమైన వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహమందు 'మువ్వ' అని లిఖింపబడియున్నది. కనుక ఈ గ్రామము మవ్వ→మువ్వ→మొవ్వగా మార్పుచెంది యుండవచ్చును."60

విజయవాడ (వి)

విజయవాడకు బెజవాడ అను ప్రాచీన సుప్రసిద్ధ నామమే గాక కనకప్రభ, కనకాపురి, కనకవాడ, జయపురి, విజయపురి

గుణ క్షేత్రం మొ॥ నామములు కూడా శాసన, సాహిత్యము ను కానవచ్చుచున్నవి.61 ముందుగా విజయవాడకు విజయవాట, యవాటిక నామములు కలుగుటకు చెప్పబడిన చారిత్రిక వివరణ నిందపడగును. "శాతవాహనుల కాలమునను అనంతర యుగము నను రాజుల విజయస్కంధావారములకు విజయవాడ స్థానముగా కియుండును. విజయవాటిక అనుపేరు ఈ విధముగనే కలిగెను. ర్జునకొండ వద్ద విజయపురి అను ప్రాచీన నగరము కలదు. ఇక్ష్వాకు వంశమువారికి ముఖ్య పట్టణముగా నుండెను. కృష్ణ త్తరము నుండి శత్రుసైన్యములు దక్షిణమునకు రాకుండుటకై వాహనులు, ఇక్ష్వాకులు మున్నగు రాజకుటుంబముల వారు సైన్యముల నిచ్చట నిలిపియుండుట సంభావ్యము. ఇట్టిది యస్కంధావారమయి విజయవాటిక, విజయవాడ, బెజవాడ రీతిని నామమునందు మార్పు చెందుచు అత్యంత ప్రాచీన స్తిగల నగరముగా కన్పించుచున్నది."62

ఒక పౌరాణిక వివరణ మీవిధముగా నున్నది. "పాండవ రులలో నొకడగు విజయుడు ఇంద్రకీల పర్వతముపై శ్వరునిగూర్చి తపస్సుచేసెనని ప్రసిద్ధికలదు. పాశుపతాశ్రమును పొందుటకై అతడు శివుని ఆరాధించెను. పరమేశ్వరుడాతని స, పరాక్రమమునకుమెచ్చి పాశుపతాశ్రమును ప్రసాదించెను. పన్నివేశము కృష్ణానదీతీరమందలి ఇంద్రకీలాద్రిపై జరిగె ము దానినిబట్టి విజయునితో కలిగిన సంబంధముచే ఈ పట్టణ కు విజయవాడ నామము కలిగెననియు కొందరు చెప్పుదురు. ట విజయేశ్వరాలయము అను పేర దేవళము కలదు. దీనిని నుడు నెలకొల్పెనని ప్రజలు విశ్వసింతురు."63 ఈ కారణము నే దీనికి ఫాల్గుణ క్షేత్రమని పేరుకూడ వచ్చియుండును.

"ఈ నగరమునకు బెజవాడ అను పేరు వచ్చుటకు జనులు ఐతిహ్యమును కల్పించుకొనిరి. ఇచ్చట గుట్టలు వాలకలవని నైనది. ప్రాచీన కాలమున ఇవి కృష్ణానదికి అడ్డుగా నిలిచి దీ ప్రవాహమును సముద్రము చేరకుండ నిరోధించెడివి. లములు ఎదురుతట్టి నృసింహ క్షేత్రమువరకు వ్యాపించెడి ఇది వేదాద్రి నృసింహ క్షేత్రము కావచ్చును. అప్పుడు కలు శ్రీ మల్లేశ్వరస్వామిని, కనకదుర్గాదేవిని ప్రార్థించి కు కొండలలోనుండి మార్గమిప్పింపుడని వేడిరి. వారి యను ముచే పర్వతములందు సొరంగము ఏర్పడినది. ఈ బెజ్జము ా నదీ ప్రవాహము పెద్ద ధ్వనితో వెలికి పురికెను. కొండలకు పడిన ప్రాంత మగుటచే దానికి బెజ్జమువాడ (బెజవాడ) అని వచ్చెనని కథ కల్పింపబడినది. ఈ కథ నిరాధారము కాకున్నను, కృష్ణానది పర్వతపంక్తులనుండి మార్గము చేసుకొని వెలువడిన కాలము మన్వంతరములకు చెందిన వృత్తాంతముకాని ఇటీవలిదికాదు."64

విష్ణుకుండిన మూడవ మాధవవర్మ (క్రీ. శ. 546-611) న్యాయబుద్ధికిమెచ్చి బెజవాడ నిలయుడగు శ్రీ మల్లేశ్వరస్వామి కనకవర్షము కురిపించెనను కథ ప్రసిద్ధము. అందువలనే అక్కడి దుర్గ కనకదుర్గ అని చెప్పబడుచున్నదందురు. ఈ కథాక్రమ మూలమున ఆ యూరికి కనకప్రభ, కనకవాడ, కనకాపురి మొ॥ పేర్లు కలిగియుండును.

వేదాద్రి (జ)

"శ్రీ యోగానందలక్ష్మీ నృసింహస్వామి ఇచ్చట క్షేత్ర దైవము. త్రేతాయుగమున ఋష్యశృంగ మహర్షి ఈ స్వామి విగ్రహమును ఇచ్చట ప్రతిష్ఠించినాడని స్థలపురాణము చెప్పు చున్నది. వేదములు పర్వతరూపముదాల్చి స్వామిని ధరించి యుండెనట."65

శోభనాద్రిపురం (నూ)

"అగిరిపల్లి ఒక మహోత్కృష్టమైన పౌరాణిక క్షేత్రము... ఈ క్షేత్రమునకు అసలుపేరు 'శోభనగిరి'. కొండమీద నుండు స్వయంవ్యక్తమైన శోభనాచల నృసింహస్వామి యుండుట వలన వచ్చిన పేరు శోభనగిరిపల్లి." నూజివీటి పాలకులలో శోభనాద్రి అప్పారావు(1814-1868) కలడు. ఇతని పేరు కూడా శోభనాచల స్వామి ప్రభావమున వచ్చినట్టిదే అనిపించును. కావున శోభనాద్రి పురములు (నూ & కై) దైవ నామాంకితములుగా ఎంచవచ్చును.

శ్రీకాకుళం (ది)

"శ్రీకాకుళము అని ఆ క్షేత్రమునకు పేరువచ్చుటకు గల కారణము వల్లభాభ్యుదయము నందలి ప్రథమాశ్వాసములో ఇట్లు చెప్పబడినది . విష్ణునానతి చొప్పన తపస్సు చేయుటకు కృష్ణా తీరమునకు వచ్చిన బ్రహ్మ ఆ ప్రాంత సౌందర్యమును చూసి ముగ్ధుడై ఒక రూపముతో జాడ తనివితీరక, అతడు బహు రూప ములు ధరించి ఆ ప్రదేశమును తిలకించెను. దేవతలు, మును బ్రహ్మనుస్తుతించి 'ఈ ప్రదేశము ఎచ్చటచూచినను మీ ఆకృతితో నొప్పారుచుండుటచే దీనికి 'కాకులము' అని పేరు పెట్టుడని ప్రార్థించిరి. వారి ప్రార్థనను విరించి వినెను. అతడు 'సైజాకుల విధానంబునఁగా కులాభిధానం బొనరించె". శ్రీకాకులము అను శబ్దమునకు అర్థము ఇట్లు కనవచ్చుచున్నది. శ్రీ-శోభాయుక్తుడైన,

18

క—బ్రిహ్మచేత ఆకులము—వ్యాపించినట్టిది.... ఈ విధముగా కొకులము, కొకుళము, కొకొళము అను నామములు ఈ క్షేత్రమునకు, శాసనములలోను, గ్రంథముల యందును కాన వచ్చుచున్నవి.... కాకొలని శబ్దమున 'కారు+కొలను' అను రెండు శబ్దములుకలవు. 'కా' అనునది 'కారు' శబ్దము యొక్క- అవశిష్టరూపము. ఉచ్ఛారణ వశమున 'రు'లోపించి యుండును. అడవిలోనున్న కొలను (చక్రతీర్థము) అని దీనికి భావము. కొలను అను పదమునకు కర్నాట, తమిళ, మహారాష్ట్ర భాషలలో కొళ, కొళయ్, కుళ, కుళయ్, కుల, కులయ్ అను రూపములు కలవు. కారుకొలను అను శబ్దము క్రమముగా కార్‌కొలను, అను రూపముగా మారియుండును అని కోరాడ రామకృష్ణయ్యగారు అభిప్రాయపడిరి.67

అంబాపురం, భవానీపురం, దేవరాపల్లి, తెల్లదేవరపాడు, త్రిలోచనపురం (వి): ఆంజనేయపురం, లింగాల, తాళ్ళదేవరపల్లి, ఉమ్మడిదేవుపల్లి (తి): దేవరగుంట, మల్లేశ్వరం (నూ): రామానుజవార్తలపల్లి, మునిపెడ (బం), భావదేవరపల్లి, చినముత్తేవి, పెదముత్తేవి, (ది): అమరావతి, దేవపూడి, దేవారం, లింగాల సోమేశ్వరం, శ్యామలాంబాపురం, వరాహపట్నం (కై): దొడ్డదేవరపాడు (నం): నాగవరప్పాడు, శ్రీరంగాపురం, వేల్పూరు(గ): చినలింగాల, మహేశ్వరపురం, నాగవరప్పాడు, పెదలింగాల, సంకర్షణపురం, వేల్పూరు (గు): తిరుమలగిరి (జ): వంటి గ్రామములుకూడ హిందూదేవతా, మత సంబంధ సూచితములే అయివున్నవి. దయ్యాలపాలెం (కై) అన్న ఊరు కూడ కలదు.

బౌద్ధమత సంబంధములు

గుడివాడ, బెజవాడ, జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి, మునగచర్ల, పెనుగంచిప్రోలు మొ॥ బౌద్ధ క్షేత్రములుగ భాసిల్లినవి.

ఘంటశాల (ది)

ప్రాకృత శాసనములందు కంటకసెల, కంటకసొల యను నామములతో వ్యవహరింపబడిన ఈ గ్రామ సమీపమున ఘోటక మనే బంజరుభూమి గలదనియు, సంస్కృతమున ఘోటకమనగా అశ్వమనియు-ఈసందర్భము సిద్ధార్థుని అర్హమైన కంటకమును తోపించుచున్నవనియు ఆ విధముగా ఈ బౌద్ధ క్షేత్రము సిద్ధార్థుని అశ్వముపేర వెలసినది కానవచ్చుననియు ఒక అభిప్రాయం.68

దానార్ణవుని మాంగల్లు శాసనమున (క్రీ. శ. 956 ప్రాంతం) ప్రశస్తమైన అంజవాడ, వినయకుంటవంటి స్థలనామములు బౌద్ధ సంబంధమును సూచించును.69 సిద్ధాంతం (గు): బుద్ధవరం (గ), బొద్దనపల్లి (నూ) వంటి గ్రామనామములు సైతము బౌద్ధ మత ప్రభావజనితములు కావచ్చును.

(ఇంకా వుంది)

కలగూరగంప

అన్నమయ్యగారి మాండలికాలలో మరికొన్ని విశేషాలు

డా॥ గంగప్పగారు 1982 డిసెంబరు భారతిలో అన్నమయ్యగారి భాషలోని రాయలసీమ మాండలికాలను చూపి వాని అర్థాన్ని వివరించినారు. వారు వానికి తమ ప్రాంతంలోని అర్థాలు చూపినారు కనుక వానిలో కొన్నిటికి మా ప్రాంతంలో ఏ అర్థాలున్నాయో ఇందులో చూపించదలచినాను.

1. అసిపి :- దీని పూర్తిపేరు అసిపిసంచి. శబ్దరత్నాకరము (శ.ర.) దీనికి ఎద్దుమీద వేసెడు గోనెవలె కుట్టిన సంచి అనే అర్థం యిచ్చింది. కాని ఇది ఎద్దుపైవేసేది గాదు. ఎద్దుమీద వేసేదానికి "గోనె" అని వ్యవహారం.

గాముండ్ల చేతుల్ల చిక్కకురా కొడుకా!
గంతల్లు గట్టేరు గాస్గ తిప్పేరు.
కోమట్ల చేతుల్ల చిక్కకురా కొడుకా!
కొమ్ముల్లు వంచేరు గోనెలెత్తేరు.

అని జానపద వాఙ్మయంలో ఎద్దుపై వేసే సంచికి "గోనె" అనే పేరు కనిపిస్తుంది. గుఱ్ఱంపై వేసేదాన్ని అసిపి సంచి అంటారు. అదే కాలక్రమంలో అసిపిగా మిగిలింది. అది అశ్వ శబ్ద నిష్పన్నం. అసిపి కంటె గోనె, దాని కంటె పెరికె పరిమాణంలో పెద్దవి. గోనె ఎద్దుపైవేసినపుడు రెండువైపులా మూలలుతేలి "V" ఆకారంగాను, అసిపి "U" ఆకారంగాను ఉంటవి. పెరికెను కుట్టడమేగాక పలుచని వెదురుపేడుతో గూడ అల్లుతారు. అది భారవాహకాలైన ఎనుములపై, గాడిదలపై ఎత్తుతారు. ఇది "W" ఆకారంగా ఉంటుంది.

2. అలిగండ్లు - మలిగండ్లు :- కల్లు అంటె రాయి కనుక వీనికి తొలి రాళ్ళు, మలిరాళ్లు లేక ముందురాళ్లు, వెనకిరాళ్లు అని పేరు. చేటపనిలో కోడుట, చెఱుగుట, తట్టించుట, నేముట, మలుమట అనే భేదాలున్నవి. తెలంగాణంలో చేటపనిలో కల్లాల దగ్గర మాలవారు ప్రసిద్ధి. వీధినుండి తెచ్చిన ధాన్యాన్ని చోతం చేసే అపుడు మొదట మలుస్తారు. అపుడు దానిలోని లావుపాటి రాయి అంతా చేటలోని మూలపైపు చేరుతుంది. వానికి అలిగండ్లు అని పేరు. ఇక రెండవ దశలో ఆ ధాన్యాన్ని తట్టిస్తారు. అపుడు మిగిలి పోయిన రాయి చేట ముందుకువచ్చి క్రిందికి రాలుతుంది. వానికి 'మలిగండ్లు' అని పేరు కాని నేదీ జంట పదాలలో మలిగండ్లు మాత్రమే మిగిలినవి. అవిగూడా ముద్దుగా "మణులు" అని పిలువబడుతున్నవి.

3. సోలిగా :- వరుసగా అని శ్రీ గంగప్పగారర్థం యిచ్చినారు కాని యిక్కడ సరిపడినట్టులేదు. వరుసను "చాలు"అంటారు, "సోలు"-చొక్కు-పరవశమగు అని శ. ర. అర్థాలిచ్చింది. గంగప్పగారెన్నుకొనిన ప్రయోగంలో శ. ర. అర్థమే ధ్వనిస్తుంది.

ఏలసిగ్గుపడేవు ఎదుటికి రాగదవె
సోలి నీ సింగారాలు చూచుగాని యితడు.

ఇది ఒక దూతీవాక్యం....నాయిక నాయకుని ఎదుట పడటానికి తనను అతడు కన్నులతో ఎంతగా జుఱ్ఱుకుంటాడోనని సిగ్గుతో చిమిడిపోతుంది. అందుకు చెలి హామీగా "అదేంగాదు రావమ్మా! ఆయన నీ అందాన్ని పరవశంలోగదా చూచేది. అపుడాయనకు నీవన్న స్పృహనే ఉండదు కాబట్టి నీకు సిగ్గుపడనవసరంలేదు" అని ఆమె భావన.

4. అపసోపాలు :- శ. ర. దీనికి "ఉస్సురుసురను" అనే అర్థం యిచ్చిందిగాని అది సరిపడదు. కష్టంలేకున్నా అలిసినట్లుండటం అని డాక్టరుగారిచ్చిన అర్థమే సరిపోతుంది. ఇది అపమ్ - స్వాపమ్ - అనే సంస్కృత రూపాలలో ఏర్పడిన వికృతి. అపము=పీడ, స్వాపము=నిద్ర కనుక బాధకలిగినట్లో అలిసి నిద్రవచ్చినట్లో నటించటమని దీని తాత్పర్యం.

5. నెల్లి :- డాక్టరుగారు దీన్ని ఉసిరి అన్నారుగాని ఉసిరి వేరు నెల్లి వేరు. సంస్కృతంలో దీన్ని "అగ్నిమంథ" అంటారు. దీనిలో పెద్ద-చిన్న అనే రెండు రకాలున్నవి. పెద్దది మూడు నాలుగు గజాలుగా పెరిగితె చిన్నది గజమెత్తు గుబురవుతుంది. "నెల్లి కుదురులో పడిన పిడుగు నేలలోనికి పోదు" అని జానపదుల నమ్మకం.

6. మొఱుగు :- డాక్టరుగారు దీనికి "బొంకు" అనే అర్థం యిచ్చినారు కాని దానికంటె ఇది "నిజం తెలియక మాటాడు" అనే అర్థంలో సరిపోతుంది. మొఱుగుట కుక్కయొక్క గుణం గాబట్టి ఇది దానిపై ఏర్పడిన జాతీయం. కుక్క, యజమాని యింటి ముందుకు వచ్చిన క్రొత్త వ్యక్తిని చూడగనే అతడు మంచివాడో, చెడ్డవాడో తేల్చుకోకుండానే మొదలే మొఱుగుతుంది. అందువల్ల

ఆవిధంగా నిజం తేల్చుకోకుండా మాటాడటమే మొఱగటానికి సరిపోతుంది.

7. గోరుపడం-డాక్టరుగారీ పదమున్న వాదానికి ప్రశ్నార్థక ముంచినారు కనుక దీని విశేషాన్ని చెబుతున్నాను.

గొంగడి గోరుపడం:- అనేవి తెలంగాణంలో జంటపదాలు కాని కవులెవరికేవీ విభేదం స్పష్టంగా అవగతమైనట్లు లేదు. గోరు పదాన్ని కొందరు "అచ్చం నల్లని గొంగడి" అని, మరి కొందరు "తెల్లని గొంగడి" అని కొందరిది గొంగడికే పర్యాయమని భావించినారు. ఉదాహరణాలు చూడండి.

ఉ॥ ఘూరినదీ ప్రవాహమున బోయెడు నల్లని యచ్ఛభల్లమున్
గోరు పడంబుగా దలచి

[చెన్న బసవ పురాణము (ఆ-3) "నల్లగొంగడి"]

సీ॥ కోరగించెడు కొండ గోగు పువ్వుల చాయ
దీవన్నె గోర్పడంబెట్లు గలిగె

[జై - ఆ. 3. తెల్ల గొంగడి.]

ఇక గొంగడి అనటానికి అన్నమయ్యగారి ప్రయోగమేఉంది.

కొంతకోక నల్లనైన గోరుపడము సవేవు?
అంత నేను సదరమైతినా నీకు
పంతగాడ! పట్టి యాకంబళి నీవు ధరియించి
అంత నింతనుండి యావుల గాచితివి.

అని దీనిలో కంబళిగోరుపడం సమానార్థకాలుగా వాడబడినవి కాని నిజానికి ఆ రెండింటికి నిర్మాణంలో కొంత భేదముంది. వీధిలో మనం సాలెదారం, సీమదారం అనే రెండురకాల దారాన్ని చూస్తాం. సాలెదారం నేతకు వస్తుందికాని కుట్టుకురాదు. అందువల్ల దాన్ని జానపదులు "పూవుదారం" అని పిలుస్తారు. ఒక వేళ దానితోనే కుట్ట దలచితే అది కావలసినన్ని పోగులు పోసి అన్నీకలిపి పేనుకోవలసి వుంటుంది. కంబళి, గోరుపడం వీని దారంలో ఈ లాటి భేదమే ఉంటుంది. కంబళికొలకు వడికే దారం వాడు సామాన్యంగా పురిపెడితె గోరుపడం కొలకు వడికే దారాన్ని గట్టిగా పేనుతు వడుకుతారు. ఆ కారణంగా గొంగడి కంటె గోరుపడం గట్టి. దాని ధరగూడ ఎక్కువ. ఇది వాని భేదం. ఇక రంగులో అది తెల్లనిది గావచ్చు, నల్లనిదిగావచ్చు.

పై పాదంలో డాక్టరుగారు "సవేవు" అనే క్రియ సమన్వయంగాక కాబోలు ప్రశ్నార్థకముంచినారు. ఇది ఒకనాయికా వాక్యం. దీనిలో "సదరమగు" అనే మాండలిక ప్రయోగముంది. దానికి చులకనగు అని వారే అర్థం చెప్పినారు.

సదరము అనే పదమే గాక తెలంగాణంలో "సదురు" అనే ఒక క్రియ గూడా ఉంది. దానికీ ప్రాంతంలో "చక్కజేయు, సరిపెట్టు, తీసికొను, కాజేయు" అనే అర్థాలున్నవి. ఈ క్రియ నిపుడు "సర్దు" అని కొందరు వాడుతున్నారు.

పై పాదంలో "సవేవు" అనే చోట "సదరేవు" అని ఉండవచ్చు. అపుడు దాని అర్థం పొసగుతుంది. ఒక శబ్దాలంకారంగా గూడ ఉంటుంది. అపుడిక వాక్య తాత్పర్యాన్ని చిత్తగించండి.

పై వాక్యాన్ని పలికిన నాయిక కొంత గడుసరి మరియు ప్రౌఢ గూడ. ఆమె ఆనాడు కట్టుకున్న చీర ఉతికిందిగాదు. కురుమాపుగా ఉన్నదేమో? శ్రీకృష్ణుడది చూచి "తలమాసిన వలుమాసిన" అనే సూత్రాన్ని పాటించి తన కంబళి వేరుగా పరుచుకోవటానికి తీసుకున్నాడు. అది గ్రహించిన నాయిక పై మాట అంటుంది.

"నాకోక కొంచెం నల్లబడినందుకే నీవు కంబళి వేరుగా వేసికుంటున్నావు. ఇంత మాత్రానికే నేను నీకు చులకనైనానా! ఈ గొంగడేగదా నీవు అంత పాడి ఆవులగాసేనాడు ధరించింది గూడ. అది ఆనాటి నుంచి నేటివరకెంతమాసిందో చూచుకున్నావా! నా చీర ఎంత మాసినా నీ గొంగడి కంటె ఎక్కువ ఏమీ మాయలేదులే!" అని పలికే ఈ మాటలో గూఢమైన ఎత్తిపొడుపు మనోహరంగా ధ్వనిస్తుంది కాబట్టి "సవేవు" అనే దానికి సమన్వయం చూపినాను.

ఇంత మాత్రం చేత నేను మూలకర్తను సవరించినాననుకోవద్దు. ఇది నేను లేఖక ప్రమాదంగా భావిస్తున్నాను. ఈ నాటి ముద్రారాక్షసాల వలె ఆనాడుగూడా లేఖక దోషాలు దొరలియుండక పోవు కాబట్టి ప్రాచీన కవుల ప్రయోగాలను పరిశీలించే అపుడు ఆయా పరిసర మాండలికాలుగూడా చూస్తే వాని అర్థనిర్ణయానికి కొంత సహాయ పడగలవనే ఉద్దేశం చేత ఇక్కడ నేనీ క్రియా రూపం చూపినాను.

శ్రీ కపిలవాయి లింగమూర్తి

"నవలా" విలాసం

నవంబరు 1983 భారతిలో ఆచార్య రోణంకి అప్పలస్వామి గారు "తెలుగు భాష, సాహిత్యంపై ఆంగ్ల భాషా సాహిత్యాల ప్రభావం" అనే వ్యాసంలో ప్రాస్తావికంగా ఈలాగు వ్రాసినారు:

"నావెల్ అన్న ఇంగ్లీషు పదము తీసికొని తెలుగువారు తెలుగుకు తగినట్లుగా మలిచారు. మనుచరిత్రంలో "నవలా నౌకా నౌక మరున్నారీ శిరోరత్నమున్" అని వుంది. అందుచేత నవల అన్నమాట తెలుగులో అతుక్కుంది."

ఇంగ్లీషు భాషలోని "నావెల్" అనే మాటను అల్లసాని పెద్దన "నవలా" అని మలచి, వాడినట్లు ఆచార్య రోణంకివారి వాక్యం అర్థం ఇస్తున్నది. అల్లసాని పెద్దన మనుచరిత్ర వ్రాసేనాటికి ఇంగ్లీషులో "నావెల్" కాదుకదా షేక్సుపియరు కూడా పుట్టలేదు. అటువంటప్పుడు పెద్దన ఇంగ్లీషు వారి "నావెల్"ను నవలాగా ఎట్లు మలచగలుగును? పెద్దన "నవల" కేమర్థం? పెద్దన వాడిన "నవల" మనలను మొదటినుండియు అతుకుకొనియే యున్నది. ఇంగ్లండు నుండి రాలేదు. పెద్దన వాడిన "నవలా" పదమునకు 'అందమయిన స్త్రీ' యని యర్థం. ఈ పదం భారతీయ భాషలలో అదే అర్థంలో చెలామణిలో వుంది. హిందీ భాషలోనూ వుంది.

ఇంగ్లీషులో "నావెల్" అనే సాహిత్యప్రక్రియకు తెలుగులో "నవల" అని పేరువచ్చుటకు కొంత చరిత్రవుంది. శ్రీ కందుకూరి వీరేశలింగం గారి ప్రసిద్ధ గ్రంథం అయిన "రాజశేఖర చరిత్ర"ను సమీక్షిస్తూ, దానిలోని సంఘ సంస్కరణను ఎంత దుయ్యబట్టినా, గ్రంథం శిల్పవైశిష్ట్యాన్ని గనునించి, అట్టి ప్రక్రియకు తెలుగులో పేరు లేనందుననూ, ఆ గ్రంథం పందొమ్మిదవ శతాబ్దంలో ఇంగ్లండు నందూ, యూరపు నందూ విరివిగా వచ్చుచుండిన "నావెల్"లను బోలుటచేతనూ, సమీక్షకుడు సుప్రసిద్ధ పండితుడూ, గిడుగు పిడుగుచే "విమర్శక యముడు" అనే బిరుదు పొందిన శ్రీ కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రిగారు ఆ గ్రంథానికి "నవల" యని నామకరణం చేసినారు. అప్పటనుంచీ "నవల" అనేపేరు తెలుగులోని "నావెల్"కు అతికింది. మనకు రెండు రకాలైన "నవల" లున్నాయి. అందమయిన స్త్రీ, ఒక సాహిత్య ప్రక్రియ. అందుకే నేడు నవలలు (స్త్రీలు) వ్రాయు నవలలకు (గ్రంథములకు) అంత గిరాకీ వుండుట!

"త్రి"

"సుస్వాగత" "పునీత" పదాలు

నవంబరు 1983 భారతి కలగూరగంపలో శ్రీ నిష్ఠల సుబ్రహ్మణ్యం "సంభాషణలో చిన్న చిన్న పొరపాట్లు" అని సంస్కృత శబ్ద ప్రయోగంలో లోక వ్యవహారరీతి ఎలా సాగుతోందో సవిమర్శం నిరూపించారు తమ వ్యాసంలో. సుశబ్దా పశబ్ద వివేకం, సాధుత్వా సాధుత్వ నిర్ణయ పరిజ్ఞానం, విద్యార్జనలో ప్రధానాంశాలే. "వాణ్యేకా సమలంకరోతి పురుషంయాసంస్కృతా ధార్యతే" అన్న భర్తృహరిసూక్తి అవశ్యోపాదేయమే.

ఏ భాష అయినా సుసంపన్నం అవడానికి, సులభగ్రాహ్యం కావడానికి అన్యభాషా పదాల్ని అవసరానుగుణం స్వీకరించక తప్పదు. ఉపయోగించక తప్పదు. ఈ పదోపయోగంలో వచ్చే పరిణతి విశ్రుత జనవ్యవహారాన్నిబట్టి నిర్ణయమవుతుంది. సంస్కరణ లక్ష్యంతో వ్యాకరణం ఏర్పడుతుంది. గాఢ పరిశీలనానంతరం, సమగ్ర దృక్పథంతో, ప్రణాళికా బద్ధంగా ఇది రచింపబడినా దీని నియమాన్ని ఉల్లంఘించిన కవి ప్రయోగాలూ, అనుశాసనాలూ, అనుభవ దృశ్యాలే. సంస్కృత భాషలోకూడా ఈ విధానం మనం గమనింపవచ్చు. పాణినీయానికి కట్టువడక ప్రయోగించిన కాళిదాసు "త్రియంబక" పదం యణాదేశసంధి చేయనట్టిది. "త్రియంబకం సంయమినందదర్శ" అని కుమారసంభవ శ్లోకపాదం. మహాకవి ప్రయోగత్వాత్ సాధుః, ఆర్షప్రయోగత్వాత్ సాధుః అన్న ఉట్టంకింపులు సంస్కృతకావ్య వ్యాఖ్యానాల్లో చూస్తాం. శ్రీ నిష్ఠల సుబ్రహ్మణ్యం సూచించిన "సుస్వాగత" పదం శ్రాద్ధసందర్భంలో వినబడుతుంది. వేద మంత్రాల్లో ఈ పదం ఉందో, లేదో తెలియదు.

ఆదికవి వాల్మీకి ఈ పదాన్ని ప్రయోగించారు.

పక్షీచ శాఖానిలయః ప్రహృష్టః
పునః పునశ్చోత్తమసాంత్వవాదీ
సుస్వాగతాం వాచము దీరయాణః
పునః పునశ్చోదయతీవ హృష్టః

[వాల్మీకి రామాయణం, సుందరకాండ, 27వ సర్గ. 52వ శ్లోకం.]

శబ్ద స్వరూపాన్ని మార్చినా తప్పులేదుకాని, ఛందోభంగం చేయరాదని "అపి మాషం మషం కుర్యాత్ ఛందోభంగం న కారయేత్" అన్న అనుశాసనం భాషాసౌష్ఠవ సూచకం కావచ్చు.

ఇంక "పునీత" పద ప్రయోగం కవి సమ్రాట్ విశ్వనాథ చేశారు —

"అస్మదజ్ఞాత పూర్వ దివ్యత్వ మొప్ప
నీ పునీతావనీ ఖండమచట నిలిచి"

[ఆంధ్ర ప్రశస్తి-వేంగీక్షేత్రము-4 వ పద్యము.]

ఈ పదనిష్పత్తి విశ్వనాథకు తెలియదా?

సుబ్రహ్మణ్యంగారు సూచించిన ఉద్యోగపదం మోస్తరు గానే "అభ్యంతర" "విపరీత" పదాలు "అడ్డంకి" "అధికం" అనే అర్థాల్లో క్రమంగా విస్తృత ప్రచారం పొందాయి. సౌభ్రాత్రం అనడానికి సౌభ్రాతృత్వం అంటున్నారు. ద్యూతకారక సభిక పదం సభ్యవాచకం అయింది. పదప్రయోగ విషయంలో వాగనుశాసనులు "సిద్ధిర్లోకాద్ధ్రుశాశ్య" అన్నారు.

సంస్కృత భాష "డెడ్ లాంగ్వేజి కాదు" సార్వజనీన భాష. దీనికి ఈ భాషలో నూత్న పదరీతి ఆవశ్యకం. సంస్కృతీకరింపబడిన అన్యభాషా పదాలూ, సులభగ్రాహ్యరీతీ, ఆకాశవాణి సంస్కృత వార్తలలో కనబడుతోంది. జనసామాన్య భాష అయినప్పుడు అపభ్రంశ విధానం పూర్తిగా తొలిగే వీలున్నది.

ఎస్. టి. పి. వి. రామానుజాచార్యులు

లేఖ

ఇది కరాదా....

భారతి (నవంబరు 1983)లో శ్రీ ఎ. విజయ దత్తాత్రేయ శర్మగారి "పశ్చిమ గోదావరిజిల్లా-గ్రామనామములు ఒక పరిశీలన" అను వ్యాసము చాలా బాగుంది. చక్కని విషయాలు సేకరించి పాఠకుల కందించిన రచయితకు, ప్రచురించిన సంపాదకుల వారికి ధన్యవాదములు. మరి కొన్ని విశేషాలు మనవి చేయాలను కొంటున్నాను.

గౌతమముని పంట పండించాలను తలంపుతో వరిపంటను నదీతీరమున పండించెను. తత్కారణమున ఆ నదికి "గోదావరి" యను నామ మేర్పడెను. అట్లు గౌతమునిచే వేయబడిన వరిపంటను తినుటకు మాయా కల్పితమైన ఒక గోవు రాగా ముని కోపముతో గోవును శపించెను. ఆ విధంగా గోవు ఊరు "కొవ్వూరు" ఐనది. అలా శపించబడిన గోవు పారిపోతూ కొంతదూరం వెళ్లాక మిక్కిలి వేదనపడి మరణించినది. ఆ పశువు వేదన చెందిన స్థలమే నేటి "పశివేదల". ఇంటిపేర్లు-గ్రామనామములు శీర్షికయందు మా ఇంటిపేరు "రాచర్ల" ఒకటి. వూరు అలంపురం అవతల ఉంది.

రాచర్ల ఆశీర్వాదము
పాయకరావుపేట.



గ్రంథ విమర్శలు

డా॥ సి. ఆర్. రెడ్డి పీఠికలు

[సంపాదకుడు : డా॥ భాస్కరచౌదరి. ప్రచురణ : చిత్తూరు జిల్లా రచయితల సహకార ప్రచురణ సంఘం, చిత్తూరు. పుటలు : 316. వెల: రు. 24/-]

కట్టమంచి రామలింగారెడ్డిగారి శత జయంతి సందర్భంగా చిత్తూరుజిల్లా రచయితల సహకార ప్రచురణ సంఘం వెలువరించిన సంపుటి యిది. సంపాదకుడు డాక్టర్ బి భాస్కరచౌదరి. 1. స్వీయ కృతుల పీఠికలు 2. అభిజనకృతుల పీఠికలు 3. కావ్య పీఠికలు 4. సంకీర్ణ కృతుల పీఠికలు 5. ఆంగ్ల పీఠికలు 6. (రచయితలకు) అభినందన లేఖావళి అను ఆరు విభాగములుగా రెడ్డిగారు వ్రాసిన గ్రంథపీఠికలు, రచయితల కిచ్చిన అభిప్రాయములు సేకరింప బడినవి. ఈ సంకలనానికి రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, ఆచార్య కె. ఆర్. శ్రీనివాసయ్యంగార్, శేషాద్రిరమణ కవులు, ఆచార్య పింగళి లక్ష్మీకాంతంగారలు రెడ్డిని గూర్చి, వారి సాహిత్య కృషిని గూర్చి వ్రాసిన నాల్గు వ్యాసములు 'ప్రవేశిక'గా చేర్పబడినవి. సంపాదకుని నివేదనము 'భూమిక' పేరుతో సందర్భోచితమైన మరో వ్యాసం. కొత్తతరానికి రెడ్డి రచనలు అందుబాటులో ఉండేలా యీ ప్రచురణకు పూనుకొన్న చిత్తూరు రచయితల సహకార సంఘాన్ని అభినందిస్తున్నాను.

కావ్య పీఠికల్లో 'కళాపూర్ణోదయము', 'రంగనాథ రామాయణము', 'కృషీవలుడు', 'శ్రీ ఆకరి' కావ్యాలకు వ్రాసినవి యిదివరకే ప్రసిద్ధమైనవి. అలాగే స్వీయకృతులైన 'ముసలమ్మ మరణము', నవయామిని', 'కవిత్వతత్త్వ విచారము' గ్రంథాలకు వ్రాసిన పీఠికలూ బాగా తెలిసినవే. ఈ సంపుటిద్వారా ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నవి: 'అభిజనకృతుల పీఠికలు'. రెడ్డిగారి ముత్తాత పెద్ద రామలింగారెడ్డి సంస్కృతాంధ్ర పండితుడు, కవి. ఆయన శిష్యుడు కుప్పనయ్యంగార్లు హైస్కూలులో తెలుగు పండితుడుగా రెడ్డిగారి గురువు వీరి వ్యక్తిత్వాలను గూర్చి పీఠికల్లో సజీవ చిత్రణ చేశారు రెడ్డి. అలాగే తండ్రి సుబ్రహ్మణ్య రెడ్డిని గూర్చి, తమ కుటుంబ జీవితాన్ని గూర్చి బంధుమిత్ర జనాన్ని గూర్చి కన్నులకట్టేలాగ వర్ణించి ఎన్నో విశేషాలు తెలిపారు. మణియము సుబ్బయ్య, కుప్పనయ్యంగార్లు, కోటిగారి మునుస్వామిశెట్టి వంటి బ్రాహ్మణ వైశ్య మిత్రులు కుటుంబ సభ్యులుగా, సుబ్రహ్మణ్యరెడ్డికి ఆత్మీయులుగా ఉండేవారు. "పూర్వము గ్రామస్థుల విభక్త కుటుంబము లట్లుండే వారు, ఇప్పటివలె మన హిందూసంఘము విచ్ఛిన్నత దాల్చియుండలేదు." పల్లెల్లో ఆనాటి దైనందిన జీవితాన్నీ, సాంఘిక పరిస్థితులనూ, వ్యక్తుల మధ్య సంబంధాలనూ వివరంగా చిత్రించే ఈ పీఠికలు అమూల్యమైనవి.

'భారత అర్థశాస్త్రము' (1913) ను వ్రాయుటలో తన ఉద్దేశాన్ని గూర్చి చెబుతూ విజ్ఞానం ఎన్నో శాఖలుగా విస్తరిల్లుతున్న ఆధునికయుగంలో వాటి సమన్వయం ముఖ్యమనీ, మానవుని సమగ్ర మూర్తిత్వాన్ని విస్మరించగూడదనీ అన్నారు. "సంఘ మనశ్శాస్త్రాది తత్త్వంబుల వాసన ఏ మాత్రమును లేనివాడు చరిత్ర శాస్త్రములను సైతము చక్కగా గ్రహింప జాలడనుట నిక్కువము." రెడ్డి వ్యక్తిత్వంలో యీ సమగ్రత బహుముఖాల పాండితీ ప్రజ్ఞలుగా రాణించింది. "ఉజ్జ్వలమై సర్వంకషమైన ప్రతిభ, అసాధారణమైన తర్క కౌశలం, ఎదుటి వారిని నోరుమూయించే వాగ్మిత, వశీకరించే హాస్య చాతుర్యం, గంభీరమైన రస భావానుభవ శక్తి—ఇవి ఆయనకు ఆజన్మ సిద్ధమై వచ్చిన వర ప్రసాదాలు" అన్నారు రాళ్ళపల్లి వారు. ఆ రస భావానుభవ శక్తి ఎంత గాఢమైనదో ఒక సన్నివేశాన్ని ఉదహరించారు కూడా. ఒక నాడు జయదేవుని గూర్చి ప్రస్తావించి 'లలిత లవంగ లతా పరిశీలన కోమల మలయ సమీరే, అన్న చరణార్థం పాడి చూపేంతలో రెడ్డి ఒక్క దూకుగా లేచి చేతి షర్టును మీద కీడ్చి చూపి, 'నా పులకోద్గమం చూడవయ్యా! అద్భుత రచన' అన్నారట! ఆయన రోమాంచాలు 'నారుపోసి' నట్లుండి తన కాశ్చర్యం కలిగించాయని వ్రాశారు రాళ్ళపల్లి. (5పుట) అయితే ఆవేశంలో కొట్టుకొనిపోయి ద్రవించే మనస్తత్త్వం కాదాయనది! భారతము వలన రసించినట్లు భాగవతము నట్ల అభిమానము చూప లేదు. పోతన శైలిని గూర్చి రెడ్డి యిలా అన్నారు: "శైలియన్న దాసరి వారి ఘంటానాదము వోలె లింగు లింగని యుండునేమో! భాగవతము యొక్క శైలిని అనుక్రమించుట యంత కష్టము కాదు. 'అంత' అనుట ఏలనగా భారతము యొక్క శైలితో బోల్చిన యెడలనని." (పుట 68) హృదయముగల మేధావి రెడ్డి అభిరుచిని నిర్దేశించే మాటలివి. రెడ్డి ఉద్వేగంలో ధర్మదీక్ష, నమ్మినదానిని ఆచరించి ప్రకటించే నిర్భయత్వమూ స్వార్థమెరుగని నైర్మల్యమూ మనల్ని ఆకట్టుకొంటాయి. ఈ లక్షణాల్నే రాళ్ళపల్లి వారు ఆయనలో 'రాజస ప్రవృత్తి' గా పేర్కొన్నారు. "నీవు పుట్టి ద్విజుడవైతే వద్దు, కొంతైనా వీర ధర్మాన్ని సంపాదించుకొని బతుకు అనేది నా కాయన చేసిన ఉపదేశాలలో ఒకటి" అని రాళ్ళపల్లి చెప్పుకొన్నారు. 1931లో ఇంగ్లీషులో తన వ్యాస సంకలనానికి వ్రాసిన పీఠికలో నాటి రాజకీయ పరిస్థితిని రెడ్డి సమీక్షించారు. అంతకు పూర్వమే వైస్ ఛాన్సలర్ పదవికి రాజీనామా యిచ్చారు. ఆ సమీక్షలో గాంధీ గారిని గూర్చి ఆయన అన్నమాటలు: "He is slowly evolving a People who will be Indians politically without ceasing to maintain... their religions and cultural individuality, and who will be able to act with the courage and honour of a free people... While others feast, he fasts: while others prey, he does so with an 'a' ! If he goes half-naked to the horror of Churchills, it is probably because he feels... that no

"man can enjoy a higher honour and respect than what pertains to his nation... And this volume I offer at his feet as my little flower of worship." గాంధీజీ వహిస్తున్న పాత్రను లోతుగా అర్థం చేసుకుని, పూజ్య భావంతో, భారతీయుడుగా పులకించి. తన పదవికి రాజీనామా యివ్వడమే కాకుండా, గ్రంథాన్ని ఆయనకు అంకిత మిచ్చారు. కాంగ్రెసు వేష ధారి కాకపోయినా రెడ్డి అచ్చమైన దేశాభిమాని; కెరీరిస్ట్ కాడు!!

తెలుగుదేశంలో రచయితలను, రచయిత్రులను మాత్రమే కాదు, తమిళ, కన్నడ ప్రాంతాల రచయితలు యింగ్లీషులో వ్రాసిన గ్రంథాలకు పీఠికలు వ్రాసి, వారినికూడా ప్రోత్సహించారు. దక్షిణ దేశ మేధావులలో చంద్రునిలా ప్రకాశించారు రెడ్డి!

'ఆంధ్ర–తెలుగు' శబ్దాల చారిత్రికార్థమును అన్వేషించిన రచనగా ప్రొఫెసర్ పి. టి. రాజు 'తెలుగు సాహిత్యము' అను ఆంగ్ల గ్రంథానికి రెడ్డి వ్రాసిన పీఠిక చాల విలువైనది. ఆయన విషయ గ్రహణ సామర్థ్యానికి తార్కాణ అది. అలాగే 173 పుటలో 'ఖండకావ్యము' అను ఆధునిక ప్రక్రియకు ఆపేరు సముంజసమా? కాదా? అనుచర్చ ఎంతో నిశితమైనది. "అర్థము నిండుగా మెండుగా లేనిది కావ్యము కానేరదు.... వామనావతారము సైతము విష్ణువే! రసాత్మకమైనది ఒక వాక్యమైనను కావ్యమే....అఖండము కానిది కృతి కానేరదు.... చైతన్యముతోడి సంపూర్ణమైన ఆకృతిగ నుండునే కదా జీవ కళ లక్షణము! నిర్జీవము కవిత్వమా? ఇక జీవముండిన యెడల ఖండత్వ మెక్కడిది?" ఏ విషయాన్ని స్పృశించినా నిశితమైన పరిశీలన, నిష్కర్షమైనతీర్పు రెడ్డి ధోరణి. రెడ్డి వ్యక్తిత్వాన్ని గుబాళిస్తూ ఈ నాటికీ వసివాడని ఈ రచనలు తెలుగు సరస్వతికి ఆయన చేసిన సుమార్చనగా సమాదరణీయాలు.

కట్టమంచి రామలింగారెడ్డి పద్య రచనలు

[పద్య సంకలనము. ప్రచురణ : ది రెడ్డీస్, 57, రండాల్స్ రోడ్, వేపేరి, మద్రాస్ – 600 007. పుటలు : 105. వెల : రు. 15-00.]

ఈ సంపుటిలో కట్టమంచి రామలింగారెడ్డిగారి పద్య రచనలన్నియు ఒకచో చేర్చిన వారి మనుమ సంతానము, "మా తాతగారి రచనలకు పరిచయము అక్కరలేదు" అని సగర్వంగా (ఇంగ్లీషులో) అంటూ, చక్కగా ముద్రించి ఈ గ్రంథాన్ని ఆంధ్ర పాఠక లోకానికి నివేదించారు. 'ముసలమ్మ మరణము', 'నవయామిని' కావ్యాలతోబాటు 'ప్రాస్తావిక పద్యావళి' వగైరా రచన[లు] కూడ యిందులో ఉన్నాయి. 'ముసలమ్మ మరణము'ను గూరి[చి] "క్రొత్తపాతల మేలుకలయికతో రచింపబడిన ఈ కావ్యమే ఆధునిక ఖండకావ్యములలో మొట్టమొదటిది. దీని మొదటి కూర్పు 1900 సంవత్సరము మార్చి నెలలో ప్రచురింపబడినది" అంటున్నారు, ఈ సంపుటి చివర 'పరిచయ వాక్యములు' వ్రాసి[న] శ్రీమతి వేముల జనకాదేవి జనార్దనం. పింగళి లక్ష్మీకాంతంగారు 1948 లో ఈ కావ్యానికి వ్రాసిన ఉపోద్ఘాతంలో 'ఆధునిక లక్షణాలు' ఏవో పేర్కొన్నారు. సాంఘికేతి వృత్తము, స్త్రీ పాత్రకు ప్రాధాన్యము, పాత్ర చిత్రణము, 'స్త్రీ పాత్ర గౌరవ సంరక్షణము', విషాదాంతం, వారు ఎత్తిచూపిన లక్షణాలు. శైలి విషయంలో రెడ్డిగారు తిక్కన ప్రథమ శిష్యులని వారే అంగీకరించారు. అందువల్ల శైలి, భావుకత విషయాలు ప్రస్తావిస్తే 'ముసలమ్మ మరణము' ఆధునిక కావ్యంగా లెక్కకురాదు!

'అహీనతరంగ భుజాగ్రదర్ప దుర్దాంతత', 'పటుదంత విఘర్షణపీడమాన సాక్రాంత మహోగ్రకోపశిఖి' వంటి సమాస రచనలేకావు, 'వనరుహాక్షి', 'వనజగంధి' వంటి వ్యర్థమైన స్త్రీ పర్యాయ పదాలు కూడా శైలియొక్క పూర్వ వాసనలనే వ్యక్తం చేస్తున్నాయి! కథలో రెడ్డిగారు 'ఆకాశవాణి'ని ప్రవేశపెట్టి ముసలమ్మను బలి యీయవలసినదిగా పోలేరమ్మ కోరినట్లు, ఆకాశవాణి చెప్పినట్లు కల్పించినారు. అటువంటి సందర్భాల్లో ఉంటే సన్నివేశం – కోడినో, పొట్టేలునో తెగవేసి తద్ద్వారా దేవి అభిమతాన్ని సంజ్ఞారూపంగా తెలుసుకోవడం; లేక దేవి ఎవరినో అవహించి వారి నోటిద్వారా చెప్పడం. రెడ్డిగారు యీ వాస్తవికతను విస్మరించి 'పురాణకల్పన'నే ఈ సాంఘికేతి వృత్తంలో ఆశ్రయించారు. కాగా, ముసలమ్మ అత్తమామలదగ్గర, భర్తదగ్గర అనుమతిపొందేవేళ రెడ్డిగారి రచనలో ఆధునికతగాని, విశిష్టతగాని కనిపించదు! భర్తతో ఆమె అంటుంది : "అసమచరిత్ర! భూమి జలమందును, నగ్నిని, గాలిలోన, నాకసమున మీకు గోచరమ కానిపిలే, వయినన్ మదీయ మానసమును నేన చెప్పగ వినం గడ వేడుక పుట్టెనొక్కొ మీకు?" పురాణ కథల్లో త్రికాలజ్ఞుడైన ఋషితో ఋషి పత్ని చెప్పినట్లు ఉందిగాని, రైతుతో రైతుభార్య మాట్లాడినట్లులేదు! ఈ రకం విమర్శలు కట్టమంచివారే తర్వాత తర్వాత చేశారూ, చెయ్యడం నేర్పించారూ తెలుగువారికి! 18, 19 ఏళ్ళ వయస్సులో వారు ఈ కావ్యం వ్రాయడమే విశేషం. అయితే యివ్వేళ ఈ విమర్శ ఎందుకంటే, వారి జీవితకాలంలో యిటువంటి విమర్శవచ్చే అవకాశం లేకపోయింది; అది కారణంగా మనం నేటికీ 'ముసలమ్మ మరణము' ఆధునిక కావ్యాలలో ఒ...

౦తిగా భావించడం సబబుకాదు! అని మనవి. అందుకే యింత ారం వ్రాయవలసి వస్తోంది. కాని కవిగా రెడ్డిగారి ప్రతిభను ట్టియిచ్చే పద్యాలు కావ్యం చివర 100 - 104 సంఖ్య గలవి : ుకరుహారిద్రిపుజీర సాంధ్యరుచిగా నొప్పార, నానంద విస్ఫురితం న మొగంబు రక్తమయమై సూర్యప్రభం బోల, శోక రసాధీన నాళీ పుల్గుల క్రియం గాంక్షణ మొఱల్వెట్టఁ, దా, సరసీరాజ హాబ్ధికై చనియె విస్ఫారీ భవన్మూర్తియై." ఇందులో ఆధునికత దు, ఏకాలంలోనైనా శిరోధార్యమైన గొప్ప కవిత్వంగాగుర్తింప డే భావనాపటిమ కనిపిస్తుంది! అంతేకాదు, ముసలమ్మ మనస్థితి వరి క్షణాల్లో ఎలా ఉందో ఆ స్థాయిని అందుకోవడంలోనూ ద్దెనిమిదేళ్ళ యువకవి ఒక మహాకవి లక్షణాన్ని వ్యక్తంచేశాడు : అంతరంగ ధ్యానాధిక్యంబునంజేసి' ముసలమ్మకట — "తన హంబును, భూమియుఁ, దినము, మార్తాండుండు, నాశాచయం ను వగైరా....తన కుందోపవు; యెందు జూచిన సుదాత్తంబైన దృక్తి కారణమై యొప్పగదోచు శంకర జలప్రాయాంగ సాంద్ర ్యతుల్" అని వర్ణించి, "దరహాసమలర, మంద మందగతిబోయి, ొచ్చె నమ్మగువనీట" అని ముగించాడు. చివరి ఈ అయిదు ద్యాలూ 'ముసలమ్మ మరణా'న్ని మరణంలేని కావ్యంగా నిల ట్టుతవి!

'నవయామిని' రచన యొక్క 'సంభవ ప్రకారా'న్ని ార్చి రెడ్డిగారే చెప్పుకున్నారు. "విషయము మంచిదికాదు.... సాయోభావము లోపించినది" అన్నారు. ఎన్ని కథల్లో, ావ్యాల్లో ఆ లోపంలేదు? ఎందుకో రెడ్డిగారికి యామినీ బిల్హణుల థను చక్కజేయవలెనన్న పట్టుదల? బహుశ ఆయన విద్యా ేత్త, విద్యాధికారి, గురుశిష్య సంబంధముయొక్క పవిత్రత ిరిగినవాడు అగుటయే దానికి సమాధానమా! తప్పుదారిన పట్టిన ిల్హణునిచేత యామినికి 'అపాలజీ' యిప్పించికాని తృప్తిపడలేదు ైస్ఛాన్సలర్ రెడ్డిగారు! ఆయన వ్యక్తిత్వ మటువంటిది!

ఈ గ్రంథం 14, 15 పుటల్లో రెడ్డిగారి డైరీనుండి -2-1900 తేదీన వ్రాసిన అంతరంగిక పరామర్శ నొక దానిని ఉద్ధరించి ముద్రించారు : "Thus my heart positively hates human beauty. But it loves moral beauty. My creation of Musalamma was from the moral point of view." స్త్రీ సౌందర్యంపట్ల రెడ్డిగారి వైఖరికిది కీలకంగా తోస్తుంది. శారీరక సౌందర్యంపట్ల విముఖత, వ్యక్తిత్వంపట్ల ఆకర్షణ, రెడ్డిగారి తత్త్వం కాబోలు! ఆ తరుణంలోనే పట్టపరీక్షకు చదువుతూ 1900 లో వ్రాసికొన్న పద్యాలలో రెడ్డిగారి జీవిత రహస్యం ఒకటి తొంగి చూస్తున్నది : పట్టపరీక్ష....దయ్యమెట్ట యెదుటనిల్చి పుస్తకమొక్కటైనా పూర్తి చెయ్యలేక పోయాడట; కారణం 'మనమున నున్న తరుణి!' ఆమెను తలచి తలచి, కన్నీళ్ళపర్యంతం కావడం!! ఆమెతో మాట్లాడే ధైర్యంలేక, పార్కులోకి రమ్మని చెప్పబోయి చెప్పలేక, పార్కుకివెళ్ళి కూర్చుని ఆమెను గూర్చిన ఊహల్లో తేలిపోయాడట! ఇది 1900 నాటిసంగతి! కాని 1911లో 'అర్థశాస్త్రము' గ్రంథాన్ని "మధురమూ, పవిత్రమూ అయిన 'ఎస్. జి.' స్మృతికి" అంటూ 'ఆత్మగతం'గా కొన్ని పద్యాలు వ్రాశారు. 'అస్మత్ప్రియసఖి' అని సంబోధిస్తూ "నిండు హృదయంబుతో మహోద్దండవృత్తిఁగాంక్ష సేసినయది పండు గాకపోయె, కాలమాశనుద్రుంచె...." నని నిర్వేదాన్ని వ్యక్తంచేశారు. "కనులు మూయునంత కలలును, కలలలో భవదు దార మూర్తివచ్చి నిలుచు, కనులు దీర్ఘనిద్ర కప్పంగబడిన, నిన్ననవరతము జూడనౌనె చెపుమ" అంటూ విలపించారు. చివర సర్వభూతములలో ఆమె మూర్తి గోచరిస్తూ "అనుచితముసేయ గోపింతు వగ్నినుండి, సకలభూతమయాకార సారమహిమ నీవు లేకయు నాకు నున్నావెపుడును!" అంటూ ముగించారు. ఆ ఉదార మూర్తి 1900 నాటి సహాధ్యాయినియేనా? ఆమెకు మనసా కట్టుబడి ఉండటంచేతనే, రెడ్డిగారు అవివాహితులుగా నిలిచి పోయారా? ఏమో! 44-46 పుటలలోని పద్యాల్లో రెడ్డిగారు, కృష్ణశాస్త్రి, నాయని వంటి కవుల సరసన నిలబడి దర్శనమిస్తారు. 'సాత్త్వికమైన విషాదచ్ఛాయయే వీరి కవితా ప్రవృత్తికి చోదక' మన్న లక్ష్మీ కాంతంగారి తీర్పు సరియైనదే!

ఆర్. ఎస్.

Printed & Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 61247.



మహేశ్వరి
ఆర్ట్ మూవీస్
ఊహాసుందరి
Bhaskar
కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం అనిల్ కుమార్
నిర్మాత యస్.పి.వెంకన్నబాబు
నిర్వహణ: యస్.జయరామారావు
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI PUBS